

'అన్నం పెట్టే రైతన్నను రుణ విముక్తుణ్ని చేయడమే నా ముందున్న లక్ష్యం'

సత్యమేవ జయతే

సాక్షి


WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 | సంచిక: 151

SUNDAY Special

ఆదివారం 21-8-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLIGUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



వెండితెరపై జై జవాన్

సైనికులంటే యుద్ధం, దేశభక్తి, ప్రేమ, వియోగం, గెలుపు, మరణం.. ఇలా వారి చుట్టూ ఎన్నో కథలు. అందుకే ప్రపంచ సినిమాతో పాటు తెలుగు సినిమాలోనూ సైనికులే హీరోలు. అలా వెండితెరపై మెరిసిన చిత్రాలపై కథనం

- 11లో



అంతే అలవోకగా..

అనూహ్యం, అసాధారణమేమీ లేదు. టీమిండియా మరోసారి అలవోకగా సిరీస్‌ను సొంతం చేసుకుంది. శార్దుల్, శామ్సన్ రాణించడంతో రాహుల్ సేన రెండో వన్డేలో జింబాబ్వేపై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

- 12లో



5 కోట్ల పెండింగ్ కేసులు

దేశంలో పెండింగ్ కేసుల సంఖ్య 5 కోట్లకు చేరువలో ఉందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.

వివరాలు 6లో



పాద నమస్కారాలు వద్దు

కార్లు, పాద నమస్కారాలు వద్దని ఆర్జేడీ మంత్రులను బిహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ ఆదేశించారు.

వివరాలు 6లో



శాంతినే కోరుకుంటున్నాం

భారత్‌తో శాంతియుత సంబంధాలకు సిద్ధమని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అన్నారు.

వివరాలు 6లో

సత్వర న్యాయమే లక్ష్యం

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ

- విజయవాడలో బహుళ కోర్టు సముదాయాన్ని ప్రారంభించిన సీజేఐ
- న్యాయ వ్యవస్థపై నమ్మకం పోతే ప్రజాస్వామ్యం మనుగడ కష్టం
- 240 మంది న్యాయమూర్తులు, 15 హైకోర్టులకు సీజేలను నియమించా
- సీనియర్ న్యాయవాదులు జూనియర్లకు శిక్షణ ఇవ్వాలి.. నా ఎదుగుదలకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు
- న్యాయ వ్యవస్థకు ప్రభుత్వ సహకారం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్

2లో



కోర్టు భవనాన్ని ప్రారంభిస్తున్న సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ. చిత్రంలో సీఎం జగన్, హైకోర్టు సీజే జస్టిస్ మిశ్రా తదితరులు

బయటి ప్రపంచాన్ని చూడండి

- విద్యార్థులకు సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ పిలుపు
- ఏఎన్‌యూ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకోవడం గర్వంగా ఉంది

జస్టిస్ ఎన్వీ రమణకు ప్రభుత్వం విందు

2లో

న్యూస్‌రీల్

'బీసీ-డి'లుగా మున్నూరు కాపులు



ఏపీలోని మున్నూరు కాపు కులస్తులకు వైఎస్ జగన్ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇకపై విలీన మండలాల్లో ఉన్న మున్నూరు కాపు కులస్తులకు 'బీసీ-డి' కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయనుంది.

వివరాలు 2లో ▸

ప్రసాదానికి త్వరలో ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్



రాష్ట్రంలోని 11 ప్రముఖ ఆలయాల్లోని ప్రసాదాలకు కేంద్ర ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ సర్టిఫికెట్లు దక్కబోతున్నాయి. వీటి కోసం దరఖాస్తు చేయాలని ఆలయాల ఈవోలను దేవదాయ శాఖ ఆదేశించింది.

వివరాలు 5లో ▸

క్లౌడ్ బరస్ట్ బీభత్సం

హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఆకస్మిక వరదలు

- మొత్తం 31 మంది మృతి
- ఉప్పొంగుతున్న నదులు.. కుప్పకూలుతున్న వంతెనలు

6లో



హిమాచల్‌లో వరద ధాటికి కూలిన రైల్వే బ్రిడ్జి

కులుమనాలిలో చిక్కుకున్న జీవీఎంసీ కార్పొరేటర్లు

- కొండచరియలు విరగడంతో నిలిచిన ట్రాఫిక్
- దాదాపు 20 గంటల తర్వాత ట్రాఫిక్ క్లియర్

13లో

పులసా పలకవే!

- గోదావరిలో కానరాని పులసల జాడ
- సీజన్ ముగుస్తున్నా వలకు చిక్కని చేప.. వరద ఉధృతికి ఎదురీదలేక వెనక్కి..
- 'పులస' ప్రియులకు ఈ ఏడాది నిరాశ

5లో

ఆర్ఎంసీ, త్రిసభ్య కమిటీ భేటీలు వాయిదా వేయండి

కృష్ణా బోర్డుకు ఈఎన్సీ సి.నారాయణరెడ్డి లేఖ

సాక్షి, అమరావతి: హైదరాబాద్‌లో ఈనెల 23న ఏర్పాటు చేసిన ఆర్ఎంసీ (రిజర్వాయర్స్ మేనేజ్‌మెంట్ కమిటీ), త్రిసభ్య కమిటీ సమావేశాలను వాయిదా వేయాలని కృష్ణా బోర్డుకు రాష్ట్ర జలవనరుల శాఖ ఈఎన్సీ సి.నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. అదే రోజున ముందే షెడ్యూలు చేసిన ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని, వాటిలో పాల్గొనాల్సి ఉందని బోర్డుకు వివరించారు. ఈ నేపథ్యంలో సమావేశాలను వాయిదా వేసి, మరో రోజున నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు కృష్ణా బోర్డు ఆర్ఎంసీ కన్వీనర్ ఆర్కే పిళ్లై, త్రిసభ్య కమిటీ కన్వీనర్ డీఎం రాయ్‌పురేలకు శనివారం ఆయన వేర్వేరుగా లేఖలు రాశారు.

సీజేఐతో చంద్రబాబు భేటీ



సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణతో చంద్రబాబు

సాక్షి, అమరావతి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను ప్రతిపక్ష నేత చంద్రబాబు శనివారం కలిశారు. విజయవాడ నోవాటెల్ హోటల్లో సీజేఐని చంద్రబాబు కలిసి శాలువా కప్పి, వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని బహూకరించారు. ఆయన వెంట టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు ఉన్నారు.

ఇన్‌చార్జ్‌లు ప్రజల్లో ఉండాలి

టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ప్రజల్లో ఉండాలని చంద్రబాబు చెప్పారు. ఉండవల్లిలో శనివారం పార్వతీపురం, రంపచోడవరం, మాడుగుల నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు బొబ్బిలి చిరంజీవులు, వంతల రాజేశ్వరి, పీవీజీ కుమార్‌తో ఆయన సమీక్షించారు. ప్రతి నేత గ్రామ స్థాయిలో క్యాడర్‌ను కలుపుకొని పర్యటనలు చేయాలన్నారు.

అంబేడ్కర్ వర్సిటీ కోర్సుల ప్రవేశ గడువు పెంపు

హైదరాబాద్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా, పలు సర్టిఫికెట్ కోర్సుల్లో చేరడానికి చివరి తేదీని ఆగస్టు 30 వరకు పొడిగించినట్లు విశ్వవిద్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇతర సమాచారం కోసం 7382929570 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

జస్టిస్ ఎన్వీ రమణకు రాష్ట్ర ప్రభుత్వం విందు

- సీజేఐ దంపతులకు సాదర స్వాగతం
- సతీసమేతంగా హాజరైన సీఎం, హైకోర్టు సీజే
- గవర్నర్‌తో కలిసి అందరూ ఒకే టేబుల్ వద్ద భోజనం

సాక్షి, అమరావతి/మంగళగిరి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ గౌరవార్థం రాష్ట్ర ప్రభుత్వం అధికారిక విందు ఏర్పాటు చేసింది. శనివారం మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ విందుకు సీజేఐ దంపతులు, గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా దంపతులు, హైకోర్టు జడ్జిలు, పలువురు సీనియర్ న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ రమణకు ముఖ్యమంత్రి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం బంగారు వర్ణంతో ఉన్న వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. అనంతరం సీజేఐ ఎన్వీ రమణ దంపతులు, గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, సీఎం వైఎస్ జగన్ దంపతులు, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా దంపతులు ఒకే టేబుల్ వద్ద కూర్చొని భోజనం చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులతో కలిసి ముఖ్యమంత్రి గ్రూపు ఫొటోలు దిగారు. కాగా, ఉదయం హైదరాబాద్ నుంచి వచ్చిన సీజేఐ ఎన్వీ రమణకు గన్నవరం ఎయిర్‌పోర్టులో విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన విందులో పాల్గొన్న సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు. చిత్రంలో గవర్నర్ హరిచందన్, హైకోర్టు సీజే జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు, సీఎం వైఎస్ జగన్ దంపతులు



సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణకు జ్ఞాపికను బహూకరిస్తున్న సీఎం జగన్





గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌కు, హైకోర్టు సీజే జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు జ్ఞాపికలు అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్

రాష్ట్రంలో మరో రెండు ఎంఎస్ఎంఈ పార్కులు!

వైఎస్సార్ జిల్లా కొప్పర్తి, చిత్తూరు జిల్లా గండరాజుపల్లిలో ఏర్పాటు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలను ప్రోత్సహించే విధంగా మరో రెండు పారిశ్రామిక పార్కులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. వైఎస్సార్ జిల్లా కొప్పర్తి, చిత్తూరు జిల్లా గండరాజుపల్లి వద్ద వీటిని అభివృద్ధి చేయనున్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడానికి చేపడుతున్న వివిధ ప్రాజెక్టులపై చర్చించేందుకు ఎంఎస్ఈ–సీడీపీ రాష్ట్ర స్థాయి కమిటీ సోమవారం సమావేశం కాబోతుంది. ఈ సందర్భంగా కొత్తగా కొప్పర్తి, గండరాజుపల్లి పారిశ్రామిక పార్కులతో పాటు మైక్రో స్మాల్ ఎంటర్‌ప్రైజెస్–క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఎంఎస్ఈ–సీడీపీ) కింద ఏర్పాటవుతున్న క్లస్టర్ల అభివృద్ధిపై సమీక్షించనున్నారు. ఈ పథకం కింద ఇప్పటికే రాష్ట్రంలో 5 క్లస్టర్లు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మరో 5 క్లస్టర్లను ఆమోదించడంపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉన్నతాధికారి 'సాక్షి'కి తెలిపారు. ఇప్పటికే కాకినాడలో ప్రింటింగ్ క్లస్టర్, రాజమండ్రిలో ఫర్నీచర్, జగ్గయ్యపేటలో బంగారు ఆభరణాలు, మాచవరంలో పప్పు దినుసుల తయారీ, నెల్లూరులో రెడీమేడ్ గార్మెంట్స్ తయారీ క్లస్టర్లను ఎంఎస్ఈ–సీడీపీ కింద అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పుడు కొత్తగా విజయవాడలో ప్రింటింగ్, చిత్తూరులో పౌల్ట్రీ, శ్రీకాకుళంలో ఖాదీ, జీడిపప్పు, ప్రింటింగ్ ప్రెస్ క్లస్టర్ల ఏర్పాటు కోసం కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను పంపనుంది. ఇవి కాకుండా రాష్ట్రంలో మరిన్ని క్లస్టర్ల అభివృద్ధికి గల అవకాశాలను గుర్తించడంతో పాటు, మచిలీపట్నంలోని జువెలరీ పార్కు, హిందూపురంలోని గ్రోత్ సెంటర్, గుంటూరు ఆటోనగర్ పారిశ్రామిక పార్కును మరింతగా అభివృద్ధి చేయనున్నారు.

'బీసీ–డి'లుగా మున్నూరు కాపులు

- విలీన మండలాల్లోని వారికి సర్టిఫికెట్ల జారీ
- ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: ఏపీలోని మున్నూరు కాపు కులస్థులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇకపై విలీన మండలాల్లో ఉన్న మున్నూరు కాపు కులస్థులకు బీసీ–డి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయనుంది. ఈ మేరకు వైఎస్ జగన్ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ నుంచి ఏపీలో కలిసిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని చింతూరు, కూనవరం, వీఆర్ పురం, ఎటపాక మండలాలు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు, భూర్గంపాడు మండలాల్లోని మున్నూరు కాపులకు బీసీ–డి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయనున్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల కలెక్టర్లు 7 విలీన మండలాల్లో మాత్రమే మున్నూరు కాపు కులస్థులకు నిబంధనల ప్రకారం బీసీ–డి కుల ధ్రువీకరణ పత్రాలివ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత నిబంధనల ప్రకారం ఈ 7 మండలాల నుంచి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్టు ఆధారాలు సమర్పించిన వారికీ బీసీ–డి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని సూచించారు. 7 మండలాల్లో ఉండి వలస వచ్చామని, మున్నూరు కాపు కులస్థులమని కచ్చితమైన ఆధారం సమర్పిస్తే.. అధికారులు వాస్తవాలను నిర్ధారించుకుని సర్టిఫికెట్ జారీ చేయాలని పేర్కొన్నారు. మీ–సేవా పోర్టల్లో బీసీ కుల ధ్రువీకరణ పత్రాల జారీకి అవసరమైన మార్పులు చేయాలని సీసీఎల్ఏను కోరారు. గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం వైఎస్ జగన్ పర్యటించినప్పుడు అక్కడి మున్నూరు కాపు కులస్థులు కొందరు తమను బీసీ జాబితాలో చేర్చాలని, బీసీ–డి సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. వారి అభ్యర్థనను పరిశీలించిన సీఎం.. అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర బీసీ కమిషన్ కూడా దీనిపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వగా, ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి జయలక్ష్మి ఉత్తర్వులిచ్చారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

మున్నూరు కాపు కులస్థులకు బీసీ–డి కింద కుల ధ్రువీకరణ పత్రాల జారీకి ప్రభుత్వం ఉత్తర్వులివ్వడం హర్షణీయమని కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు తెలిపారు. విజయవాడలో శనివారం ఆయన మీడియాతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

26న విశాఖకు సీఎం జగన్

- సాగర తీర పరిరక్షణకు 'పార్లే'తో ప్రభుత్వం ఎంవోయూ
- ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించి.. రీ సైకిల్ చేయనున్న పార్లే
- సీఎం సమక్షంలో ఒప్పందం చేసుకోనున్న అధికారులు, పార్లే ప్రతినిధులు
- మైక్రోసాఫ్ట్ శిక్షణ అందించిన 5 వేల మందికి సీఎం చేతుల మీదుగా సర్టిఫికెట్లు

సాక్షి, విశాఖపట్నం: సీఎం వైఎస్ జగన్ ఈ నెల 26న విశాఖపట్నంలో పర్యటించనున్నారు. నగరంలోని సాగర తీర పరిరక్షణ కోసం అమెరికా (న్యూయార్క్)కు చెందిన పార్లే సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోనుంది. ముఖ్యమంత్రి సమక్షంలో పార్లే సంస్థ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల మధ్య బీచ్ పరిరక్షణపై ఎంవోయూ జరుగుతుందని కలెక్టర్ డా.మల్లికార్జున శనివారం మీడియాకు తెలిపారు. సాగర గర్భంలోనూ, తీరం వెంబడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాల్ని పార్లే సంస్థ సేకరించి.. వాటిని రీ సైకిల్ చేసేందుకు పరిశ్రమ ఏర్పాటు చేస్తుందని చెప్పారు. దీనికి సంబంధించిన ఒప్పంద కార్యక్రమాన్ని ఈ నెల 26న ఏయూ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు మైక్రోసాఫ్ట్ సంస్థ.. ఆంధ్ర యూనివర్సిటీతో పాటు పలు ఇంజనీరింగ్, డిగ్రీ కాలేజీల్లో విద్యనభ్యసిస్తున్న 5 వేల మందికి ఉపాధి శిక్షణ ఇచ్చిందని చెప్పారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఏయూ ఇంజినీరింగ్ మైదానంలో జరిగే కార్యక్రమంలో సీఎం జగన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు తెలిపారు.



విజయవాడ సిటీ సివిల్ కోర్టు ఆవరణలో నూతనంగా నిర్మించిన బహుళ కోర్టు సముదాయాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు

సత్వర న్యాయమే లక్ష్యం

సాక్షి, అమరావతి: దేశంలోని న్యాయ స్థానాల్లో ఎన్నో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, అవకాశం ఉన్నంత వరకు ప్రజలకు తక్కువ సమయంలో న్యాయం అందేలా న్యాయవాదులు పని చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం పోతే ప్రజాస్వామ్యం మనుగడ కష్టమని, ఆ పరిస్థితి తలెత్తకుండా న్యాయ వ్యవస్థ పని చేసేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం ఆయన విజయవాడ సిటీ సివిల్ కోర్టు ఆవరణలో నూతనంగా నిర్మించిన బహుళ కోర్టు సముదాయాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాతో కలిసి ప్రారంభించారు. 'ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడటం శుభపరిణామం.. అందువల్ల నేను కూడా తెలుగులో మాట్లాడటమే సముచితం' అంటూ సీజేఐ తన ప్రసంగాన్ని మొదలు పెట్టారు. 2013 మే 11న ఈ భవనానికి శంకుస్థాపన చేసినప్పటికీ.. రాష్ట్ర విభజన, ఆర్థిక ఇబ్బందుల కారణంగా నిర్మాణం పూర్తవ్వడానికి ఆలస్యమైందన్నారు. అయితే మళ్లీ తన చేతుల మీదుగానే ఈ భవనం ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం పడకుండా న్యాయ వ్యవస్థకు ప్రత్యేక నిధులు ఇవ్వాలన్న తన ప్రతిపాదనలకు కేంద్రం అంగీకరించకపోయినా.. ఆంధ్రప్రదేశ్, బెంగాల్, తమిళనాడు ముఖ్యమంత్రులు మద్దతుగా నిలిచారని అభినందించారు. విజయవాడతో, బెజవాడ బార్ అసోసియేషన్‌తో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు.



భవన సముదాయంలో ఓ విభాగాన్ని ప్రారంభిస్తున్న సీఎం వైఎస్ జగన్

న్యాయమూర్తుల నియామకాల్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యం

సమాజంలో మార్పు కోసం అపార అనుభవం గల సీనియర్ న్యాయవాదులు జూనియర్లకు అన్ని అంశాలపై శిక్షణ ఇవ్వాలని జస్టిస్ ఎన్వీ రమణ కోరారు. ఈ సందర్భంగా తన ఉన్నతికి, తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర విభజన వల్ల అన్ని రంగాలలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి పోయిందని, అందరూ కష్టపడి పనిచేసి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం కూడా అవసరమైన నిధులు ఇచ్చి రాష్ట్రానికి సహకరించాలని కోరారు. తన పదవీ కాలంలో 240 మంది హైకోర్టు న్యాయమూర్తులను, 15 మంది ప్రధాన న్యాయమూర్తులను నియమించానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కూడా హైకోర్టు న్యాయమూర్తులను నియమించామని గుర్తు చేశారు. ఈ నియామకాల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించామన్నారు. రూ.55 కోట్ల అంచనాతో మొదలైన విజయవాడ సిటీ సివిల్ కోర్టు భవన సముదాయం ప్రస్తుతం రూ.100 కోట్లు దాటిందని, ఏపీ ప్రభుత్వ సహకారంతో పనులు పూర్తి చేశామన్నారు. ఈ భవన నిర్మాణం కోసం కృషి చేసిన బెజవాడ బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులకు, పెద్దలరికీ ఆయన అభినందనలు తెలిపారు. విశాఖలో పెండింగ్‌లో ఉన్న కోర్టు సముదాయ భవన నిర్మాణానికి సీఎం సహకారం అందించాలని సీజేఐ కోరారు.



నూతన కోర్టు భవన సముదాయాన్ని పరిశీలిస్తున్న సీజేఐ, హైకోర్టు సీజే, సీఎం

ఇది అరుదైన ఘట్టం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్

విజయవాడ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి 2013లో జస్టిస్ ఎన్వీ రమణ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిందని, ఇప్పుడు అదే భవన సముదాయాన్ని ఆయనే ప్రారంభించడం అరుదైన ఘట్టమని సీఎం వైఎస్ జగన్ అన్నారు. జ్యూడీషియరీకి సంబంధించి ఏపీ ప్రభుత్వం అన్ని విధాలా సహకరించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ.. విజయవాడలో అధునాతన భవనంలో కోర్టులు ఏర్పాటవ్వడం ఆనందంగా ఉందన్నారు. బహుళ అంతస్తుల భవనాలలో కోర్టు హాల్స్ ఏర్పాటుతో కేసుల విచారణలో వేగం పెరుగుతుందని, పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కారం అవుతాయని చెప్పారు. ఈ కోర్టుల భవన నిర్మాణానికి సహకరించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా, కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌ను సన్మానించాలని సభ్యులు చేసిన అభ్యర్థనను సీఎం సున్నితంగా తిరస్కరించారు. న్యాయ వ్యవస్థలో అనుభవజ్ఞులైన జస్టిస్ ఎన్వీ రమణను సత్కరించడం సముచితమని వారికి సూచించారు. వేదికపై ఈ సన్నివేశాన్ని గమనించిన న్యాయవాదులు సీఎం నిరాడంబరతను ప్రశంసించారు. సీఎం తన ప్రసంగంలో ప్రత్యేకంగా న్యాయవాదులకు కృతజ్ఞతలు చెప్పడంపై హర్షం వ్యక్తం చేశారు. సీజేఐని గజమాలతో సత్కరించినప్పుడు వేదికపై సీఎం.. అందరిలో ఒక్కడిగా కలిసిపోయి సూచనలు ఇచ్చిన తీరును కరతాళ ధ్వనులతో అభినందించారు. కాగా, తొలుత కోర్టు ప్రాంగణంలో సీజేఐ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ప్రవీణ్ కుమార్, జస్టిస్ విజయలక్ష్మి, జస్టిస్ బి.దేవానంద్, జస్టిస్ కృపాసాగర్, జస్టిస్ శ్రీనివాస్, జిల్లా జడ్జి అరుణ సాగరిక, హైకోర్టు న్యాయమూర్తులు, బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బయటి ప్రపంచాన్ని చూడండి

- సామాజిక ఉద్యమాల్లో పాలుపంచుకోండి
- విద్యార్థులకు సుప్రీంకోర్టు సీజే జస్టిస్ ఎన్వీ రమణ పిలుపు
- మేమంతా అలాంటి ఉద్యమాల్లో పాల్గొనే ఇక్కడి వరకు వచ్చాం
- దేశంలో వేళ్లూనుకుపోయిన సమస్యలకు విద్యే పరిష్కారం
- జీవితంలో సవాళ్లను ఎదుర్కొనేలా విద్యా బోధన ఉండాలి
- ఈ వర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకోవడం గర్వంగా ఉంది



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్న గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, వైస్ చాన్సలర్ రాజశేఖర్

సాక్షి, అమరావతి: విద్యార్థులు కేవలం తరగతులకే పరిమితం కాకుండా, బయటి ప్రపంచాన్ని చూడాలని.. సామాజిక ఉద్యమాల్లో సైతం పాలుపంచుకోవాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ నూతలపాటి వెంకటరమణ పిలుపునిచ్చారు. తామంతా కూడా సామాజిక ఉద్యమాల్లో పాల్గొనే ఈ స్థాయికి వచ్చామని, ఇప్పుడు అలాంటి ఉద్యమాల్లో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందన్నారు. గతంలో విశ్వ విద్యాలయాల్లో సమావేశాలు నిర్వహించి, సమాజ సమస్యలపై చర్చలు జరిపే వారని, ఇప్పుడు అలాంటి సమావేశాలేవీ జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితంలో ఎదురయ్యే అసలైన సవాళ్లను ఎదుర్కొనేలా విద్యా బోధన ఉండాలని ఆకాంక్షించారు. శనివారం ఆయన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 37, 38వ స్నాతకోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్, విశ్వవిద్యాలయం చాన్సలర్ విశ్వభూషణ్ హరిచందన్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, ఉన్నత విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ పి.రాజశేఖర్ తదితరుల సమక్షంలో జస్టిస్ ఎన్వీ రమణకు గవర్నర్ చేతుల మీద గౌరవ డాక్టరేట్ ప్రదానం జరిగింది. అనంతరం సీజేఐ మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాలు భిన్నత్వానికి చిరునామాలని, తాను చదివిన విశ్వవిద్యాలయం నుంచే ఇప్పుడు తాను గౌరవ డాక్టరేట్ అందుకోవడం ఎంతో సంతోషంగా, గర్వకారణంగా ఉందని అన్నారు. ప్రస్తుతం విద్యా సంస్థలు తమ సామాజిక ప్రాముఖ్యతను కోల్పోతుండటం భయం కలిగిస్తోందని చెప్పారు. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న విద్యా సంస్థలు పాఠాలు నేర్పే ఫ్యాక్టరీలు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు ఎవరిని, ఎందుకు నిందించాలో అర్థం కావడం లేదని, విద్యార్థులు సామాజిక సంబంధాలపై దృష్టి సారించేలా చూడాల్సిన బాధ్యత విద్యా సంస్థలపై ఉందని సూచించారు. దేశంలో వేళ్లూనుకుపోయిన అనేక సమస్యలకు విద్య ద్వారానే పరిష్కారం చూపగలమని తెలిపారు. విద్య ద్వారానే పేదరికాన్ని దూరం చేయవచ్చని స్పష్టం చేశారు. సీజేఐ ఇంకా ఏమన్నారంటే..

పాఠాలొక్కటే ప్రధానం కాదు

- విద్యాలయాలు కేవలం విద్యను బోధించడమే కాకుండా విద్యార్థుల ఆలోచనలకు, ఆశయాలకు పరిచయ వేదికలుగా ఉంటాయి. ఘన చరిత్ర కలిగిన ఈ విశ్వవిద్యాలయానికి గత నాలుగు దశాబ్దాల్లో వివిధ కోర్సులు అందించే 450 అనుబంధ కాలేజీలు ఏర్పడ్డాయి.
- మన దేశంలో వృత్తి విద్య విషయానికొస్తే.. ఎక్కువ జీతాలు, లాభదాయకమైన ఆదాయం వచ్చే ఉద్యోగావకాశాలు వచ్చే కోర్సులనే బోధిస్తున్నారు. హ్యూమానిటీస్, నేచురల్ సైన్సెస్, చరిత్ర, అర్థశాస్త్రం, భాషలు తదితర కోర్సులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రొఫెషనల్ యూనివర్సిటీల్లోకి ప్రవేశించిన తర్వాత కూడా విద్యార్థులు తరగతి గదిలో పాఠాలపైనే దృష్టి సారిస్తున్నారు తప్ప, బయట ప్రపంచాన్ని చూడటం లేదు.
- అసలు విద్య ప్రాథమిక ఉద్దేశం ఏంటి? వ్యక్తి కోసమా? సమాజం కోసమా? వాస్తవానికి ఈ రెండూ ముఖ్యమైనవే. విద్య ద్వారా వ్యక్తులు దార్శనికులుగా, నాయకులుగా మారుతారు. ఇదే సమయంలో విద్య మనల్ని సమాజ అవసరాల పట్ల బాధ్యతాయుతంగా ఉండేలా చేస్తుంది.

నా మూలాలు మర్చిపోలేదు..

- నాలుగు దశాబ్దాల క్రితం ఈ విశ్వవిద్యాలయంలో చెట్ల కింద, క్యాంటీన్, డైనింగ్ హాల్‌లో మా ఆలోచనలు, సిద్ధాంతాలు, రాజకీయాలు, సమాజ సమస్యలపై చర్చించే వాళ్లం. ఆ చర్చలు, మా క్రియాశీలత ప్రపంచం పట్ల మా అభిప్రాయాలను మార్చాయి.
- అప్పట్లో ఈ యూనివర్సిటీలో చాలా సమస్యలు ఉండేవి. వాటిపై వర్సిటీ ఉద్యోగ సంఘం పోరాడేది. వారి వల్లే నేను అప్పట్లో ఈ వర్సిటీలో చేరాను. ఓ వ్యక్తి గొంతుక, అభిప్రాయాల తాలూక విలువ అప్పుడు మాకు తెలిసింది. ఈ రోజుకీ నేను నా మూలాలను మర్చిపోలేదు.
- మన విద్యా వ్యవస్థ రూపాంతరీకరణ జరగాల్సిన సమయం ఆసన్నమైంది. సామాజిక సంబంధాలు, పౌర హక్కుల విలువలను నేర్పించేలా విద్యా వ్యవస్థ ఉండాలి. ఆర్థిక పురోగతి లక్ష్య సాధనలో మన సాంస్కృతిక, పర్యావరణ బాధ్యతలను విస్మరించకూడదు. మమ్మల్ని దాటి ఆలోచించండి. సామాజిక అవసరాల పట్ల స్పృహ కలిగి ఉండండి.

ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు, విద్యా శాఖ అధికారులు, న్యాయవాదులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కలలను సాకారం చేసుకోండి

విద్యార్థులు తమ కలలు సాకారం చేసుకునేంత వరకు వాటిని వెంటాడాలి. ప్రయత్నించడాన్ని ఎన్నడూ ఆపొద్దు. విశ్వవిద్యాలయాలు ఇప్పుడు జ్ఞాన కేంద్రాలుగా భాసిలుతున్నాయి. మన జీవితంలో చూస్తున్న చాలా ఆవిష్కరణలు యూనివర్సిటీల్లోనే పుట్టాయి. పరిశోధన, బోధన సమాంతరంగా సాగినప్పుడే విశ్వవిద్యాలయాలు విజయం సాధించగలుగుతాయి.

– విశ్వభూషణ్ హరిచందన్, గవర్నర్

పోటీని తట్టుకునేలా విద్యా వ్యవస్థ

రాష్ట్ర ప్రభుత్వం చదువుకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించి, కొత్త విద్యా విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందు స్థానంలో ఉంది. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిలబడేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక చర్యలు చేపట్టారు. ఇందుకోసం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, ఆ దిశగా కార్యాచరణ మొదలు పెట్టాం. జస్టిస్ ఎన్వీ రమణకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం ఈ రాష్ట్రానికి గర్వకారణం. కార్యదీక్షతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని ఆయన నిరూపించారు.

– బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ మంత్రి

మా అబ్బాయి మృతికి అతనే కారణం

- వ్యాపార భాగస్వామి సుఖవాసి చక్రధర్ మోసం చేశాడు
- ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వియ్యంకుడు మహేశ్వరరెడ్డి వెల్లడి

మంగళగిరి/రాయచోటి: తమ కుమారుడి ఆత్మహత్యకు సుఖవాసి చక్రధర్ అనే వ్యక్తి కారణమని రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వియ్యంకుడు పప్పిరెడ్డి మహేశ్వరరెడ్డి వెల్లడించారు. కాపు రామచంద్రారెడ్డి అల్లుడు మంజునాథ్‌రెడ్డి (34) శుక్రవారం రాత్రి గుంటూరు జిల్లా కుంచనపల్లిలోని అపార్ట్‌మెంట్‌లో బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. మంజునాథ్‌రెడ్డి మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం శనివారం మంగళగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ మంజునాథరెడ్డి తండ్రి మహేశ్వరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. వ్యాపార భాగస్వామి అయిన సుఖవాసి చక్రధర్ తమ కుమారుడికి చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా మోసం చేసిన కారణంగానే తమ కుమారుడు మృతిచెందాడన్నారు. చక్రధర్ తమ కుమారుడికి చెల్లించాల్సిన బిల్లులు చెల్లించకపోగా డబ్బులు తీసుకున్నట్లు ఎలాంటి ఆధారాలు లేకుండా చేశాడన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పోలీసులు కుటుంబసభ్యులకు అప్పగించారు.

పప్పిరెడ్డిగారిపల్లెలో అంత్యక్రియలు

మరోవైపు.. మృతదేహాన్ని హసనాపురం పంచాయతీ పప్పిరెడ్డిగారిపల్లెకు తీసుకువచ్చి సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. అన్యోన్యంగా మెలుగుతున్న తరుణంలో అల్లుడు మృతిచెందడంతో కాపు రామచంద్రారెడ్డి కుటుంబం కన్నీరుమున్నీరుగా రోదిస్తోంది. మంజునాథరెడ్డి మృతదేహానికి జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, బళ్లారి ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డితోపాటు ఇతర ప్రముఖులు, పలువురు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు నివాళులర్పించారు. ఇక మంజునాథరెడ్డి మృతి బాధాకరమని వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపి పప్పిరెడ్డి మహేశ్వరరెడ్డి, కాపు రామచంద్రారెడ్డిలను ఫోన్ ద్వారా పరామర్శించారు.

సీఎం వైఎస్ జగన్ పరామర్శ

ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, పప్పిరెడ్డి మహేశ్వర్‌రెడ్డిలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఫోన్ ద్వారా పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. సంఘటనకు దారి తీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యంతో ఉండాలని ధైర్యం చెప్పారు.

పెళ్లి కోసం పట్నాలకు వలసలు

గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరగడానికి ప్రధాన కారణం పెళ్లిళ్లే

- 47.5% వలసలకు కారణం ఇదే..
- వలసల్లో అత్యధికులు మహిళలే
- ఉద్యోగం, ఉపాధి కోసం వలస వెళ్లిన వారు 10.8 శాతమే
- చదువుల కోసం వెళ్తున్నది రెండున్నర శాతమే
- వలసలపై దేశవ్యాప్త సర్వే వివరాలు వెల్లడించిన కేంద్రం

సాక్షి, అమరావతి: పల్లెటూళ్ల నుంచి పట్టణాలకు ఎవరన్నా వలస పోతున్నారంటే.. ఉద్యోగం, ఉపాధి పనుల కోసమో.. అదీ కాకుంటే పిల్లల ఉన్నత చదువుల కోసమో అని అందరూ అనుకుంటుంటారు. కానీ.. అది వాస్తవం కాదట. 2020 జూలై నుంచి 2021 జూన్ మధ్య కాలంలో దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న వలసలపై కేంద్రం నిర్వహించిన పీరియాడికల్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్)లో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. కేంద్రం ప్రత్యేకంగా నిర్వహించిన సర్వేలో నూటికి 47.5 శాతం మంది పెళ్లిళ్ల కారణంగానే పట్టణాలకు వలస వెళ్లినట్టు తేలింది. అంటే దాదాపు మొత్తం వలసల్లో సగం మంది వలసలకు ఇదే కారణమని స్పష్టమైంది.

ఉపాధి.. ఉద్యోగాల కోసం వెళ్లేది 10.8 శాతమే

- 'ఉపాధి హామీ పథకం–గ్రామాల్లో వలసలు' అనే అంశంపై రెండు రోజుల క్రితం లోక్‌సభలో చర్చకు రాగా.. కేంద్ర ప్రభుత్వం ఈ సర్వే వివరాలను అధికారికంగా వెల్లడించింది.
- 2020–21 మధ్య పల్లెటూళ్ల నుంచి పట్టణాలకు వలస వెళ్లిన వారు 47.5 శాతం కాగా.. వారిలో మహిళల సంఖ్య అధికంగా ఉందని పేర్కొంది.
- ఉద్యోగ, ఉపాధి మార్గాల కోసం పట్నం వెళ్లిన వారి సంఖ్య కేవలం 10.8 శాతమే అని తెలిపింది.
- పిల్లల చదువుల నిమిత్తం పట్టణాలకు వలస వెళ్తున్న వారు 2.4 శాతం మంది ఉన్నట్టు పేర్కొంది.
- సంపాదించే కుటుంబ యజమాని స్థల మార్పిడి కారణంగా 20 శాతం మంది పట్టణాలకు చేరుకున్నారని వెల్లడించింది.
- 2020 మార్చిలో కరోనా కారణంగా దేశ వ్యాప్తంగా కేంద్రం లాక్‌డౌన్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అదే ఏడాది జూలై నాటికి లాక్‌డౌన్ నిబంధనలను చాలావరకు కేంద్రం సడలించింది. ఆ తరువాత చోటుచేసుకున్న పరిస్థితులపై అధ్యయనం చేసేందుకే కేంద్రం ఈ సర్వే చేయించింది.
- అప్పట్లో పట్నాల నుంచి పల్లెటూరు వెళ్లిన వారి సంఖ్యతో పాటు పల్లెల నుంచి పట్టణాలకు వచ్చిన వారి వివరాలను కూడా ఈ సర్వే ద్వారా కేంద్రం గుర్తించింది.
- మొత్తం 122 కోట్ల దేశ జనాభాలో 0.7 శాతం మంది అంటే 85 లక్షల మంది సర్వే జరిగిన ఆ ఏడాది కాలంలో తాత్కాలికంగా వలస బాట పట్టారని తేల్చింది.



పట్నం బాట పట్టడానికి కారణాలు.. వలస వెళ్లిన వారి శాతం



కారణం	పట్నం చేరిన వారి శాతం
ఉద్యోగం, ఉపాధి వెతుకులాట కోసం	10.8
ఉద్యోగం, ఉపాధిలో ఉన్నత స్థానం కోసం	8.9
ఉద్యోగం పోగొట్టుకోవడం వల్ల	1.3
సంపాదించే కుటుంబ పెద్దతో కలిసి పట్నం వెళ్లిన వారు	19.9
వివిధ స్థాయిల్లో చదువుల కోసం	2.4
పెళ్లి కారణంగా	47.5
కరువు, తిండి లేక	0.2
సాంఘిక, రాజకీయ కారణాలతో	0.2
చేస్తున్న పని ఒకచోట నుంచి మరో చోటకు మారడం వల్ల	0.2
ఆరోగ్య సమస్యలతో	0.6
కొత్తగా ఇల్లు, ఫ్లాట్ కొనుగోలు చేయడం వల్ల	1.7
కుటుంబ సమస్యలు, ఇబ్బందుల కారణంగా	2.6
ఉద్యోగ విరమణ తర్వాత	0.5
ఇతర కారణాలు	3.2

వీఐటీ–ఏపీలో 'ఆష్‌రే' ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న ఆష్‌రే, వర్సిటీ ప్రతినిధులు, విద్యార్థులు

అమరావతి: వీఐటీ–ఏపీ వర్సిటీలో అమెరికన్ సొసైటీ ఆఫ్ హీటింగ్, రిఫ్రిజిరేటింగ్ అండ్ ఏయిర్ కండిషనింగ్ ఇంజినీర్స్ (ఆష్‌రే) స్టూడెంట్ చాప్టర్‌ను ఈ నెల 19న ప్రారంభించినట్లు వర్సిటీ యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆష్‌రే డెక్కన్ చాప్టర్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఆసిఫ్‌బాషా, ఆష్‌రే డెక్కన్ చాప్టర్ మాజీ అధ్యక్షుడు జెన్సన్ ఓలకందన్ సెబాస్టియన్, ఆష్‌రే డెక్కన్ చాప్టర్ ప్రెసిడెంట్ (ఎలక్ట్) ఆర్. సుందర్‌రాజన్, స్కూల్ ఆఫ్ మెకానికల్ ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ పీఎస్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. వీఐటీ–ఏపీ వీసీ డాక్టర్ ఎస్వీ కోటరెడ్డి మాట్లాడుతూ..రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్ రంగాల్లో ప్రాజెక్టులను చేపట్టాలని విద్యార్థులకు సూచించారు. మహమ్మద్ ఆసిఫ్ బాషా మాట్లాడుతూ భారత్‌లో ఆష్‌రే చేపడుతోన్న కార్యక్రమాలను వివరించారు.

కుల రాజకీయాలు చేయను

- ఒక కులాన్ని జనసేనకు అంటగడుతున్నారు
- జగన్ పేరు చెప్పడం నాకు ఇష్టం లేదు
- జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



అంతంతమాత్రంగానే ఉన్న జనం



రాజంపేట/సిద్ధవటం: కులరాజకీయాలకు తాను దూరమని, అలాంటివి చేయబోనని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అన్నారు. కౌలురైతు ఆత్మహత్య భరోసా యాత్ర సభను శనివారం అన్నమయ్య జిల్లా సిద్ధవటంలో నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఒక కులాన్ని జనసేనకు అంటగడుతున్నారన్నారు. రాయలసీమలోని సిద్ధవటం చూసి తాను ఇక్కడ పుట్టివుంటే ఎలా ఉండేదని అనిపించిందన్నారు. తెలుగు పద్యం రాయలసీమలోనే పుట్టిందని.. కానీ, ఇప్పుడు ఇక్కడ మద్యం ఏరులై పారుతోందని విమర్శించారు. కౌలురైతుల కుటుంబాలకు లక్ష రూపాయిలు ఇవ్వడమేకాకుండా వారికి అండగా జనసేన ఉంటుందన్నారు. నిజానికి.. రాయలసీమలో దాదాపు 62వేల మంది కౌలు రైతులుంటే 2,230 మందికే గుర్తింపు కార్డులు ఇచ్చారన్నారు. పులివెందుల నియోజకవర్గంలో 46 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని పవన్ గుర్తుచేశారు. జగన్ వైఎస్సార్‌సీపీకే సీఎం అని, రాష్ట్రానికి మాత్రం కాదన్నారు. సీఎం జగన్ పేరు చెప్పడం తనకిష్టంలేదన్నారు.

ప్రజారాజ్యాన్ని నిలబెట్టి ఉంటే..

గతంలో ప్రజారాజ్యం పార్టీని జాతీయ పార్టీలో కలిపారని, అది వారి నిర్ణయమని పవన్ వ్యాఖ్యానించారు. రాయలసీమలో ప్రజారాజ్యం కోసం లక్షల మంది నిలబడ్డారని, ఆ పార్టీని అలాగే నిలబెట్టి ఉంటే ఏపీకి ఇప్పుడు ఇలాంటి పరిస్థితి వచ్చేదికాదన్నారు. ప్రాణాలు పోయినా రాష్ట్రంలో మార్పు రావాలన్నారు. వారసత్వ రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని.. అందుకోసం కొత్తవారిని పార్టీలోకి తెస్తున్నానని ఆయన తెలిపారు. కేంద్రం మెడలు వంచుతామన్న వైఎస్సార్‌సీపీ ఎంపీలు అక్కడికి వెళ్లి మోకరిల్లుతున్నారని పవన్ విమర్శించారు. పార్టీ నేత నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. కౌలురైతు ఆత్మహత్య భరోసా యాత్రకు జనం రానివ్వకుండా వైఎస్సార్‌సీపీ నేతలు అడ్డుకున్నారని, కొంతమందిని బెదిరించారని ఆరోపించారు.

గడప గడపలో ఘన స్వాగతం



ప్రకాశం జిల్లా కనిగిరిలో స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



నంద్యాల జిల్లా నందికొట్కూరులో స్థానిక మహిళకు ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్



తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం 1వ డివిజన్‌లో ఓ కుటుంబంతో ఎంపీ మార్గాని భరత్ రామ్

సాక్షి, నెట్‌వర్క్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతోంది. గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులకు ప్రతి ఇంటి వద్ద ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. అన్ని జిల్లాల్లో శనివారం ఈ కార్యక్రమం వేడుకగా సాగింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఏమైనా సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌కి తమ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ప్రజాప్రతినిధులను ప్రజలు దీవిస్తున్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని హామీలను తప్పకుండా నెరవేరుస్తున్నామని ప్రజాప్రతినిధులు ప్రజలకు చెప్పారు.

కులాల మధ్య చిచ్చుకే.. పవన్ పర్యటన

- 45 వేల బెల్టు షాపులను రద్దుచేసింది మా ప్రభుత్వమే
- వైఎస్ జగన్ వారసత్వంగా ముఖ్యమంత్రి కాలేదు
- సొంతంగా పార్టీ పెట్టి అధికారంలోకొచ్చారు
- పవన్ ఎవరి పేరు వాడుకుని రాజకీయాలు చేస్తున్నాడో అందరికీ తెలుసు
- చంద్రబాబును సీఎం పదవిలో కూర్చోబెట్టడమే ఆయన అజెండా
- డిప్యూటీ సీఎం అంజద్ బాషా, మేయర్ సురేష్‌బాబు ధ్వజం



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్: తన స్వప్రయోజనాల కోసం వైఎస్సార్ జిల్లాలో కులాల మధ్య చిచ్చు రేపేందుకే పవన్‌కళ్యాణ్ పర్యటించారని ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా విమర్శించారు. తన క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, కడప మేయర్ కె. సురేష్‌బాబుతో కలిసి శనివారం అంజద్ బాషా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు కులమతాలకు అతీతంగా వైఎస్ కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకున్నారన్న విషయాన్ని పవన్ గుర్తుంచుకోవాలన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తున్నామని, రైతులు విత్తు వేసినప్పటి నుంచి గిట్టుబాటు ధర కల్పించే వరకూ ప్రభుత్వం వారికి అండగా ఉంటోందన్నారు. పద్యం పుట్టిన చోట మద్యం ఏరులై పారుతోందని చెప్పడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అంజద్ బాషా ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 45వేల బెల్టుషాపులను రద్దుచేసిన విషయాన్ని మర్చిపోయారా అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ వారసత్వ రాజకీయాలు చేయడంలేదని, కాంగ్రెస్ ఇచ్చిన కేంద్రమంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలేశారన్నారు. ఇక పవన్ ఎవరి పేరు వాడుకుని రాజకీయాలు చేస్తున్నాడో గుర్తుచేసుకోవాలని చెప్పారు. 14 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ కేవలం ఒక్క ఎమ్మెల్యేనే గెలిపించుకున్నావని.. అందుకు సిగ్గులేదా అని ప్రశ్నించారు.

అప్పుడెందుకు ప్రశ్నించలేదు..

ప్రశ్నించడానికే వచ్చానని చెప్పుకుంటున్న పవన్ 2014కు ముందు ఎంతోమంది రైతులు అప్పులపాలై చనిపోతే ఎందుకు ప్రశ్నించలేదని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. కులాల ప్రస్తావన తేవడం బాబు, పవన్ ఆడుతున్న నాటకంలో భాగమేనన్నారు. కులాల మధ్య చిచ్చురేపేందుకు ప్రయత్నిస్తే ఉపేక్షించబోమని అంజద్ బాషా హెచ్చరించారు. తన వర్గం ఓట్లన్నీ గంపగుత్తగా చంద్రబాబుకు బదిలీచేసి ఆయన్ను సీఎం చేయడమే పవన్ ఎజెండా అని ఆరోపించారు. పవన్‌కళ్యాణ్ రాయలసీమకు ఏం చేశారో, ఈ ప్రాంత అభివృద్ధిపై ఆయన ప్రణాళిక, వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.

ఒంటరిగా పోటీచేసే దమ్ముందా పవన్..

మేయర్ సురేష్‌బాబు మాట్లాడుతూ తన సామాజిక వర్గం వారున్నారనే పవన్ సిద్ధవటంలో సభ పెట్టారన్నారు. టక్కోలు పంచాయతీ, దేగల వాండ్ల పల్లెలో శిరిగిరెడ్డి సాంబశివారెడ్డి అనే వ్యక్తి అప్పులతో చనిపోయాడని, వారి కుటుంబానికి ప్రభుత్వం రూ.7లక్షల పరిహారం ఇచ్చిందని గుర్తుచేశారు. అయినా, ప్రభుత్వంపై పవన్ విమర్శలు చేయడం అవివేకమన్నారు. కౌలు రైతులకు కూడా రైతుభరోసా ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ఇతర రాష్ట్రాలు మెచ్చుకుని, అక్కడ అమలుచేస్తుంటే ఇక్కడి ప్రతిపక్షాలకు కడుపుమంటగా ఉందన్నారు. ఇక జగన్ వారసత్వంగా సీఎం కాలేదని, సొంతంగా పార్టీ పెట్టి, సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారంలోకొచ్చారన్నారు. ఒంటరిగా పోటీచేసే దమ్ము, ధైర్యం పవన్‌కు ఉందా అని సురేష్‌బాబు సవాల్ విసిరారు.

ఆప్కో చైర్మన్ చిల్లపల్లిని పరామర్శించిన సజ్జల



చిల్లపల్లి నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

మంగళగిరి: ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్‌రావును ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పరామర్శించారు. ఇటీవల మోహన్‌రావు తండ్రి నాగేశ్వరరావు మృతి చెందిన విషయం విదితమే. శనివారం మంగళగిరిలోని మోహన్‌రావు నివాసానికి సజ్జల రామకృష్ణారెడ్డి, జోగి రమేష్, లేళ్ల అప్పిరెడ్డి చేరుకుని నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

నేడు బీజేపీ సభ

సాక్షి, అమరావతి: బీజేపీ యువజన మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ సిద్ధార్థ కాలేజీ గ్రౌండ్స్‌లో బహిరంగ సభ జరగనుంది. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని బీజేపీ రాష్ట్ర శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. కాగా, శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల సహ ఇన్‌చార్జి సునీల్ దేవ్‌ధర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు.

ఓటమి భయంతోనే ఉన్మాదపు కూతలు

టీడీపీ అధినేత చంద్రబాబుపై మంత్రి 'అంబటి' ఫైర్

- ఎన్నికలు ఎప్పుడు జరిగినా 25కు 25 లోక్‌సభ స్థానాలూ వైఎస్సార్‌సీపీవే
- అధికారంలో ఉన్నప్పుడు అగ్రకుల అహంకారంతో పేట్రేగిపోయిన టీడీపీ అధినేత
- అందుకే 2019లో బాబును 23 సీట్లకే ప్రజలు పరిమితం చేశారు
- దింపుడుకళ్లం ఆశలతో ఇప్పుడు 'అంబేడ్కర్' జపం
- పోలవరాన్ని సర్వనాశనం చేసింది చంద్రబాబే



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్‌సీపీ ఘనవిజయం సాధిస్తుందని, టీడీపీ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని పసిగట్టిన చంద్రబాబు నిరాశ నిస్పృహలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్మాదపు కూతలు కూస్తున్నారని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని అగ్రకుల అహంకారంతో పెట్రేగిపోయిన ఆయన.. ఇప్పుడు దింపుడు కళ్లం ఆశతో అంబేడ్కర్ పేరును జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. అధికార మదం, అగ్రకుల దురహంకారంతో అప్పట్లో ఉన్మాదిలా ఊగిపోయిన చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు చెప్పుతో కొట్టి 23 సీట్లకు పరిమితం చేశారని గుర్తుచేశారు. సమాజ హితం మరచి 'సామాజిక' హితం కోసం పరితపిస్తున్న ఆయన్ను వచ్చే ఎన్నికల్లో పేడపూసిన చెప్పుతో కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మంత్రి అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

25 లోక్‌సభ స్థానాలు వైఎస్సార్‌సీపీవే

ఇటీవల దేశవ్యాప్తంగా నాలుగు జాతీయ స్థాయి సంస్థలు చేసిన సర్వేల్లో.. రాష్ట్రంలో 18–23 లోక్‌సభ స్థానాలను వైఎస్సార్‌సీపీ చేజిక్కించుకుంటుందని తేలింది. ఈ నాలుగు సర్వేలతో మేం పూర్తిగా ఏకీభవించం. ఎందుకంటే.. సీఎం జగన్ సంక్షేమ, సుపరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రతి ఎన్నికలోనూ వైఎస్సార్‌సీపీకి ఓట్ల శాతం పెరుగుతోంది. దీంతో ఎన్నికలు ఎప్పుడొచ్చినా 25కు 25 లోక్‌సభ స్థానాలను వైఎస్సార్‌సీపీ గెలుచుకోవడం ఖాయం.

అప్పులతో 1.50 కోట్ల కుటుంబాల్లో వెలుగులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం భారీగా అప్పులు చేసి.. రాష్ట్రాన్ని రుణాల ఊబిలోకి నెడుతోందని చంద్రబాబు మాట్లాడటం హేయం. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు లక్షల కోట్లు అప్పులు చేసి.. వాటిని సుజనాచౌదరి, రాయపాటి సాంబశివరావు, రామోజీరావు, రాధాకృష్ణ, బీఆర్ నాయుడు వంటి ఐదారుగురికి దోచిపెట్టారు. సీఎం వైఎస్ జగన్ చేసిన అప్పులను.. సంక్షేమ పథకాల ద్వారా 1.50 కోట్ల కుటుంబాల ఖాతాల్లో జమచేసి వారి పురోభివృద్ధికి బాటలు వేస్తున్నారు. ఇక ఎంపీ గోరంట్ల మాధవ్ మార్ఫింగ్ వీడియోతో చంద్రబాబు జుగుప్సాకరమైన రాజకీయాలు చేస్తుండటం నీచం.

పారిపోయిన పిరికిపంద చంద్రబాబు

విభజన చట్టం ప్రకారం కేంద్రమే నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను టీడీపీ సర్కార్ ఎందుకు తీసుకుంది?.. 2018 నాటికే పోలవరాన్ని పూర్తిచేస్తామని శాసనసభ సాక్షిగా హామీ ఇచ్చి.. ఎందుకు పూర్తి చేయలేకపోయారు?.. వరద ప్రవాహాన్ని మళ్లించేలా స్పిల్ వే, కాఫర్ డ్యామ్‌లు కట్టకుండా ప్రధాన డ్యామ్ పునాది డయాఫ్రమ్‌వాల్‌ను నిర్మించడం చారిత్రక తప్పిదమా? కాదా?.. ఈ మూడు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని అడిగితే.. జవాబు చెప్పకుండా పారిపోయిన పిరికిపంద చంద్రబాబు. కమీషన్ల కక్కుర్తితో పోలవరాన్ని సర్వనాశనం చేసింది ఆయనే. ఇక ట్రాన్స్‌ట్రాయ్‌ని తప్పించి.. పోలవరం పనులను రామోజీరావు కొడుకు వియ్యంకుడికి చెందిన నవయుగకు అప్పగించి అడ్డగోలుగా దోచేశారు. సీఎం జగన్ ఆ కాంట్రాక్టును రద్దుచేసి రివర్స్ టెండరింగ్ ద్వారా 12.6 శాతం తక్కువ ధరకే 'మేఘా'కు అప్పగిస్తే.. తమ దోపిడీకి అడ్డుపడిందనే అక్కసుతో రామోజీరావు పోలవరంపై తప్పుడు రాతలు రాస్తూ ప్రభుత్వంపై బురదజల్లుతున్నారు.



నీ పొరుగువాడు నీయొద్ద నిర్భయముగా నివసించునపుడు వానికి అపకారము కల్పింపవద్దు.

– క్రైస్తవ ధర్మం

జైరాం రమేశ్ (కాంగ్రెస్ ఎంపీ)

రాయని డైరీ


మాధవ్ శింగరాజు

ఒక మనిషికి ఎలా జీవించాలని ఉందో అలా జీవించే పరిస్థితులను ఆ మనిషికి సమాజం కల్పించాలి. ఎప్పుడూ వ్యక్తులకేనా సామాజిక బాధ్యత! సమాజానికి వ్యక్తుల బాధ్యత ఉండదా?!

రాహుల్ బాబు తరఫున సమాజాన్ని నిలదీసే ఇటువంటి అనేకానేక ప్రశ్నలు నా దగ్గర ఉన్నప్పటికీ ఒక వ్యక్తిగా మాత్రమే నేను వాటిని వేయగలను కానీ.. సమాజానికి ప్రతినిధిగా ఉన్నప్పుడు వేయడానికి, నాకై నేను వేసుకోడానికి ఉండదు. రాహుల్ బాబు అడిగినప్పుడల్లా, తనకిష్టమైన ఫలూదా తినిపించడానికి వెళ్తానన్నప్పుడల్లా అమ్మమ్మగారింటికి పంపించడానికి లేదు.

రాహుల్‌బాబులో రాజకీయేచ్ఛను రగిలించడంలో విఫలం అయినందుకు సమాజం రణదీప్ సుర్జేవాలాను తొలగించి, ఆ స్థానంలో కమ్యూనికేషన్స్ హెడ్డుగా నన్ను నియమించింది. 'ఏం చేస్తావో చెయ్! రాహుల్ బాబును పార్టీ అధ్యక్షుడిగా ఉండేందుకు ఒప్పించి, పార్టీ సంక్షోభానికి ఆనందబాష్పాలతో కూడిన ఒక స్పష్టమైన ముగింపును ఇవ్వు జైరామ్..' అని నన్ను ఆదేశించింది.

ఢిల్లీలో రాహుల్‌బాబుతో కలసి అందరం ధరల పెరుగుదలపై భారీ ఎత్తున ప్రదర్శన జరుపుతున్నప్పుడు మెల్లిగా చోటు చేసుకుని నేను రాహుల్‌బాబుకు దగ్గరగా వెళ్లాను.



"ఎంతమంది జనమో చూశారా రాహుల్ బాబూ! ఈ దేశ ప్రజలు మిమ్మల్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చూడాలని కోరుకుంటున్నారు" అన్నాను.

"కానీ, నేను నాయకత్వం వహించాలని కోరుకుంటున్న పార్టీ ఇది కాదు.." అన్నారు రాహుల్ బాబు నిర్లిప్తంగా.

ఆ మాటకు గుంపులో ఎవరో గట్టిగా గాయపడినట్లున్నారు. "అయితే మీరు కోరుకుంటున్న విధంగా మీరే పార్టీని పునర్నిర్మించుకోండి రాహుల్ బాబు. మేమెవరం పార్టీలో లేకపోవడమే కదా మీకు కావల్సింది. అందర్నీ తీసేయండి. వెళ్లిపోతాం.." అన్నారు గద్గద హృదయంతో.

ధరల ప్రదర్శన తర్వాత రాహుల్ బాబును కదిలించే ప్రయత్నం మళ్లీ జరగలేదు. శనివారం రాహుల్‌బాబు ఆ చుట్టుపక్కల లేనప్పుడు సోనియాజీనే నన్ను కదిలించారు.

"మిస్త్రీ టెన్షన్‌గా ఉన్నారు రమేశ్. 'ఆగస్టు 21 నుంచి నామినేషన్‌లు. ఆగస్టు 28 ఆఖరు. రాహుల్‌బాబు నామినేషన్ వేస్తున్నారా?' అని మిస్త్రీ మళ్లీ మళ్లీ ఫోన్ చేసి అడుగుతున్నారు. ఏం చేద్దాం?" అన్నారు సోనియాజీ.

ఏ మాతృమూర్తికీ ఇంతటి సందిగ్ధస్థితి ఉండకూడదనిపించింది.

పార్టీలో పెద్దపెద్ద వాళ్లతో కనిపించవలసిన రాహుల్‌బాబు ఎప్పుడూ పార్టీలో చిన్నచిన్న వాళ్లతోనే నవ్వుతూ తుళ్లుతూ కనిపిస్తున్నారు! ఈమధ్య ప్రవీణ్ చక్రవర్తి, సచిన్‌రావ్ అనేవాళ్లతో ఎక్కువగా కలిసి తిరుగుతున్నారు. వారిలో ఒకరు డేటా సెల్ హెడ్, ఇంకొకరు ట్రైనింగ్ సెల్ హెడ్. ఇద్దరూ పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేనివారే.

మనిషికి ఎక్కడ సంతోషంగా ఉంటే అక్కడ ఉండనివ్వడం సమాజ ధర్మానికి విరుద్ధం అయినప్పుడు, సమాజం కోరుకున్నట్లు ఉండటం తన సామాజిక బాధ్యత అని మనిషి అనుకోకపోవడం సహజ ధర్మం అవుతుందా?!

ఆ సహజధర్మం ప్రకారమే రాహుల్‌బాబు నడుచుకుంటున్నారని అనుకోవాలా?

ఎదలో పూసిన ఎర్ర గులాబీ!

జనతంత్రం



వర్ధెల్లి మురళి

చందమామ లేని వెన్నెల కాయించే మాంత్రికులు రాబోతున్నారు. ఆకాశం లేని ఇంద్రధనుసును పూయించే చమత్కారులు కూడా రాబోతున్నారు. పండిత నెహ్రూ ప్రస్తావన లేకుండానే స్వతంత్ర భారత ప్రస్థానాన్ని వినిపించగల హరి కథకులు ఇప్పటికే వేంచేసి ఉన్నారు. ఇక ముందు ఇలాంటి అనేక వింతల్ని చూడవలసి ఉన్నది. అనేక విషాదాలను కూడా తట్టుకోవలసి ఉన్నది. 'క్లైమేట్ ఛేంజ్' పర్యవసానంగా శిరమెత్తిన నడిమంత్రపు తుపాను గంటకు వంద కిలోమీటర్ల వేగంతో దూసుకొస్తున్నది. ఇది రాజకీయ వాతావరణ శాస్త్రవేత్తల తుది హెచ్చరిక.



దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి డెబ్బై అయిదేళ్లు నిండిన సందర్భాన్ని అమృతోత్సవంగా జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఆ మేరకు పిలుపునిచ్చింది. ప్రజలు అద్భుతంగా స్పందించారు. పొలం పనులకు వెళ్లిన కూలి జనం కూడా ముందుగా గట్ల మీద మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. 'జనగణమన' పాడారు. జైహిందంటూ జెండాలకు వందనం చేసిన తర్వాతే పనుల్లోకి దిగారు. దండకారణ్యా మారుమూల ప్రాంతాల్లో ఒంటి మీద సరిగా గుడ్డల్లేని గిరిజన బిడ్డలు కూడా జెండా పండుగలు చేసుకున్నారు. దేశభక్తి ఏ ఒక్కడి అబ్బ సొత్తు కాదని ఢంకా భజాయించి చెప్పారు. ఈ నేల మీద మొలకెత్తిన గడ్డిపోచకు కూడా దేశభక్తిపై పేటెంట్ ఉన్నదని ఘంటాపథంగా చాటి చెప్పారు.

భావజాల వాతావరణ మార్పుల ప్రభావం ఈ ఉత్సవాల్లో అక్కడక్కడా కనిపించింది. నవభారత నిర్మాతగా పేరున్న పండిత జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిష్ఠ మీద దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ప్రభుత్వాలు, పాలక పార్టీలు కూడా పాల్గొన్నాయి. 'దేశవిభజనకు నెహ్రూయే కారకు'డంటూ భారతీయ జనతా పార్టీ విడుదల చేసిన వీడియో ఆరోపించింది. కర్ణాటకలోని బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కొన్ని పత్రికా ప్రకటనల్ని విడుదల చేసింది. అందులో నెహ్రూను మినహాయించి మిగిలిన జాతీయ నాయకుల ఫొటోలు వేశారు. కావాలనే నెహ్రూ ఫొటోను వెయ్యలేదని ఆ రాష్ట్ర బీజేపీ ప్రతినిధి ఒకరు ప్రకటించారు. అంబేడ్కర్ బొమ్మను కూడా అట్టడుగున మొక్కుబడిగా వేశారనీ, బ్రిటిష్ వారిని క్షమాభిక్ష వేడిన సావర్కర్ ఫొటో మాత్రం ప్రముఖంగా వేశారనీ విమర్శలు కూడా వచ్చాయి. నెహ్రూ చరిత్రను తెరమరుగు చేసే ప్రయత్నాలు పథకం ప్రకారమే ప్రారంభమైనట్లు కనిపిస్తున్నది.

"ఈ దేశంలో ఏ హృదయ ద్వారం తెరిచినా నువ్వు – ఈ దేశంలో ఏ దారి మలుపు తిరిగినా అక్కడ నీ పదాంకం" – అట్లాంటి నిన్ను ఈ దేశం ఎలా మరవగలుగుతుందని నెహ్రూ చనిపోయినప్పుడు రాసిన కవితలో తిలక్ ప్రశ్నిస్తాడు. అది అసాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. కానీ అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలమని కొంతమంది వీరతిలకాలు దిద్దుకొని మరీ ప్రయత్నాలు ప్రారంభించినట్టు కనిపిస్తున్నది. ఎందుకు ఈ ప్రయత్నాలు? నెహ్రూను తెరమరుగు చేసి ఏం సాధించగలరు? నెహ్రూపై కత్తి దూయడం వెనుక ఉన్నది భావజాల సంఘర్షణ కావచ్చు. దూసిన కత్తికి రెండో వైపున కూడా పదునుందని ఇటీవలి పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. పేదవర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం అమలు చేసే పథకాలను 'ఉచిత పథకాల' పేరుతో ఈసడించుకునే క్యాంపెయిన్ ఈ మధ్యనే ప్రారంభమైంది. దాదాపు ఇదే సమయంలో నెహ్రూ భావజాలాన్ని తెరమరుగు చేసే ప్రయత్నాలు యుద్ధప్రాతిపదికపై మొదలయ్యాయి. ఈ రెంటికీ మధ్యన ఉన్న సంబంధమేమిటి? అసలు నెహ్రూ భావజాలమేమిటి? ఆయన చేసిందేమిటి?

1929 డిసెంబర్‌లో జరిగిన 'లాహోర్ కాంగ్రెస్ సభ'లో మొదటిసారిగా దేశానికి 'పూర్ణ స్వరాజ్' కావాలనే డిమాండ్ ముందుకొచ్చింది. అప్పటి వరకూ డొమినియన్ హోదా ఇస్తే చాలన్న పార్టీ పంథాలో ఈ విప్లవాత్మక మార్పునకు కారకుడు ఆ సభలో పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన జవహర్‌లాల్ నెహ్రూ. స్వాతంత్ర్యం ప్రకటించే ముందు లార్డ్ మౌంట్ బాటెన్ ఒక ప్లాన్‌ను ముందుకు తెచ్చాడు. ఆ ప్లాన్ ప్రకారం ప్రావిన్స్‌ల (రాష్ట్రాల) వారీగా స్వాతంత్ర్యాన్ని ప్రకటిస్తారు. భారత రాజ్యాంగ సభలో చేరడం, చేరకపోవడమనేది వారి ఇష్టం. ఈ ప్లాన్‌ను తీవ్రంగా వ్యతిరేకించి దేశం డజన్ ముక్కలు కాకుండా కాపాడిన వారిలో ప్రథముడు జవహర్‌లాల్ నెహ్రూ.

స్వతంత్రం లభించిన తర్వాత దేశంలో ప్రజాస్వామిక విలువలు వేళ్లూనుకోవడానికీ, లౌకిక వ్యవస్థ పటిష్ఠమవడానికీ, సామాజిక న్యాయం – సామ్యవాద భావాలు వికసించడానికీ అహరహం కృషి చేసిన వ్యక్తిగా జవహర్‌లాల్ నెహ్రూ పేరు చిరస్థాయిగా నిలబడిపోతుంది. భారత్‌తో పాటు ఆ కాలంలో వలస సంకెళ్లు తెంచుకున్న అనేక దేశాలు ప్రజాస్వామిక వ్యవస్థలతో ప్రారంభమై, అచిర కాలంలోనే నియంతృత్వంలోకి జారుకున్నాయి. ఆ దేశాల జాతీయ నాయకులు అభ్యుదయ భావాలు కలిగినవారే. అయినా పతనాన్ని నిరోధించలేకపోయారు. ఇండోనేషియా, పాకిస్థాన్, పలు ఆఫ్రికా దేశాలు ఇందుకు ఉదాహరణలు. ఆ రోజుల్లో ఒక్క జూలియస్ నైరేరే (టాంజానియా) మాత్రమే పండిత నెహ్రూ మాదిరిగా ప్రజాస్వామ్య వ్యవస్థలను నిలబెట్టగలిగారు.

డచ్ వలస పాలన నుంచి ఇండోనేషియాకు విముక్తి సాధించడంలో సుకర్ణో కీలకపాత్ర పోషించారు. ఆయన నెహ్రూతో సమానంగా అంతర్జాతీయ ఖ్యాతి పొందాడు. అలీనోద్యమంలో నెహ్రూకు కుడి భుజంగా వ్యవహరించాడు. నియంతృత్వ పోకడలు పొడసూపి, పది లక్షల మంది ఊచకోతకు కారకుడై చివరకు పదవీచ్యుతుడయ్యాడు. 'నూరు పువ్వులు వికసించాలి, వెయ్యి భావాలు పోటీపడాల'ని ప్రజాస్వామిక నినాదాలిచ్చిన మావో జెడాంగ్

జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిష్ఠ మీద దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ప్రభుత్వాలు, పాలక పార్టీలు కూడా పాల్గొన్నాయి. 'దేశవిభజనకు నెహ్రూయే కారకు'డంటూ భారతీయ జనతా పార్టీ విడుదల చేసిన వీడియో ఆరోపించింది. కర్ణాటకలోని బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కొన్ని పత్రికా ప్రకటనల్ని విడుదల చేసింది. అందులో నెహ్రూను మినహాయించి మిగిలిన జాతీయ నాయకుల ఫొటోలు వేశారు. కావాలనే నెహ్రూ ఫొటోను వెయ్యలేదని ఆ రాష్ట్ర బీజేపీ ప్రతినిధి ఒకరు ప్రకటించారు. అంబేడ్కర్ బొమ్మను కూడా అట్టడుగున మొక్కు బడిగా వేశారనీ, బ్రిటిష్ వారిని క్షమాభిక్ష వేడిన సావర్కర్ ఫొటో మాత్రం ప్రముఖంగా వేశారనీ విమర్శలు కూడా వచ్చాయి. నెహ్రూ చరిత్రను తెరమరుగు చేసే ప్రయత్నాలు పథకం ప్రకారమే ప్రారంభమైనట్లు కనిపిస్తున్నది.

అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవహరించిన తీరు వివాదాస్పదమైంది. ఆయన ప్రారంభించిన సాంస్కృతిక విప్లవం జనం మెదళ్లపై కూడా నిఘా వేసి లక్షలాది మందిని హతమార్చింది.

పండిత నెహ్రూ ఇందుకు భిన్నంగా ప్రజాస్వామిక సంప్రదాయాలకు పాదు చేశారు. కొన్ని సందర్భాల్లో ఆయన కూడా లోపభూయిష్ఠంగా వ్యవహరించి ఉండవచ్చు. కానీ ఆ కాలపు తరుణ స్వతంత్ర దేశాధినేతల్లో ఒకరికి 'అత్యుత్తమ ప్రజాస్వామ్యవాది' టైటిల్ ఇవ్వాల్సి వస్తే నెహ్రూతో పోటీపడగలిగే వారెవరూ లేరు. ఇన్నాళ్లుగా ప్రజాస్వామ్యం, లౌకిక విధానాలు ఈ దేశంలో నిలబడి ఉండటానికి నెహ్రూ వేసిన పునాదులే కారణమని అందరూ అంగీకరిస్తారు. ప్రతిపక్ష నేతలలో కూడా నెహ్రూ సౌహార్దంగానే వ్యవహరించారని చెప్పేందుకు అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి.

నెహ్రూ విధానాలకు సోషలిస్టు నాయకుడు రామ్‌మనోహర్ లోహియా బద్ధవ్యతిరేకి. తీవ్రంగా విమర్శించేవాడు. ఒకసారి ఏదో ధర్నా చేసి ఆయన జైలుకు వెళ్లాడు. జైల్లో ఉన్న లోహియాకు ప్రధానిగా ఉన్న నెహ్రూ ఒక బుట్ట నిండా మామిడిపళ్లను పంపించారట. ఈ చర్య పట్ల అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ పటేల్ తీవ్ర అసహనానికి గురయ్యారు. 'జనసంఘ్' టిక్కెట్‌పై లోక్‌సభకు తొలిసారి ఎన్నికైన అటల్ బిహారి వాజ్‌పేయ్ తన విధానాలను విమర్శిస్తూ చేసే ప్రసంగాలకు నెహ్రూ ముగ్ధుడయ్యేవారట. ఒకసారి ఓ విదేశీ దౌత్యవేత్తకు వాజ్‌పేయ్‌ని పరిచయం చేస్తూ 'ఈ యువకుడు భవిష్యత్తులో దేశానికి ప్రధాని అవుతాడ'ని నెహ్రూ చెప్పారట. నెహ్రూ విధానాలను తీవ్రంగా విమర్శించే వాజ్‌పేయి వ్యక్తిగతంగా మాత్రం ఆయనను అభిమానించేవారు. ఎమర్జెన్సీ తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలై, జనతాపార్టీ అధికారంలోకి వచ్చింది. వాజ్‌పేయి విదేశాంగ మంత్రయ్యారు. తన ఛాంబర్‌లోకి వచ్చి చూసిన తర్వాత అక్కడ గతంలో ఉన్న నెహ్రూ ఫొటోను ఇప్పుడు తీసేశారని గుర్తించారు. 'పండిట్‌జీ ఫొటోను తెచ్చి ఎక్కడుందో అక్కడ మళ్లీ పెట్టండ'ని ఆదేశించారట!

స్వాతంత్ర్య ప్రకటనకు కొన్ని గంటల ముందు 'ట్రిస్ట్ విత్ డెస్టినీ' పేరుతో నెహ్రూ చేసిన ప్రసంగం చరిత్రాత్మకమైనది. ఈ ప్రసంగంలో రేఖామాత్రంగా చెప్పిన అంశాలే ఆయన భావజాలానికి తార్కిక పునాది. 'కొన్నేళ్ల కిందట (ఉద్యమ కాలంలో) మనం విధికి ఒక ఒక మాట ఇచ్చాం. ఆ మాటను ఇప్పుడు నెరవేర్చాలి. దారిద్ర్యాన్ని, అసమానతలను, అజ్ఞానాన్ని పారద్రోలాలి. ప్రతి ఒక్క కంటిలోని ప్రతి కన్నీటి చుక్కనూ తుడిచేయాలి. భారతదేశం కోసం, ప్రపంచ మానవాళి కోసం మనం కన్న కలల్ని నిజం చేసుకోవడానికి నిరంతరం కృషి చేయా'లంటూ ఉత్తేజపూరితమైన ఉపన్యాసం చేశారు. అంబేడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగంలో ఈ అభిప్రాయాలు ప్రతిఫలించాయి.

తొలి రోజుల్లో తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొన్న దేశం హరిత విప్లవాన్ని సాధించడం వెనుక అవసరమైన భూమికను నెహ్రూ సిద్ధం చేశారు. భాక్రానంగల్, హీరాకుడ్, నాగార్జున సాగర్ వంటి భారీ బహుళార్థ సాధక ప్రాజెక్టులను ప్రారంభించి వాటిని 'ఆధునిక దేవాలయాలు'గా పిలిచారు. ఇప్పుడు ప్రపంచంలో గొప్ప గొప్ప సంస్థలకు సీఈఓలుగా భారతీయులు పనిచేస్తున్నారంటూ గొప్పగా చెప్పుకుంటున్నారు. కానీ వారందరికీ విద్యాబుద్ధులు నేర్పిన ఐఐటీలు, ఐఐఎమ్‌లూ, వాటితోపాటు ప్రతిష్ఠాత్మకమైన 'ఎయిమ్స్'లాంటి విద్యాసంస్థల్ని నెహ్రూ స్థాపించారు.

హోమీ జె.బాబా, విక్రమ్ సారాబాయ్, సీడీ దేశ్‌ముఖ్, భట్నాగర్, వర్గీస్ కురియన్ వంటి మేధావులను ప్రోత్సహించి, వారి కృషితో దేశానికి అభివృద్ధి బాటలు పరిచిన దార్శనికుడు నెహ్రూ. అంతరిక్ష రంగంలో దేశాన్ని అగ్రరాజ్యాల సరసన చేర్చిన 'ఇస్రో'ను, అణ్వస్త్ర దేశంగా నిలబెట్టిన 'బార్క్'ను కూడా నెహ్రూ కాలంలోనే స్థాపించారు. దేశంలోని ప్రతిష్ఠాత్మకమైన పరిశోధనా సంస్థల్లో సింహభాగం ఆయన కాలంలోనే ఏర్పడ్డాయి. ఇవన్నీ చెప్పుకుంటూ పోతే ఒక సుదీర్ఘమైన జాబితా తయారవుతుంది.

నెహ్రూ రూపొందించిన పంచవర్ష ప్రణాళికలు అభివృద్ధిని క్రమబద్ధం చేసి దేశాన్ని నిలబెట్టాయి. పబ్లిక్ రంగ పరిశ్రమలు మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు రూపుదిద్ది అసమానతలు, అంతరాలు అడ్డగోలుగా పెరగకుండా నియంత్రించగలిగాయి. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ దోపిడీ యథేచ్ఛగా సాగిన రోజుల్లో దేశ జనాభాలోని ఒక్క శాతం అగ్రగామి శ్రీమంతుల చేతుల్లో 21 శాతం జాతి సంపద ఉండేది. నెహ్రూ విధానాల ఫలితంగా 1980 నాటికి ఒక్క శాతం జనాభా చేతిలో ఉండే జాతి సంపద 6 శాతానికి తగ్గింది. మళ్లీ ఇప్పుడు 22 శాతానికి ఎగబాకింది. 'బ్రిటీష్‌రాజ్' నుంచి 'స్వరాజ్' వైపు దేశాన్ని మళ్లించడానికి నెహ్రూ తదితర జాతీయోద్యమ నేతలు ప్రయత్నించారు. ఇప్పటి ఆధునిక నేతలు దాన్ని 'బిలియనీర్ల రాజ్' వైపు పరుగెత్తిస్తున్న వైనం మన కళ్ల ముందు కనిపిస్తున్నది. 'బ్రిటీష్ రాజ్ టు బిలియనీర్ రాజ్' పేరుతో వెలువడిన ఒక పరిశోధనా పత్రంలోని ఈ వివరాలను ఇటీవల 'ది హిందూ' పత్రికలో ప్రకటించారు.

నెహ్రూ సర్వజ్ఞుడనీ, లోపరహితుడనీ చెప్పలేము. ఆయన పాలనా కాలంలో చాలా పొరపాట్లు జరిగి ఉండవచ్చు. ముఖ్యంగా చైనాను అంచనా వేయడంలో ఆయన తప్పటడుగు వేశారు. తరుణ స్వతంత్ర దేశాలన్నీ సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. చైనాతో 'పంచశీల' ఒడంబడిక కుదుర్చుకున్నారు. మావో జెడాంగ్ ఎంత కమ్యూనిస్టో అంతే కరుడుగట్టిన నేషనలిస్టు అనే విషయాన్ని పసిగట్టలేకపోయారు. టిబెట్‌పై దురాక్రమణ చేస్తుంటే నిర్లిప్తంగా ఉండిపోయారు. ఆ పరిణామానికి వ్యతిరేకంగా ఆనాడు ప్రపంచ

పండిత నెహ్రూ ప్రజాస్వామిక సంప్రదాయాలకు పాదు చేశారు. కొన్ని సందర్భాల్లో ఆయన కూడా లోపభూయిష్ఠంగా వ్యవహరించి ఉండవచ్చు. కానీ ఆ కాలపు తరుణ స్వతంత్ర దేశాధినేతల్లో ఒకరికి 'అత్యుత్తమ ప్రజాస్వామ్యవాది' టైటిల్ ఇవ్వాల్సి వస్తే నెహ్రూతో పోటీపడగలిగే వారెవరూ లేరు. ఇన్నాళ్లుగా ప్రజాస్వామ్యం, లౌకిక విధానాలు ఈ దేశంలో నిలబడి ఉండటానికి నెహ్రూ వేసిన పునాదులే కారణమని అందరూ అంగీకరిస్తారు. ప్రతిపక్ష నేతలలో కూడా నెహ్రూ సౌహార్దంగానే వ్యవహరించారని చెప్పేందుకు అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి.

నెహ్రూ విధానాలకు సోషలిస్టు నాయకుడు రామ్‌మనోహర్ లోహియా బద్ధవ్యతిరేకి. తీవ్రంగా విమర్శించేవాడు. ఒకసారి ఏదో ధర్నా చేసి ఆయన జైలుకు వెళ్లాడు. జైల్లో ఉన్న లోహియాకు ప్రధానిగా ఉన్న నెహ్రూ ఒక బుట్ట నిండా మామిడిపళ్లను పంపించారట. ఈ చర్య పట్ల అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ పటేల్ తీవ్ర అసహనానికి గురయ్యారు. 'జనసంఘ్' టిక్కెట్‌పై లోక్‌సభకు తొలిసారి ఎన్నికైన అటల్ బిహారి వాజ్‌పేయ్ తన విధానాలను విమర్శిస్తూ చేసే ప్రసంగాలకు నెహ్రూ ముగ్ధుడయ్యేవారట. ఒకసారి ఓ విదేశీ దౌత్యవేత్తకు వాజ్‌పేయ్‌ని పరిచయం చేస్తూ 'ఈ యువకుడు భవిష్యత్తులో దేశానికి ప్రధాని అవుతాడ'ని నెహ్రూ చెప్పారట. నెహ్రూ విధానాలను తీవ్రంగా విమర్శించే వాజ్‌పేయి వ్యక్తి గతంగా మాత్రం ఆయనను అభిమానించేవారు.

దేశాలను నెహ్రూ కూడగట్టి ఉన్నట్లయితే ప్రస్తుత ప్రపంచ ముఖచిత్రం మరో రకంగా ఉండేదన్న అభిప్రాయాలు కూడా ఉన్నాయి. చైనాతో యుద్ధం చేదు అనుభవాన్ని మిగిల్చింది. ఆ బెంగే ఆయన మరణానికి కూడా కారణమైంది.

పదిహేడేళ్ల సుదీర్ఘ పాలనలో దేశీయంగా కూడా నెహ్రూ కొన్ని తప్పటడుగులు వేసి ఉండొచ్చు. కానీ స్థూలంగా చెప్పాలంటే ఆయన ఆధునిక భారత నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీ నెంబర్ వన్. దేశాన్ని అభివృద్ధి పట్టాలు ఎక్కించినవాడు. ప్రజాస్వామ్య వ్యవస్థ పతనమవకుండా కాపాడినవాడు. లౌకిక భావాలను సమాజం గుండెల నిండా నింపినవాడు. సమతాభావాలకు జైకొట్టినవాడు. మనిషిని ప్రేమించినవాడు. ఈ దేశపు మట్టిని ప్రేమించినవాడు. ఆయన పటేల్ విగ్రహమంత పెద్ద విగ్రహాన్ని పెట్టకపోవచ్చు కానీ ప్రపంచ కార్పొరేట్ రంగాన్ని ఏలుతున్న మేధావులను తయారు చేసిన ప్రతిష్ఠాత్మక విద్యాలయాలను స్థాపించారు. ఆయన రామ మందిరాన్ని నిర్మించకపోవచ్చు కానీ ఆధునిక దేవాలయాల నిర్మాణానికి ఆద్యుడు. ఛాందస భావాలకు బద్ధవిరోధి. శాస్త్రీయ ఆలోచనా రీతులకూ, సైంటిఫిక్ టెంపర్‌కూ కేరాఫ్ అడ్రస్ – పండిత నెహ్రూ. ఇప్పుడా చిరునామాను చెరిపేస్తారట! కోటు మీద అలంకరించుకున్న గులాబీ పువ్వును పీకి పారేయొచ్చు. కానీ ఎద ఎదలో పూసిన ఎర్రగులాబీలను పీకేయడం ఎలా సాధ్యం?

vardhelli1959@gmail.com

ఇండియాపై పందెం కాసిన సాహసవంతుడు



హర్ష్ గోయెంకా

రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా నా ఇరుగింటివాడే. ఉత్సాహం ఉరకలెత్తే మనిషి. ఈ మధ్యే కలిశా. కొంచెం నలతపడ్డట్టు కనిపించాడు. ఎలా ఉన్నారని అడిగితే, ఠకీమని 'మై ఠీక్ హూ' అన్న సమాధానం వచ్చింది. కానీ దశాబ్దాలపాటు ఇరుగు పొరుగుగా ఉన్న మా అపార్ట్‌మెంట్ భవనంలో ఇకపై ఆ కంచు కంఠం వినిపించదు.

రాకేశ్ కుటుంబ నేపథ్యం సాధారణమైందే. తండ్రి ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో పని చేసేవారు. కొడుకు మంచి ఛార్టెర్డ్ అకౌంటెంట్ అవుతాడని ఆశించాడు. అయితే రాకేశ్ మంచి సీఏ అవడమే కాదు... స్టాక్ మార్కెట్‌ను శాసించగల స్థాయికి చేరతాడనీ, వందల మంది ఆరాధించే, అనుసరించే షేర్ గురువుగా ఎదుగుతాడనీ ఆ తండ్రి కూడా ఊహించి ఉండడు. అట్లాంటి వ్యక్తి అయిన నా మిత్రుడు దూరమయ్యాడన్న బాధ ఒకవైపు ఉండనే ఉంది. అదే సమయంలో అతడి జ్ఞాపకాలూ సన్నిహితుడు వెంటాడుతున్నాయి.

ఒకరకంగా రాకేశ్ ఓ మాటల మాంత్రికుడని చెప్పాలి. ఆయన పలికే ప్రతి మాటనూ శ్రద్ధగా విని, ఆయన బాగుండాలని కోరుకున్నవాళ్లు ఎందరో. అహ్మదాబాద్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ గతంలో ఓ సెమినార్ ఏర్పాటు చేసి పాల్గొనాల్సిందిగా రాకేశ్‌ను ఆహ్వానించింది. అయితే అతడిని కలిసేందుకు వచ్చిన జనాలను నియంత్రించేందుకుగానూ ప్రవేశ రుసుమును ఐదు వేల రూపాయలుగా నిర్వాహకులు ప్రకటించాల్సి వచ్చిందంటే అతడి జనాదరణ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడో మాట చెప్పుకోవాలి. రాకేశ్‌ది చాలా ఉదార స్వభావం. స్టాక్ మార్కెట్ సలహాలు బోలెడు ఉచితంగానే ఇచ్చేసేవాడు. అతడి దృష్టిలో పెట్టుబడులు పెట్టేవాళ్లు అప్పుడప్పుడూ తమ జేబులు ఖాళీ చేసుకోవాలి. అలా చేస్తేనే మళ్లీ అవి నిండుతాయని నమ్మేవాడు. ఇలా రిస్క్ తీసుకునే తత్వం అతడి వైఖరిలోనూ స్పష్టంగా కనిపించేది. పెట్టే పెట్టుబడులు ధైర్యంగా పెట్టేవాడు. ఆటుపోట్లు ఎదురైనా ఏమాత్రం తగ్గేవాడు కాదు.

రాకేశ్ ఈమధ్యే 'ఆకాశ' పేరుతో ఓ విమానయాన సంస్థను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఒకానొక సందర్భంలో అతడితో మాట్లాడుతూ కోటీశ్వరులను లక్షాధిపతులుగా మార్చిన రంగంలో ఎందుకు డబ్బులు పోస్తున్నావని అడిగా. రాకేశ్ నవ్వుతూ ఇచ్చిన సమాధానమేమిటో తెలుసా? "నాకు గతంపై నమ్మకం లేదు. గతంలో చేసిన తప్పుల నుంచి నేర్చుకుంటా. ప్రస్తుత ట్రెండ్ ఏమిటన్నది అంచనా వేస్తా. అందుకు తగ్గట్టుగానే డబ్బులు పెట్టుబడి పెడతా" అని! భారత్ వృద్ధి పథంలో ఉండనీ, పర్యాటకంతోపాటు ఇతర రంగాల్లోనూ డిమాండ్ పెరగనుందన్న అంచనా రాకేశ్‌ది.

ఇతరుల వైఫల్యాల నుంచి గుణపాఠాలు నేర్చుకోవడమూ రాకేశ్ నైజమని చెప్పాలి. కానీ అతడు భారత్ విజయంపై పందెం కాశాడు. బ్రాండ్ల విషయంలో అందరికంటే ముందు ఎక్కువ



నివాళి

రాకేశ్ ఝున్‌ఝున్‌వాలా (5 జూలై 1960- 14 ఆగస్ట్ 2022)

సాధికారత సాధించింది కూడా రాకేశ్ మాత్రమే. టైటాన్ గురించి తరచూ చెబుతూండేవాడు. బ్రాండ్‌ను మాత్రమే చూసి తాను అందులో పెట్టుబడి పెట్టగలనని అనేవాడు. నా స్నేహితుడి కంపెనీ బోర్డులో సభ్యుడిగా చేరాడు రాకేశ్. రావడం రావడంతోనే తన వ్యూహాలతో కంపెనీ విస్తరణను చేపట్టాడు. డిజిటల్ టెక్నాలజీలను అందుబాటులోకి తెచ్చాడు. ఫలితంగా ఒకప్పటి ఆ చిన్న కంపెనీ ఇప్పుడు వందకోట్ల డాలర్ల సంస్థగా (యూనికార్న్) ఎదిగింది.

రాకేశ్ ఆలోచనలు సరళంగా, సంప్రదాయాలకు కట్టుబడి ఉండేవి కావు. గందరగోళ పరిస్థితుల్లోనే వృద్ధి నమోదవుతుందని తరచూ అనేవాడు. ఎంత కష్టపడాలో అంతే ఉల్లాసంగానూ గడపాలన్నది రాకేశ్ సిద్ధాంతం. "విజయం తాత్కాలికమైంది. కాలంతోపాటు కరిగిపోయేది" అని నమ్మేవాడు. రాకేశ్ గొంతు కొంచెం పెద్దదే. ఎక్కడ ఉన్నా మాటను బట్టే అతడిని గుర్తించవచ్చు. అయితే తన ఆరోగ్యం గురించి మాత్రం పెద్దగా పట్టించుకునే వాడు కాదు. రోజంతా పడ్డ కష్టాన్ని మరచిపోయేందుకు అతడు చేసే ప్రయత్నాల్లో ఆరోగ్యంపై శ్రద్ధ మరుగున పడిపోయింది. రాకేశ్ పాల్గొన్న పార్టీలన్నింటిలోనూ సందడి ఎక్కువగా ఉండేది. సందర్భం ఏదైనా ఏమాత్రం శషభిషలు, సంకోచాలు లేకుండా ఎంజాయ్ చేసేవాడు. ఒకసారి తన పుట్టినరోజు జరుపుకొనేందుకు రెండు వందల మంది మిత్రులను తీసుకుని మారిషస్ వెళ్లాడు. ఒకవైపు కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తూంటే.. రాకేశ్ జూమ్ కాల్స్‌లో కమెడియన్లను పెట్టుకుని మరీ ఆనందంగా గడిపాడు. అప్పట్లో దీని గురించి పెద్ద దుమారమే రేగింది.

ఇప్పుడు నేనున్న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ పక్కనే రాకేశ్ ఓ భారీ భవంతిని కడుతున్నాడు. ఆ ఇంట్లోకి వెళ్లాలన్న ఆశ నెరవేరకుండానే పరలోకానికి చేరాడు. రాకేశ్ స్థాపించిన కంపెనీ "రేర్ ఎంటర్‌ప్రైజ్" పేరులో ఉన్నట్టే దాన్ని ఓ అరుదైన సంస్థగా తీర్చిదిద్దేందుకు తన జీవితకాలం మొత్తం శ్రమించాడు. దలాల్ స్ట్రీట్ పెట్టుబడిదారులు మొదలుకొని, దేశం మూలమూలల్లోని సాధారణ పెట్టుబడిదారులు కూడా రాకేశ్‌ను మరువలేరు. ఈ మార్కెట్ గురువును గౌరవాభిమానాలతో గుర్తు చేసుకుంటారు. నారింజ, ఊదా రంగుల్లోని 'ఆకాశ' విమానం ఎగిరిన ప్రతిసారీ రాకేశ్ స్ఫూర్తిని స్మరించుకుంటారు. రాకేశ్ మాట ఒకటి నాకు ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది: "చేయాలనుకున్నది, కలలు కన్నది ఏదైనాసరే మొదలుపెట్టు. భయం లేకుండా చేసే పనుల్లో ఓ అద్భుతమైన శక్తి ఉంది." మిత్రుడా! శాశ్వత నిద్రలో నీకు సాంత్వన చేకూరుగాక! బతికినంత కాలం ఉత్సాహంతో ఉరకలెత్తావు. నీ తదుపరి ప్రయాణమూ అదే విధంగా సాగిపోనీయ్!!

వ్యాసకర్త ప్రముఖ పారిశ్రామిక వేత్త

అక్షరాల్లో కనువిందు

తిరుమల అనగానే శ్రీవారి ఆలయమే గుర్తుకు వస్తుంది. ఈ ఆలయం ఉన్న శేషాచలం కొండలలోని అంతులేని ఎర్ర చందనం సంపద గుర్తుకు వస్తుంది. ఆ శేషాచలం కొండల్లో దాగున్న అద్భుతమైన తీర్థాలు, లోయలు, సెలయేళ్ళు, జలపాతాలు, అరుదైన వనమూలికలు, వృక్ష సంపద –అద్భుతమైన సౌందర్యాన్ని ఆస్వాదించడం అనిర్వచనీయమైన అనుభూతినిస్తుంది.

శేషాచల 'తాంత్రికలోయ' మనల్ని మంత్రముగ్ధులను చేస్తుంది. అంబరాన్ని తాకే 'తుంబురు' సొగసును దర్శిస్తాం. కొండగుప్పెట్లో బందీ అయిన 'శేషతీర్థం'లో మునిగి తేలుతాం. పురాతనమైన 'శ్రీవారి మెట్టు' దారిలో అలవోకగా నడి చేస్తాం. సీమ నయాగరా 'గుంజన జలపాతం'లోకి దూకేస్తాం. నల్లమల 'బిలం గుహ'లోకి దూరిపోతాం. చరిత్ర యుగపు



మానవుడు నివసించిన 'యుద్ధగళ'ను వింటాం. 'లంకమల కొండల' రాతి సితార్‌పై జల స్వరాలను వింటాం. చంద్రగిరి దుర్గంతోపాటు, రాహుల్ సాంకృత్యాయన్ సందర్శించిన క్రీస్తు పూర్వం 2, 3 శతాబ్దాల నాటి గుడిమల్లాన్ని దర్శిస్తాం. నెలకోనలోని వెన్నెల వానలో తడిసి ముద్దయిపోతాం. గత 25 ఏళ్లుగా శేషాచలం కొండల్లో తిరుగుతూ తాను ఆస్వాదించిన ఈ విశేషాలను అక్షర రూపంలో 'తిరుమల దృశ్య కావ్యం'గా తెచ్చారు రాఘవ శర్మ.

– డాక్టర్ ఏ. గాయత్రి, ఎస్వీ యూనివర్సిటీ

(ఎస్వీయూనివర్సిటీ లైబ్రరీలో నేడు 'తిరుమల దృశ్య కావ్యం' ఆవిష్కరణ సందర్భంగా)

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, శ్రావణమాసం, తిథి: బ.దశమి తె.3.59 వరకు (తెల్లవారితే సోమవారం), తదుపరి ఏకాదశి నక్షత్రం: రోహిణి ఉ. 6.44 వరకు, తదుపరి మృగశిర, వర్జ్యం: ప.12.54 నుండి 2.04 వరకు, దుర్ముహూర్తం: సా.4.38 నుండి 5.30 వరకు, అమృతఘడియలు: రా.11.24 నుండి 1.10 వరకు, సూర్యోదయం: 5.47, సూర్యాస్తమయం: 6.20, రాహుకాలం: సా.4.30 నుంచి 6.00 వరకు, యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు.

వరసిద్ధుని దర్శనానికి వేళాయె

- నేడు మహా కుంభాభిషేక మహోత్సవం
- ఈ నెల 31 నుంచి గణనాథుని బ్రహ్మోత్సవాలు


విద్యుత్ దీప కాంతుల్లో కాణిపాకం ఆలయం

యాదమరి: కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఐదు నెలల తర్వాత స్వయంభు వరసిద్ధుని దర్శన భాగ్యం ఈ నెల 21 నుంచి లభించనుంది. రూ.10 కోట్లతో ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది మార్చి 27 నుంచి గర్భాలయ మూలమూర్తి స్వయంభు దర్శనం నిలిపివేశారు. నవగ్రహ మండపం వెనుక భాగంలో బాలాలయం నిర్మించారు. అత్తికొయ్యతో వినాయక స్వామి ప్రతిమను సిద్ధం చేశారు. ఆ రోజు నుంచి శనివారం వరకు దాదాపుగా ఐదునెలల పాటు భక్తులకు బాలాలయంలోనే స్వామి దర్శనం లభించింది. ఇక కుంభాభిషేకం క్రతువు ముగిసిన తర్వాత ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి కొత్త ఆలయంలోని స్వయంభు మూలవిరాట్టు దర్శనానికి భక్తులను అనుమతిస్తామని ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈవో సురేష్‌బాబు తెలిపారు. ఈ నెల 31 నుంచి కాణిపాకం వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు ఆరంభం కానున్నాయి. మొత్తం 21 రోజుల పాటు వివిధ వాహన సేవల్లో స్వామివారు ఆలయ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమివ్వనున్నారు.



ఏదీ ఆ రుచి? ఆ అమోఘమైన రుచి ఏమైనట్టు? అద్భుతమైన ఆ రుచి ఎటు పోయినట్టు? పుస్తెలు అమ్మైనా పులస తినాలంటారే.. అసలు ఈ ఏడాది పులసల జాడేది? అవి లేకుంటే జిహ్వా చాపల్యం తీరేదెలా? మైమరపించే ఆ రుచిపై మోజు తీరేదెలా? పులసమ్మా.. పులసమ్మా.. ఏమైతివే? ఎటు పోతివే? కాసింత కానరావే..!

పులసా.. పలకవే!

- గోదావరిలో కానరాని పులసల జాడ
- సీజన్ ముగుస్తున్నా వలకు చిక్కని చేప
- వరద ఉధృతికి ఎదురీదలేక వెనక్కి..
- 'పులస' ప్రియులకు ఈ ఏడాది నిరాశ

సాక్షిప్రతినిధి, కాకినాడ : గోదావరి వరద ఉధృతి పులసను ఓడించింది. లక్షలాది క్యూసెక్కుల ప్రవాహానికి ఎదురీదలేక పులస తలవంచింది. సముద్రంలో ఇలసలు గోదావరికి ఎదురీదుతూ పులసలుగా మారతాయి. జూలై – ఆగస్టు నెలల మధ్య పులసల సీజన్. ఆగస్టు వచ్చి మూడు వారాలు గడచినా గోదావరి తీరంలో పులసల జాడ లేదు. మత్స్యకారుల వలకు చిక్కడం లేదు. దీంతో పులసలంటే పడిచచ్చే మాంసాహార ప్రియులు ఉసూరుమంటున్నారు. పులసల సీజన్‌లో మూడొంతులు గోదావరికి వరదలతోనే గడిచిపోయింది. మునుపెన్నడూ లేని స్థాయిలో జూలైలో వరదలు గోదావరిని ముంచెత్తాయి. అదే వరద ఒరవడి ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. దీంతో సముద్రంలోని ఇలసలు గోదావరికి ఎదురీదలేక వెనక్కి పోతున్నాయని మత్స్యకారులు చెబుతున్నారు. గోదావరిలో ఆగస్టు 10 నుంచి మొదటి, రెండో ప్రమాద హెచ్చరికలు కొనసాగుతున్నాయి. వరద ఉధృతి తీవ్రంగా ఉండటమే పులసలు రాకపోవడానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. సముద్రంలో ఉండే ఇలస(హిల్సా)చేప పునరుత్పత్తి కోసం ఎదురీదుతూ గోదావరికి వచ్చే సరికి పులస అవుతుంది. గోదావరి నుంచి సముద్రానికి వచ్చే నీటి ప్రవాహాన్ని తట్టుకుని ఈదుకుంటూ రావాలి. లక్షన్నర నుంచి మూడు లక్షల క్యూసెక్కులు స్థాయిలో గోదావరి నుంచి సముద్రానికి నీటి విడుదల ఉంటే.. సముద్రం వైపు నుంచి విలసలు గోదావరికి రాగలుగుతాయి. ఆగస్టులో వరదలు మొదటి పది రోజులు మూడు లక్షలు, అప్పటి నుంచి 20-8-2022 వరకు ఏ రోజూ 10 లక్షల క్యూసెక్కులకు తక్కువ కాకుండా మిగులు జలాల (వరద నీరు)ను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. అలా రోజూ లక్షల క్యూసెక్కుల నీరు సముద్రానికి చేరుతుంటే.. ఆ నీటి ఉధృతిని తట్టుకుని విలసలు సముద్రం నుంచి గోదావరికి ఎదురీదలేకపోతున్నాయి. అలాగే గోదావరి, బంగాళాఖాతం కలిసే సీ మౌత్(నదీ ముఖద్వారం వద్ద)లు మొగలు పూడుకుపోవడం కూడా పులస రాకకు అడ్డుగా మారి ఉండొచ్చని మత్స్యశాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో విలసలు గోదావరి వైపు రాకుండా పశ్చిమ బెంగాల్, ఒడిశా వైపు తరలిపోతున్నాయి.

ఆ రుచికి.. ఈ రుచికి అసలు పొంతనే లేదు

గోదావరిలో పులసలు లభించకపోవడంతో ఒడిశా సముద్ర జలాల్లో లభిస్తున్న విలసలను గోదావరి జిల్లాలకు తెచ్చి జోరుగా విక్రయిస్తున్నారు. ఒడిశా నుంచి ఎదుర్లంక, యానాం, కోటిపల్లి తదితర ప్రాంతాలకు వ్యాన్‌లలో తీసుకొచ్చి మరీ అమ్ముతున్నారు. అరకిలో విలస రూ.1,000 నుంచి రూ.1,500 పలుకుతోంది. అంతగా రుచి లేకున్నా పులస ప్రియులు అలా సర్దుకుపోతున్నారు. గోదావరిలో లభించే పులస రుచికి, ఈ విలస రుచికి అసలు పొంతనే లేదంటున్నారు. గత సీజన్‌లో పులసలు ఒక్కోటి కిలో నుంచి నాలుగైదు కిలోల పరిమాణంలో లభించేవి. ధర రూ.10 వేలకు పైనే పలికేది.

ఎదురీదలేక..



గోదావరికి ఉధృతంగా వరదలు రావడంతో పులసలు ఎదురీదలేకపోతున్నాయి. దీంతో గోదావరిలో పులసలు కానరావడం లేదు. ప్రస్తుతానికి ఒడిశాలో దొరికిన విలసలను అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాం.
– నాటి పార్వతి, మత్స్యకార మహిళ, యానాం.

విచక్షణ రహిత వేటతో పులసలకు ప్రమాదం



విచక్షణ రహితంగా సాగుతున్న వేట కారణంగానే గోదావరిలో పులసల సంఖ్య నానాటికీ తగ్గిపోతుంది. గతంలో దాదాపు ఆరు కిలో మీటర్ల మేర మాత్రమే సముద్రంలో వేట సాగేది. ప్రస్తుతం ఆధునిక బోట్లు, వలల కారణంగా వంద కిలో మీటర్లు కూడా వేట సాగుతోంది. ఫలితంగా పలు రకాల చేపలు అంతరించిపోతున్నాయి. అందులో పులస జాతి కూడా ఉంది.
– పీవీ కృష్ణారావు, అసిస్టెంట్ డైరెక్టర్, ఫిషరీస్, రాజమహేంద్రవరం

తిరుమలలో వేడుకగా ఉట్లోత్సవం



తిరుమల: శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా తిరుమలలో శనివారం ఉట్లోత్సవం వేడుకగా జరిగింది. శ్రీవేంకటేశ్వరస్వామికి గోకులాష్టమి ఆస్థానం నిర్వహించిన మరునాడు ఉట్లోత్సవాన్ని(శిక్యోత్సవం) నిర్వహించడం ఆనవాయితీ. శ్రీమలయప్పస్వామి బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో తిరుచ్చిపై తిరువీధుల్లో ఊరేగుతూ పలు ప్రాంతాల్లో ఉట్లోత్సవాన్ని తిలకించారు. ముందుగా శ్రీమలయప్ప స్వామి, శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు ఊరేగింపుగా శ్రీ పెద్దజీయర్ మఠానికి వేంచేపు చేసి ఆస్థానం చేపట్టారు. ఆ తరువాత హథీరాంజీ మఠానికి, కర్ణాటక సత్రాలు తదితర ప్రాంతాల్లో ఉట్లోత్సవం నిర్వహించారు. శ్రీవారి ఆలయం ఎదుట ఉట్లోత్సవం ఉత్సాహంగా జరిగింది. సాయంత్రం నుంచి రాత్రి వరకు ఆద్యంతం కోలాహలంగా ఉట్లోత్సవం సాగింది.

గుండెకోతను భరించి...

- బ్రెయిన్ డెడ్ అయిన భార్య అవయవాలు దానం చేసిన భర్త
- దుఃఖాన్ని దిగమింగి తండ్రిని ఒప్పించిన కుమార్తె
- ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఇద్దరు రోగులకు కొత్త జీవితం

సాక్షి, అమరావతి : హాయిగా సాగిపోతున్న వారి జీవితంలో రోడ్డు ప్రమాదం కల్లోలం సృష్టించింది. ఒక మహిళను జీవచ్ఛవంగా మార్చివేసింది. ఇక తన భార్య జీవించడం అసాధ్యమని తెలిసిన ఆమె భర్త గుండెనిండా బాధ ఉన్నా, ప్రాణాపాయస్థితిలో ఉన్న ఇద్దరిని కాపాడేందుకు ముందుకొచ్చారు. తన భార్య అవయవాలను దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. చిలకలూరిపేట పట్టణానికి చెందిన గుంటి నాగేశ్వరరావు, వెంకటేశ్వరమ్మ(58) దంపతులకు ఇద్దరు కుమార్తెలు. ఒక కుమార్తె హిమశైలుష అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తుండగా, మరో కుమార్తె డాక్టర్ బిందుమాధవి విజయవాడ రమేష్ ఆస్పత్రిలోని క్రిటికల్ కేర్ విభాగంలో వైద్యురాలిగా సేవలందిస్తున్నారు. నాగేశ్వరరావు, వెంకటేశ్వరమ్మ, మరో ఇద్దరు కలిసి ఈ నెల 13న కారులో ప్రయాణిస్తుండగా చిలకలూరిపేట వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో తలకు తీవ్ర గాయాలైన వెంకటేశ్వరమ్మను స్థానిక ఆస్పత్రిలో చేర్పించారు. నాలుగురోజుల తర్వాత ఆమె పరిస్థితి విషమించడంతో ఈ నెల 17న మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని రమేష్ ఆస్పత్రికి తరలించారు. అయితే 18న వెంకటేశ్వరమ్మ బ్రెయిన్ డెడ్ అయినట్లు డాక్టర్లు ప్రకటించారు.


వెంకటేశ్వరమ్మ

కుమార్తె చొరవతో...

ఒకవైపు తన తల్లి వెంకటేశ్వరమ్మకు బ్రెయిన్ డెడ్ అయిన బాధ, మరోవైపు డాక్టర్‌గా తల్లి అవయవాలతో మరొకరి ప్రాణం నిలపాలన్న సంకల్పం.. తీవ్ర మానసిక సంఘర్షణ పడుతూనే డాక్టర్ బిందుమాధవి తన తల్లి అవయవదానానికి తండ్రిని ఒప్పించారు. వెంకటేశ్వరమ్మ నుంచి శుక్రవారం రెండు కిడ్నీలు స్వీకరించిన వైద్యులు సీనియారిటీ ప్రకారం ఒక కిడ్నీని రమేష్ ఆస్పత్రిలోని రోగికి, మరొకదాన్ని ఆయుష్ ఆస్పత్రిలోని రోగికి అమర్చి వారి జీవితాల్లో కొత్త వెలుగులను నింపారు. లివర్, లంగ్స్, గుండెను గుంటూరు మెడికల్ కాలేజీకి తరలించారు. అవయవదానం చేసేవరకు బ్రెయిన్ డెడ్ అయిన తల్లిని కుమార్తె బిందుమాధవి దగ్గరుండి వైద్య సేవలు అందిస్తూ జాగ్రత్తలు తీసుకున్నారు. అవయవదానానికి ముందుకు వచ్చిన వెంకటేశ్వరమ్మ భర్త నాగేశ్వరరావును, కుమార్తెలు హిమ శైలుష, డాక్టర్ బిందు మాధవిని జీవన్‌దాన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు అభినందించారు. ప్రజలు అవయవదానంపై అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు.

ప్రసాదానికి త్వరలో ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్

జారీ చేయనున్న కేంద్ర ఫుడ్ సేఫ్టీ విభాగం

సాక్షి, అమరావతి: దేవదాయ శాఖ పరిధిలోని 11 ప్రముఖ ఆలయాల్లో భక్తులకు పంచిపెట్టే ప్రసాదాలకు కేంద్ర ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ సర్టిఫికెట్లు దక్కబోతున్నాయి. కేంద్ర ఫుడ్ సేఫ్టీ విభాగం ఇటీవల ప్రసాదాల నాణ్యత ఆధారంగా భోగ్(దేవునికి సమర్పించే పరిశుభ్రమైన నైవేద్యం) పేరుతో సర్టిఫికెట్లు జారీ చేసే విధానానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో శ్రీశైలం, శ్రీకాళహస్తి, బెజవాడ దుర్గగుడి, సింహాచలం, కాణిపాకం, అన్నవరం, పెనుగంచిప్రోలు, విశాఖపట్నం కనకమహాలక్ష్మి, కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి, మహానంది, ద్వారకా తిరుమల ఆలయాల్లోని ప్రసాదాలకు సర్టిఫికెట్ జారీ చేసేందుకు ఫుడ్ సేఫ్టీ విభాగం ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో 11 ప్రధాన ఆలయాల ఈవోలు ప్రసాదాలకు భోగ్ సర్టిఫికెట్ కోసం వెంటనే ఫుడ్ సేఫ్టీ విభాగానికి దరఖాస్తు చేయాలని దేవదాయ శాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్ శనివారం ఆదేశాలిచ్చారు.

'రాష్ట్రాభివృద్ధికి బాటలు వేస్తున్న సీఎం'

తాడికొండ: అమరావతికి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసినా రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్ బాటలు వేస్తున్నారని బహుజన పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో 3 రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 692వ రోజుకు చేరుకున్నాయి. పలువురు మాట్లాడుతూ అమరావతి పేరుతో అధికారం అడ్డుపెట్టుకొని లక్షల కోట్లు చంద్రబాబు దోపిడీ చేశారన్నారు.

ఆలస్యానికి లీవ్ అవసరం లేదు

- అటెండెన్స్ యాప్ సమస్యలు పరిష్కారం
- ఎమ్మెల్సీ కల్పలత

సాక్షి, అమరావతి: విద్యా శాఖ మంత్రి ఇచ్చిన హామీ మేరకు నిమిషం ఆలస్యానికి కూడా లీవు పెట్టాల్సిన అవసరం లేదని, సీఎల్ అంశం గతంలో మాదిరి పాత పద్ధతిలోనే ఉంటుందని ఎమ్మెల్సీ కల్పలత పేర్కొన్నారు. శనివారం ఒక ప్రకటన చేస్తూ సింగిల్ టీచర్ స్కూళ్లలో పాత పద్ధతే తదుపరి ఆదేశాలు వచ్చేవరకు కొనసాగుతుందన్నారు. 'ఏ ఒక్కరి మొబైల్‌లో ఉన్న సమాచారానికి ఇబ్బంది రాదు. సీఎల్‌కు సంబంధించి గతంలో ఉన్న నిబంధనలే ఉంటాయని స్పష్టత ఇచ్చినందున దీనికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కూడా త్వరలోనే ఇస్తామనే హామీ మేరకు అందరం సహకరిద్దాం. ఈ నెలాఖరు వరకు నూతన పద్ధతిలో హాజరు నమోదు చేశాక ఇంకా ఏమైనా సమస్యలు ఎదురైతే విద్యాశాఖ మంత్రికి, అధికారులకు నివేదిస్తే సమస్యను తీర్చగలరు' అని వివరించారు.

శ్రీవారి దర్శనానికి 15 గంటలు

తిరుమల: తిరుమలలో శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. క్యూలైన్‌లో భక్తులకు ఎప్పటికప్పుడు అన్నపానీయాలను టీటీడీ అందిస్తోంది. దర్శనానికి 15 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్ట్‌మెంట్‌లు నిండి ఉన్నాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 64,438 మంది స్వామి వారిని దర్శించుకున్నారు. 34,361 మంది తలనీలాలు సమర్పించారు. హుండీలో రూ.4.53 కోట్లు వేశారు.

స్వామి వారి సేవలో ప్రముఖులు

శ్రీవారిని శనివారం ఛత్తీస్‌గఢ్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరూప్ కుమార్ గోస్వామి, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్, తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఎం.వేలుమణి, ఏపీ రాష్ట్ర మంత్రి దాడిశెట్టి రాజా, సినీ నటుడు నిఖిల్, కార్తికేయ-2 చిత్ర యూనిట్ దర్శించుకున్నారు.

108లో 'రుయా'కు శిశువు తరలింపు


108లో చిన్నారి

లబ్బీపేట (విజయవాడ తూర్పు): పుట్టుకతోనే గుండెలో రంధ్రం ఉన్న విజయవాడ గుణదలకు చెందిన 5 రోజుల శిశువును మెరుగైన వైద్యానికి విజయవాడ నుంచి తిరుపతి రుయా ఆస్పత్రికి 108లో తరలించారు. సాధారణంగా 108 వాహనాలు జిల్లా పరిధిలోని ఆస్పత్రులకు, అత్యవసరమైతే పొరుగు జిల్లాలకు వెళ్తుంటాయి. కానీ, ఐదు రోజుల చిన్నారికి వైద్యం కోసం 450 కి.మీ దూరంలోని ఆస్పత్రికి తరలించి మానవత్వానికి హద్దులు లేవని చాటుకున్నారు 108 సిబ్బంది. 108 ఎన్టీఆర్ జిల్లా మేనేజర్ సురేష్ తెలిపిన వివరాల మేరకు..చిన్నారికి గుండెలో రంధ్రం ఉండటంతో శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారగా..తొలుత గుంటూరులోని ఓ ఆస్పత్రికి తీసుకువెళ్లి, అక్కడి నుంచి విజయవాడలోని ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యం ఉచితంగా చేయడం కుదరదని, తిరుపతి రుయాలో దీనికి వైద్యం అందుబాటులో ఉందని చెప్పారు. దీంతో శనివారం వేకువజామున 4 గంటల సమయంలో బాలిక తండ్రి 108కు కాల్ చేశాడు. తిరుపతి రుయాకు 5 రోజుల శిశువును తరలించాలని చెప్పడంతో విషయాన్ని 108 సిబ్బంది జిల్లా మేనేజర్ సురేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన నియోనటల్ అంబులెన్స్‌ను శిశువు ఉన్న ఆస్పత్రి వద్దకు పంపించారు. బిడ్డను ఇంక్యుబేటర్‌లో ఉంచి ఉదయం 5 గంటలకు బయలుదేరిన అంబులెన్స్ 11 గంటలకు రుయాకు చేరుకుంది. శిశువును పీడియాట్రిక్ కార్డియాలజీ విభాగంలో చేర్పించినట్లు సురేష్ తెలిపారు.


ఈ బిడ్డ.. బంగారు కొండ!


వజ్రమ్మతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

కృష్ణాజిల్లా అవనిగడ్డ రెండవ వార్డులో శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో నల్లూరి వజ్రమ్మ అనే వృద్ధురాలు సీఎం జగన్ ఫొటోను చూసి 'ఈ బిడ్డ.. బంగారు కొండ' అంటూ సంబరపడిపోయింది. స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు.. ప్రభుత్వ పథకాల బ్రోచర్ చూపిస్తూ.. 'బామ్మ గారూ.. మీకు పింఛన్ ఇస్తున్నది ఎవరో తెలుసా?' అని అడిగారు. 'నాకు ఆయనెందుకు తెలియదయ్యా.. మా బంగారు కొండ జగన్.. మా లాంటి వారిని ఆదుకునేందుకు ఆ దేవుడు పంపించిన మా మనవడు' అని సంతోషంగా చెబుతూ కరపత్రంలోని జగన్ చిత్రాన్ని ముద్దాడి కృతజ్ఞత చాటుకుంది. వృద్ధాప్య పింఛన్ ద్వారా ఈ అవ్వ రూ.82 వేలు లబ్ధి పొందింది.
- అవనిగడ్డ

గోదావరి, కృష్ణాలో వరద తగ్గుముఖం

వంశధార, నాగావళిలో పెరిగిన వరద ప్రవాహం


శ్రీశైలం నుంచి 7 గేట్ల ద్వారా నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

సాక్షి, అమరావతి /ధవళేశ్వరం/చింతూరు /శ్రీశైలం ప్రాజెక్ట్/ విజయపురిసౌత్(మాచర్ల): పరీవాహక ప్రాంతాల(బేసిన్)లో వర్షాలు తగ్గడంతో గోదావరి, కృష్ణా నదుల్లో వరద ఉధృతి తగ్గుముఖం పడుతోంది. శనివారం సాయంత్రం 6 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 39.8 అడుగులకు తగ్గడంతో మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. పోలవరం ప్రాజెక్టు 48 గేట్ల నుంచి విడుదల చేస్తున్న ప్రవాహంలో ధవళేశ్వరం బ్యారేజ్‌లోకి 13,05,222 క్యూసెక్కులు వస్తోంది. ఇక్కడి నుంచి గోదావరి డెల్టాకు 11 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మిగులుగా ఉన్న 12,94,222 క్యూసెక్కులను 175 గేట్ల ద్వారా దిగువకు వదిలేస్తున్నారు. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద రెండో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు.

వచ్చిన వరద వచ్చినట్టు దిగువకు

కృష్ణాలో వరద ప్రవాహం తగ్గింది. కృష్ణా ప్రధాన పాయపై ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్, తుంగభద్రపై ఉన్న తుంగభద్ర డ్యామ్, భీమాపై ఉన్న ఉజ్జయిని డ్యామ్‌లు నిండుగా ఉండటంతో వచ్చిన వరదను వచ్చినట్టుగా దిగువకు వదిలేస్తున్నారు.ప్రస్తుతం శ్రీశైలంలో 884.4 అడుగుల్లో 212.43 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. నాగార్జునసాగర్‌లోకి 2,25,787 క్యూసెక్కులు చేరుతుండగా.. కుడి కాలువ ద్వారా 9,104, ఎడమ కాలువ ద్వారా 8,108, ఏఎమ్మార్పీ ద్వారా 2,400, వరద కాలువ ద్వారా 400, ప్రధాన విద్యుత్కేంద్రం ద్వారా 32,195 క్యూసెక్కులు, స్పిల్ వే 22 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,73,580 క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. ప్రస్తుతం సాగర్‌లో 586 అడుగుల్లో 301.1 టీఎంసీలను నిల్వ చేస్తున్నారు. సాగర్ నుంచి వదులుతున్న జలాల్లో పులిచింతలలోకి 2,01,752 క్యూసెక్కులు చేరుతుండగా.. స్పిల్ వే 5 గేట్లను 3.5 అడుగుల మేర ఎత్తి 1,31,213 క్యూసెక్కులు, విద్యుత్ కేంద్రం ద్వారా 8 వేలు వెరసి 1,39,213 క్యూసెక్కులను దిగువకు వదిలేస్తున్నారు. పులిచింతల ప్రాజెక్టులో 169.71 అడుగుల్లో 37.95 టీఎంసీలను నిల్వ చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్‌లోకి 1,36,531 క్యూసెక్కులు చేరుతుండగా.. కృష్ణా డెల్టా కాలువలకు 12,901 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. 1,23,630 క్యూసెక్కులను సముద్రంలోకి వదిలేస్తున్నారు.

వంశధార, నాగావళి పోటాపోటీ:

వంశధార, నాగావళి నదులు పోటాపోటీగా ప్రవహిస్తున్నాయి. వంశధార నుంచి గొట్టా బ్యారేజ్‌లోకి 48,583 క్యూసెక్కులు వస్తున్నాయి. ఆయకట్టుకు 1,665 క్యూసెక్కులు, కడలిలోకి 38,307 క్యూసెక్కులను వదిలేస్తున్నారు. నాగావళి నుంచి తోటపల్లి బ్యారేజ్‌లోకి 23,330 క్యూసెక్కులు చేరుతుండగా.. ఆయకట్టుకు 1,520 క్యూసెక్కులు, మిగులుగా ఉన్న 21,256 క్యూసెక్కులను సముద్రంలోకి వదులుతున్నారు.

క్లుప్తంగా...

జన్మాష్టమి వేడుకల్లో తొక్కిసలాట..ఇద్దరు మృతి

మథుర: మథురలోని ప్రఖ్యాత బాంకే బిహారీ ఆలయంలో జన్మాష్టమి వేడుకల సమయంలో చోటుచేసుకున్న తొక్కిసలాటలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. శనివారం వేకువజామున మంగళహారతి సమయంలో ఒక్కసారిగా భక్తుల రద్దీ పెరిగింది. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాటలో నోయిడా, జబల్పూర్‌లకు చెందిన ఇద్దరు భక్తులు ప్రాణాలు కోల్పోగా మరో ఏడుగురు గాయపడ్డారు. పోలీసులు వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

సొమాలియాలో ఉగ్రదాడి 20 మంది మృతి

మొగదిషు: సొమాలియా రాజధాని మొగదిషులోని హయత్ హోటల్‌పై ఇస్లామిక్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో కనీసం 20 మంది మృతి చెందారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఉగ్రవాదులు బాంబులు విసురుతూ హోటల్ లోపలికి ప్రవేశించారు. అనంతరం వారు జరిపిన కాల్పుల్లో కనీసం 20 మంది చనిపోయారు. స్పందించిన భద్రతా బలగాలు హోటల్‌లో లోపల చిక్కుకుపోయిన మహిళలు, చిన్నారులు సహా కొందరిని సురక్షితంగా బయటకు తరలించారు. ఈ దాడికి తామే కారణమంటూ అల్ షబాబ్ అనే ఉగ్రసంస్థ ప్రకటించుకుంది.

ముంబైలో రూ.5 కోట్ల కొకైన్ పట్టివేత

ముంబై: ఆఫ్రికా దేశం సియర్రాలియోన్‌కు చెందిన ఓ మహిళ నుంచి ముంబై విమానాశ్రయం అధికారులు రూ.5 కోట్ల విలువ చేసే 500 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సియర్రాలియోన్‌కు చెందిన ఈ మహిళ ఆడిస్‌అబాబా నుంచి ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ విమానంలో శుక్రవారం ముంబైకి చేరుకుంది. తనిఖీల్లో ఆమె పర్సులో దాచిన కొకైన్ బయట పడటంతో అరెస్ట్ చేసి, విచారణ జరుపుతున్నట్లు కస్టమ్స్ విభాగం అధికారులు చెప్పారు.

ఓటర్ల జాబితాపై తప్పుడు ప్రచారం నమ్మొద్దు

శ్రీనగర్/జమ్మూ: జమ్మూకశ్మీర్‌లో ఓటర్ల జాబితా విషయంలో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్(సీఈఓ) చేసిన ప్రకటనపై కొన్ని దుష్టశక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు సీఈఓ వ్యాఖ్యలపై వివరణ ఇస్తూ శనివారం స్థానిక దినపత్రికల్లో ఒక ప్రకటన విడుదల చేశారు. కశ్మీర్‌లో ఓటర్ల జాబితా రివిజన్ తర్వాత కొత్తగా 25 లక్షల మంది ఓటర్లుగా నమోదయ్యే అవకాశం ఉందని సీఈఓ ఆగస్టు 17న విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దీనిపై రాజకీయంగా అలజడి రేగింది. బయటి వ్యక్తులను తీసుకొచ్చి, ఓటు హక్కు కల్పించేందుకు కుట్ర పన్నారని రాజకీయ పార్టీలు మండిపడ్డాయి. ఈ అంశంపై చర్చించేందుకు నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూఖ్ అబ్దుల్లా సోమవారం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు వివరణ ఇచ్చారు.

టమాటో ఫ్లూతో జర భద్రం

లండన్: భారత్‌లో అయిదేళ్ల లోపు చిన్నారులకి సోకుతున్న టమాటో ఫ్లూపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని లాన్సెట్ జర్నల్ హెచ్చరికలు జారీ చేసింది. కరోనా ఫోర్త్ వేవ్‌పై అధ్యయనం నిర్వహిస్తూ ఈ టమాటో ఫ్లూ చాప కింద నీరులా ఎలా విస్తరిస్తోందో తెలిసిందని లాన్సెట్ ఆందోళన వ్యక్తం చేసింది. కేరళలోని కొల్లమ్‌లో నాలుగు నెలల్లో మొత్తం 82 మందికి ఈ వ్యాధి సోకింది. వారంతా అయిదేళ్లలోపు వారే. వ్యాధి బాధితుల కాళ్లు చేతులు, నోరుపై ఎర్ర రంగు దద్దుర్లు వస్తాయి. అవి టమాటో సైజు వరకు పెరిగే అవకాశముంది. దద్దుర్లతో పాటు జ్వరం, ఒళ్లు నొప్పులు, కీళ్ల వాపు, నిస్సత్తువ వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొంతమందిలో వాంతులు, డయేరియా కూడా ఉంటోంది. ఒడిశాలో 26 మంది చిన్నారులకు టమాటో ఫ్లూ సోకింది. తమిళనాడు, కర్ణాటకకి కూడా విస్తరించే ప్రమాదం ఉందని పేర్కొంది.

కార్లు కొనొద్దు, పాద నమస్కారాలు వద్దు: తేజస్వి

పట్నా: బిహార్‌లో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ తన పార్టీ రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) మంత్రులకి ట్విట్టర్ ద్వారా కొన్ని మార్గదర్శకాలిచ్చారు. మంత్రివర్గంలో ఆర్‌జేడీకి 16 మంది మంత్రులు ఉన్నారు. సూచనలివీ.. ఆర్‌జేడీ మంత్రులెవరూ తమ శాఖలో కొత్త కార్లు కొనవద్దు. ప్రతీ ఒక్కరితో మర్యాదగా వ్యవహరించాలి. నమస్తే, ఆదాబ్ పెడుతూ మన సంప్రదాయాన్ని ప్రోత్సహించాలి. కార్యకర్తలు, మద్దతుదారులు పాద నమస్కారాలు చేస్తే చూస్తూ ఊరుకోవద్దు. పువ్వులు బొకేలకు బదులుగా పుస్తకాలు పెన్నులు ఇచ్చి పుచ్చుకోవాలి. నిరుపేదలు, అవసరంలో ఉన్నవారు ప్రభుత్వంలో పనుల కోసం వస్తే నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. కుల, మతపరంగా ప్రాధాన్యం ఇవ్వకూడదు. నీతి నిజాయితీ, పారదర్శకతతో వెనువెంటనే పనులయ్యేలా చూడాలి. ప్రతీ మంత్రి తమ శాఖల్లో చేపట్టే పనుల ప్రణాళికలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో అప్‌డేట్ చేయాలి. అప్పుడే ప్రజలకి ప్రభుత్వం ఏం చేస్తుందో తెలుస్తుంది. ఆర్‌జేడీ అంటే నేరాలు ఘోరాలు చేసే పార్టీ అని జంగల్ రాజ్ అంటూ బీజేపీ పదే పదే విమర్శలు చేస్తూ ఉండడంతో పార్టీ ఇమేజ్‌ని పూర్తిగా మార్చేయడం కోసం తేజస్వీ యాదవ్ మంత్రులను దారిలో పెట్టడానికి ప్రయత్ని స్తున్నారన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

క్లౌడ్ బరస్ట్ బీభత్సం

- హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఆకస్మిక వరదలు..31 మంది మృతి
- హిమాచల్ ప్రదేశ్‌లో 22 మంది, ఉత్తరాఖండ్‌లో నలుగురు..
- కుప్పకూలుతున్న వంతెనలు, పొంగిపొర్లుతున్న నదులు


చక్కి నదిపై కొట్టుకుపోయిన రైలు వంతెన

సిమ్లా, డెహ్రాడూన్: క్లౌడ్ బరస్ట్‌లు మరోసారి బీభత్సం సృష్టిస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జార్ఖండ్, ఒడిశాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. 31 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గల్లంతయ్యారు. హిమాచల్ ప్రదేశ్‌లో కొండచరియలు విరిగిపడి బీభత్సం సృష్టిస్తున్నాయి. వంతెనలు కొట్టుకుపోయాయి. ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఉత్తరాఖండ్‌లో నదులు పొంగిపొరలుతున్నాయి.

హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వరదలు

ఆకస్మిక వరదలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలం అవుతోంది. మండి, కంగ్రా, చంబా జిల్లాల్లోని ముంచెత్తిన వరదల్లో 22 మంది మరణించారు. మరో అయిదుగురు గల్లంతయ్యారు. భారీ వర్షాలకు శనివారం ఉదయం పంజాబ్, హిమాచల్ ప్రదేశ్‌లను కలుపుతూ పఠాన్‌కోట్‌లోని చక్కి నది మీద నిర్మించిన 800 మీటర్ల పొడవైన రైల్వే వంతెన కుప్పకూలిపోయింది. జోగిందర్ నగర్, పఠాన్‌కోట్ మధ్య ఈ వంతెనను బ్రిటిష్ హయాంలో 1928లో నిర్మించారు. వంతెన బీటలు వారడంతో గత నెల రోజులుగా ఈ వంతెనపై రైళ్ల రాకపోకల్ని నిలిపివేశారు. చంబా జిల్లాలో కొండచరియలు ఇళ్ల మీద విరిగిపడి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మండిలో వరదలకు ఒకే కుటుంబంలోని అయిదుగురు కొట్టుకుపోయారు. హమీర్‌పూర్ జిల్లాను కూడా వరదలు ముంచెత్తాయి. ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ ఎప్పటికప్పుడు వరద పరిస్థితుల్ని సమీక్షిస్తున్నారు. యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు అందిస్తున్నట్టుగా తెలిపారు.

ఉత్తరాఖండ్‌లో వరుస క్లౌడ్ బరస్ట్‌లు

ఉత్తరాఖండ్‌లో వరుస క్లౌడ్ బరస్ట్‌లతో నదులు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో వంతెనలు వరద ఉధృతికి కొట్టుకుపోతున్నాయి. భారీ వర్షాలకు తెహ్రీ జిల్లాలో ఇళ్లు కూలిపోయి నలుగురు మరణించగా, మరో 10 మంది గల్లంతయ్యారు. రిషికేష్ గంగా నది ఉప్పొంగుతోంది. టాన్స్ నది ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో తపకేశ్వర్ గుహలను వరద నీరు ముంచెత్తింది. రాయపూర్‌లోని సార్కేత్ గ్రామంలో క్లౌడ్ బరస్ట్‌తో థానో ప్రాంతంలోని సాంగ్ నదిపై వంతెన కూలిపోయింది. ముస్సోరి సమీపంలో పర్యాటకప్రాంతమైన కెంప్టీ జలపాతం ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి వరద ప్రాంతాల్లో పర్యటించారు. సహాయ చర్యల్ని పర్యవేక్షించారు. అవసరమైతే ఆర్మీ సాయం కోరతామని వెల్లడించారు. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

జార్ఖండ్, ఒడిశాలో భారీ వానలు

అటు జార్ఖండ్, ఒడిశాలో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. జార్ఖండ్‌లో భారీ ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోతున్నాయి. ఒడిశాలో కురుస్తున్న భారీ వర్షాలకు మహానది ఉప్పొంది ప్రవహిస్తోంది. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న 2 లక్షల మందికిపైగా ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మయూర్ భంజ్, కియోంజార్ జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ఇంటి గోడలు కూలి నలుగురు ప్రాణాలు కోల్పోయారు.

ఏమిటీ క్లౌడ్ బరస్ట్

అతి తక్కువ వ్యవధిలో, పరిమిత ప్రాంతంలో కుంభవృష్టి కురిస్తే దానిని క్లౌడ్ బరస్ట్ అంటారు. భారత వాతావరణ శాఖ ప్రకారం 20 నుంచి 30 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఒక గంటలో 10 సెంటీమీటర్లకి మించి వర్షం కురిస్తే దానిని క్లౌడ్ బరస్ట్ అని పిలుస్తారు. మైదాన ప్రాంతాల కంటే కొండ ప్రాంతాల్లోనే క్లౌడ్ బరస్ట్‌లు ఎక్కువగా సంభవిస్తాయి. పర్వత ప్రాంతాల్లో మేఘాలు అధిక తేమను కలిగి సంతృప్త స్థాయికి చేరుకుంటాయి. కానీ వాతావరణం వేడిగా ఉండడం వల్ల వర్షించడం సాధ్యమవదు. ఫలితంగా కొంత సమయం గడిచాక మేఘాల్లో సాంద్రత ఎక్కువైపోయి ఒక్కసారిగా కుండపోతలా నీటిధార కురుస్తుంది. వాన చినుకుల పరిమాణం చాలా పెద్దదిగా ఉంటుంది. ఒక్కోసారి ఉరుములు, మెరుపులు, పిడుగులతో కుంభవృష్టి కురుస్తుంది. వీటి గురించి ముందుగా అంచనా వేయడం కష్టం. కేవలం డాప్లర్ రాడార్ల ద్వారా వీటిని గుర్తించే అవకాశం కొంతవరకు ఉంది. ప్రస్తుతం మన దేశంలో ఈ రాడార్లు 34 ఉన్నాయి. అయినప్పటికీ కచ్చితంగా ఫలానా ప్రాంతంలో క్లౌడ్ బరస్ట్ జరుగుతుందని ముందస్తుగా అంచనా వేయడం దాదాపుగా అసాధ్యమని భారత వాతావరణ శాఖ చెబుతోంది.

కోర్టుల్లో 5 కోట్ల పెండింగ్ కేసులు

న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా న్యాయస్థానాల్లో పెండింగ్ కేసుల సంఖ్య 5 కోట్లకు చేరువలో ఉందని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఒక న్యాయమూర్తి 50 కేసుల్ని పరిష్కరిస్తే, కొత్తగా మరో 100 కేసులు నమోదవుతున్నాయని చెప్పారు. వివాదాల పరిష్కారానికి న్యాయస్థానాలను ఆశ్రయించాలన్న అవగాహన ప్రజల్లో బాగా పెరిగిందని అందుకే కొత్త కేసుల సంఖ్య పెరుగుతోందన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సమక్షంలో ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ట్రిబ్యునల్ పనితీరుపై శనివారం జరిగిన సెమినార్‌కు కిరణ్ హాజరయ్యారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోందన్నారు. కింద కోర్టుల్లో 4 కోట్లకు పైగా, సుప్రీం కోర్టులో 72 వేల కేసులకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుంటే భారం తగ్గుతుందన్నారు. కేంద్రం ప్రతిపాదనలో ఉన్న మధ్యవర్తిత్వంపై చట్టాన్ని త్వరగా తీసుకువస్తే కోర్టులకి కొంత ఊరట లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. మరోవైపు సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ మరో కార్యక్రమంలో మాట్లాడుతూ కోర్టులో పెరిగిపోతున్న పెండింగ్ కేసులు మోయలేని భారంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యవర్తిత్వ వ్యవస్థ కేసుల భారాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు.

2024లో మోదీ వర్సెస్ కేజ్రీవాల్

- 3–4 రోజుల్లో సీబీఐ నన్ను అరెస్టు చేసే అవకాశం
- ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియా



న్యూఢిల్లీ: జాతీయ స్థాయిలో ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యామ్నాయ నాయకుడిగా అరవింద్ కేజ్రీవాల్ ఎదుగుతున్నారని ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా చెప్పారు. కేజ్రీవాల్‌కు పెరుగుతున్న ప్రతిష్టను కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బెంబేలెత్తిపోతోందన్నారు. ఓర్వలేకనే సీబీఐతో దాడులు చేయిస్తోందని మండిపడ్డారు. 2024లో లోక్‌సభ ఎన్నికల్లో అసలు పోటీ మోదీ, కేజ్రీవాల్ మధ్యే జరుగుతుందని చెప్పారు. సిసోడియా శనివారం మీడియాతో మాట్లాడారు. 2024లో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) వర్సెస్ బీజేపీ పోరాటాన్ని చూడబోతున్నామని ఉద్ఘాటించారు. రానున్న 3–4 రోజుల్లో సీబీఐ తనను అరెస్టు చేసే అవకాశం ఉందన్నారు. భగతసింగ్‌ను అనుసరించే తాము ఎవరికీ భయపడే ప్రసక్తే లేదని చెప్పారు.

మోదీ తీరుతో ప్రజలు విసుగెత్తిపోయారు

దేశంలో పెరిగిపోతున్న అవినీతిని పట్టించుకోని బీజేపీ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను మాత్రం లక్ష్యంగా చేసుకుంటోందని మనీశ్ సిసోడియా ఆరోపించారు. విద్య, వైద్యంపై కేజ్రీవాల్ సాగిస్తున్న కృషిని ప్రపంచం గుర్తించిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు మోదీ ప్రభుత్వం సీబీఐ, ఈడీని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తోందని ఆక్షేపించారు. మోదీ తీరుతో దేశ ప్రజలు విసుగెత్తిపోయారని, 2024లో కేజ్రీవాల్‌కు ఒక అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. కేజ్రీవాల్‌ను అడ్డుకొనే స్క్రిప్ట్‌లో భాగంలోనే తమ పార్టీ నేతల ఇళ్లల్లో సోదాలు చేశారని విమర్శించారు. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ విజయం తర్వాత కేజ్రీవాల్‌ను చూసి బీజేపీ భయపడుతోందన్నారు. మొదట తమ మంత్రి సత్యేందర్ జైన్‌ను అరెస్టు చేశారని, ఇప్పుడు తనను అరెస్టు చేయబోతున్నారని చెప్పారు.

రూ.10,000 కోట్ల ఆదాయం వచ్చేది

2021–22 ఎక్సైజ్ పాలసీ దేశంలోనే అత్యుత్తమమైందని మనీశ్ సిసోడియా ట్విట్టర్‌లో స్పష్టం చేశారు. ఈ విధానాన్ని అమలు చేస్తే ప్రభుత్వానికి ఏటా రూ.10,000 కోట్ల ఆదాయం వచ్చేదన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ చివరి క్షణంలో ఎక్సైజ్ పాలసీపై నిర్ణయం మార్చుకున్నారని గుర్తుచేశారు.

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో దర్యాప్తు ముమ్మరం

- నిందితులకు సీబీఐ సమన్లు
- ముగ్గురిని ప్రశ్నించిన అధికారులు
- త్వరలో మరికొందరికి సమన్లు

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఎక్సైజ్ పాలసీ అమలుకు సంబంధించిన అవినీతి వ్యవహారంలో సీబీఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. శనివారం ముగ్గురు నిందితులను తమ ప్రధాన కార్యాలయానికి రప్పించి, ప్రశ్నించింది. వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. పూర్తి వివరాలను అధికారులు బహిర్గతం చేయడం లేదు. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా సహా మొత్తం 15 మంది పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సంగతి తెలిసిందే. సీబీఐ శనివారం కొందరు నిందితులకు సమన్లు జారీ చేసింది. శుక్రవారం మనీశ్ సిసోడియా నివాసం సహా వివిధ ప్రాంతాల్లో సోదాల్లో స్వాధీనం చేసుకున్న కీలక డాక్యుమెంట్లు, బ్యాంకు లావాదేవీల పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను క్షుణ్నంగా పరిశీలిస్తున్నట్లు అధికారులు చెప్పారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత మరికొందరు నిందితులకు సమన్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. వారందరినీ పిలిపించి, లిక్కర్ కుంభకోణంపై లోతుగా విచారిస్తామని అన్నారు. ఈ కుంభకోణంలో మనీ లాండరింగ్ కూడా జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతుండడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సైతం దృష్టి పెట్టింది. ప్రత్యేక కోర్టులో దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లోని సమాచారాన్ని సీబీఐ.. ఈడీకి అందజేసింది.

అసలు సూత్రధారి కేజ్రీవాల్

- రేవడీ, బేవడీ ప్రభుత్వంగా ఆమ్ ఆద్మీ సర్కారు
- కేంద్ర సమాచార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ధ్వజం



న్యూఢిల్లీ: దేశ రాజధానిలో లిక్కర్ కుంభకోణంపై అధికార ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్), ప్రతిపక్ష బీజేపీ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం కొనసాగుతోంది. లిక్కర్ అక్రమాల వ్యవహారంలో అసలు సూత్రధారి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాలేనని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ దుయ్యబట్టారు. సీబీఐ దర్యాప్తును రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. విషయాన్ని పక్కదారి పట్టించొద్దని అన్నారు. ఆప్ నాయకుల అసలు రంగు బయపడిందని చెప్పారు. అనురాగ్ ఠాకూర్ శనివారం మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ సర్కారు ప్రభుత్వ ప్రతిష్ట పెరుగుతుండడం చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం కక్ష కట్టిందంటూ ఆ పార్టీ నేతలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ఎన్నికల్లో ఆప్ అసలు ఖాతా తెరవలేదని గుర్తుచేశారు. 2014, 2019 తరహాలో 2024లోనూ మోదీ నాయకత్వంలో బీజేపీ అద్భుత విజయం సాధించబోతోందని స్పష్టం చేశారు. లిక్కర్ కుంభకోణంలో తలెత్తుతున్న ప్రశ్నలకు ఆప్ నేతలు సమాధానం చెప్పాలని అనురాగ్ ఠాకూర్ డిమాండ్ చేశారు. ఆప్ ప్రభుత్వం రేవడీ(ఉచితాలు), బేవడీ(తాగుబోతులు) ప్రభుత్వంగా మారిపోయిందని ధ్వజమెత్తారు. కేబినెట్ ఆమోదం లేకుండా లిక్కర్ కంపెనీలకు రూ.144 కోట్ల మేర ఎందుకు లబ్ధి చేకూర్చారో చెప్పాలన్నారు. ఈ కేసులో మనీశ్ సిసోడియా మొదటి నిందితుడు అయినప్పటికీ అసలు సూత్రధారి కేజ్రీవాలేనని తేల్చిచెప్పారు. మనీశ్‌ను 'మనీ ష్'గా అభివర్ణించారు. లంచాలు మింగేసి, అమాయకత్వం నటిస్తున్నారని విమర్శించారు. అరవింద్ కేజ్రీవాల్ ఎడమ భుజం సత్యేంద్ర జైన్ ఇప్పటికే జైలులో ఉన్నారని, కుడి భుజం మనీశ్ సిసోడియా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని ఠాకూర్ ఎద్దేవా చేశారు. అవినీతికి వ్యతిరేకం అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పుడు అదే అవినీతిలో కూరుకుపోయిందన్నారు.

6న ఎస్‌కేఎం తదుపరి భేటీ

లఖీంపూర్‌ఖేరిలో ముగిసిన రైతు ధర్నా

లఖీంపూర్‌ఖేరి: కేంద్రమంత్రి అజయ్‌కుమార్ మిశ్రాను పదవి నుంచి తొలగింపు, పంటలకు కనీస మద్దతు ధర కల్పన తదితర డిమాండ్లతో యూపీలోని లఖీంపూర్‌ఖేరిలో రైతులు చేపట్టిన ఆందోళన అధికారుల హామీతో శనివారం ముగిసింది. తదుపరి కార్యాచరణపై సెప్టెంబర్ 6వ తేదీన సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) ఢిల్లీలో భేటీ అవుతుందని రైతు నేత రాకేశ్ తికాయత్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం లఖీంపూర్‌ఖేరిలో రాజాపూర్ మండి సమితి వద్ద రైతు ధర్నా ప్రాంతానికి చేరుకున్న జిల్లా మేజిస్ట్రేట్ మహేంద్ర బహదూర్ సింగ్‌కు రైతులు డిమాండ్లను వివరించారు. ఈ డిమాండ్లపై చర్చించేందుకు సెప్టెంబర్ 6వ తేదీన ప్రభుత్వం ఒక సమావేశం ఏర్పాటు చేస్తుందని మేజిస్ట్రేట్ వారికి హామీ ఇచ్చారు. దీంతో, 75 గంటలుగా కొనసాగుతున్నఅంతకుముందు రైతులు తలపెట్టిన ర్యాలీని కూడా అధికారుల హామీతో విరమించుకున్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి లఖీంపూర్‌ఖేరి లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత ఏడాది అక్టోబర్‌లో ఇక్కడ జరిగిన హింసాత్మక ఘటనల్లో నలుగురు రైతులు సహా 8 మంది మృతికి మంత్రి కుమారుడు ఆశిష్‌పై ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే.

భారత్‌తో శాంతినే కోరుకుంటున్నాం కానీ..

కశ్మీర్‌తో ముడిపెట్టిన పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్

ఇస్లామాబాద్: భారత్‌తో శాంతియుత సంబంధాలకు సిద్ధమని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పారు. ఐక్యరాజ్య సమితి తీర్మానాలకు లోబడి కశ్మీర్ సమస్య పరిష్కారంతోనే ఈ ప్రాంతంలో సుస్థిర శాంతి నెలకొంటుందని అన్నారు. 'యుద్ధం రెండు దేశాలకు ఎంతమాత్రం మంచిది కాదు. భారత్‌తో చర్చల ద్వారా శాశ్వత శాంతి స్థాపన జరగాలని కోరుకుంటున్నాం. అయితే, ఐక్యరాజ్య సమితి తీర్మానాలకు లోబడి కశ్మీర్ సమస్యకు పరిష్కారం లభించినప్పుడే ఈ ప్రాంతంలో శాంతి స్థాపన సాధ్యం'అని హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి వచ్చిన విద్యార్థుల బృందంతో ఆయన పేర్కొన్నట్లు 'ది న్యూస్ ఇంటర్నేషనల్' తెలిపింది. వాణిజ్యం, ఆర్థిక రంగాలతోపాటు ప్రజల జీవన స్థితిగతులను పెరుగుపరచడంలో ఇరు దేశాల మధ్య పోటీ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. 'పాక్ దురాక్రమణదారు కాదు. మా రక్షణ వ్యయం సరిహద్దుల రక్షణ కోసమే తప్ప దురాక్రమణ కోసం కాదు'అని అన్నారు. 'పాక్ ఆవిర్భావం తర్వాత మొదట్లో ఆర్థికంగా అన్ని రంగాల్లో అద్భుతమైన వృద్ధిని సాధించింది. అనంతరం రాజకీయ అస్థిరత, సంస్థాపరమైన లోపాల కారణంగా ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోయింది'అని ఆయన చెప్పారు. కశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు చేసిన అనంతరం భారత్, పాక్ సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే.

ఐఐటీల్లో పెరిగిన విద్యార్థినులు

- సూపర్ న్యూమరీ మహిళల కోటాతో 3 రెట్లు పెరిగిన అడ్మిషన్లు
- ఐఐటీ హైదరాబాద్‌లో 43 నుంచి 94కి పెరిగిన సంఖ్య

సాక్షి, న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)ల్లో సూపర్ న్యూమరీ మహిళా కోటాను ప్రవేశ పెట్టాక విద్యార్థినుల సంఖ్య మూడు రెట్లు పెరిగిందని కేంద్ర విద్యాశాఖ పరిధిలోని అడ్మిషన్స్ స్టాటస్టిక్స్–2021 తాజా నివేదిక పేర్కొంది. ఈ కోటా కింద 2021–22 ఏడాది బ్యాచ్‌లో 20 శాతం మంది విద్యార్థినులే ఉన్నారని, 2017లో ఐఐటీల్లో విద్యార్థినులు కేవలం 995 మంది ఉండగా, ప్రస్తుతం వీరి సంఖ్య 2,990కి పెరిగిందని తెలిపింది. ప్రతిష్టాత్మక ముంబై ఐఐటీలో 2017లో కేవలం 100 మంది విద్యార్థినులు చేరగా, ప్రస్తుతం 271కి, ఐఐటీ ఢిల్లీలో ఈ సంఖ్య 90 నుంచి 246కి, హైదరాబాద్ ఐఐటీలో 43 నుంచి 94కు పెరిగిందని వెల్లడించింది. 2017–2021 కాలంలో ఐఐటీల్లో ప్రవేశం పొందిన మొత్తం విద్యార్థులు 10,988 నుంచి 16,296కి పెరగ్గా, విద్యార్థినుల సంఖ్య మూడు రెట్లు పెరిగిందని వివరించింది. 'ఐఐటీల్లో విద్యార్థినుల సంఖ్య పెరగడం సామాజికంగా, దీర్ఘకాలికంగా తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. వీరిలో చాలా మంది అగ్రశ్రేణి స్థానాల్లో ఉంటారు. అత్యున్నత బ్యాంకర్లలో వీరి సంఖ్య పెరుగుతుంది'అని ఐఐటీ బాంబే డైరెక్టర్ సుభాశీష్ చౌదరి పేర్కొన్నారు.

ముంబైని పేల్చేస్తాం

- 26/11 తరహా మళ్లీ దాడులు చేస్తాం
- సెల్‌ఫోన్‌లో హెచ్చరిక మెసేజీలు
- ఆ ఫోన్ నంబర్ పాక్ కోడ్‌తోనే ఉందన్న ముంబై సీపీ
- ఒకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు


ఛత్రపతి రైల్వేస్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

ముంబై: భారత వాణిజ్య రాజధాని ముంబైని పేల్చేస్తామంటూ అందిన హెచ్చరికలతో యంత్రాంగం అప్రమత్తమైంది. మరోసారి 26/11 తరహా దాడులకు పాల్పడతామన్న హెచ్చరిక మెసేజీలపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ మెసేజీలు పాకిస్తాన్ కోడ్‌తో ఉన్న ఫోన్ నంబర్ నుంచే వచ్చినట్లు తేలిందని ముంబై పోలీస్ కమిషనర్ వివేక్ ఫన్సాల్కర్ శనివారం మీడియాకు తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీసులు శనివారం విరార్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. వర్లిలోని ముంబై ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ రూంలోని హెల్ప్‌లైన్ వాట్సాప్ నంబర్‌కు శుక్రవారం రాత్రి 11.30 గంటల సమయంలో పలు మెసేజీలు అందాయి. 'ముంబైని పేల్చేస్తాం. 26/11 తరహా దాడులను మరోసారి గుర్తుకుతెచ్చేలా చేస్తాం. భారత్‌లోని మా సహచరులు ఆరుగురు రంగంలోకి దిగారు. ఇందుకోసం ఏర్పాట్లు సాగుతున్నాయి'అని అందులో ఉంది. 26/11 దాడుల్లో పట్టుబడిన ఉగ్రవాది అజ్మల్ కసబ్, అల్ ఖైదా నేత అయ్‌మన్ అల్ జవహిరి పేర్లను కూడా ప్రస్తావించారు. ఈ మేసేజీలు పాక్ కోడ్‌తో ఉన్న ఫోన్ నంబర్ నుంచే వచ్చినట్లు గుర్తించారు. ముంబై పోలీసులను, తీర ప్రాంత రక్షణ దళాలను అలెర్ట్ చేసి, ఆపరేషన్ కవచ్‌ను ప్రారంభించామని కమిషనర్ వివేక్ పేర్కొన్నారు. 'మెసేజ్‌లలో పేర్కొన్న నంబర్లు, వ్యక్తులపై కూడా దర్యాప్తు జరుగుతోంది. ఈ నంబర్లు భారతీయులవిని తేలింది. అయితే, మెసేజీలు ఉర్దూలో కాకుండా హిందీలో ఉన్నాయి. పాకిస్తానీ నంబర్ నుంచి ఈ మెసేజీలు వచ్చినట్లు కనిపించేలా నకిలీ ఐపీని సృష్టించే ప్రయత్నం జరిగిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాం. లాహోర్‌కు చెందిన తోటమాలి ఫోన్ నంబర్ హ్యాకైందన్న అక్కడి మీడియా కథనాలను కూడా పరిశీలిస్తున్నాం' అని కమిషనర్ చెప్పారు. ముంబై సమీపంలోని రాయగడ్ వద్ద ఏకే–47 తుపాకులు, మందుగుండు సామగ్రితో కూడిన పడవను బలగాలు స్వాధీనం చేసుకున్న మరునాడే ఈ హెచ్చరికలు రావడంతో యంత్రాంగం సీరియస్‌గా తీసుకుంది. 2008 నవంబర్ 26వ తేదీన పాకిస్తాన్‌కు చెందిన 10 మంది ఉగ్రవాదులు ముంబైలో జరిపిన దాడుల్లో 166 మంది చనిపోగా 300 మందికిపైగా గాయపడిన విషయం తెలిసిందే.

మరో 1.58 కోట్ల మందికి ఆహార భద్రత!

- కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు
- ఈ నెలాఖరు నుంచి దరఖాస్తులకు అవకాశం
- గతంలో 4.70 కోట్ల రేషన్ కార్డులను తొలగించిన ప్రభుత్వం
- జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోకి నూతన లబ్ధిదారులు



సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో గ్రామీణ, పట్టణ పేదల కడుపు నింపుతున్న జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోకి మరికొంత మందిని చేర్చే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు కోటిన్నర మందిని కొత్తగా ఈ చట్టం పరిధిలోకి తీసుకురావాలని యోచిస్తోంది. ఇందుకు కసరత్తు ప్రారంభించింది. దరఖాస్తుల ప్రక్రియ ఆగస్టు ఆఖరు నుంచి మొదలయ్యే అవకాశాలున్నాయని ఆహార శాఖ వర్గాలు చెబుతున్నాయి.

లబ్ధిదారుల్లో కొత్త ఆశలు

ప్రస్తుతం జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలో 81.35 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. ఇందులో అంత్యోదయ అన్న యోజన కింద 10 కోట్ల మందికి ప్రతినెలా 35 కిలోల ఉచిత బియ్యం సరఫరా చేస్తున్నారు. మరో 71 కోట్ల మందికి రేషన్ కార్డుపై కిలో రూ.3 చొప్పున 5 కిలోల బియ్యం, రూ.2కి గోధుమలు వంటి నిత్యావసరాలను అందజేస్తున్నారు. ఆహార పంపిణీ కోసం రాయితీ రూపంలో కేంద్రం రూ.4.22 లక్షల కోట్ల ఆర్థిక భారం మోస్తోంది. ఆహార భద్రతా చట్టం పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లోని 75 శాతం, పట్టణ ప్రాంతాల్లో 50 శాతం జనాభాను చేర్చారు. చాలా ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టలేదు. పైగా 2013 నుంచి 2021 వరకూ ఆధార్ సంఖ్యలతో రేషన్ కార్డులను సీడింగ్ చేయడం ద్వారా అనర్హులను తొలగించారు. వలస వెళ్లిన కుటుంబాలు, ఒకే కుటుంబంలో రెండు, అంతకంటే ఎక్కువ కార్డులు కలిగి ఉన్న వారి వివరాలు, ఒకే కుటుంబంలో తెలుపు, గులాబీ కార్డులు కలిగి ఉన్న వారి వివరాలు, నివాసంలో లేకుండా రేషన్ కార్డులున్న వారి వివరాలు, చనిపోయిన వారి వివరాలను సేకరించి దేశవ్యాప్తంగా 4.70 కోట్ల కార్డులను ఏరివేశారు. వారి స్థానంలో ప్రస్తుతం అర్హులైన 1.58 కోట్ల మందిని తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

రాష్ట్రాలపైనే ఎంపిక బాధ్యత

కొత్త లబ్ధిదారుల ఎంపిక బాధ్యత రాష్ట్రాలపైనే ఉంటుందని, ఇందులో తమ పాత్ర ఉండదని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. కొత్త రేషన్‌కార్డుల జారీకి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఉమ్మడి రిజిస్ట్రేషన్ సదుపాయాన్ని ప్రారంభించనున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఆహార ఉత్పత్తి గణనీయంగా పెరినప్పటికీ పెద్ద సంఖ్యలో పిల్లలు, మహిళలు ఇప్పటికీ పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం.. దేశంలో 38.4 శాతం మంది పిల్లలు ఉండాల్సిన దానికంటే తక్కువ ఎత్తు ఉన్నారు. 21 శాతం మంది తక్కువ బరువుతో ఉన్నారు. మహిళల్లో ఏకంగా 55 శాత మంది రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సవాళ్లకు ఆహార భద్రతా చట్టంతో చెక్ పెట్టొచ్చని కేంద్రం చెబుతోంది.

7 రోజుల్లో 450 జాతీయ జెండాలు

బిహార్‌లో 91 ఏళ్ల వృద్ధుడి ఘనత

పట్నా: 91 ఏళ్ల వృద్ధుడు కేవలం వారం రోజుల్లో ఏకంగా 450 జాతీయ జెండాలను తన కుట్టుమెషీన్‌పై కుట్టాడు. ఈ అరుదైన సంఘటన బిహార్ రాష్ట్రం సుపాల్ జిల్లా నిర్మాలీలో చోటుచేసుకుంది. లాల్‌మోహన్ పాశ్వాన్(91) అచ్చమైన గాంధేయవాది. దర్జీగా జీవనం సాగిస్తున్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా 'హెల్ప్ ఏజ్ ఇండియా' అనే ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థ జాతీయ జెండాల కోసం లాల్‌మోహన్‌కు ఆర్డర్ ఇచ్చింది. కేవలం 7 రోజుల్లో 450 జెండాలు కుట్టి హెల్ప్ ఏజ్ ఇండియాకు అందజేశారు. రోజుకు 12 గంటల పాటు పనిచేసి, జెండాలు కుట్టానని లాల్‌మోహన్ చెప్పారు. జెండాలు కుట్టడాన్ని పవిత్రమైన బాధ్యతగా భావించానని, స్వాతంత్ర్య దినోత్సవ కంటే ముందు రోజే జెండాలను అందజేసినందుకు చాలా గర్వించానని అన్నారు.



కార్తికేయుని సేవలో...
మోపిదేవి: స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దేవదాయశాఖ అదనపు కమిషనర్ ఎస్.చంద్రశేఖర్ ఆజాద్ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు.



ఓవరాల్ చాంప్ పిసిమ్స్
గన్నవరం రూరల్: డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ 22వ ఇంటర్ కాలేజ్ ఉమెన్ గేమ్స్ మీట్‌లో డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల (పిసిమ్స్) ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించింది.



అన్నదాతకు అండగా..
కృత్తివెన్ను: రైతన్నలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి జోగి రమేష్ అన్నారు. శనివారం బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

న్యూస్‌రీల్

కృష్ణవేణి మెట్రో పాస్‌ను ప్రవేశపెట్టిన ఆర్టీసీ
బస్టాండ్ (విజయవాడ పశ్చిమ): ఏపీఎస్ ఆర్టీసీ నూతనంగా కృష్ణవేణి మెట్రో బస్‌పాస్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం సిటీ బస్సుల్లో రోజూ ప్రయాణించేందుకు సిటీ జనరల్ పాస్, సిటీ రూట్ పాస్, సబర్బన్ పరిధి దాటి ప్రయాణించేందుకు కృష్ణావేణి సిటీ పాస్, సిటీ మెట్రో పాస్ అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 24వ తేదీ నుంచి కృష్ణవేణి మెట్రో పాస్‌లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.యేసుదానం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రూ.1010 చెల్లించి కృష్ణావేణి సిటీ పాస్ తీసుకుని మెట్రో బస్సుల్లో ప్రయాణించేందుకు అదనంగా రూ.10 చెల్లించాల్సి వచ్చేదని, ఇప్పుడు రూ.1040 చెల్లించి కృష్ణవేణి మెట్రో పాస్ తీసుకుంటే సరిపోతుందని తెలిపారు. ఈ పాస్‌ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏపీఆర్‌ఎస్‌ఏ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీఆర్ ఎస్ఏ) ఎన్టీఆర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైంది. గవర్నర్‌పేటలోని రెవెన్యూ భవన్‌లో అసోసియేషన్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డి.శ్రీనివాస్, కార్యదర్శిగా బత్తిన రామకృష్ణ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఇంతియాజ్ పాషా, ఉపాధ్యక్షులుగా ఎన్.శ్రీనివాసమూర్తి, ఎస్.వి. రవీంద్రనాథ్, ఎస్.వి.ఎస్.రాజేశ్వరి, జి.వెంకటేశ్వరరావు, కోశాధికారిగా బి.శ్రీనివాసనాయక్ ఎన్నికయ్యారు. నలుగురు జాయింట్ సెక్రటరీలు, ఏడుగురు కార్యవర్గసభ్యులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అభినందించారు. ఎన్నికల అధికారిగా ఫణికుమార్, పరిశీలకుడిగా శ్రీనివాస్ వ్యవహరించారు.

డిగ్రీ ఆరో సెమిస్టర్ ఫలితాలు విడుదల
మచిలీపట్నం: కృష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డిగ్రీ ఆరో సెమిస్టర్ ఫలితాలను రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.రామిరెడ్డి శనివారం విడుదల చేశారు. రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలకు హాజరైన విద్యార్థుల్లో 63.13 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఆరో సెమిస్టర్ పరీక్షలు ముగిసిన 11 రోజుల్లోనే ఫలితాలు ఇవ్వటంపై విద్యార్థుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. జూలై 26న ప్రారంభమైన డిగ్రీ ఆరో సెమిస్టర్ పరీక్షలు ఇటీవలే ముగిశాయి. ఫలితాల విడుదలకు సహకరించిన అధ్యాపకులు, పరీక్ష విభాగం సిబ్బందికి రిజిస్ట్రార్ అభినందనలు తెలిపారు. యూజీ సమన్వయకర్త ఎం.శ్రావణి పాల్గొన్నారు.

ఇది చరిత్రలో నిలిచే రోజు

- కోర్టుల భవనం ప్రారంభోత్సవంలో జిల్లా జడ్జి అరుణసారిక
- కార్యక్రమానికి హాజరైన సీజేఐ జస్టిస్ ఎన్.వి.రమణ, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, హై కోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా
- నెరవేరిన న్యాయవాదులు, కక్షిదారుల కల



జ్యోతిప్రజ్వలన చేస్తున్న సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ. చిత్రంలో హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు



కోర్టు భవన ప్రారంభోత్సవంలో సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ. చిత్రంలో హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు

విజయవాడ లీగల్: విజయవాడలో నిర్మించిన బహుళ అంతస్తుల కోర్టు భవనం ప్రారంభమైన ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక అన్నారు. నగరంలోని సివిల్ కోర్టుల ప్రాంగణంలో నిర్మించిన కోర్టుల భవనాన్ని శనివారం ప్రారంభించారు. మొదటి అంతస్తులో ఉన్న పోక్సో ప్రత్యేక కోర్టును సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ, చీఫ్ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ఉదయం పది గంటలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక మాట్లాడుతూ.. కోర్టు భవనం ప్రారంభంతో న్యాయవాదులు, కక్షిదారుల కల నెరవేరిందన్నారు. బహుళ అంతస్తుల కోర్టుల భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ఎప్పటికప్పుడు భవన నిర్మాణ పనులపై సూచనలు, సలహాలు ఇచ్చారని పేర్కొన్నారు. బీబీఏ అధ్యక్షుడు చంద్రగిరి విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. జిల్లాకు చెందిన జస్టిస్ నూతలపాటి వెంకట రమణ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించడం గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువ న్యాయవాదులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.5 వేల చొప్పున మూడేళ్ల పాటు ఇవ్వడంతోపాటు, న్యాయవాదుల సంక్షేమ నిధికి రు.100 కోట్లు, బహుళ అంతస్తుల కోర్టుల భవన నిర్మాణానికి రూ.53 కోట్లు మంజూరు చేశారని వివరించారు. న్యాయవాదులకు కనీస ధరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు. కోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా సహకరించారని కొనియాడారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని పారంభించారు. సర్వమత ప్రార్థనలు చేశారు. నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ డాక్టర్ హిమబిందు అతిథులను వేదిక పైకి ఆహ్వానించారు. జస్టిస్ నూతలపాటి వెంకట రమణ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బీబీఏ కార్యవర్గ సభ్యులు సన్మానించారు. పూర్తి అదనపు నగర మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి వందన సమర్పణ చేశారు.

సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు



పెడన: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెడన పర్యటనకు వస్తున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని కృష్ణా జిల్లా కలెక్టరు రంజిత్ బాషా తెలిపారు. ఈ ఏర్పాట్లను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. పెడన పట్టణంలోని మచిలీపట్నం రోడ్డులో హెలిప్యాడ్, తోట మూల వద్ద బహిరంగ సభ కోసం జరుగుతున్న ఏర్పాట్లను అధికారులతో కలసి కలెక్టర్ శనివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. హెలిపాడ్ నుంచి జాతీయ రహదారి వరకు ఎత్తుపల్లాలు లేకుండా సరిచేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి వచ్చి, వెళ్లే సమయాల్లో జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను నియంత్రించాలని పోలీసులకు సూచించారు. సభా ప్రాంగణం వద్ద పనులను పరిశీలించిన అనంతరం వాటి పురోగతిపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మహేష్‌కుమార్ రావిరాల, జిల్లా వైద్య, విద్య, పంచాయితీ, విద్యుత్తు, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారుల పాల్గొన్నారు.

వీఎంసీ స్వచ్ఛబాట

- కర్బన్ ఉద్గారాల తగ్గింపే లక్ష్యం
- ఎన్జీటీ నిబంధనల మేరకు ఎనిమిది ఎస్టీపీల ఆధునికీకరణకు చర్యలు
- బీఓడీ లీటర్‌కు 10ఎంజీ కంటే తక్కువగా ఉండేలా చర్యలు
- ఎస్టీపీల ఆధునికీకరణకు యునెడో నుంచి రూ.10 కోట్లు విడుదల
- జనరల్ ఫండ్స్ నుంచి మరో రూ.5 కోట్లు ఖర్చు చేయనున్న వీఎంసీ
- రామలింగేశ్వరనగర్‌లో బయోగ్యాస్ ఎనర్జీ ప్లాంట్ పునరుద్ధరణకు చర్యలు



రామలింగేశ్వర నగర్‌లోని సీవేజ్ ప్లాంట్

పటమట (విజయవాడ తూర్పు): విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) స్వచ్ఛబాట పట్టింది. కర్బన్ ఉద్గారాల తగ్గింపే లక్ష్యంగా చర్యలు తీసుకుంటోంది. నగరంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ప్రణాళికలు రూపొందించింది. భూగర్భ జలం, వాయు, కాలుష్యాన్ని తగ్గించేందుకు మురుగునీటి శుద్ధి ప్లాంట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. దేశంలోని 28 నగరాలను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఎంపిక చేసిన విషయం తెలిసిందే. అందులో సస్టైనబుల్ సిటీ విభాగంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ఐదు నగరాల్లో విజయవాడ కూడా ఒకటి. ఆయా నగరాల్లో యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యునెడో) ప్రత్యేక నిధులను ఖర్చు చేయనుంది. మరో వైపు సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ) నుంచి విడుదలైన నీటిలో బయోలజికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీఓడీ) పరిమితి 10 ఎంజీ/లీటర్ లేదా అంతకంటే తక్కువగా ఉండాలని, కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (సీఓడీ) పరిమితి 50 ఎంజీ/లీటర్ తక్కువగా ఉండాలని వీఎంసీకి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) మార్గనిర్దేశం చేసింది. ఈ నేపథ్యంలో నగరంలోని ఎనిమిది ప్రాంతాల్లో ఉన్న సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్(ఎస్టీపీ)లను ఆధునికీకరించేందుకు వీఎంసీ చర్యలు చేపట్టింది. ఇందుకు గాను యునెడో మొదటి విడతగా విడుదల చేసిన రూ.10 కోట్లు, కార్పొరేషన్ జనరల్ ఫండ్ నుంచి రూ.4.93 కోట్లు వెచ్చించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

బయోగ్యాస్ పునరుద్ధరణ

అజిత్‌సింగ్‌నగర్‌లోని 40, 20 ఎంఎల్‌డీ, జక్కంపూడి 20 ఎంఎల్‌డీ, రామలింగేశ్వరనగర్ 20 ఎంఎల్‌డీ ప్లాంట్లలో బయోగ్యాస్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు వీఎంసీ చర్యలు చేపట్టింది. పరిశ్రమలు, ఎస్టీపీల నుంచి విడుదలయ్యే కర్బన్ ఉద్గారాలను తగ్గించడం, శుద్ధి చేసిన నీటితో విద్యుత్ ఉత్పత్తి చేయడానికి వీలుగా ఎస్టీపీలను ఆధునికీకరించేందుకు వీఎంసీ ప్రణాళికలు సిద్ధం చేసింది.

నిధుల కేటాయింపు ఇలా..

- జక్కంపూడిలోని రెండు 20 ఎంఎల్‌డీ ప్లాంట్లను 2017లో అన్‌ఫ్లో అనెరోబిక్ స్లడ్జ్ బ్లాంకెట్ రియాక్టర్ టెక్నాలజీతో నిర్మించారు. వీటిని అప్‌గ్రేడ్ చేయడానికి వీఎంసీ రూ.3.48 కోట్లు ఖర్చు చేయనుంది.
- రామలింగేశ్వనగర్‌లో 2012లో అన్‌ఫ్లో అనెరోబిక్ స్లడ్జ్ బ్లాంకెట్ రియాక్టర్ టెక్నాలజీతో 20 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన ఒకప్లాంట్, 2005లో ఎక్స్‌టెండెడ్ ఎరాషన్ టెక్నాలజీతో 10 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన మరో ప్లాంట్‌ను నిర్మించారు. వీటిని రూ.3.12 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు.
- ఆటోనగర్‌లో 2004లో ఎక్స్‌టెండెడ్ ఎరాషన్ టెక్నాలజీతో 10 ఎంఎల్‌డీ ప్లాంట్, 2019లో మూవింగ్ బెడ్ బయోఫిల్మ్ రియాక్టర్(ఎంబీబీఆర్) టెక్నాలజీతో 10 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన మరో ప్లాంట్‌ను నిర్మించారు. వీటిని రూ.1.15 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు.
- అజిత్‌సింగ్‌నగర్‌లో 20, 40 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన రెండు ప్లాట్లు ఉన్నాయి. యూఏఎస్‌బీఆర్ టెక్నాలజీతో 2011 ఒకటి, 2017లో మరొకటి నిర్మించారు. వీటిని రూ.3.24 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు.

కాలుష్యం తగ్గించేందుకు చర్యలు

విజయవాడలో కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాం. అందులో భాగంగా ఎస్టీపీలను ఆధునీకరిస్తున్నాం. ఫలితంగా నగరంలో వెలువడుతున్న కర్బన్ ఉద్గారాలు తగ్గుతాయి. జల, వాయుకాలుష్యాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించేందుకు వీఎంసీ చర్యలు తీసుకుంది.

- ఎం.ప్రభాకరరావు, సీఈ, వీఎంసీ

లైగర్ సందడి



లైగర్ చిత్ర యూనిట్ విజయవాడలో శనివారం సందడి చేసింది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ అనన్య పాండే, దర్శకుడు పూరి జగన్నాథ్, నిర్మాత, నటి చార్మి నోవోటెల్ హోటల్‌కు వచ్చారు. సినిమా విశేషాలను విలేకరులతో పంచుకున్నారు. ఈ నెల 25వ తేదీన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతుందని తెలిపారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

మనోహరం.. కృష్ణం కలయతి సుందరం



నృత్యరూపకం ప్రదర్శిస్తున్న కళాకారులు

విజయవాడ కల్చరల్: శ్రీ కృష్ణుడి లీలలు, భక్తి తత్వం, వైశిష్ట్యాన్ని చాటుతూ ప్రదర్శించిన 'కృష్ణం కలయతి సుందరం' నృత్య కదంబం మనోహరంగా సాగింది. ముమ్మనేని సుబ్బరావు సిద్ధార్థ కళాపీఠం ఆధ్వర్యంలో మొగల్రాజపురం పీవీ సిద్ధార్థ కళాపీఠం వేదికపై శనివారం సంగీత, నృత్య కార్యక్రమాలను ప్రదర్శించారు. ప్రముఖ సంగీత విద్వాంసుడు మోదుమూడి సుధాకర్ బృంద సంగీత కచేరీ శ్రావ్యంగా సాగింది. శ్రీ కృష్ణుడి భాగవత తత్వంపై జయ దేవుడు రచించిన అష్టపదులు, గీతా గోవిందం, నారాయణ తీర్థులు రచించిన తరంగాలు, మహాకవి క్షేత్రయ్య పదాలు సంకీర్తనల్లో చోటుచేసుకున్నాయి. అనంతరం శ్రీ కృష్ణ లీలలపై భారతీయ నృత్య సంప్రదాయంలో నాట్యాచార్యుడు హేమంత్ కుమార్ బృందం 'కృష్ణం కలయతి సుందరం' పేరుతో ప్రదర్శించిన నృత్యరూపకాలు మైమరపింపజేశాయి. మోహిని యాట్టం సంప్రదాయంలో పాపభయ హరణ, భరతనాట్య సంప్రదాయంలో కాళింది నర్తనం, థిల్లానా, ఒడిస్సీ సంప్రదా యంలో అభినయ, చందన చర్చిత కీర్తనకు కళాకారులు నర్తించారు. కళాపీఠం కార్యదర్శి బి.వి.ఎస్.ప్రకాష్, కళా పీఠం అధ్యక్షుడు పాలడుగు లక్ష్మణరావు, సిద్ధార్థ అకాడమీ విద్యార్థినులు ఈ కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు.

ప్రభుత్వ పాఠ్యపుస్తకాలతోనే బోధన



మాట్లాడుతున్న పాఠశాల విద్య జేడీ మధుసూదనరావు

ఆర్జేడీ మధుసూదనరావు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): ప్రయివేటు పాఠశాలల్లో ప్రభుత్వం ముద్రించిన పాఠ్యపుస్తకాలనే ఉపయోగించాలని పాఠశాల విద్యా శాఖ సంయుక్త సంచాలకుడు దుక్కిపాటి మధుసూదనరావు చెప్పారు. స్థానిక పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని ప్రయివేటు పాఠశాల యాజమాన్యాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠ్యపుస్తకాలకు అయ్యే ఖర్చును తగ్గించాలనే ఉద్దేశంతో తక్కువ ధరకే ప్రభుత్వం ఒకటి నుంచి 10వ తరగతి వరకు ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం పాఠ్యపుస్తకాలను ముద్రించిందని తెలిపారు. అన్ని జిల్లా, మండల కేంద్రాలకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠ్య పుస్తకాల వ్యయభారాన్ని తగ్గించాలన్నారు. పాఠ్యపుస్తకాల కోసం ఆన్‌లైన్ ఇండెంట్ బుక్ చేసుకున్న వారు మండల కేంద్రాలకు వెళ్లి పేమెంట్ రిసిప్ట్ లేదా డీడీ చూపించి పాఠ్యపుస్తకాలను తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా డీఈవో సీవీ రేణుక, పాఠశాల తనిఖీ అధికారి కొండా రవికుమార్, మండల విద్యాశాఖాధికారులు, ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గల్లంతైన ముగ్గురి మృతదేహాలు లభ్యం

ఇబ్రహీంపట్నం/మోపిదేవి: ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం మండలం పవిత్ర సంగమం వద్ద, కృష్ణా జిల్లా మోపిదేవి మండలం కోసూరువారిపాలెం వద్ద కృష్ణానదిలో గల్లంతైన ముగ్గురి మృతదేహాలు శని వారం వేర్వేరు చోట్ల లభించాయి. పవిత్రసంగమం వద్ద ఒకరు, కోసూరుపాలెం వద్ద ఇద్దరు శుక్రవారం గల్లంతైన విషయం విదితమే. పవిత్ర సంగమం వద్ద స్నానానికి దిగి గల్లంతైన విద్యార్థి దొప్పలపూడి లోకేష్ (13) మృతదేహాన్ని విజయవాడ ప్రకాశం బ్యారేజీ 55వ కానా వద్ద గుర్తించారు. బాలుడి మృత దేహం కనిపించిందన్న సమాచారం తెలుసుకున్న సీఐ పి.శ్రీను హుటాహుటిన ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుకున్నారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో మృత దేహాన్ని బైటకు తీయించారు. దొప్పలపూడి యోహాన్, నాగలక్ష్మి దంపతులు ఆ మృతదేహం


వెంకటేష్ మృతదేహం

తమ బిడ్డదిగా గుర్తించారు. మృతదేహానికి పంచ నామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం విజయ వాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నదిలో తేలిన మృతదేహాలు

మోపిదేవి మండలం కోసూరువారిపాలెం వద్ద నదిలో శుక్రవారం గల్లంతైన కాగితాల అసంత్ (22), మేకా వెంకటేష్ (20) మృతదేహాలు శనివారం మధ్యా హ్నం ఉత్తర చిరువోలులంక సమీపంలో నీటిలో


విద్యార్థి లోకేష్ మృతదేహం

తేలాయి. ఎన్డీఆర్ఎఫ్ బృందం, ఫైర్, పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు నదిలో తేలిన రెండు మృతదేహాలను ఒడ్డుకు తీసుకొచ్చి పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడు వెంకటేష్‌కు భార్య నాంచారమ్మ ఉండగా, అసంత్‌కు ఇంకా వివాహం కాలేదు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి కుటుంబ సభ్యు లకు అప్పగించామని ఎస్ఐ జనార్దన్ తెలిపారు.

జాతీయ పారా అథ్లెటిక్స్‌లో రాష్ట్రానికి తొమ్మిది పతకాలు

విజయవాడ స్పోర్ట్స్: ఐవీ ఇండియన్ ఓపెన్ నేషనల్స్ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ -2022లో రాష్ట్ర పారా అథ్లెట్లు సత్తా చాటారు. బెంగళూరులోని కంఠీ రవ స్టేడియంలో ఈ నెల 18, 19 తేదీల్లో జరిగిన పోటీలకు రాష్ట్రం నుంచి 20 మంది అథ్లెట్లు ప్రాతి నిధ్యం వహించారు. టి–12 కేటగిరి లాంగ్ జంప్‌లో ఎస్.బాలకృష్ణ (ప్రకాశం జిల్లా) బంగారు పతకాన్ని సాధించగా, విశాఖపట్నంకు చెందిన ఆర్.రవి టీ–40 కేటగిరి షార్ట్‌పుట్‌లో బంగారు, జావెలిన్ త్రోలో కాంస్య పతకాన్ని సాధించారు. విశాఖపట్నం కు చెందిన కె.లలిత టీ–12 కేటగిరి 100 మీటర్ల రన్నింగ్‌లో కాంస్యం, 400 మీటర్ల రన్నింగ్‌లో రజతం సాధించింది. టీ–13 కేటగిరి 400 మీటర్ల రన్నింగ్‌లో ఎస్.రమణయ్య (శ్రీకాకుళం), ఎఫ్–11 కేటగిరి షార్ట్‌పుట్‌లో ఎస్.పల్లవి(అనంతపురం) కాం స్య పతకాలు సాధించారు. ఎఫ్–11 కేటగిరి షార్ట్‌పు ట్‌లో ఎస్.సంజయ్‌రెడ్డి (అనంతపురం), టీ–46 కేటగిరి 200 మీటర్ల రన్నింగ్‌లో వి.భవాని(నెల్లూరు) రజత పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి రామస్వామి తదితరులు అభినందించారు.



పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్-2022 పతకాలు సాధించిన రాష్ట్ర పారా అథ్లెట్లు

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

VEHICLES FOR SALE

■ 10 Tyres Ashoka Leyland Oil Tanker-2 is for Sale. Ashoka Leyland Bus (50+1) Seats is For Sale. Cont : 98491 25474, 98491 64964 [V- 11241]

EDUCATION

■ ఒకే సం.లో Reg./Distance 10th, Inter Degree, PG, B.Tech, Dip, Ag. B.Sc, MBA, MCA, ANM, GNM, BSc. Nursing, BAMS, BHMS, D/B Pharmacy. Lateral Entry Previous Date Adm. ✆ 70754 86484 [B-790334]

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08640 [B-1234726]

■ డైరీ (వెటర్నరీ అసిస్టెంట్) కేవలం 2 సం ॥ల విద్యతో మాత్రమే ఉద్యోగం పొందా లనుకుంటున్నారా! మన సూర్యాపేట టౌ న్, SR Jr. కాలేజీలో ✆ 86398 90894 [B-1169415]

■ TMU University : Largest University in India : AGBSC @ ICAR, B.Tech, B.Sc : Forensic / BDS / Pharma.D, Call : 99597 78999 [V- 269]

COACHING

■ KR's Academy (Estd 1999) NEET, EAMCET, JEE-Mains Long Term Coaching by 20yrs Exp. Faculty. Mogalrajpuram, VJA. ✆ 9848558159, 70933 57265. [B-851]

COMPUTER EDUCATION

■ FreeTraining & Placement in Software Development with Stipend AWS / AZURE/ DEVOPS. Age: 20-25Yrs. Terms & Conditions Apply. Ph:7093914938, 95812 60060. [NA-11141]

HOME TUITIONS

■ CKR (ఆన్‌లైన్ & హోమ్) ఆల్ ట్యూషన్స్ LKG to PG, NEET, IIT, EAMCET, BITSAT, B.Tech, CA-CPT, E&H, Olympiads, All Computers. ✆ 9492483175, 8985357002. [B-1234581]

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749 [B-790299]

MUSIC

■ మధుబాబు మ్యూజిక్ అకాడమి, హిందూ స్థానీ తబలా, కీబోర్డ్, గిటార్, ఆన్‌లైన్ / ఆఫ్ లైన్ ద్వారా నేర్పబడును. మరియు మీ ఇంటి వద్ద కూడా నేర్పబడును. ✆ 93912 75698 [B-1232589]

REAL ESTATE

■ గన్నవరంలో ఇళ్ళు, స్థలములు కొనాలన్నా/ అమ్మాలన్నా & గన్నవరం రాయనగర్ నుండి మర్ల పాలెం వైపు తారురోడ్డు ఫేసింగ్ 14 సెంట్లు & 6సెంట్లు అమ్మకం.ప.40 అ.రోడ్డు 94405 77206 [G-585]

FLAT FOR SALE

■ ప్రసాదంపాడు హైవే ప్రక్కన సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ తూర్పు ఫేసు అమ్మకం 16,50,000/- (నెగోషియబుల్) లోన్ సౌక ర్యం కలదు ✆ 96663 69942, 89199 51171 [B-372]

■ బందర్‌రోడ్ ఫేస్ గంగూరులో చైతన్య కాలేజ్ ఆనుకొని 2 & 3 B/R ఫ్లాట్స్ SFT కేవలం 3800/-కే విత్ కబోర్డ్స్ బ్యాంక్‌లో న్ సౌకర్యం కలదు ✆ 99859 40379 [B-1234922]

■ 16 లక్షలకే 2 BHK విజయవాడ బస్టాండ్‌కి 12 KM కృష్ణాజిల్లా, కొత్తూరు తాడేపల్లి నందు కలవు. ✆ 91771 99991, 91219 45899 [B-25]

■ కానూరు మరియు మురళీనగర్‌లో నిర్మాణంలో ఉన్న జీ+1 ఇండిపెండెంట్ హౌస్ మరియు గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 & 3 BHK గ్రూప్ హౌస్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 70750 17255 [B-826]

■ విజయవాడ డి-మార్ట్ ప్రక్కరోడ్డు, బావాజీపేట 2వ లైనులో శ్రీనివాస రెసిడెన్సీ నందు 3 BHK డీలక్స్ ఫ్లాట్స్. అన్ని సౌకర్యాలతో రెడీ టూ ఆక్యుపై ✆ 99493 21944, 63024 78767 [B-338]

■ VJA యనమలకుదురు తాడిగడప డొంకరోడ్డు లో పార్థసారథి కళ్యాణమండపం దగ్గర గ్రూప్ హౌస్‌లో 650 Sft గల 3rd ఫ్లోర్‌లో 2 B/R ఫ్లాట్ అమ్మకము.✆ 98599 42999, 63012 94746 [B-362]

■ VJA, పోరంకి, బందరు రోడ్డుకి దగ్గర, ప్రభు నగర్ కాలనీలో 2 రోడ్ల మధ్య న్యూ 2 BHK (1060 Sft) 8 ఫ్లాట్లు కారు పార్కింగ్‌తో అమ్మకమునకు కలవు. ✆ 94406 81122 [B-1223690]

■ 2 BHK 4th Floor, EF 1213 Sq.Ft. & 3 BHK 1st Floor, NF 1490 Sq.Ft. Vaishnava Bharati Homes, Donka Road, Patamata, VJA ✆ 98665 96797, 98483 92729 [B-586]

■ విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, నంద మూరి కాలనీ, గుండు చలపతిరావు స్ట్రీట్‌లో New 3 BHK Flat అన్ని సౌ॥ తో అమ్మకం ✆ 90327 36339 [B-1232]

■ విజయవాడ, న్యూ ఆర్‌టీసీ కాలనీ, అయ్యప్ప నగర్ ఆర్చ్ దగ్గర హేమంత్ రెసిడెన్సీ, 3rdఫ్లోర్ (TF-1), W/F, 2 BHK (700 S.Ft) ఫ్లాట్ 28 లక్ష లు ఫిక్స్‌డ్ ✆ 83339 40145 / 93468 64325 [B-1167]

■ విజయవాడ, పటమట : తోటవారి వీధిలో, మంజు రెసిడెన్సీ బి బ్లాక్, 2nd ఫ్లోర్, SF-3, 2 BHK (900 S.Ft) ఫ్లాట్ 24 లక్షలు Fixed ✆ 83339 40145 / 93468 64325 [B-1169]

■ VJA, సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీలో మెయిన్ రోడ్, మారుతి కార్ల షోరూం వెనుక, శ్రీ షిర్డి సాయి హైట్స్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK Flats (1431 చ.అ.) లోన్‌తో అమ్మకం. నో GST ✆ 98492 42413 [B-1232634]

■ పటమట సెంటర్ కరణం గారి వీధిలో న్యూ 2 BHK లగ్జరీ ఫ్లాట్ వుడ్‌వర్క్ లిఫ్ట్ కారు పార్కింగ్ బ్యాంక్ లోన్‌తో గృహప్రవేశమున కు సిద్ధముగా ఉన్నది. ✆ 94407 70992 [B-1234905]

■ కానూరు, PVP సిద్ధార్థ కాలేజీ దగ్గర, శ్యామ్ రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా E/F, 2 BHK (1300 Sft) ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకం. 53 లక్షలు. ✆ 98661 49659 [B-1304]

■ కానూరు, కెనడీ స్కూల్ వెనుక ఫ్లోర్‌కి ఒకటి చొప్పున 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి అమ్మకము నకు కలవు. సంప్ర॥ ✆ 94922 70170 [B-1234855]

■ VJA, అయోధ్యనగర్, 6వ లైన్‌లో పద్మావ తి నిలయం నందు 2 BHK మరియు విడిగా డైనింగ్ హాల్ సౌకర్యం గల ఫ్లాట్ అమ్మకము నకు కలదు. సంప్ర॥ ✆ 89854 57273 [B-1169255]

■ విజయవాడలో కానూరు నందు 2BHK, 1200Sft కార్ పార్కింగ్‌తో 45లక్షలకు రెడీటు ఆక్యుపై & ప్రసాదంపాడు నందు 2BHK కార్ పార్కింగ్‌తో 28లక్షలకు రెడీ టు ఆక్యుపై. 9885060576 [G-4983]

HOUSE FOR SALE

■ బందరు రోడ్డులో బెంజిసర్కిల్‌కు 10 ని. దూరంలో 2,3 BHK ఫ్లాట్స్ & 160 గ.లో న్యూ బిల్డింగ్స్ & ఎయిర్‌పోర్ట్ దగ్గర, స్థలాలు, ల్యాండ్స్ & ఉయ్యూరు సెంటర్‌లో న్యూ బిల్డింగ్స్ సేల్. ✆ 93462 07177 [B-790290]

■ విజయవాడ, ITI కాలేజ్ రోడ్డు, విజయలక్ష్మి నగర్‌లో 125 చ॥గ॥ G+2 గల డ్యూప్లెక్స్ ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకానికి కలదు.✆ 94407 12205 [B-3491]

■ విజయవాడ, ఆటోనగర్, APIIC కాల నీలో నెలవారీ మంచి అద్దె వచ్చు 7 గదు లతో కూడిన విశాలమైన MIG ఇల్లు అమ్మకానికి కలదు ✆ 85558 54388 [B-3502]

■ ఇండిపెండెంట్ డూప్లెక్స్ హౌస్ అమ్మకం ఉత్త రం ఫేస్, కొలతలు హాల్ 21×9, కిచెన్ 10×9, బెడ్1=11×9, బెడ్2=10×9, హాల్=10×8 బాత్రూమ్స్=3 మరియు 66 గజాలు, 75 గజాలు బిల్డింగ్స్‌కలవు. 7893391949, 8688787825 [G-4977]

LAND FOR SALE

■ గొల్లపూడి పంచాయితీ సూరాయిపాలెం రోడ్‌లో 158 చ॥గ॥ 268 చ॥గ॥ అమ్మకమునకు కలదు✆ 91771 99991 [B-24]

■ మైలవరం, బస్ స్టాండ్ దగ్గరలో హైవేని ఆనుకొని 532 గజాల స్థలములో ఉన్న ఫామ్ హౌస్ 16 లక్షలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 79951 94222. (నో బ్రోకర్స్) [B-1169254]

■ తడ తిరుపతిరోడ్‌లో శ్రీకాళహస్తి దగ్గర రోడ్ ప్రక్కన 20.4 ఎకరాలు అమ్మబడును. ఎకరా 40 లక్షలు. వివరములకు సంప్ర : 98400 37133 [NA-20992]

■ 10 Acres Mango Garden, Red Soil, 2 bore wells, Single Bit with Fencing, Nr Nuzvid, Krishna Dist. Raja - 9966744544. [HA-27414]

■ NTR జిల్లా నందిగ్రామ హైవేకి 8 కి.మీ. కోనయ పాలెం విలేజ్ 5 ఎకరాల మెట్టభూమి అమ్మకానికి కలదు. సంప్ర: 9390564769. [C-790893]

PLOT FOR SALE

■ విజయవాడ-మచిలీపట్నం రోడ్డు గోశాలలో 50 ఎకరాలలో CRDA Gated Community Project నందు ఓపెన్ ఫ్లాట్స్, విల్లాస్, అపార్ట్ మెంట్స్, బ్యాంక్‌లోన్‌తో కలవు. ✆ 94914 75797 [B-790311]

■ విజయవాడ, ఈడుపుగల్లులో & గోశాలలో బందరు రోడ్డు (హైవే)కి వాకబుల్‌లో తక్షణ ఇంటి నిర్మాణంకు అనువైన ప్లాట్లు, హౌస్‌లు & అపార్ట్‌మెంట్స్ అమ్మకం. ✆ 94405 05599, 98856 35399 [B-1355]

■ బందరు రోడ్డు మచిలీపట్నం హైవే తారు రోడ్డు ఆనుకొని ఓపెన్ ప్లాట్లు, ఇండిపెండెంట్ హౌస్ చ.గ. 6000 రూ. నుండి 12,000 రూ. వరకు కలవు. లోన్ సౌకర్యం కలదు. సంప్ర: ✆ 94909 24647 [B-365]

■ గొల్లపూడి 1వ వార్డు సూరాయిపాలెం రైల్వేపోలీసు కాలనీ 1వ రోడ్డు వెస్ట్‌ఫేస్ 76 x 55 - 466 చ॥గ॥ ప్లాటు అమ్మబ డును. సెల్. ✆ 94409 23863 [B-1234801]

■ Vijayawada Gollapudi VUDA Approved Road Corner E & S/F 267 sq.y No brokers, Ph: 9848298081. [C-790075]

LEASE / SALE

■ నూజివీడు - హనుమాన్‌జంక్షన్ హైవే, నూజివీడులో మహేంద్రట్రాక్టర్స్ షోరూమ్ వెనుక 36 సెంట్లు స్థలం లీజుకు లేదా అమ్మకము ✆ 94415 75731, 98488 93451 [B-1234906]

■ గుడివాడ to పామర్రు రోడ్‌లో నేషనల్ హైవేని ఆనుకుని 30 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న బిల్డింగ్స్ 40 HP కరెంట్‌తో ఇండస్ట్రీకి ఉపయోగపడేవి లీజుకు గాని అమ్మకానికి గాని కలవు. ✆ 94409 34455 [B-1223510]

WANTED LEASE / SALE

■ NTR జిల్లా, విజయవాడ సిటీ, కృష్ణాజిల్లా లలో లాడ్జిలు కొనబడును మరియు లీజుకైనా తీసుకొనబడును. వెంటనే సంప్ర. ✆ 90308 34384, 77998 34384 [B-1234617]

TO-LET

■ VJA, సింగ్‌నగర్, పైపుల రోడ్, SBI బ్యాంకు ఎదురుగా,4ఫ్లోర్ల బిల్డింగ్ (ప్రతి ఫ్లోర్ 2000 చ॥అ॥) కాలేజీలకు, స్కూల్స్‌కు, ఆఫీసుల కు, బ్యాంకులకు అద్దెకు ✆ 81791 89255 [B-1169259]

■ To-let 4 BHK Premium Flat in Sree Ram's Avenue, 1st Floor, 2750 Sq.Ft. Available for Rent in Road No.1, Loyola Gardens, Opp. Loyola College Main Gate, Vijayawada-520 008 ✆ 99855 96999, 94405 77234 [B-5]

■ To-let 3 Bed individual Flat with or without furniture for Office / Residence in Electricity Colony, Patamata, Near Autonagar Gate.Cont: 92950 04555 [B-316]

■ కానూరు ఆటోనగర్‌లో 1000 గజాల ప్లాట్ అద్దెకు ఇవ్వబడును. కరెంటు 25 HP ఉన్నది. సంప్ర ✆ 98486 07376 [B-790305]

■ విజయవాడ, సూర్యారావుపేట, కాశేశ్వర రావు రోడ్డు నందు సంఘమిత్ర క్లినిక్ పైన 1వ ఫ్లోర్ 1800 చ॥అ॥ (4 Bed Room) అద్దెకు కలదు. సంప్ర: ✆ 98462 33703 [B-1234729]

■ OFFICE SPACE 40 Feet x 15 Feet Size, at Prime Location, Corner Bit, Through Glass view first Floor Opposite Banks, Hospitals, Offices, on the Amaravathi Road, Main Road, at Annapurna Nagar, 5th Line, 93903 88814 [C-790057]

■ Vidyadharapuram To-Let 1785 Sft First & Second Floor Address: Beside Reliance Smart Vijayawada-12. Ph: 8074329979. [H-783491]

■ ఏలూరు వసంతమహల్ వద్ద గాదెవారి వీధిలో 2700 Sft X 3 ఫ్లోర్స్, రెండు లిఫ్టులు, కారు పార్కింగ్‌తో కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు కలదు. ఫోన్: 79897 61791, 90001 85797 [HA-664]

■ మంగళగిరి గౌతంబుద్ధరోడ్ కొలతలు, వెడల్పు 31×పొడవు 34, 1000Sft కమర్షి యల్ బిల్డింగ్‌లో గ్రౌండ్ ఫ్లోర్ అద్దెకు ఇవ్వ బడును. సంప్ర॥ 9866676646 [G-784483]

TO-LET COMMERCIAL

■ విజయవాడ నూరంపల్లి అడ్డరోడ్డు దగ్గర దక్షిణ ఫేసింగ్ రోడ్ (35x135=2 ఫెడ్లతో) 4000 గజాలు మరియు తూర్పు ఫేసింగ్ రోడ్ 1700 గజాలు(35x 135 షెడ్లతో) అద్దెకు కలదు. ✆ 94403 13198 [B-394]

■ విద్యాధరపురం, జోజినగర్ నందు 2000 Sq.Ft. గల 57x36 కొలతల (షెడ్) గోడౌన్ అన్ని వసతులతో అద్దెకు కలదు ✆ 95058 44000 [B-1234573]

■ Ground Floor 1000 Sft. Showrooms / Shops Fully Furnished, Near MG Road in Moghalrajpuram, Opp: PVP Mall, Vijayawada ✆ 92480 44455 / 56 [B-277]

■ VJA, గొల్లపూడి, ఆంధ్రా హాస్పిటల్ ప్రక్క సందులో G+3 బిల్డింగ్ 12,000 Sft హాస్పిటల్స్, ఆఫీసులకు, గోడౌన్‌లకు, కమర్షియల్ పర్పస్‌కి అద్దెకు కలదు. 94400 52489, 94417 53656 [G-4873]

COMMERCIAL SPACE FOR SALE

■ విజయవాడ, 1టౌన్ శివాలయం వీధిలో 122 గ॥ల్లో కమర్షియల్ కాంప్లెక్స్ 2వ ఫ్లోర్‌లో 18 షాపులు, 3వ ఫ్లోర్‌లో 18 షాపులు 2&3 ఫ్లోర్స్ & సెల్లార్‌తో అమ్మకము. ✆ 97044 88002 [B-1234927]

SERVICES

■ క్రెడిట్ కార్డు స్వైప్‌చేసి క్యాష్ ఇవ్వబడు ను. మీ ఇంటి వద్దకు వచ్చి లేదా మా ఆఫీసుకు వచ్చినను ఇవ్వబడును ✆ 89776 02468 [B-1234930]

BUSINESS OFFER

■ SRR Industry: పేపర్ ప్లేట్స్, టిఫిన్ ప్లేట్స్, బఫే ప్లేట్స్ మిషనరీ అమ్మబడును. రా మెటీరియల్ సప్లయి చేసి తయారైన సరుకు తీసుకొనబడును. బై బ్యాక్ అగ్రిమెంట్. సంప్ర॥ ✆ 72078 41796 [B-1234527]

■ వెస్టర్న్ గ్లోబల్ ట్రేడర్స్ జీరో మార్కెట్ రిస్క్ తో అత్యుత్తమ పెట్టుబడి ప్రణాళికలు ISO సర్టిఫైడ్ కంపెనీతో రోజువారి డబ్బు సంపా దించండి. ఫోన్ : 7288821115/1116. [HA-2585]

■ పెట్టుబడి పెట్టుకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, పెన్సిల్స్, ఫ్లోర్ తుడిచే మాప్స్ తయారు చేసి మాకు ఇవ్వండి వీక్లీ పేమెంట్. 9491996566 [H-783915]

■ అన్ని ప్రాంతాలలో BIO-BAGS బ్రాండ్ క్యారీబ్యాగ్స్ పరిశ్రమలు/ స్టాక్ పాయింట్లు నిర్వహించ గల స్త్రీ/పు ఇంటా ర్వ్యూ కావలెను. మీ పెట్టుబడిపై ప్రతి నెల ఫిక్స్‌డ్ లాభం - జీతం పొందండి! ఫోన్: 7013544075 / 7888088582. [H-783718]

■ Hyd Constructions కంపెనీ కొరకు Investor కావలెను. 1.5% (Monthly) (land Security). ఫోన్: 9392353187. [HA-87939]

■ 73 M3 AAC Light Weight Brick Factory Machinery, 3 Autoclaves and Shed for Sale. Phone: 7396443322 [WB-25364]

AGRI BUSINESS

■ మొక్కలకు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు: ఫెర్టిలైజర్, బాక్టీరిసైడ్, ఫంగిసైడ్, వైరిసైడ్, నెమటిసైడ్ కమిషన్ మీద సేల్స్‌కు డీలర్స్ కావలెను. గోమాత ఓర్గానిక్స్. ✆ 95815 84722, 86393 44628 [V-9561]

MOSQUITO SCREENS

■ మీ డోర్స్ & విండోస్‌కు మస్కిటో నెట్, కర్టెన్‌రాడ్స్, బ్లైండ్స్, వాల్ పేపర్, మాడ్యులర్ కిచెన్ & చిమ్నీ * శ్రీ వైష్ణవి ఇంటీరియర్స్, పటమట. ✆ 98487 50513, 98496 59869 [B-273]

PEST CONTROL

■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348 [B-790268]

■ మహిమ పెస్ట్ కంట్రోల్ : వాసన లేని, మరకలు పడని, చెదలమందు 5 సం॥లు గ్యారంటీ బల్లులు, బొద్దింకలకు 6 నెలలు గ్యారంటీ. ✆ 94949 60415, 94949 60674 [B-1234718]

వాటర్ ప్రూఫ్

■ తులసి వాటర్ ప్రూఫింగ్: నీరు కారుట, గోడకి చెమ్మ, కబోర్డ్స్ చెమ్మ, వాల్ క్రాక్స్, శ్లాబ్, సెల్లార్, బాత్‌రూమ్స్ లీకేజీలు 100% నివారణ. శానిటరీ, ప్లంబింగ్ వర్క్స్ చేయబడును. ✆ 90597 77882 [B-1232609]

WANTED

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No. 1), (VJA) శ్రీమంతుల ఇండ్లలో ముసలి వారి సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు ఆడ/మగ పనిమనుషులు కావలెను. భో+వసతి. జీ: 15-18 వేలు. ✆ 96032 03355, 82475 00792 [B-1169193]

■ మా సంస్థనందు పనిచేయుటకు ఇంటర్ / డిగ్రీ చదివినవారు ఆఫీసు అసిస్టెంట్లు మరియు రిసెప్షనిస్టులు, సైట్ సూపర్‌వై జర్ కావలెను ✆ 95507 05919 [B-23]

■ Wanted A leading school in Vijayawada needs : 1) An Accountant acquainted with school packages, 2) A Computer Operator proficient in Data Entry. Applications should reach the following e-mail id within 7 days. E-mail : stbemhs@rediffmail.com [B-1549]

■ విజయవాడలో ప్రముఖ E కామర్స్ సంస్థ కు లేడీ ఆఫీస్ స్టాఫ్ కావలెను. హిందీ & ఇంగ్లీష్ మాట్లాడువారికి ప్రాధాన్యత. Qul : ఇంటర్/డిగ్రీ, ఆపైన ✆ 81421 62888 [B-1234926]

■ Wanted Field Executive (M) for Collections. Two wheeler must. Vijayawada local candidates only ✆ 83318 81819 [B-369]

■ క్రైస్తవ సంస్థలో వీడియో ఎడిటింగ్ & డిజైనింగ్ చేయుటకు అడోబ్ ప్రీమియర్ ప్రో, ఫోటోషాప్ యూట్యూబ్ లైవ్ స్ట్రీమింగ్ నందు ప్రవీణ్యం ఉన్నవారు కావలెను VJA ✆ 77999 22025 [B-1234731]

■ విజయవాడ, అయోధ్యనగర్‌లో ఉ॥ 6 గం॥లనుండి ఉ॥ 11 గం॥ వరకు ఇంటి, వంట పనిచేయుటకు 30-50 సం॥లోపు స్త్రీలు కావలెను. ✆ 630 404 6068 [B-1234730]

■ VJA, గవర్నర్‌పేటలో ప్రముఖ హోమియో హా స్పిటల్ నందు పనిచేయుటకు లేడీ అసిస్టెంట్స్ (20-28 సం॥) Qly: ఇంటర్ పైన ఇంగ్లీష్ మీడి యం జీతం: 12000/- ✆ 98664 78313 [B-1234733]

■ మట్టుగుంట స్కూల్‌లో LKG-II & హైస్కూ ల్ మాథ్స్, సైన్స్, సోషల్ బోధించుటకు లేడీ టీచర్లు, డిగ్రీ చదివిన / చదువుతున్న లేడీ ట్యూటర్లు కావలెను ✆ 94921 95945 [B-1234732]

■ Wanted Telecallers for work in Car Insurance, Vijayawada. Contact : Freshers / Experienced ✆ 95538 28384, 95539 49596 [B-879]

■ మేనేజర్స్, టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్, బ్యాంక్ అను బంధ సంస్థలో కావలెను. Sal + Inc: 40వేలు, వ : 30-70 yrs, Q:10th, రిటైర్డ్, వ్యాపారస్తులు, గృహిణులు, మార్కెటింగ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ✆ 92902 44669 [B-883]

■ Wanted Tele Callers & Business Executives at Vijayawada. Fixed Salary + Incentives. Cont: ✆ 83409 09999 [B-1234574]

■ క్రిష్టియన్ బాలుర హాస్పటల్ నందు వార్డెన్ గా పిల్లలను పర్యవేక్షించుటకు సమర్థుడు మరియు అంకితభావం కలిగిన వ్యక్తి కావలె ను. గ్రేస్ గార్డెన్స్, బైపాస్ రోడ్, గుడివాడ. సంప్ర ✆ 98856 81697, 99086 05055 [B-1223534]

■ విజయవాడలోని ప్రముఖ సంస్థ నందు Purchase Assistant గా ఫీల్డ్‌లో పనిచేయు టకు డిగ్రీ చదివిన (Pass/Fail) యువకులు కావలెను✆7093626007, 98661 67599 [B-373]

■ బ్యాంకు అనుబంధ సంస్థకు మార్కెటింగ్, రిటైర్డ్ స్టేట్ / సెంట్రల్ ఎంప్లాయిస్, గృహిణులు, టీచర్స్ కావలెను.వ: 35-65 yrs, Q : ఇంట ర్/డిగ్రీ. ✆ 91210 11579, 83746 15666 [B-375]

■ విజయవాడలోని మెడికల్ షాపు నందు పని చేయుటకు 10th చదివిన ఉత్సాహవంతులైన M/F కావలెను. అనుభవమున్నవారికి ప్రాధా న్యత. ✆ 99632 14639, 92467 32143 [B-374]

■ నున్న, సూరంపల్లి ALEAP ఇండస్ట్రియల్ ఎస్టేట్, UPVC డోర్స్ & విండోస్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ కి 2 వీలర్ కలిగిన మా॥ ఎగ్జిక్యూటివ్స్, లేడీ రిసెప్షనిస్టు కావలెను ✆ 89789 88002, 89777 88166 [B-1169258]

■ Franchise Express Courier Pvt. Ltd. నందు ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్స్ - 8 కావలెను. జీతం : 10వేలు + పెట్రోల్ అలవెన్స్ ✆ 91211 04445 / 4446 [B-1169256]

■ Looking for Tele Callers, Office Incharge and Marketing Executives with attractive salary. Contact: ✆ 9948881155 [B-790343]

■ విజయవాడ, బందరు లాకుల దగ్గర, ఆటోమొబైల్ షాపులో పనిచేయుటకు హెల్పర్స్ (M/F), టైం: 10am to 8.30 pm. Contact: ✆ 83329 76116 [B-790047]

■ పాస్టర్ గారి ఇంటివద్ద: విజయవాడలో ఉండుటకు భార్యాభర్తలు, నాన్ లోకల్ వారు కావలెను. * వసతి కలదు. ✆ 92467 60655 [B-1388]

■ Wanted teachers 1.Maths 2.Biology 3.Computers for 6th to 10th & all Sub. for 1st to5th. S.S.P. HIGH SCHOOL. KANKIPADU. Ph.99666 99623 [B-790350]

■ Wanted Staff for Paint Show Room. Should have Computer Knowledge. Contact: 9885927437 [B-790352]

■ బెంజ్‌సర్కిల్ & గంగూరు పరిసర ప్రాంతాలలో 10th, 5'6", సెక్యూరిటీలో 3సం॥ అనుభవంగల సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గం. డ్యూటీ, మంచి జీతం + PF, ESI. ✆ 7893884421. [B-790349]

■ శ్రీ డెంటల్ కేర్ నందు పనిచేయుటకు ఫైర్‌సైడ్ అసిస్టెంట్ కావలెను. జీతం: 6-7వేలు. సంప్రదించండి. ✆ 9618394879. [B-790351]

■ Male కంప్యూటర్ ఆపరేటర్ విత్ డ్రైవింగ్ వచ్చిన వారు గుడివాడలోని ప్రేముఖ ఇండస్ట్రీ నందు పనిచేయుట కు కావలెను. ✆ 98666 31866 [B-1234572]

■ ప్రముఖ కంపెనీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ 50 No's కావలెను. అనుభవం ఉన్న లేకపోయినా పర్వాలేదు. జీతం: 25,000/- సంప్రదించండి. ✆ 8686 332 023 [B-1234917]

■ Experienced teacehrs in English, Social and Primary Classes. Ramarajya Nagar, Kabela Centre Contact Immediately ✆ 97015 53433 [B-1234515]

■ హాస్పిటల్ స్టాఫ్, ఆయాలు (స్త్రీ/పు) కావలెను. ఉచిత నివాస వసతి. బాలాజీ ENT హాస్పిటల్ నరసింహారావు నాయుడు వీధి, సూర్యారావుపేట, VJA-2 ✆ 83318 52719 ఇంటర్వ్యూ : 10AM-1PM ఆదివారం సెలవు [B-1234715]

■ హాస్పటల్ స్టాఫ్ నర్సులు (GNMలు), ఫార్మాసిస్టులు (B.Pharmacy), ఆయాలు, ఇంట్లో పని చేయుటకు పనివారు కావలెను. హాసిని హాస్పటల్స్, కొత్తవంతెన బస్టాపు వెనుక, VJA. ✆ 91629 39446 [B-1234520]

■ రిసెప్షనిస్ట్ (F), ఆఫీస్ అసిస్టెంట్ (F), లేడీ టెలీకాలర్స్ P.R.O's (F&M) & డైరెక్ట్ 10th, ఇంటర్, పన్ సిట్టింగ్, డిగ్రీ అభ్యర్థుల కొరకు & కోచింగ్ సెంటర్‌కు కావలెను. ✆ 97051 24999 [B-1234710]

■ వృద్ధులను, బెడ్ పేషెంట్‌లను పక్షవాతం ఉన్నవారిని వారి ఇంటివద్దనే ఉంటూ చూసుకొనుటకు ఆడ మరియు మగ ఆయాలు, కేర్‌టేకర్స్, నర్సులు విజయవాడ కావలెను. జీతం 12K - 25K ✆ 91608 35559, 78158 35561 [B-363]

■ విజయవాడ ప్రముఖ అకాడమిలో పని చేయుటకు రిసెప్షనిస్ట్ కౌన్సిలర్ వార్డెన్ కావ లెను. విద్యార్హత ఏదేని డిగ్రీ లేదా బి.టెక్. హాస్టల్ వసతి మరియు ఆకర్షణీ యమైన జీతం ఇవ్వబడును. ✆ 94943 26137 [B-1225]

■ ప్రముఖ మ్యారేజి సంస్థకు కంప్యూటర్ నాలెడ్జి గల F-ఇన్‌ఛార్జి, జీ: 25 వేలు, F-రిసెప్షనిస్ట్ జీ: 15 వేలు, F-టెలీకాలర్స్, జీ: 15 వేలు, Q: Any డిగ్రీ, వ: 25-30Y, సంప్ర: ✆ 87905 99799 [B-790340]

■ బందర్‌రోడ్డు చందన గ్రాండ్ షోరూం ప్రక్క సందులోగల ప్రముఖ మ్యారేజి బ్రైన్స్ సంస్థ నందు పనిచేయుటకు మహిళా అభ్యర్థులు కావ లెను. వ : 35 సం॥లలోపు ✆ 75699 05551 [B-357]

■ ఏదైనా Inter, Degree, B.Tech, MBA చేసి ఖాళీగా ఉన్నారా. మంచి కంపెనీల్లో జాబ్ చేయాలను కుంటున్నారా. మా దగ్గర అన్ని రకాల కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, పర్సనల్ డెవలప్‌మెంట్ స్కిల్స్ ట్రైనింగ్ ఇవ్వబడును. ✆ 630 980 2488 [B-384]

■ Wanted Female Primary Teachers with Good English Fluency , 7th to 10th Telugu, English, N.S. Gayatri Vidyalayam. Ajith Singh Nagar. Ph: 8309122705 , 9100910027 [B-1169253]

■ Tally కంప్యూటర్ ఆపరేటర్ (Male), సేల్స్ గర్ల్స్, హెల్పర్స్ & డెలివరీ బాయ్స్ అర్జెంట్‌గా కావలెను. మంచి జీతం. శ్రీ అశోకా ఎంటర్ ప్రైజెస్, విజయవాడ. Ph: 99080 40043 [B-1361]

■ పంపు బాయ్స్ / గర్ల్స్ విజయవాడ మహానాడు రోడ్డులోని పెట్రోల్ బంక్ నందు పని చేయుటకు కావలెను. 8 గం॥ డ్యూటీ, జీతం 12000/- ✆ 93930 57766 [B-1234920]

■ సెక్యూరిటీ గార్డ్స్ (మగ) కావలెను. 8 గం॥ డ్యూటీ, జీతం 10,000/- 40 సం॥ లోపు విజయవాడలో సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావ లెను. 8 గం॥ శాలరీ 13,000/- ✆ 86393 88373 [B-1234921]

■ Wanted English, Maths, Chemistry, Social Teachers for a reputed School in Gannavaram. ✆ 81216 04624, 70133 59189 [B-1223715]

■ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ Male / Female, Q: Any Degree with MS Office + Typing. English Must. M.S.M.E. Chamber of Commerce. Opp: Nadar's Function Hall, VJA. ✆ 70132 88343, 80747 30408. [B-366]

■ పోరంకిలోని ప్రముఖ పబ్లికేషన్స్‌కు అనుభవం గల D.T.P. ఆపరేటర్స్, అకడమిక్ కో-ఆర్డి నేటర్స్ కావలెను. జీతం: 20 వేల వరకు ఇవ్వబడును. సంప్ర: ✆ 77300 75678 [B-790338]

■ విజయవాడలో బ్యాంక్ అనుబంధ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలీకాలర్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీతం + ఇన్సెంటివ్స్ + బోనస్. Qly: Inter + ✆ 95151 35252 [B-1234723]

■ DTP Operators / Designers, Album Designers, Testers (QA), Team Admin / Managers. Exp. 0-5 Yrs. Loc @ Benz Circle, VJA ✆ 82474 45195, 99489 09905 [B-342]

■ శ్రీరామ్‌చిట్స్ గవర్నర్‌పేట బ్రాంచిలో మార్కె టింగ్ & రికవరీ నందు పనిచేయుటకు యువతీ, యువకులు కావలెను. అర్హత : ఏదైనా డిగ్రీ, వయ స్సు 30 లోపు. ✆ 98498 24208, 90595 71198 [B-118]

■ ప్రముఖ చెదల నివారణ సంస్థలో పనిచేయు టకు సర్వీస్ బాయ్స్ కావలెను. వెహికల్ తప్ప నిసరి. జీతం: 10 to 12,000/- (అనుభవాన్ని బట్టి) ✆ 99121 57421, 70953 73458 [B-1234918]

■ మేనేజర్, రిసెప్షనిస్ట్, నర్సింగ్ స్టాఫ్ కావలెను. సంప్రదించండి. శ్రీ శాంతి హాస్పిటల్స్, సూర్యారావుపేట, విజయ వాడ - 520 002. ✆ 92464 75354 [B-1232]

■ యస్.టి.ఆర్. & కృష్ణాజిల్లా కుబోట ట్రాక్టర్ డీలర్స్ హరిసాయి మణికంఠ ఫారమ్ ఎక్విప్ మెంట్స్ షోరూమ్ నందు అన్ని మండలాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర : ✆ 83677 77800, 83677 77801 [B-1223617]

■ విజయవాడ 1 టౌన్‌లోని ప్రముఖ వెండి దుకాణం నందు పనిచేయుటకు లేడీస్ & జంట్స్ సేల్స్ మెన్స్ and లేడీస్ & జంట్స్ అకౌంటెంట్ కావలెను. ✆ 94948 63424. [B-790345]

■ ప్రముఖ కంపెనీ మానిక్‌చంద్ వారి ప్రొడక్ట్స్ సిగరెట్ మరియు EDIBLE ఆయిల్స్ మార్కెటింగ్ చేయుటకు సేల్స్ సూపర్‌వైజర్స్, సేల్స్ మెన్స్ కావలెను. కృష్ణా జిల్లాలోని అన్ని ఏరియాల నుండి డిస్ట్రి బ్యూటర్స్ కావలెను. ఆసక్తి గల వారు సంప్రదించండి. ✆ 95152 48399 [B-790346]

■ నర్సింగ్ హోమ్ నందు పనిచేయుటకు నర్సులు కావలెను. కానూరు తులసీనగర్‌లోకి ఉచిత వసతి సౌకర్యం కలదు. ✆ 96667 08089 [B-1234924]

■ ప్రముఖ బ్యాంక్ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావ లెను. జీతం : 10,000/- & 15,000/- + ఇన్సెంటివ్స్ ✆ 91549 15050, 90145 84597 [B-82]

■ సెక్యూరిటీ గార్డ్స్ : విజయవాడ, 1టౌన్, ఏలూరు రోడ్, కరెన్సీ నగర్, గొల్లపూడి ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను.జీతం:12,000/- ✆ 92471 19881 [B-1373]

■ ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు హౌస్ కీపింగ్ బాయ్స్ & అపార్ట్‌మెంట్‌కు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హతను బట్టి జీతం, వసతి, భోజన సౌకర్యం ✆ 81849 93196 [B-2177]

■ మంగళగిరిలో ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్,లేడీటెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం,ఇన్సెంటివ్స్, TAకలవు. 81066 33466,9618888036,ఫ్రెషర్స్‌కూడాఅప్లై చేయొచ్చు. [G-4945]

■ Wanted MS Orthopaedic Doctor & X-Ray Technician for a well known Orthopaedic Hospital, Vijayawada. 95818 54789 [G-4872]

■ Wanted Part Time Home Tutors in VIJAYAWADA CITY & Near Places Good Salary School Teachers, College Lecturers Professors & Experienced Private Tutors are Welcome. Students with good Academic background also can apply. ✆ 89775 50355. [O-771608]

■ ** ₹ 2000/- GST లైసెన్స్‌తో ఫైనాన్స్/ కిరాణా/ రియల్ ఎస్టేట్ కాల్ సెంటర్ జాబ్ ★ రోజూ ఆదాయం ★ M/F 18 to 72, Govt. ఎంప్లాయిస్‌కు ఫైనాన్స్/హౌసింగ్ లోన్స్ సంప్ర: మ్యారేజ్ బ్యూరో ప్రసాద్ ✆ : 73823 72672 ** [R-766]

■ ట్రాక్టర్, లారీ, రోటవేటర్ మెకానిక్స్ & వెల్డర్స్ కావలెను. జీతం: అనుభవమును బట్టి ఇవ్వబడును. అలవెన్స్ & రూం వసతి కల్పించబడును. సంప్ర॥ DJR Auto Mobiles & ENG Works Cell: 9989508526 [W-781784]

■ Wanted Qualified and Experienced Marketing Executives to work in a Reputed Organization at Vijayawada. Attractive Salary and other Benefits. Cont: 9848134894 [G-301]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000 - 15,000 వరకు సంపాదించే అవ కాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 83099 74722 [G-784288]

■ ఒంగోలు శ్రీ పద్మావతి శిల్క్స్ నందు శారీస్ సెక్షన్‌లో శారీస్ అమ్ముటకు అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. మంచి జీతం + కమీషన్ - రూమ్ ఇవ్వబడును. ✆ 90003 53662 [O-771617]

■ Receptionist & Supervisors. Qlf: Any Degree, Fluency in Telugu & English. Contact: Sri Mathrudevi Viswashanthi Ashram, Penchalakona,Rapur(M),SPSRNellore(Dt). Contact: 8985331199, 7013951799. Email : Resume to : smvatrust12@gmail.com. [N-1153611]

■ సాత్వికాస్ మిల్లెట్స్ ఫుడ్ ప్రొడెక్ట్స్ వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి జిల్లాల వారిగా డిస్ట్రిబ్యూటర్ కావలెను. సంప్ర: దివా ఫుడ్ డిస్ట్రిబ్యూటర్స్. www.sathvikas.in ✆ 90140 78914, 99666 60227 [T-1140410]

■ రిసెప్షనిస్ట్ స్టాఫ్, నర్సింగ్ స్టాఫ్, M/F ల్యాబ్ స్టాఫ్, కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ANM, GNM, డిగ్రీ లైఫ్ సైన్స్, M.Sc(సైకాలజీ) శ్రీ అహల్య హాస్పటల్, సీతారామపురం, విజయవాడ. 0866-2442488, 7207143416 [G-900]

■ ప్రముఖ ఎయిర్ కండీషనింగ్ సంస్థ నందు పనిచేయుటకు VRF, Ductables, Chillers తెలిసిన సీనియర్ టెక్నీషియన్స్ కావలెను 83409 39999, 96663 79605 [G-790810]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు కావలెను.ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు Rmp Dr, Q:5th - డిగ్రీ, 10-30 వేలు జీతం, భో+రూ ఫ్రీ, Hyd. ఫోన్: 7995365999 [HA-402]

■ NTR జిల్లా విజయవాడ రూరల్ మండలం గూడవల్లి గ్రామం నందు ఇంటిలో పని చేయుటకు వంట మనిషి కావలెను. వసతి సౌకర్యం కలదు. సంప్రదించండి: 98489 78900 / 95530 90667 [H-783590]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/ నర్సులు కావలెను. జీతం: 18,000/- నుండి 20,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లి, Hyd. ఫోన్: 9966568882 / 9963489661 [HA-366]

■ అమెరికా వీసా లేదా గ్రీన్‌కార్డ్ కల్గిన మహిళ వంటమని మరియు ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. జీతం+ వసతి కల్పించబడును. 9640425042 [H-782895]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP & TS No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లల్లో ముసలి వారి సేవకు వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు పని మనుషులు కావలెను. భో+వ+జీ: 15-18 వేలు ఫోన్: 9618602390 / 9912611122 [H-784051]

■ Real Flix ప్రముఖ TV, OTT ఛానల్‌లో ఆంధ్రాలో ఏరియాల వారిగా యాడ్స్, స్పాన్సర్స్, మార్కెటింగ్ చేయుటకు & ఆఫీస్‌లో సిస్టమ్ ఆపరేట్ చేయుటకు M/F కావలెను. ఫోన్: 9849793469 / 8179985859. [HA-8327]

■ షిర్డీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పని చేయుటకు లేడీ వార్డెన్స్, నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్ భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931 / 9246585901 [HA-8326]

■ Tanmayee ఓల్డేజ్ హోమ్, VJY మా దగ్గర ఉండగలిగిన నర్స్, సూపర్ వైజర్ (ఆడా/మగ), ఆయా ఆడ/మగ కావలెను. వయసు 20 నుండి 50 సం॥ ఫోన్: 7093911010 / 9573000987 / 8897730222 [HA-411]

■ హైదరాబాద్‌లో నివాసమున్న రెడ్డి గారి ఇంట్లో వంట పని & ఇంటి పని చేయుటకు స్త్రీ కావలెను. ఫోన్: 7801073622 / 7989362936 [HA-27444]

■ మా కంపెనీలో పని చేయుటకు స్టాఫ్ కావలెను విద్యార్హత 10th to Degree జీతం: 15,000/- ఇవ్వబడును వెంటనే సంప్రదించండి. ఫోన్: 9010543653. [H-783120]

■ ప్రముఖ బాత్ ఫిట్టింగ్ కంపెనీ కోసం విజయవాడలో పని చేయుటకు ఫ్రెషర్ లేదా అనుభవం గల (పురుషులు) సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. సంప్ర: 8725063515, hr@vikingindia.com [WB-25733]

■ నస్‌షేక్ కేర్ 24/7 వృద్ధులు బెడ్ పై పేషెంట్ మరియు పిల్లలను చూసుకోవడానికి అనుభవం కలిగిన యువతి/యువకులు కావలెను. జీ: 15,000-25000/-+ఫుడ్+రూం. 6309095202 [G-784482]

■ మారుతి మహిళా సొసైటి, జల్ జీవన మిషన్ ప్రాజెక్ట్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు క్రింద ఈ-మెయిల్‌కు తమ పూర్తి బయోడేటాను పంపించండి. అ॥MSW, MA Socialogy, డిగ్రీ, పామర్రు, గన్నవరం, విజయవాడ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ 8179626293. email: mms_psh@yahoo.com [G-788871]

■ ప్రముఖ సంస్థ నందు ఇంటి వద్దనే ఉండి జాబ్ చేయుటకు స్త్రీ/పు కావలెను. పార్ట్ టైం/ఫుల్ టైం. స్త్రీలకు ప్రత్యేకంగా.. జీతం: 18000/- జెన్యూన్ జాబ్. 85158 55341 [G-4986]

■ JNF Builder and Developers సంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టెలికాలర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9618366622, 7893391949 [G-4976]

■ బ్రాహ్మణ వంటవారు కావలెను. కాయపురం గ్రామం (ఉయ్యూరుకు 8కి.మీ.)లో కుటుంబమున కు వంట చేయుటకు బ్రాహ్మణ మనిషి/ దంపతులు కావలెను. నివాస గృహము, మంచి జీతము, వివరములకు. 9440052198 [G-7886]

■ బ్యాంక్ అనుబంధ సంస్థకు రిటైర్డ్, VRS, స్టేట్ మరియు సెంట్రల్ ఎంప్లాయిస్, గృహిణులు, టీచర్స్, రియల్ ఎస్టేట్ వారు కావలెను. A: 35 to 70yrs,Q:10th+,9290269414, 7995927186. [T-1528]

■ Requirement for Poland & Iraq Machine Operating 10 Post, TIG & ARC, 3G, 4G, MIG, Welder 50 Post, Pipe Fitter & Plumbers 40 Post. Cell: 8106024624. [W-783866]

■ For Reputed 3 Star Hotel at Kurnool require Asst., Manager - Graduate with 6-8 years' Experience in the Hotel Field. Accountant - Graduate with 8-10 years' Experience worked with IDS Software, Handling Accounts with Tally Prime & Income Tax Filing and etc., Stores Incharge - Graduate with 5-6 years' Experience in Handling Stores Material. Email: raghunathdyechempvtltd@gmail.com, Cell: 99595 22433 / 73865 10810. [L-765689]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

ఎయిర్‌పోర్ట్‌లో సీజేఐకు ఘన స్వాగతం



గన్నవరం: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణకు శనివారం గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. విజయవాడలోని కోర్టుల నూతన భవన సముదాయాన్ని ప్రారంభించేందుకు ఆయన ఇక్కడికి విచ్చేశారు. విమానాశ్రయంలో సీజేఐ రమణకు పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, అధికారులు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం సీజేఐ దంపతులు రోడ్డు మార్గంలో విజయవాడ వెళ్లారు.

ఎయిర్‌పోర్ట్‌లో లైగర్ చిత్ర బృందం సందడి

విమానాశ్రయం(గన్నవరం): విమానాశ్రయంలో శనివారం లైగర్ చిత్ర బృందం సందడి చేసింది. విజయవాడలో జరగనున్న లైగర్ సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ అనన్య పాండ్య, చిత్ర యూనిట్ సభ్యులు బెంగళూరు నుంచి ఇక్కడికి విచ్చేశారు. ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ నుంచి బయటకు వచ్చిన విజయ్ దేవరకొండకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు ఘనస్వాగతం పలికారు. అందరికి అభివాదం తెలుపుతూ విజయ దేవరకొండ చిత్ర యూనిట్‌తో కలిసి విజయవాడ వెళ్లారు.

తాడిగడపలో యువతి అదృశ్యం

పెనమలూరు: తాడిగడపలో యువతి అదృశ్యం కావడంతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాడిగడప రామానగర్ కట్టకు చెందిన డి.పార్వతి కుటుంబం నివసిస్తోంది. ఆమె కుమార్తె (19) ఇంటి వద్దే ఉంటుంది. బంధువుల ఇంట్లో శుభకార్యక్రమం ఉందని దుస్తులు కొనడానికి ఈ నెల 18న ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు పలుచోట్ల వెదికినా ఆమె ఆచూకీ తెలియక పోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

తాడిగడపలో..

తాడిగడపలో మసీదు సెంటర్ ఆర్‌కే స్క్వేర్ అపార్టుమెంట్‌లో మరో యువతి కూడా అదృశ్యం కాడంతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. విజయవాడలో నీట్ కోచింగ్ తీసుకుంటున్న యువతి (19) శుక్రవారం తల్లి ఇంట్లో ఉన్న సమయంలో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి అదృశ్యమైంది. ఘటనపై తల్లి హుస్నారా ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): తీసుకున్న డబ్బులు ఇవ్వాలని అడిగినందుకు దుర్భాషలాడిన వ్యక్తిపై భవానీపురం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల సమాచారం మేరకు... ఎ. శ్రీనివాసరావు అనే వ్యక్తి జియాలజీ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాడు. భవానీపురానికి చెందిన జి. నాగరాజు, శ్రీనివాసరావు ఇద్దరూ యూనివర్శిటీలో చదువుకునే రోజుల్లో పరిచయస్తులు. నాగరాజు అప్పుడప్పుడు ఫోన్ చేసి తన సమస్యలు శ్రీనివాసరావుకు చెబుతూ ఉండేవాడు. గత నెల 15న నాగరాజు తన భార్య తీవ్రమైన అనారోగ్య సమస్యతో హాస్పిటల్ ఐసీయులో ఉందని నాగరాజు శ్రీనివాసరావుకు ఫోన్ చేసి రూ.లక్ష కావాలని అడిగాడు. తన దగ్గర మూడు లక్షల చెక్కు ఉందని, అది మారగానే ఇస్తానని నాగరాజు నమ్మబలికాడు. ఈ క్రమంలో శ్రీనివాసరావు నాగరాజుకు రూ.లక్ష నగదు ఇచ్చాడు. ఆ తర్వాత ఎప్పుడు డబ్బులు అడిగినా తిరిగి ఇవ్వకుండా నాగరాజు సాకులు చెబుతున్నాడు. శ్రీనివాసరావు దంపతులు హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్లి వస్తూ తిరుగు ప్రయాణంలో విజయవాడలోని నాగరాజు ఇంటి వద్ద ఆగారు. ఆ సమయంలో నాగరాజు, అతని భార్య ఇద్దరూ కలిసి శ్రీనివాసరావు దంపతులతో గొడవకు దిగారు. ఇద్దరినీ దుర్భాషలాడారు. దీనిపై శ్రీనివాసరావు దంపతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగరాజుపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు.

22 నుంచి పోటీలు

కృష్ణలంక (విజయవాడ తూర్పు): అంతర్జాతీయ మహిళల సమానతా దినోత్సవం సందర్భంగా ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు సేఫ్ ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నామని సేఫ్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. గవర్నర్‌పేటలోని ఎం.బి. విజ్ఞాన కేంద్రం–బాలోత్సవం భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో పోటీల వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. సేఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ యువతరంలో ముఖ్యంగా విద్యార్థుల్లో లింగ సమానతపై చైతన్యం కల్పించాలన్న ఆలోచనతో తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. నగరంలో నాలుగు చోట్ల పోటీలు ఏర్పాటు చేశామని వివరించారు. మహిళా సంబంధిత అంశాలపై వ్యాసరచన, పోస్టర్ తయారి, వక్తృత్వం, వాద ప్రతివాదన పోటీలు, మైమ్, ఏకపాత్రాభినయం, లఘు నాటిక, వీధినాటికల్లో పోటీలు జరుగుతాయన్నారు.

అధునాతన హంగులతో అభివృద్ధి

- రాజీవ్‌గాంధీ పార్కుకు కొత్త రూపు
- రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు
- ఆహ్లాదం...ఆనందం ఇచ్చేందుకు తీర్చిదిద్దుతున్న వైనం
- వేగవంతంగా కొనసాగుతున్న పనులు



పార్కులో అందంగా తీర్చిదిద్దిన గ్రీనరీ



ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దుతున్న రైలు పట్టాలు



అలరిస్తున్న పచ్చదనం

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): విజయవాడ నగరానికి తలమానికంగా నిలిచే రాజీవ్‌గాంధీ పార్క్ కొత్త రూపును సంతరించుకుంటుంది. ప్రజలకు ఆనందాన్ని ఆహ్లాదాన్ని అందించే దిశగా పార్క్‌ను అతి సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. విజయవాడ నగర ప్రజల సాయం సంధ్య వేళ లేదా వారాంతాల్లో కొద్ది సేపు సేద తీరేందుకు పార్కులు ఎంతో దోహదపడుతుంది. రెండు దశాబ్దాలుగా రాజీవ్‌గాంధీ పార్క్ నగరవాసులకు ఆహ్లాదాన్ని పంచుతుంది. అయితే కరోనా మహమ్మారి ప్రారంభమైన నాటి నుంచి దీని తలుపులు మూసుకుపోయాయి. నగర వాసులకు ఇది దూరమైంది. ఆ తరువాత దీనిని పూర్తిగా విస్మరించారు. అయితే ప్రస్తుతం దీనిని రమణీయంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంది. నగర పాలక సంస్థ ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు చేస్తుంది.

పార్క్‌ను విస్మరించిన గత పాలకులు....

నగరంలో పెద్దదిగా ఉండటమే కాకుండా అత్యంత సుందరంగా దర్శనమిచ్చే రాజీవ్‌గాంధీ పార్క్‌ను గత పాలకులు పూర్తిగా విస్మరించారు. ఇతర అభివృద్ధి పనుల పేరుతో దీనిని నిర్లక్ష్యం చేశారు. దీని నిర్వహణను సైతం పక్కన పెట్టారు. ఎప్పటికప్పుడు నిర్వహణను సక్రమంగా చేస్తూ పార్క్‌ను అందంగా తీర్చిదిద్దాల్సిన అధికారులు పాలకుల నిర్లక్ష్యం కారణంగా వారు సైతం దీనిపై సీతకన్ను వేశారు. దీంతో ఇది పూర్తిగా జనానికి దూరమైంది. ఆ తరువాత కరోనా పరిస్థితులతో మూతపడిన నేపథ్యంలో గడిచిన కొద్ది సంవత్సరాలుగా ప్రజల సందర్శనకు నోచుకోవటం లేదు.

రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు....

ప్రస్తుత పాలకులు రాజీవ్‌గాంధీ పార్క్‌ను సుమారు రెండు కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఆ మేరకు పనులును ప్రారంభించి కొనసాగిస్తున్నారు. పార్క్‌లో ఉన్న వివిధ ప్రాంతాలను ప్రజలను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దుతున్నారు. మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పార్క్‌లోని ఫౌంటెన్‌ను తీర్చిదిద్దుతున్నారు. అలాగే స్కేటింగ్ కోర్టును ఆధునాతనంగా మార్పు చేస్తున్నారు. సందర్శకులు తిరిగే చిన్నారుల రైలును కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నారు. వాటితో పాటుగా సందర్శకులు సేదతీరే విధంగా పార్క్ ప్రాంగణాన్ని గ్రీనరీతో చూడముచ్చటగా మార్పులు చేస్తున్నారు. పార్క్ ప్రాంగణంలో ఉన్న వంతెనలను సైతం ఆకట్టుకునే విధంగా మార్చాలని నిర్ణయించారు. అలాగే బయట ఉన్న ముఖద్వారాన్ని సైతం అందగా సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

చిన్నారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

పార్క్‌లో చిన్నారుల కోసంప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులు భావిస్తున్నారు. అందులో భాగంగా వారి ఆటలకు వీలుగా పలు ఆట వస్తువులను అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పార్క్‌లో ఉన్న ఆట వస్తువులకు మరమ్మతులు చేయించటం, ఇంకా అవసరమైన వస్తువులను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

త్వరలోనే పనులు పూర్తి చేస్తాం



రాజీవ్‌గాంధీ పార్క్‌లో వారం రోజుల్లో పనులు పూర్తి చేస్తాం. సాధారణ పనులను పూర్తి చేశాం. ప్రవేశ ద్వారం కూడా మార్పు చేసి ఆకట్టుకునే రీతిలో నిర్మిస్తున్నాం. అతి త్వరలోనే పనులను పూర్తి చేసి త్వరలో పార్క్‌ను అందుబాటులోకి తీసుకొస్తాం.

కమిషనర్ స్వప్నిల్ దినకర్

నాలుగు దశాబ్దాల కల సాకారం



సంబరాలు చేసుకుంటున్న కృష్ణలంక ప్రాంత వాసులు



కేక్ కట్ చేస్తున్న దేవినేని అవినాష్ తదితరులు

- గడువు కంటే ఆరు నెలల ముందే రిటైనింగ్ వాల్ పూర్తి
- శంకుస్థాపన స్థూపం వద్ద ముంపు ప్రాంత వాసుల సంబరాలు
- సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్నఅవినాష్, కార్పొరేటర్లు

లబ్బీపేట(విజయవాడతూర్పు): కృష్ణానది పరివాహక ప్రాంతంలో నివసించే వేలాది కుటుంబాల ముంపు కష్టాలు తొలగిపోయాయి. నాలుగు దశాబ్దాల చిరకాల కల సాకారమైంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.125 కోట్ల వ్యయ అంచనాతో చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. దీంతో ఆ ప్రాంత వాసులు వేలాది మంది శనివారం సంబరాలు జరుపుకున్నారు. కనకదుర్గ వారధి దిగువ శంకుస్థాపన ఫలకం వద్ద సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆకాశంలోకి బెలూన్లు ఎగురవేసి, కేక్ కోశారు. ముఖ్యఅతిథి వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి అవినాష్ మాట్లాడుతూ వరద ముంపు వాసుల కష్టాలు స్వయంగా చూసిన సీఎం వైఎస్ జగన్, అధికారంలోకి వచ్చిన వెంటనే రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.125 కోట్లు కేటాయిస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటించి గొప్ప మనస్సు చాటుకున్నారన్నారని కొనియాడారు. గత టీడీపీ ప్రభుత్వంలా హామీలిచ్చి గాలికొదిలేయకుండా ఇచ్చిన మాట ప్రకారం నిధులు విడుదల చేసి, పనులను గడువు కంటే ఆరు నెలల ముందే పూర్తి చేశారన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణంతో రామలింగేశ్వర నగర్, భూపేష్‌గుప్తానగర్ కరకట్ట వాసుల ముంపు కష్టాలు తొలగిపోయాయన్నారు.

నాడు టీడీపీ.. నిధుల స్వాహా!

నాటి టీడీపీ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రిటైనింగ్ వాల్ పేరుతో నిధులు స్వాహా చేసి, బినామీలతో నాసిరకం రిటైనింగ్ వాల్ నిర్మించారన్నాని ఆరోపించారు. దీంతో వరద ముంపు ఎక్కువైందన్నారు. వందలాది ఇళ్లను తొలగించేలా వారు ప్రణాళికలు సిద్ధం చేశారని అవినాష్ ఆరోపించారు. కానీ సీఎం జగన్ కేవలం నిర్మాణ ప్రాంతంలోని ఇళ్లను మాత్రమే తొలగించి, వారికి అన్ని సౌకర్యాలతో మరోచోట ఉచితంగా ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. కనకదుర్గమ్మ ఫ్లై ఓవర్, బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్లు తమ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, వీఎంసీలో వైఎస్సార్ సీపీ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్లు తంగిరాల రామిరెడ్డి , టి. కొండారెడ్డి, మెరకనపల్లి మాధురి, రెహానా నాహీద్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీం, పార్టీ నాయకుడు దొడ్డా అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుణాల ప్రక్రియ వేగవంతం చేయండి

వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



ఖాతా మేళాను పరిశీలిస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడ తూర్పు) : జగనన్న శాశ్వత గృహ పథకంలో లబ్ధిదారులకు వేగవంతంగా రుణాల ప్రక్రియ ప్రారంభం కావాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ఆయన వీఎంసీ పట్టణ సాధికారత విభాగం ఆధ్వర్యాన సర్కిల్–2 పరిధిలోని సత్యనారాయణపురం సర్కిల్ కార్యాలయంలో, సర్కిల్–3 పరిధిలోని చుట్టుగుంట బ్రహ్మానంద కాంప్లెక్స్‌లో లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్ మేళాను ఆయన సందర్శించారు. వీఎంసీ–ఐసీఐసీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో జరుగుతున్న మేళాను ఆయన పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు ఐసీఐసీఐ బ్యాంక్ నాన్–ట్రాన్స్ బుల్ అకౌంట్స్‌ను ప్రారంభించాల్సి ఉంటుందని, దీనికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామని చెప్పారు. అంతకు ముందు ఆయన సర్కిల్–2 కార్యాలయంలోని ట్యాక్స్ కలెక్షన్ క్యాష్ కౌంటర్ ను పరిశీలించి అక్కడ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకొని పన్నుల వసూళ్లు చేస్తున్నప్పుడు ఎదురయ్యే సమస్యలు తెలుసుకున్నారు. సాంకేతికంగా సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. పర్యటనలో యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శకుంతల, జోనల్ కమిషనర్ అంబేడ్కర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం



ఆలయ అధికారులకు విరాళాన్ని అందచేస్తున్న దాతలు

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన భక్తులు శనివారం రూ. లక్ష విరాళాన్ని అందచేశారు. భవానీపురానికి చెందిన సుంకర చిన్న వెంకయ్య, సాయమ్మల పేరిట సుంకర చిన్న వెంగయ్య కుటుంబ సభ్యులు నిత్యాన్నదాన పథకానికి రూ. 1,01,116 విరాళాన్ని అందచేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించిన అధికారులు ప్రసాదాలు అందచేశారు.

24న వెంకయ్యస్వామి ఆరాధన మహోత్సవాలు

మధురానగర్(విజయవాడ సెంట్రల్):భగవాన్ గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధన మహోత్సవాలు ఈ నెల 24వ తేదీ మధురానగర్ కొబ్బరితోట కోలా సన్యాసిరావు వీధిలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, పారాయణం చేస్తామని పేర్కొన్నారు. మధ్యాహ్నం భారీ అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. భక్తులు ఆరాధన మహోత్సవాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

జాన్సన్ సాహిత్యం ఆదర్శనీయం

విజయవాడ కల్చరల్: మోదుకూరి జాన్సన్ సాహిత్యం చైతన్యవంతమైందని.. ఎందరో యువ రచయితలకు ఆదర్శంగా నిలిచిందని సినీ దర్శకుడు సి.ఉమామహేశ్వరరావు అన్నారు. జాన్సన్ మిత్రమండలి సమక్షంలో ఏలూరు రోడ్డులోని ఐఎంఏ హాల్లో శనివారం జాన్సన్ సాహిత్య పరామర్శ, సంస్మరణ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నాటక రచయితగా సినీ సంభాషణల రచయితగా తన దైన ముద్రవేసుకున్న మృదు స్వభావి మోదుకూరి అని అభివర్ణించారు. నాటకరంగంతో ఆయన జీవిత ప్రయాణం ప్రారంభమైందని తెలిపారు. నటనాలయం నాటక రంగ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. మరోప్రపంచం, కరుణామయుడు, ఆంధ్రకేసరి లాంటి జనరంజకమైన చిత్రాలకు మాటలను అందించినట్లు తెలిపారు. ఆయన సాహిత్యం ప్రగతి పథం వైపు సాగిందన్నారు జానసన్ సినీ పాటలు అంశంగా సినీ విమర్శకుడు రంగవఝుల భరద్వాజ, జాన్సన్ నాటకాలు అంశంగా సుద్దపల్లి వెంకయ్య, మోదుకూరి సాహిత్యం అంశంగా పరిశోధన చేసిన డాక్టర్ ఎం.సుధను నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు. విరసం అధ్యక్షుడు అరవల్లి కృష్ణ, కవి పరిశోధకుడు జాన్సన్ చోరుగుడి , బోడి ఆంజనేయరాజు, సీహెచ్‌వీ, సుబ్బయ్య సంస్థ కన్వీనర్ డాక్టర్ వల్లూరి రామారావు, సంస్థ నిర్వాహకులు చోరగుడి భాస్కర రావు, మోదుకూరి శైలేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు

వైభవంగా వేణుగోపాలుని నగరోత్సవం



పాండురంగడి ఆలయంలో ప్రత్యేక అలంకారం



శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో వేణుగోపాలుడు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని వన్‌టౌన్‌లో శనివారం రాత్రి ఉట్టి మహోత్సవాలు అత్యంత సందడిగా జరిగాయి. రోహిణి నక్షత్రం శనివారం పూర్తిగా ఉండటంతో స్వామి వారి జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వన్‌టౌన్‌లోని వీధివీధినా ఉత్సాహపూరిత వాతావరణంలో యువకుల కోలాహలాల మధ్య ఉట్టి మహోత్సవాలను నిర్వహించారు. వివిధ మిత్ర బృందాలు, యువజన సంఘాలు, యాదవ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉట్టి మహోత్సవాల సందర్భంగా ఆయా ప్రాంతాలన్నీ సందడిగా మారాయి. కొత్తపేటలోని బ్రాహ్మణ వీధి, కేటీరోడ్డు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉట్టి మహోత్సవాల కనువిందు చేశాయి. కొత్తపేట నెహ్రూబొమ్మ సెంటర్‌లోని వేణుగోపాలుని నగరోత్సవం ఆయా కూడళ్లకు రాగానే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్టి మహోత్సవాలను నిర్వహించారు.

వన్‌టౌన్ కొత్తగుళ్ల ప్రాంగణంలో కొలువై ఉన్న పాండురంగని సన్నిధిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శనివారం ప్రారంభించారు. అందులో భాగంగా ఆలయంలోని పాండురంగనికి, సంతాన వేణుగోపాలుని తిరుమంజన అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి ప్రత్యేక అలంకారం చేశారు. రెండూ రోజుల్లోనూ స్వామి వారి సన్నిధిలో విశేష వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. పులిపాక రాఘవాచార్యులు, మురళీ తదితరులు పూజలు చేశారు. కృష్ణాష్టమిని పురస్కరించుకొని వన్‌టౌన్‌లో వేణుగోపాలుని నగరోత్సవం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. నెహ్రూబొమ్మ సెంటర్‌లో వేంచేసి ఉన్న వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఉదయం నుంచి పలు రకాల పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి నగరోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నుంచి బయలుదేరిన నగరోత్సవం బ్రాహ్మణవీధి, నెహ్రూబొమ్మ సెంటర్, కేటీ రోడ్డు, శేషయ్యవీధి తదితర ప్రాంతాల మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. కొత్తగుళ్ల ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానంలో శ్రీకృష్ణుని ఉత్సవమూర్తికి ప్రత్యేక వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. సుగంధ, ఫల పుష్పాలతో స్వామి వారిని అభిషేకించారు. అనంతరం ప్రత్యేక అలంకారం నిర్వహించారు. అర్చక స్వాములు పులిపాక రాఘవాచార్యులు, ఆంజనేయాచార్యులు నిర్వహించారు.

గణాంకశాస్త్రంపై పట్టు సాధించాలి



డాక్టర్ రామమోహన్

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): గణాంక శాస్త్రంపై విద్యార్థులు పట్టు సాధించాలని తద్వారా విస్తృత ఉపాధి అవకాశాలు అందుకోవచ్చని సౌదీ అరేబియాలోని జిజాన్ విశ్వవిద్యాలయం క్వాలిటీ, అక్రిడిటేషన్ యూనిట్ కో ఆర్డినేటర్ డాక్టర్ రామమోహన్ చందిక అన్నారు. కేబీఎన్ కళాశాల గణాంక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గణాంక శాస్త్రంలో ఉపాధి అవకాశాలు అంశంపై సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్లో శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామమోహన్ చందిక మాట్లాడుతూ దేశాభ్యున్నతికి గణాంక శాస్త్ర నిపుణుల అవసరం చాలా కీలకంగా ఉందన్నారు. పరిస్థితులను అంచనా వేయటానికి గణాంక శాస్త్రం చాలా ఉపకరిస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక డిమాండ్ ఉన్న ఉద్యోగాల్లో ఒకటిగా ఉందన్నారు. సాఫ్ట్‌వేర్ సంబంధిత నిపుణుల కంటే దేశంలో డేటా అనలిస్ట్ జీతం అధికమన్నారు. బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ గణాంకాలు ప్రకారం 2018 నుంచి 2028 వరకు మొత్తం ఉపాధి వృద్ధి రేటు 30 శాతం పెరుగుతుందని అంచనా వేసిందన్నారు. ఇతర వృత్తుల కంటే దాదాపు ఐదు రెట్లు వృద్ధి అధికంగా ఉందన్నారు. అందుబాటులో ఉన్న వనరులు, లెక్కల ఆధారంగా దీనిని అంచనా వేయటం జరిగిందన్నారు. అయితే పూర్తిస్థాయిలో వాటి సమాచారం అందుబాటులోకి వస్తే వృద్ధి రేటు కూడా అధికంగా ఉంటుందన్నారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్, స్టాటిస్టిక్స్ విభాగాధిపతి సిహెచ్ రాధిక, అధ్యాపకులు డాక్టర్ పి. శేషుబాబు, సిహెచ్ఆర్ సౌజన్య, వి.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతన వధువుకు మంగళసూత్రాల బహూకరణ



నూతన వధువుకు మంగళసూత్రాలను బహూకరిస్తున్న సత్యసాయిబాబు, మధురవాణి

భవానీపురం(విజయవాడ పశ్చిమ): నూతన వధువుకు విజయవాడకు చెందిన అప్పన వెంకట కృష్ణయ్య కామేశ్వరమ్మ చారిటబుల్ ట్రస్ట్ మంగళసూత్రాలను బహూకరించింది. పేద కుటుంబానికి చెందిన జయశ్రీ–రాజేంద్రప్రసాద్‌ల వివాహం శనివారం రాత్రి విద్యాధరపురంలోని కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. వివాహానికి ముందుగా నూతన వధువు జయశ్రీకి ట్రస్ట్ నిర్వాహకులు అప్పన వెంకట సత్యసాయిబాబు, వెంకట మధురవాణిలు బంగారు మంగళసూత్రాలు, చీర పసుపు కుంకుమలను అందచేశారు. ఈ సందర్భంగా సత్యసాయిబాబు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ రథం సెంటర్‌లో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు, మహిళలకు చేయూత నిస్తూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

విదేశీ మహిళకు రివిజన్ మోకీలు మార్పిడి సర్జరీ

రోబోటిక్ పరికరంపై విజయవంతంగా నిర్వహణ



మీడియాతో మాట్లాడుతున్న డాక్టర్ జయకృష్ణ, పక్కన విదేశీ మహిళ లికేన్గతాచ్

లబ్బీపేట(విజయవాడతూర్పు): మెడికల్ టూరిజం నగరంగా విజయవాడ రూపుదిద్దుకుంటోంది. విదేశాలకు చెందిన వారు సైతం వైద్యం పొందేందుకు ఇక్కడికి వస్తున్నారు. కాంబోడియాకు చెందిన 56 ఏళ్ల మహిళ లికేన్గతాచ్‌కు ఇక్కడి యూనియన్ హాస్పటల్‌లో రోబోటిక్ టెక్నాలజీతో రివిజన్ మోకీలు మార్పిడి సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. గవర్నర్‌పేటలోని ఆస్పత్రిలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జయకృష్ణ శస్త్ర చికిత్స వివరాలు వెల్లడించారు. కాంబోడియాకు చెందిన లికేన్గతాజ్ ఆరేళ్ల కిందట మలేషియాలో రెండు మోకీళ్ల మార్పిడి సర్జరీ చేయించుకున్నట్లు తెలిపారు. కుడిమోకీలుకు ఇన్‌ఫెక్షన్ రావడంతో ఇంప్లాంట్ లూజ్ అయి నడవలేని పరిస్థితికి చేరుకున్నట్లు తెలిపారు. దీంతో విజయవాడలో రోబోటిక్ సర్జరీ గురించి ఇంటర్నెట్ ద్వారా తెలుసుకున్న చికిత్సకు తమ ఆస్పత్రికి వచ్చినట్లు తెలిపారు. పరీక్షించిన తర్వాత రివిజన్ మోకీలు మార్పిడి అవసరమని గుర్తించినట్లు తెలిపారు. దీంతో ఈ నెల 14న విజయవంతంగా మోకీలు మార్పిడి చేసినట్లు తెలిపారు. మొదటి సర్జరీ తర్వాత ఎముక పూర్తిగా పాడవటంతో, పోయిన ఎముక భాగంలో అగుమెంట్స్ ఉపయోగించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఏ సపోర్టు లేకుండా నడవగలుగుతోందని, మెట్లు ఎక్కి దిగడం సాధ్యపడుతుందన్నారు. రోగి పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జి చేస్తున్నట్లు డాక్టర్ జయకృష్ణ తెలిపారు. సమావేశంలో రోగితో పాటు డాక్టర్ మోహనరూప కూడా పాల్గొన్నారు.

స్త్రీల సమస్యలకు ఒకేచోట వైద్యసేవలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, అంతర్జాతీయ స్థాయి టెక్నాలజీ పరికరాలతో భారతీనగర్‌లో స్త్రీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అక్కినేని ఉమెన్స్ హాస్పటల్‌ను ఆదివారం లాంఛనంగా ప్రారంభించనున్నట్లు హాస్పటల్ చైర్‌పర్సన్ డాక్టర్ అక్కినేని మణి తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి ఆస్పత్రిని ప్రారంభిస్తారన్నారు. స్త్రీల సమస్యలకు ఒకే చోట అన్ని వైద్యాలు ఉంటాయన్నారు.

హెచ్‌సీజీ కేన్సర్ కేర్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి రజని



హెచ్‌సీజీ వైద్యులతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజని

సాక్షి, అమరావతి: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని శనివారం బెంగళూరులోని హెచ్‌సీజీ కేన్సర్ కేర్ సెంటర్‌ను సందర్శించారు. అధునాతన మెటావేర్స్ సాంకేతిక పరిజ్ఞానంతో కేన్సర్ చికిత్సను నయం చేసే విధానంపై అక్కడి వైద్యులు డాక్టర్ అజయ్‌కుమార్, డాక్టర్ విశాల్‌రావు, డాక్టర్ భట్టాచార్యతో చర్చించారు. హెచ్‌సీజీ సెంటర్‌లోని సైబర్‌నైఫ్ టెక్నాలజీ పనితీరును మంత్రి ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు.

మహిళా సంఘాలకు ప్రతి జిల్లాకు రెండు డీ మార్ట్‌లు

సెర్ప్ సీఈవో ఏఎండీ ఇంతియాజ్

కురబలకోట: రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాలకు ప్రతి జిల్లాకు సూపర్ మార్కెట్ తరహాలో రెండు డీ మార్ట్‌లను ఏర్పాటు చేస్తున్నామని సెర్ప్ సీఈవో ఏఎండీ ఇంతియాజ్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కురబలకోట మండలంలోని అంగళ్లు టెర్రకోట బొమ్మలు, కుండల సందర్శనకు తొలిసారిగా శనివారం సెర్ప్ సీఈవో విచ్చేశారు. అక్కడే ఆర్ఆర్ఎస్ ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ స్వయం ఉపాధి స్టాల్స్‌ను పరిశీలించారు. హస్తకళాకారులను ప్రోత్సహించి వారి జీవన ప్రమాణాలను పెంపొందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. హస్తకళల కోసం ఎంత ఖర్చు పెట్టడానికైనా ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. మార్కెటింగ్‌కు హైవేల పక్కన స్టాల్స్ కేటాయిస్తున్నామన్నారు. కురబలకోట దగ్గర చెన్నామర్రి వద్ద త్వరలో ప్రారంభం కానున్న చింతపండు ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇది తొలియూనిట్ అన్నారు. రెండు వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. అంతకు ముందు ఆయన చెన్నామర్రి వద్ద నిర్మాణ పనుల్లో ఉన్న చింతపండు ప్రాసెసింగ్‌యూనిట్‌ను పరిశీలించారు. అంగళ్లు టెర్రకోట సీఎఫ్‌సీ సెంటర్‌లో హస్తకళాకారులతో మాట్లాడారు. పగ్‌మిల్ మిషన్లను ప్రారంభించారు.

కళ్లకు కట్టేలా 'ఇంజనీరింగ్ పర్యాటకం'

- విదేశాల్లో చారిత్రక నిర్మాణ ప్రదేశాలు పర్యాటకంగా అభివృద్ధి
- డ్యామ్‌లు, వంతెనలు, పోర్టుల విశేషాలు తెలిపేలా మ్యూజియంల ఏర్పాటు
- ఏపీలోనూ ఇంజనీరింగ్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు



సాక్షి, అమరావతి: పర్యాటక రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. వినోద, విహార యాత్రలకే పరిమితం కాకుండా ఇంజనీరింగ్ అద్భుత నిర్మాణ పాటవాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తోంది. తాజాగా విదేశాల్లో 'ఇంజనీరింగ్ పర్యాటకం' కొత్త ధోరణిగా అవతరిస్తోంది. వంతెనలు, డ్యామ్‌లు, పోర్టులు, భారీ కట్టడాలు చూసిన వెంటనే సందర్శకులను ఆకర్షిస్తాయి. అటువంటి వాటిల్లో చారిత్రక, వారసత్వ నిర్మాణాల విలువలను భావితరాలకు, యువ ఇంజనీర్లకు స్ఫూర్తినిచ్చేలా పర్యాటకం తోడ్పాటునందిస్తోంది.

విదేశాల్లో ఎక్కువగా..

వంతెనలు, నీటి ప్రాజెక్టులు ఆయా ప్రాంతాలకు చిహ్నాలు. వాటి నిర్మాణం వెనుక కథ ఆసక్తిగా ఉంటుంది. ఎంతో మంది రేయింబవళ్లు ఏళ్లపాటు కష్టపడి చేపట్టిన నిర్మాణాల సంక్లిష్టతను, సామర్థ్యాన్ని అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, యూకే, జర్మనీ, ఇంగ్లండ్‌లు భావితరాలకు అందిస్తున్నాయి. చారిత్రక ఇంజినీరింగ్ ప్రదేశాలను పర్యాటక స్థలాలుగా తీర్చిదిద్దడంలో విజయం సాధించాయి. భారీ యంత్రాలు లేని సమయంలో వంతెనలు, డ్యామ్‌ల రూపకల్పనకు సంబంధించిన ఆనాటి సాంకేతికత విలువలను మ్యూజియంల రూపంలో భద్రపరుస్తున్నాయి. వీటిని ప్రజలు సందర్శించేలా మౌలిక వసతులు కల్పిస్తూ పర్యాటక రంగం విస్తరణకు దోహదపడుతున్నాయి. చైనాలో ప్రతి వంతెనకు ఒక మ్యూజియం ఉంటుంది. ఆ వంతెన ముఖ్య విషయాలను అందులో ప్రదర్శిస్తారు. భారత్‌లో అయితే ఏపీలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ విశేషాలను, నమూనాలను ప్రదర్శించేందుకు, యూపీలో పాత నైనీ బ్రిడ్జికు ప్రత్యేక మ్యూజియంలు ఉన్నాయి.

రాష్ట్రంలో ఎన్నో ప్రాంతాలు..

సమాజ సంస్కృతి, అభివృద్ధి శ్రేయస్సుకు మూల స్తంభాలుగా డ్యామ్‌లు, వంతెనలు నిలుస్తున్నాయి. రోడ్డు వంతెన అయినా..రైలు వంతెన అయినా, సైన్యం నిర్మించినది అయినా, సస్పెన్షన్ బ్రిడ్జిలు, సపోర్టెడ్ బ్రిడ్జ్‌లు, కంటిన్యూస్ స్పాన్ బ్రిడ్జిలు దేశంలో, రాష్ట్రంలో అనేకం పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఏపీ పర్యాటకంలో ఇంజనీరింగ్ టూరిజం కేవలం 2.28 శాతం మాత్రమే. అయినప్పటికీ వాటికున్న ఆదరణ చాలా ఎక్కువగా ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రముఖ ఇంజనీరింగ్ నిర్మాణ ప్రాంతాలైన డ్యామ్‌లు, రిజర్వాయర్లు, సైన్స్ సెంటర్లు, హార్బర్లు, పోర్టులు, వంతెనలను విదేశీ తరహా పర్యాటకంగా అభివృద్ధికి కసరత్తు చేస్తోంది. ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీ, పోలవరం, శ్రీశైలం, నాగార్జున సాగర్ వంటి ప్రాధాన నిర్మాణాలతోపాటు వివిధ రిజర్వాయర్లు, వంతెనల టూరిజాన్ని ప్రోత్సహించేందుకు ఆయా ప్రాంతాలను గుర్తించనుంది. రాజమహేంద్రవరంలోని రోడ్డు కమ్ రైలు బ్రిడ్జి గోదావరి అందాల్లో ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తోంది. ఇప్పటికే విశాఖలో సబ్‌మెరైన్, జెట్ మ్యూజియంలు ఆకట్టుకుంటున్నాయి.

> **ప్రణాళిక ప్రకారం అభివృద్ధి**
>
> రాష్ట్రంలో అపార పర్యాటక వనరులు ఉన్నాయి. వాటిని ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రముఖ ఇంజనీరింగ్ నిర్మాణ ప్రాంతాలను కూడా పర్యాటక స్థలాలుగా గుర్తించేందుకు కసరత్తు జరుగుతోంది. దేశ పర్యాటక రంగంలో ఏపీని అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నాం.
>
> – ఆర్కే రోజా, పర్యాటక శాఖ మంత్రి

ఆర్టీసీ బస్సులకు సరికొత్త రూపు

- రెండు దశల్లో 2,750 బస్సుల ఆధునికీకరణ
- కొత్త సీట్లు, టైర్లతో పాటు కొత్త రంగులు
- సాంకేతిక సమస్యల పరిష్కారంతో ఆధునికంగా బస్సులు
- తొలి దశ ఆధునికీకరణ దసరాకు పూర్తి
- డిసెంబర్‌కు రెండో దశా పూర్తి



సాక్షి, అమరావతి: ప్రజా రవాణా విభాగం (ఆర్టీసీ) బస్సులు కొత్త రూపు సంతరించుకోనున్నాయి. దశాబ్ద కాలంగా పాతబడిన బస్సులతో ప్రయాణికులు పడుతున్న పాట్లకు ముగింపు పలకాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఈ బస్సులను ఆధునికీకరణకు ప్రణాళిక రూపొందించింది. ఇప్పటికే 650 కొత్త బస్సుల కొనుగోలుతోపాటు 880 అద్దె బస్సులకు ఆర్టీసీ టెండర్లు పిలిచింది. మరోవైపు ప్రస్తుతం ఉన్న బస్సులకు ఫేస్‌లిఫ్ట్ ద్వారా సరికొత్తగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. రెండు దశల్లో 2,750 బస్సులను ఆధునికీకరిస్తారు. దసరా నాటికి మొదటి దశ ఆధునికీకరించిన బస్సులను ప్రారంభించేందుకు సమాయత్తమవుతోంది.

ఆర్టీసీలో ప్రస్తుతం 11,271 బస్సుల్లో దాదాపు 3,800 బాగా పాతబడ్డాయి. వాటిలో ఏసీ బస్సులు 10 లక్షల కిలోమీటర్లు, ఎక్స్‌ప్రెస్ బస్సులు 8 లక్షల కి.మీ., పల్లె వెలుగు బస్సులు 12 లక్షల కి.మీ. పూర్తి చేశాయి. ఆర్టీసీ ఆదాయం సరిపోక, ఉద్యోగుల జీతాలకే అప్పులు చేయాల్సి రావడంతో దశాబ్ద కాలంగా ఆర్టీసీ కొత్త బస్సులు కొనలేదు. ఉన్న వాటికి మరమ్మతులు చేయించలేదు. ఉన్న బస్సుల ఆధునికీకరణా చేపట్టలేదు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 2020 జనవరి నుంచి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. దాంతో ఉద్యోగుల జీతాల కోసం ఏటా రూ.3,600 కోట్లు ప్రభుత్వమే చెల్లిస్తోంది. దాంతో ఆర్టీసీ అభివృద్ధి, ప్రయాణికులకు మెరుగైన బస్సు ప్రయాణాన్ని అందించేలా పాలక మండలి కార్యాచరణ చేపట్టింది.

రెండు దశల్లో ఆధునికీకరణ

2,750 బస్సులను ఆధునికీకరించాలని ఆర్టీసీ నిర్ణయించింది. కొత్త సీట్లు వేయడం, టైర్లు, హెడ్‌లైట్లు మార్చడం, రంగులు వేయడం, సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తారు. బస్సులకు కొత్త రూపు తెస్తారు. మొదటి దశలో 1,250 పల్లె వెలుగు బస్సులు, 250 సిటీ బస్సుల ఆధునీకరణ చేపట్టారు. ఆర్టీసీ మెకానికల్ విభాగం సొంత గ్యారేజీల్లోనే ఈ పనులు చేపట్టింది. ఒక్కో బస్సుకు రూ.2 లక్షల చొప్పున మొత్తం 1,500 బస్సుల ఆధునీకరణకు రూ.30 కోట్లు వెచ్చిస్తున్నారు. దసరా నాటికి తొలి దశ పూర్తి చేయనున్నారు. రెండో దశలో 1,250 ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఆధునికీకరించనున్నారు. వాటిలో ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సెమీ లగ్జరీ సర్వీసులున్నాయి. ప్రధానంగా జిల్లా కేంద్రాల మధ్య తిరిగే ఈ సర్వీసులను మరింత వినూత్నంగా ఫేస్ లిఫ్ట్ డిజైన్‌ను ఆర్టీసీ రూపొందించింది. సీట్లు, టైర్లు, లైట్లు మార్చడంతోపాటు అవసరమైన మేరకు బస్సు బాడీనీ కొత్తగా నిర్మిస్తారు. డిసెంబర్ దీనిని పూర్తి చేయాలని ఆర్టీసీ భావిస్తోంది.

ఎగుమతుల్లో 15 శాతం వృద్ధి

- 2021–22లో రూ.1.43 లక్షల కోట్లకు చేరిన రాష్ట్ర ఎగుమతులు
- సత్ఫలితాలనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ చర్యలు

సాక్షి, అమరావతి: రాష్ట్ర ఎగుమతుల్లో గణనీయమైన వృద్ధి నమోదయ్యింది. 2020–21లో రూ.1,24,744.46 కోట్లుగా ఉన్న రాష్ట్ర ఎగుమతుల విలువ 2021–22 నాటికి 15.31 శాతం పెరిగి రూ.1,43,843.19 కోట్లకు చేరుకుంది. 2030 నాటికి దేశ ఎగుమతుల్లో 10 శాతం వాటాను చేరుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడమే కాకుండా.. అందుకు అనుగుణంగా రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక సత్ఫలితాలను ఇస్తోంది. పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్(ఎగుమతులు) జీఎస్ రావు మాట్లాడుతూ.. ఎగుమతులను ప్రోత్సహించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్లే ఎగుమతులు వేగంగా వృద్ధి చెందుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా ఆక్వా, ఫార్మా, రసాయనాలు, బియ్యం, ఉక్కు తదితర రంగాల్లో ఎగుమతుల వృద్ధికి మంచి అవకాశాలున్నాయని పేర్కొన్నారు. కొత్త జిల్లాల వారీగా ఎగుమతుల వృద్ధికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఒక జిల్లా ఒక ఉత్పత్తి కార్యక్రమం కింద రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఎగుమతికి అవకాశమున్న ఉత్పత్తులను ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం దీనిపై అధికారులు ఉత్పత్తుల సమాచారాన్ని సేకరిస్తున్నారని పేర్కొన్నారు. దీని తర్వాత తుది కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని చెప్పారు. జిల్లాల వారీగా ఉత్పత్తులను గుర్తించి.. వాటికి బ్రాండింగ్ కల్పిస్తామన్నారు. ఎగుమతుల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలపై పరిశ్రమల శాఖ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రంలో 2019–20లో పారిశ్రామికోత్పత్తి వృద్ధి 6.46%

- పారిశ్రామికోత్పత్తి విలువ రూ.4,00,462.83 కోట్లు
- రాష్ట్రంలో 16,924 ఫ్యాక్టరీలు.. 6.63 లక్షలమందికి ఉపాధి
- కార్మికులకు అందిన వేతనాలు రూ.10,243.15 కోట్లు
- 2018–19తో పోలిస్తే కొత్తగా 185 ఫ్యాక్టరీల ఏర్పాటు
- కేంద్ర ప్రభుత్వ 2019–20 పారిశ్రామిక వార్షిక సర్వే వెల్లడి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 2019–20 ఆర్థిక సంవత్సరంలో పారిశ్రామికోత్పత్తి 6.46 శాతం పెరిగినట్లు కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక వార్షిక సర్వే నివేదిక వెల్లడించింది. 2018–19లో పారిశ్రామికోత్పత్తి విలువ రూ.3,76,143.34 కోట్లు కాగా 2019–20లో రూ.4,00,462.83 కోట్లుగా తెలిపింది. అంటే 2018–19తో పోలిస్తే 2019–20లో పారిశ్రామికోత్పత్తి విలువ రూ.24,319.49 కోట్లు (6.46 శాతం) పెరిగినట్లు సర్వే పేర్కొంది. కోవిడ్–19 సెకండ్‌వేవ్ నేపథ్యంలో 2019–20కి సంబంధించిన పారిశ్రామిక సర్వేని ఆలస్యంగా.. 2021 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది జనవరి వరకు నిర్వహించినట్లు కేంద్రం తెలిపింది. ఈ సర్వే నివేదికను కేంద్ర కార్యక్రమాలు అమలు గణాంకాలశాఖ బుధవారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం.. 2019–20లో రాష్ట్రంలో కొత్తగా 185 ఫ్యాక్టరీలు ఏర్పాటయ్యాయి. 2018–19లో రాష్ట్రంలో 16,739 ఫ్యాక్టరీలుండగా 2019–20లో ఆ సంఖ్య 16,924కు పెరిగింది. 2019–20లో రాష్ట్రంలో మొత్తం 6.63 లక్షల మందికి ఉపాధి కల్పించారు. 2018–19తో పోలిస్తే 2019–20లో ఉపాధి కల్పించిన వారిసంఖ్య 30,432 పెరిగింది. 2018–19లో 6.33 లక్షల మందికి ఉపాధి కల్పించారు. ఫ్యాక్టరీల్లో పనిచేసే కార్మికుల సంఖ్య 2018–19తో పోలిస్తే 2019–20లో 29,105 పెరిగింది. 2018–19లో 5.12 లక్షలమంది కార్మికులు పనిచేస్తుండగా 2019–20లో వారిసంఖ్య 5.41 లక్షలకు చేరింది. 2018–19లో కార్మికులకు వేతనాల రూపంలో రూ.8,954.25 కోట్లు చెల్లించగా 2019–20లో రూ.10,243.15 కోట్లు చెల్లించారు. 2019–20లో ఫ్యాక్టరీల ఆదాయం రూ.29,921 కోట్లు కాగా నికరలాభం రూ.9,584 కోట్లు. 2018–19లో ఫ్యాక్టరీల ఆదాయం రూ.23,406 కోట్లు కాగా నికరలాభం రూ.5,562 కోట్లు. 1948 ఫ్యాక్టరీల చట్టం కింద ఏర్పాటైన పదిమందికి మించి కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలను సర్వేలో పరిగణనలోకి తీసుకున్నారు. రక్షణసంస్థలు, చమురు నిల్వ, పంపిణీ డిపోలు, రెస్టారెంట్లు, హోటళ్లు, కేఫ్, కంప్యూటర్ సేవలు, రైల్వే వంటి డిపార్ట్‌మెంటల్ యూనిట్లు, వర్క్‌షాప్‌లు, ప్రభుత్వ మింట్‌లు, శానిటరీ, నీటిసరఫరా, గ్యాస్ నిల్వ మొదలైనవాటిని సర్వే పరిధి నుంచి మినహాయించారు.

జగనన్న విదేశీ విద్యా దీవెనకు దరఖాస్తుల ఆహ్వానం

మైలవరం: జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా ఆర్థిక సాయం పొందుటకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కులాలకు చెందిన విద్యార్థుల నుంచి 200 లోపు క్యూఎస్ ర్యాంకుల ప్రకారం ఏదైనా దేశంలోని యూనివర్సిటీలలో, విద్యా సంస్థలలో పీజీ, పీహెచ్‌డీ, ఎంబీబీఎస్ చదువుకునేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు కె.హర్షవర్ధన్ శనివారం తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షల లోపు ఉండాలని, వయస్సు 35 సంవత్సరాలకు మించకూడదని పేర్కొన్నారు. డిగ్రీ, పీజీ, ఇంటర్ కోర్సులలో 60 శాతం మార్కులు లేక తత్సమాన గ్రేడ్‌ను కలిగి ఉండాలని తెలిపారు. ఎంబీబీఎస్ కోర్సులకు నీట్ పరీక్షలో అర్హత కలిగి ఉండాలన్నారు. 100లోపు ర్యాంక్ గల విశ్వ విద్యాలయం, విద్యా సంస్థలో అడ్మిషన్ పొందితే ఫీజు మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. సెప్టెంబర్ 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలను జీఓ ఎంఎస్ నంబర్ 39 సోషల్ వెల్ఫేర్(ఎడ్యుకేషన్)డిపార్ట్‌మెంట్ నందు పొందవచ్చని తెలిపారు.

సీజేఐ రమణకు ఘన స్వాగతం

సత్కరించిన ఎమ్మెల్సీ అరుణకుమార్



సీజేఐ ఎన్వీ రమణను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

పొన్నవరం(వీరులపాడు): సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకట రమణకు స్వగ్రామమైన పొన్నవరంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మ, స్వామి వార్లకు కుటుంబ సభ్యులతో కలిసి సీజేఐ ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు రమణను ఆయన నివాసం వరకు మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. నియోజకవర్గ పరిధిలోని పొన్నవరం గ్రామానికి వచ్చిన ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణను శాసనమండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఆయనకు వివరించారు. అనంతరం సీజేఐ ఎన్వీ రమణ రోడ్డు మార్గాన హైదరాబాద్‌కు తరలివెళ్లారు. కార్యక్రమంలో విజయవాడ పోలీస్ కమిషనర్ టి.కె.రాణా, డీసీపీ మేరీ ప్రశాంతి, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

పవర్ స్టార్ సలీం

- పవర్ లిఫ్టింగ్ పోటీలలో రాణిస్తున్న యువకుడు
- పాల్గొన్న పోటీలు 43 ... సాధించిన పతకాలు 43
- పోటీకి దిగాడా... పతకం తథ్యం

ఆ యువకుడి వయసు 27...ఇప్పటివరకు పాల్గొన్న పోటీలు 43...సాధించిన పతకాలు 43...అందులో బంగారు పతకాలే 38. అతడు పోటీకి వెళ్లాడంటే పతకం గ్యారంటీ...అందునా దాదాపు బంగారు పతకమే వరిస్తుంది. అతడి పేరు సలీం. అతడు రాణించిన క్రీడ పవర్ లిఫ్టింగ్...అందుకే అతడు పవర్ స్టార్ సలీం అయ్యాడు.



సలీం సాధించిన పలు పతకాలు, జ్ఞాపికలు



120 కేజీల బరువు ఎత్తుతూ సలీం (ఫైల్)

నందిగామ: సయ్యద్ అక్బర్ సలీం స్వగ్రామం ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం పల్లగిరి. తండ్రి ఖాసిం తాపీ మేస్త్రి. తల్లి రజియా గృహిణి. ఆ దంపతుల పెద్ద కుమారుడు సలీం చిన్నతనం నుంచి క్రీడలంటే తగని మక్కువ. ప్రాథమిక విద్య స్థాయి నుంచే పాఠశాలలో జరిగిన క్రీడా కార్యక్రమాల్లో బాగా రాణించేవాడు. 2012 లో నందిగామ పట్టణంలోని కేవీఆర్ కళాశాలలో ఇంటర్‌మీడియెట్‌లో జాయిన్ అయ్యాడు. అప్పటినుంచి తోటి విద్యార్థులను చూసి పవర్ లిఫ్టింగ్‌పై మక్కువ పెంచుకుని, అందులో సాధన చేసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తూ వస్తున్నాడు.

సలీం సాధించిన పతకాలు

సలీం ఇప్పటివరకు యూనివర్సిటీ, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో మొత్తం 43 సార్లు పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొన్నారు. ఆ పోటీలలో 38 స్వర్ణ పతకాలు, 3 రజత, 2 కాంస్య పతకాలు సాధించాడు. ఏ పోటీకి వెళ్లినా పతకం సాధించకుండా వెను తిరగలేదు. ముఖ్యంగా జాతీయ స్థాయిలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో 120 కేజీల విభాగంలో రెండు సార్లు పాల్గొని ఒక వెండి పతకం, ఒక కంచు పతకాలను సాధించాడు. రాష్ట్రస్థాయిలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో 18 సార్లు పాల్గొని 16 బంగారు పతకాలు, రెండు వెండి పతకాలను సాధించాడు. ఇక జిల్లా స్థాయిలో 23 సార్లు పాల్గొని 22 బంగారు పతకాలు ఒక కంచు పతకాన్ని సాధించాడు. సలీం 120 కేజీల విభాగంలో పాల్గొంటూ అనేకసార్లు అత్యధికంగా 625 కేజీల బరువును ఎత్తి తన సత్తా చాటుకున్నాడు. క్రీడల్లో రాణిస్తూనే ఎమ్మెస్సీ పూర్తి చేశాడు. ప్రస్తుతం విజయవాడ సమీపంలోని కేఎల్ యూనివర్సిటీలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.

> **క్రీడలు ఆరోగ్యంతో పాటు గుర్తింపు తెస్తాయి**
>
> 
>
> చిన్నతనంలో సరదాగా నేర్చుకున్న క్రీడలే నాకు ప్రస్తుతం మంచి గుర్తింపును తెస్తున్నాయి. క్రీడల్లో రాణించడం వలన ఒక మంచి యూనివర్సిటీలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం వచ్చింది. ప్రతి విద్యార్థి కూడా చదువుతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకుంటే మనతో పాటు మన గ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి కూడా మంచి పేరు తెచ్చిపెడతాయి.
>
> – సయ్యద్ అక్బర్ సలీం, పవర్ లిఫ్టర్

ముగిసిన ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ ఉమెన్ గేమ్స్ మీట్

ఓవరాల్ చాంపియన్ డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ



ఓవరాల్ చాంపియన్ పిసిమ్స్ క్రీడాకారులను అభినందిస్తున్న సిద్ధార్థ అకాడమి అధ్యక్షుడు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ మూర్తి, డాక్టర్ త్రిమూర్తి తదితరులు

గన్నవరం రూరల్: డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ 22వ ఇంటర్ కాలేజ్ ఉమెన్ గేమ్స్ మీట్‌లో డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించింది. కృష్ణాజిల్లా గన్నవరం మండలం అవుటపల్లి పిసిమ్స్ మెడికల్ కళాశాల క్రీడా మైదానంలో గడచిన మూడు రోజులుగా ఉత్సాహభరితంగా సాగిన పోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీల్లో పిన్నమనేని సిద్ధార్థ క్రీడాకారులు ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించారు. బాస్కెట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్‌లో విన్నర్స్‌గా డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ నిలిచింది. త్రోబాల్‌లో రన్నర్స్‌గా రాణించింది.

విన్నర్స్‌గా...

త్రోబాల్‌లో విన్నర్స్‌గా సెయింట్ జోసఫ్ డెంటల్ కళాశాల ఏలూరు, వాలీబాల్‌లో విన్నర్స్‌గా మహారాజా మెడికల్ కళాశాల విజయనగరం, బ్యాడ్మింటన్‌లో రంగరాయ మెడికల్ కళాశాల కాకినాడ, టేబుల్ టెన్నిస్‌లో జీఎస్ఎల్ డెంటల్ కళాశాల రాజమండ్రి, టెన్నిస్‌లో ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల విశాఖపట్నం, చదరంగంలో జీఎస్ఎల్ మెడికల్ కళాశాల రాజమండ్రి విన్నర్స్‌గా గెలుపొందాయి.

రన్నర్స్‌గా...

బాస్కెట్ బాల్‌లో జీఎస్ఎల్ మెడికల్ కళాశాల రాజమండ్రి, బాల్ బ్యాడ్మింటన్‌లో ఆశ్రమ్ మెడికల్ కళాశాల ఏలూరు, త్రోబాల్‌లో డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల చిన అవుటపల్లి, వాలీబాల్‌లో సెయింట్ జోసఫ్ డెంటల్ కళాశాల ఏలూరు, బ్యాడ్మింటన్‌లో జీఎస్ఎల్ డెంటల్ కళాశాల రాజమండ్రి, టేబుల్ టెన్నిస్‌లో ఆశ్రమ్ మెడికల్ కళాశాల ఏలూరు, టెన్నిస్‌లో ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల చిన కాకాని, చదరంగంలో గుంటూరు మెడికల్ కళాశాల రన్నర్స్‌గా నిలిచాయి.

ఈ నెల 18వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఉత్సాహంగా కొనసాగిన డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ ఇంటర్ కళాశాలల ఉమెన్ గేమ్స్‌లో రాష్ట్రంలోని 29 మెడికల్ కళాశాలు, 24 డెంటల్ కళాశాలల నుంచి 600 మంది క్రీడాకారిణులు పాల్గొన్నారు. డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల డైరెక్టర్ జనరల్, సిద్ధార్థ అకాడమి అధ్యక్షుడు డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పీఎస్ఎన్ మూర్తి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.అనిల్‌కుమార్, హెల్త్ వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ ఇ.త్రిమూర్తి ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించిన పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల క్రీడాకారిణులను, వివిధ కళాశాలల నుంచి వచ్చి రన్నర్స్, విన్నర్స్‌గా నిలిచిన జట్లను అభినందించారు. క్రీడల నిర్వహణకు సహకారం అందించిన అధికారులకు అభినందనలు తెలియజేశారు.

ప్రేక్షకులను అలరించే సినిమాలు తీస్తా

- డైరెక్టర్ పూరీ జగన్నాథ్
- విజయవాడలో లైగర్ చిత్ర బృందం సందడి



విజయవాడ నోవోటెల్‌లో విలేకరుల సమావేశంలో పాల్గొన్న లైగర్ సినిమా బృందం

గుణదల (విజయవాడ తూర్పు): సినీ ప్రపంచంలో నూతన అధ్యాయానికి తెర తీసే దిశగా ఇకపై ప్రేక్షకులను మరింత అలరించే విధంగా సినిమాలు తీస్తామని సినిమా దర్శకుడు పూరీ జగన్నాథ్ అన్నారు. ఇటీవల తాను తీసిన లైగర్ చిత్ర విశేషాలను తెలియజేస్తూ ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరంలోని నోవోటెల్ హోటల్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. చిత్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ, కథానాయిక అనన్యపాండే, నటి, నిర్మాత చార్మి సందడి చేశారు. ఈ సందర్భంగా పూరీ మాట్లాడుతూ సమాజానికి ఏదైనా సందేశం అందించే దిశగా తాను సినిమాలు చేస్తానన్నారు. ఈ క్రమంలోనే లైగర్ సినిమా కథ తెరకెక్కించినట్టు చెప్పారు. ఓ మధ్య తరగతి కుర్రాడు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడిగా ఎలా ఎదిగాడు అనే అంశం లైగర్ మూవీ సారాంశమన్నారు. తన కొడుకుని చాంపియన్ చేయాలనే సంకల్పంతో కొనసాగే ఈ కథలో నటీ నటులు చక్కగా నటించారని, ముఖ్యంగా విజయ్ దేవరకొండ కథకు జీవం పోశాడని పూరీ కొనియాడారు. ఈ నెల 25వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా లైగర్ సినిమా విడుదలవుతుందని, ప్రతి ఒక్కరూ థియేటర్‌కు వెళ్లి సినిమా చూడాలని కోరారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ మూడేళ్ల పాటు కష్టపడి చేసిన లైగర్ మూవీ అన్ని వర్గాల ప్రజలను మెప్పించే విధంగా ఉంటుందన్నారు. చార్మి మాట్లాడుతూ పూరి జగన్నాథ్‌పై ఉన్న నమ్మకంతో ఈ సినిమాకు తాను నిర్మాణ బాధ్యతలు చేపట్టినట్లు చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాత బాక్సింగ్ క్రీడాకారుడు మైక్ టైసన్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని వివరించారు. అనంతరం సినిమా విశేషాలను మీడియాకు వివరించారు.

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 21-8-2022



● 'సరిలేరు నీకెవ్వరు'లో...

సండే సినిమా

వెండితెరపై జై జవాన్

**సైనికులు అంటే యుద్ధం.
దేశభక్తి. ప్రేమ. వియోగం.
గెలుపు. మరణం.
అందుకే ప్రపంచ సినిమాతో
పాటు భారతీయ సినిమాలో
తెలుగు సినిమాలో కూడా
సైనికుడు కథానాయకుడు అవుతాడు.
'సీతా రామమ్'లో హీరో సైనికుడు.
ప్రేక్షకులు ఆ పాత్రను మెచ్చుకున్నారు.
గతంలోనూ ఇలాగే మెచ్చారు.
కాని నిజం చెప్పాలంటే
తెలుగు సినిమాకు సైనికుడు
అంతగా అచ్చి రాలేదు.
'సండే సినిమా'లో ఈవారం
'సైనిక సినిమా'.**



● 'సీతా రామం'లో...



● 'లాల్‌సింగ్ చడ్డా'లో...



● 'మేజర్'లో...

తెలుగు సినిమాల్లో సైనికుణ్ణి ఎక్కువగా తీసుకోరు. సైనికుడు అంటే ప్రేక్షకులు ఒక రకంగా ప్రిపేర్ అవుతారు... ఏ వీరమరణం పొందుతాడో నని. అదీగాక ఉత్తరాది వారితో పోలిస్తే దక్షిణాది వారికి సైనికులతో మానసిక అటాచ్‌మెంట్ తక్కువ. ఉత్తరాది వారే ఎక్కువగా సైన్యంలో భర్తీ కావడం ఇందుకు కారణం. అయినప్పటికీ మన వాళ్లు సైనిక నేపథ్యం ఉన్న పూర్తి సబ్జెక్ట్‌లను లేదా ఫ్లాష్‌బ్యాక్ కోసం కథ మలుపు కోసం సైనికుల సినిమాలు తీశారు.



● 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా'లో...

'నా జన్మభూమి ఎంత అందమైన దేశము' అని ఏ.ఎన్.ఆర్ 'సిపాయి చిన్నయ్య' చేశారు. అది ఒక మోస్తరుగా ఆడింది. అదే అక్కినేని 'జై జవాన్'లో నటిస్తే ప్రేక్షకులు మెచ్చలేదు. ఎన్.టి.ఆర్. 'రాము'లో మిలట్రీ జవాను. హిట్ అయ్యింది. కాని అదే ఎన్.టి.ఆర్ నటించిన 'బొబ్బిలిపులి' సైనిక సినిమాల్లోకెల్లా పెద్ద హిట్‌గా ఇప్పటికీ నిలిచి ఉంది. అందులోని 'జననీ జన్మ భూమిశ్చ' పాట దేశభక్తి గీతంగా మార్మోగుతూ ఉంది. కృష్ణ 'ఏది ధర్మం ఏది న్యాయం'లో మిలట్రీ కేరెక్టర్ చేస్తే ఆడలేదు. కృష్ణ మరో సినిమా 'చీకటి వెలుగులు' కూడా అంతే. శోభన్ బాబు 'బంగారు కలలు' (ఆరాధన రీమేక్)లో ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్‌గా కనిపిస్తాడు. చిరంజీవి సైనికుడిగా నటించిన భారీ చిత్రం 'యుద్ధభూమి' సినీ సైనిక సెంటిమెంట్ ప్రకారం ఫ్లాప్ అయ్యింది. దీనికి దర్శకత్వం కె.రాఘవేంద్రరావు. అదే రాఘవేంద్రరావు దర్శకత్వంలో చిరంజీవి ఎయిర్‌ఫోర్స్ కస్టమ్స్ ఆఫీసర్‌గా 'చాణక్య శపథం'లో నటించినా ఫలితం అదే వచ్చింది. బాలకృష్ణ 'విజయేంద్ర వర్మ', 'పరమవీర చక్ర' తగిన ఫలితాలు రాబట్టలేదు. కాని 'మంగమ్మ గారి మనవడు'లో చిన్న సైనిక నేపథ్యం ఉంటుంది. ఆ సినిమా పెద్ద హిట్ అయ్యింది. రాజశేఖర్ నటించిన 'మగాడు' పెద్ద హిట్ అయితే 'అంగరక్షకుడు', 'ఆగ్రహం' విఫలం అయ్యాయి. నాగార్జున 'నిన్నే ప్రేమిస్తా'లో సైనికుడిగా కనిపిస్తాడు. సుమంత్ 'యువకుడు', 'స్నేహమంటే ఇదేరా'లో సైనిక పాత్రలు చేశాడు.

ఈ కాలం సినిమాలలో మహేశ్ బాబు నటించిన 'సరిలేరు నీకెవ్వరు' సూపర్‌హిట్ కొట్టింది. సరిహద్దులో రాయలసీమలో మహేశ్ ప్రతాపం చూపగలిగాడు. కామెడీ ట్రాక్ లాభించింది. అడవి శేష్ 'మేజర్' తెలుగులో అమర సైనికుల బయోపిక్‌ను నమోదు చేసింది. అల్లు అర్జున్ 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా' మిశ్రమ ఫలితాలు సాధించింది. రానా 'ది ఘాజీ అటాక్' హిట్. నాగ చైతన్య 'లాల్‌సింగ్ చడ్డా'లో తెలుగు సైనికుడిగా కనిపిస్తాడు.

ఈ సైనిక సెంటిమెంట్ గండాన్ని దాటి 'సీతా రామమ్' పెద్ద విజయాన్ని నమోదు చేసింది. ఇందులో రామ్ అనే సైనికుడు నూర్జహాన్ అలియాస్ సీతామహాలక్ష్మి అనే యువరాణితో ప్రేమలో పడటమే కథ. దుల్కర్ సల్మాన్, మృణాల్ పాత్రలు తెర మీద మంచి కెమిస్ట్రీని సాధించాయి. పాటలు మనసును తాకాయి. హిమాలయ సానువులు, మంచు మైదానాలు కూడా ఈ కథలో భాగమయ్యి కంటికి నచ్చాయి. గొప్ప ప్రేమకథలు విషాదాంతం అవుతాయి అన్నట్టుగా ఈ కథ కూడా విషాదాంతం అవుతుంది. అందుకే ప్రేక్షకులకు నచ్చింది.

బాంధవ్యాలను, కుటుంబాలను వదిలి దేశం కోసం పహారా కాసే వీరుడు సైనికుడు.

అతని చుట్టూ ఎన్నో కథలు. ఆ కథలు సరిగా చెప్తే ఆదరిస్తామని ప్రేక్షకుడు అంటున్నాడు. ముందు ముందు ఎలాంటి కథలు వస్తాయో చూద్దాం.

ఫస్ట్ టైమ్

అబ్బురపరిచే సాహసికి... అరుదైన గౌరవం

మ్యూజియం అంటే వస్తు,చిత్ర సమ్మేళనం కాదు. అదొక ఉజ్వల వెలుగు. అనేక రకాలుగా స్ఫూర్తిని ఇచ్చే శక్తి. అలాంటి ఒక మ్యూజియంలో కెప్టెన్ జోయా అగర్వాల్ సాహసాలకు చోటు దక్కింది...

శాన్‌ఫ్రాన్సిస్కో(యూఎస్)లోని ఏవియేషయన్ మ్యూజియం వైమానికరంగ అద్భుతాలకు వేదిక. అక్కడ ప్రతి వస్తువు, ప్రతి చిత్రం, పుస్తకం...ప్రపంచ వైమానిక రంగ వైభవానికి సంబంధించి ఎన్నో విషయాలను చెబుతుంది.

అలాంటి మ్యూజియంలో ఇప్పుడు మన దేశానికి చెందిన జోయా అగర్వాల్ సాహస చరిత్రకు చోటు దక్కింది. ఈ ప్రపంచ ప్రసిద్ధ మ్యూజియంలో చోటు సంపాదించిన తొలి భారతీయ మహిళా పైలట్‌గా చరిత్ర సృష్టించింది జోయా.

ఇప్పుడు ఆమె అద్భుత సాహసాన్ని చిత్రాల నుంచి వస్తువుల వరకు రకరకాల మాధ్యమాల ద్వారా తెలుసుకోవచ్చు. స్ఫూర్తి పొందవచ్చు.

నికరంగ చరిత్రలో ఆమెకు అంటూ ఒక పుట ఉండేది కాదు. కోవిడ్ కోరలు చాచిన కల్లోల సమయంలో 'వందే భారత్ మిషన్'లో భాగంగా విమానం ద్వారా విదేశాల్లో ఉన్న ఎంతోమంది భారతీయులను స్వదేశానికి క్షేమంగా తీసుకువచ్చి 'శభాష్' అనిపించుకుంది.

ఇక అతిపెద్ద సాహసం గత సంవత్సరం చేసింది.

నలుగురు మహిళా పైలట్‌లను కూర్చోబెట్టుకొని ఉత్తర ధ్రువం మీదుగా 17 గంటల పాటు విమానం నడిపి చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని జోయాను ఐక్యరాజ్య సమితి భారత ప్రతినిధిగా నియమించడం అరుదైన గౌరవం.



జోయా అగర్వాల్

దిల్లీలో జన్మించిన జోయాకు చిన్నప్పటి నుంచి సాహసాలు అంటే ఇష్టం. పైలట్ కావాలనేది ఆమె కల. అయితే తల్లిదండ్రులు భయపడ్డారు.

'పైలట్ కావడానికి చాలా డబ్బులు కావాలి. అంత స్తోమత మనకు ఎక్కడ ఉంది తల్లీ' అని కూడా అన్నారు.

అయితే అవేమీ తన మనసును మార్చలేకపోయాయి.

ఏవియేషన్ కోర్స్ పూర్తయిన రోజు తన ఆనందం ఎంతని చెప్పాలి!

మొదటి అడుగు పడింది.

ఒక అడుగు అంటూ పడాలే గానీ దారి కనిపించడం ఎంతసేపని!

తొలిసారిగా దుబాయ్‌కి విమానాన్ని నడిపినప్పుడు జోయా సంతోషం ఆకాశాన్ని అంటింది.

పైలట్ కావాలనుకొని అయింది. ఆ తరువాత కెప్టెన్ కూడా అయింది....ఇక చాలు అని జోయా అక్కడితో ఆగిపోయి ఉంటే ప్రపంచ వైమా



మ్యూజియం ప్రతినిధితో...

'అంకితభావం మూర్తీభవించిన సాహసి కెప్టెన్ జోయా అగర్వాల్. ఆమె విజయాలు, సాహసాలు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది అమ్మాయిలకు స్ఫూర్తిని ఇస్తాయి. వారి కలను నెరవేర్చుకునేలా చేస్తాయి. మ్యూజియంలో ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన చరిత్ర, విజయాలు ఈ తరానికే కాదు, భవిష్యత్‌తరాలకు కూడా ఎంతో స్ఫూర్తిని ఇస్తాయి' అంటున్నారు శాన్‌ఫ్రాన్సిస్కో ఎవియేషన్ మ్యూజియం అధికార ప్రతినిధి.

'ఇది కలా నిజమా! అనిపిస్తుంది. ఈ గుర్తింపు నా దేశానికి, నాకు గర్వకారణం' అంటుంది జోయా.

జోయా అగర్వాల్ ప్రతిభ, సాహసం కలగలిసిన పైలట్ మాత్రమే కాదు యువతరాన్ని కదిలించే మంచి వక్త కూడా.

'రాత్రివేళ ఆరుబయట కూర్చొని ఆకాశాన్ని చూస్తున్న ఎనిమిది సంవత్సరాల బాలికను అడిగేతే, తాను కచ్చితంగా పైలట్ కావాలనుకుంటుంది' అంటుంది జోయా అగర్వాల్.

అయితే అలాంటి బాలికలు తమ కలను నెరవేర్చుకోవడానికి జోయాలాంటి పైలట్‌ల సాహసాలు ఉపకరిస్తాయి. తిరుగులేని శక్తి ఇస్తాయి.

లంబార్ స్టెనోసిస్

హెల్త్

ఇబ్బంది పెట్టే నడుము నొప్పి!!



ప్రతి ఒక్కరికీ తమ జీవిత కాలంలో ఏదో ఓ సమయంలో నడుము నొప్పి రావడం చాలా సాధారణం. ఒక వయసు తర్వాత జనాభాలోని 70 – 85 శాతం మందిలో అదో ఓ మామూలు సమస్యలా వ్యక్తం కావడం కూడా అంతే సాధారణం. దీనికి ఎన్నో కారణాలు ఉన్నప్పటికీ నడుము భాగపు వెన్నుపూసల లోపలి స్థలం సన్నబడటం వల్ల నడుము నొప్పి రావడాన్ని 'లంబార్ స్టెనోసిస్' అంటారు. ఈ నొప్పి తొలి దశల్లోనే గుర్తించి, ఫిజియోథెరపీ వ్యాయామాలను చేసుకుంటే చక్కబడే అవకాశం ఉంది. అందుకే సమాజంలోని చాలా మందిలో కనిపించే ఈ సమస్యపై అవగాహన కలిగించేందుకే ఈ కథనం.

మనల్ని నిటారుగా నిలబడేలా చేసేది వెన్నెముక. నిర్మాణపరంగా అత్యద్భుతమైన వెన్నెముకలో 32 నుంచి 34 పూసలు ఉంటాయి. ఈ పూసలన్నీ ఒకదానితో మరొకటి ఎంత అద్భుతమైన సమన్వయంతో కలిసి ఉంటాయంటే... వాటి మధ్యనున్న ఖాళీ స్థలంలో జడలా పెనవేసుకున్న నరాల పాము ఒకటి మెదడు నుంచి నడుము వరకు ఉంటుంది. మళ్లీ ఆ నరాలన్నీ వెన్నుపూసకూ, వెన్నుపూసకూ మధ్యనున్న ఖాళీ స్థలంలోంచి బయటకు వచ్చి చేతులూ, కాళ్లూ, ఇతరత్రా అవయవాలను పనిచేయిస్తాయి. ఈ వెన్నెముకలన్నింటినీ, అలాగే లోపల ఉన్న వెన్నుపాము కలసి... వెన్ను (స్పైన్)గా చెబుతారు. మెడ భాగంలో ఏడు (సర్వైకల్ ఎముకలు), ఛాతి, కడుపు భాగంలో పన్నెండు (థోరాసిక్), నడుం భాగంలో ఉండేవి ఐదు (లంబార్), మిగతావి ఒకదానితో మరోటి కలిసిపోయి ఉండే శాక్రల్ ఎముకలు. కాక్సిక్ అనేది చివరన తోక లాగా ఉండే ఎముక. వెరసి ఇవన్నీ కలిసి 32 నుంచి 34 వరకు ఉంటాయని చెప్పుకున్నాం కదా... అందులోంచి (ఎముకకూ ఎముకకూ మధ్య నుంచి ఒక్కోనరం చొప్పున మొత్తం 31 నరాలు బయటకు వస్తాయి.

లంబార్ స్టెనోసిస్ అంటే...

నడుము భాగంలోని వెన్ను పూసల మధ్య స్థలం తగ్గడంతో నడుము నొప్పి వస్తుంటుంది ఇలా తగ్గడం వల్ల వెన్నుపాము ఉండే 'లంబార్ కెనాల్'లో ఖాళీ తగ్గుతుంది. ఇలా ఆ పూసల్లో స్థలం తగ్గడం/సన్నబడటం... తత్ఫలితంగా లంబార్ కెనాల్ కూడా ఖాళీ తగ్గి ఇరుకైపోవడాన్ని 'లంబార్ స్టెనోసిస్' అంటారు.

నొప్పి వ్యక్తమయ్యేది ఇలా...

ఈ సమస్య ఉన్నవారిలో ప్రధానంగా నడుము ప్రాంతంలో నొప్పి వస్తుంది. అది కేవలం నడుము భాగానికే పరిమితం కాకుండా నడుముకు ఇరువైపులా పిరుదులు, తొడలు, కాళ్లలోనూ నొప్పి కనిపిస్తుంది. చాలాసేపు నడిచినా లేదా ఒకేచోట చాలాసేపు నిలబడ్డా నొప్పి, అలసటా ఎక్కువవుతాయి. ''గతంలో చాలా దూరాలు నడిచే వాళ్లమనీ, కాని ఇప్పుడంత నడవలేకపోతున్నాం''అంటూ బాధితులు ఫిర్యాదు చేస్తుంటారు.

దాంతో కలిగే అనర్థాలు ఇవి...

ఎముకలోని ఖాళీ భాగాలూ, ఎముక ప్రవేశ ద్వారం లాంటి ఫారామెన్ అన్నీ సన్నబడటంతో... ఎన్నెన్నో నరాలు పెనవేసుకునిపోయి ఉండే వెన్నుపాము ఒత్తిడికి గురవుతుంది. నడుము భాగం (లంబార్) ప్రాంతం నుంచి కిందికి అంటే శాక్రల్, కాకిక్స్ అనే ప్రాంతాల నుంచి దాదాపు కనీసం 11 నరాల వరకు ఒత్తిడికి గురికావడంతో ఆయా భాగాలకు సప్లై అయ్యే నరాలు బాగా ఒత్తుకుపోయి నడుము వెనక భాగం, నడుము కిందిభాగం, పిరుదులు, వెన్ను కిందిభాగం పరిసరాల్లో నొప్పి పెరుగుతుంది. అంతేకాదు... ఈ ప్రాంతంలోని నరాలు ఒత్తిడికి గురవుతూ ఉండటం వల్ల మనిషి ముందుకు ఒంగినా, కుర్చీ నుంచి గబుక్కున లేచినా, అకస్మాత్తుగా కదిలినా ప్రాణం విలవిలలాడేంత నొప్పిగా ఉంటుంది.

వెన్నుపూస సన్నబడ్డట్టు తెలిసేదిలా...

వెన్నుపాముని కలిగి ఉండే వెన్నుపూసలోని ఖాళీ స్థలం ఒకే గది ఉన్న ఇంటి స్థలంలా ఉంటుంది. కిందనుండే డిస్క్ నేల అనుకుందాం. అప్పుడు పైన ఉండేది కప్పు అవుతుంది. వెన్నుపూస ఖాళీ తగ్గుతున్న కొద్దీ పైనా కిందా ఉండే ఎముక భాగాలు ఉబ్బుకొచ్చినట్లుగా బయటికి వస్తాయి. వీటినే 'ఆస్టియోఫైట్స్' అంటారు. ఇవి పెరుగుతాయి కానీ... ఒకసారి పెరిగినవి మళ్లీ తగ్గే అవకాశం దాదాపుగా ఉండదు. ఇలా బయటికి పొడుచుకొచ్చినట్లుగా ఉండే ఎముకభాగాల (బోనీ స్ట్రక్చర్స్)కు తోడుగా అక్కడి కణజాలం, మెత్తటి ఎముక భాగం, లిగమెంట్లు అంతా వాపునకు గురవుతుంది. ఇక్కడ వాపు అంటే ఇన్‌ఫ్లమేషన్. ఇక ఎముక మధ్యలో ఉండే ఖాళీ స్థలమే కాదు... ఎముకకూ, ఎముకకూ మధ్యన ఉండే రంధ్రం (దీన్ని ఫారామెన్ అంటారు) కూడా సన్నబారుతుంది. ఎముక మధ్యది ఇంటి ఖాళీ స్థలం అనుకుంటే... దీన్ని కిటికీ లేదా ప్రవేశద్వారం అనుకోవచ్చు. అంటే ఇంటి మధ్యభాగంలో ఉన్న స్థలమే కాకుండా... ఇంట్లోకి వచ్చే ప్రవేశద్వారం/కిటికీలు కూడా సన్నబారిపోతాయి.

కంజెనిటల్ స్టెనోసిస్...

కొంతమందికి పుట్టుకతోనే వెన్నుపూసల్లోని ఖాళీ స్థలం ఇరుగ్గా ఉండవచ్చు. అయితే వారు పెద్దయ్యాక మరింత ఇరుగ్గా మారి లక్షణాలు వారి యుక్తవయసులోగానీ లేదా ఇంకాస్త పెరిగాక గానీ బయటపడవచ్చు. ఇలా జరగడాన్ని 'కంజెనిటల్ స్టెనోసిస్'గా చెబుతారు. వీరి లక్షణాలు కూడా మిగతావారి మాదిరిగానే ఉంటాయి.

నిర్ధారణ

బయటి లక్షణాలతో (క్లినికల్‌గా) నొప్పిని బట్టి 'లంబార్ స్టెనసిస్'గా అనుమానించే సమస్యను ఎక్స్‌రే, సీటీ స్కాన్, ఎమ్మారై వంటి ఇమేజింగ్ ప్రక్రియలతో నిర్ధారణ చేస్తారు.

చికిత్స

చికిత్స విషయానికి వస్తే ఫిజియోథెరపీని డాక్టర్లు తొలుత సూచిస్తారు. అలాగే వేణ్నీళ్లతో లేదా ఐస్‌తో కాపడం పెట్టడంతో పాటు అల్ట్రాసౌండ్ తరంగాల చికిత్స, ఎలక్ట్రికల్ స్టిమ్యులేషన్ థెరపీ కూడా ఇస్తారు. వెన్నుపూసల్లో స్థలం తగ్గి ఆ ఒత్తిడి నరంపై పడుతున్నప్పుడు ఆ నొప్పి భరించలేనిదిగా ఉంటుంది. అందుకే వారికి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మందులు ఇస్తారు. తట్టుకోలేనంత నొప్పి ఉన్నవారికి కొద్దికాలం పాటు నొప్పినివారణ మందులూ ఇవ్వవచ్చు. ఇక తప్పని సందర్భాల్లో చివరి ప్రయత్నంగా శస్త్రచికిత్స అవసరం పడవచ్చు. ఇప్పుడు మినిమల్లీ ఇన్వేజివ్ సర్జరీలతో ఈ తరహా శస్త్రచికిత్సలు మరింత సులువు, తేలిక అయ్యాయి.

నివారణ ఇలా...

➡ స్ట్రెచింగ్ ఎక్సర్‌సైజ్‌లతో శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడం ➡ వాకింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ వ్యాయామాలు చేయడం ➡ వార్మప్ తర్వాతనే ఎక్సర్‌సైజ్ మొదలుపెట్టాలి. అకస్మాత్తుగా మొదలుపెడితే నడుము పట్టేయడం వంటివి జరిగి వెన్ను నొప్పులు మరింత పెరిగే అవకాశం ఉంది ➡ తామున్న పొజిషన్‌లో ఎక్కువసేపు ఉండకూడదు. తరచూ (ప్రతి 20 నుంచి 30 నిమిషాలకు ఓసారి) కాసేపటి కోసమేనా సరే... పొజిషన్ మారుస్తూ ఉండాలి ➡ వెన్నునొప్పి వచ్చినప్పుడు గట్టిగా ఉండే ఉపరితలంపైన పడుకోవాలన్నది ఓ అపోహ. మరీ మెత్తగా ఉండే పరుపు మీద తప్ప... సౌకర్యం(కంఫర్టబుల్)గా ఉన్న ఏ పరుపు మీదైనా పడుకోవచ్చు ➡ యోగా వంటివి చేస్తున్నప్పుడు శిక్షణ పొందిన ఎక్స్‌పర్ట్స్ పర్యవేక్షణలో మాత్రమే చేయాలి. అంతేగాని సొంతంగా తమ బరువుకు తగని ఆసనాలు వేయడం మంచిది కాదు ➡ ఏదైనా వస్తువును ఎత్తేప్పుడు దానికి సాధ్యమైనంత దగ్గరగా వెళ్లి ఎత్తాలి. కేవలం నడుం మాత్రమే వంచి, తానే వంగి ఎత్తకుండా మోకాళ్లు కూడా వంచి కూర్చున్న భంగిమలోకి వెళ్లి ఎత్తాలి. కింది వస్తువులు ఎత్తేటప్పుడు నడుము మీద కాకుండా... తుంటి, మోకాలు భాగాలను వంచి వాటి మీద మాత్రమే ఒత్తిడి పడేలా ఎత్తడం మంచిది.



- డాక్టర్
సూర్యప్రకాశ్ రావు వోలేటి
సీనియర్ ఆర్థోపెడిక్ & స్పైన్ సర్జన్

బాడీ పోస్చర్ ఆఫ్టర్ టాబ్లెట్

మనం టాబ్లెట్ సరిగానే తీసుకుంటున్నామా?

మనమందరమూ టాబ్లెట్లు వేసుకుంటాం. కానీ అవి తీసుకున్న తర్వాత మనం కూర్చుండే / ఉండే భంగిమను అది త్వరగా కరిగేలా ఉంచుతున్నామా అన్నదే ప్రశ్న. మన దేహంలోకి టాబ్లెట్ వెళ్లాక... అది త్వరగా కరగడంలో... అందులోని మందు సరిగా అందడంలో దేహం పోస్చర్ కూడా తగిన భూమిక పోషిస్తుందన్న విషయం మనలో చాలామందికి తెలియదు. మనం తీసుకున్న టాబ్లెట్‌లోని మందు త్వరగా దేహానికి అందాలంటే ఏం చేయాలో, మనం ఎలాంటి పోస్చర్‌లో ఉండాలో చూద్దాం.

టాబ్లెట్ వేసుకున్న తర్వాత మనమంతా కాసేపు నిటారుగా కూర్చుని ఉంటే అది సరిగా, త్వరగా కడుపులోకి వెళ్తుందని, దాంతో త్వరగా మందు కరిగి దేహానికంతా అందుతుందని అనుకుంటాం. నిజానికి తర్వాత కుడి పక్కకు ఒరిగి కూర్చున్నా లేదా కాసేపు అలా కుడిపక్కకే ఒరిగి పడుకున్నా... టాబ్లెట్ త్వరగా కరిగి, దేహంలో ప్రతి కణానికీ అందుతుందని అందుతుందట. జాన్ హాప్‌కిన్స్ స్కూల్ ఆఫ్ మెడిసిన పరిశోధకులు ఈ విషయం వెల్లడిస్తున్నారు.

''టాబ్లెట్ తొలుత కడుపులోకి వెళ్లి కరిగాక, అది మన చిన్న పేగుల్లోకి వెళ్లాలి. అయితే అలా వెళ్లాలంటే... కడుపును దాటక టాబ్లెట్ మొదట చిన్నపేగుల దగ్గరుండే తలుపు (వాల్వ్) 'పైలోరస్'ను దాటాలి. అప్పుడక్కడ అది కరిగి దేహంలోకి శోషణ జరుగుతుంది. విటమిన్ టాబ్లెట్స్ వంటివి కొంత ఆలస్యంగా అదినా పర్లేదు. కానీ బాగా నొప్పిగా ఉన్నప్పుడు, ఏదైనా పెయిన్‌కిల్లర్ తీసుకుంటే అదెంత త్వరగా అందుతుందనే విషయానికి ప్రాధాన్యముంటుంది. ''ఇలా కుడిపక్కకు ఒరిగినప్పుడు, కడుపులో ఉన్న ఆహారం/టాబ్లెట్స్ వంటివి వేగంగా జీర్ణమయ్యే స్థలమైన చిన్న పేగుల్లోకి త్వరగా పడిపోతాయి. జీర్ణమై ఒకసారి రక్తంలో కలిశాక దేహమంతటికీ అందేలా చేస్తుంది. అంతేకాదు... రక్తపోటు పెరిగినప్పుడు, పిల్ తీసుకుంటే అది వేగంగా వెళ్లి రక్తపోటును అదుపులో ఉంచి, బీపీని సమంగా ఉండేలా చూడటం చాలా ప్రధానం కూడా కదా'' అంటున్నారు జాన్‌హాప్‌కిన్స్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన కంప్యూటర్ సైంటిస్ట్ రజత్ మిట్టల్. ఆయన అక్కడ ఫ్లుయిడ్ డైనమిక్స్‌ను అధ్యయనం చేస్తున్నారు.



ఈ అధ్యయనం పరిమితులివి... అయితే కంప్యూటర్ సిమ్యులేషన్ అధ్యయనంలో తేలిన ఈ ఒక్క అంశమే మేలు చేస్తుందని అనుకోకూడదు. ఎందుకంటే కుడిపక్కకు ఒరగడం అన్నది టాబ్లెట్లను జీర్ణమయ్యే చోటికి వేగంగా తరలి వెళ్లేలా చేస్తుందంతే. కానీ జీర్ణప్రక్రియ చాలా సంక్లిష్టమైనది. అది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందన్నది పరిశోధకుల మాట. వారో ఉదాహరణ చెబుతూ మన కడుపులో ఏ మేరకు ద్రవపదార్థాలున్నాయి, ఏ మేర గ్యాస్ ఉంది లాంటి అంశాలు కూడా జీర్ణప్రక్రియపై ప్రభావం చూపుతాయి. అవన్నీ ఈ పరిశోధనలోకి పరిగణనలోకి తీసుకోలేదు. అయినప్పటికీ... అంతా బాగున్నప్పుడు, మనం తీసుకున్నవి సాధారణంగానే జీర్ణమవుతున్నప్పుడు... కుడిపక్కకు ఒరగడం అన్న ఈ అంశం మరింత ఉపయోగకరంగా ఉంటుందని భరోసా ఇస్తున్నారు. ''ఈ అంశాన్ని పరిశీలిస్తున్నప్పుడు అత్యంత సంక్లిష్టమైన జీర్ణప్రక్రియలో 'గ్యాస్ట్రిక్ ఫ్లుయిడ్ మెకానిక్స్' ఆధారంగా మరెన్నో ఉపయోగకరమైన విషయాలు తెలిశాయనేది ఈ పరిశోధనను అక్షరబద్ధం చేసినవారి మాట. ఈ అధ్యయన ఫలితాలన్నీ ''ఫిజిక్స్ ఆఫ్ ఫ్లుయిడ్స్'' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

ఎలా తెలుసుకున్నారంటే... రజత్ మిట్టల్‌తో పాటు అతడి సహచరులు టాబ్లెట్ తీసుకున్నవారు నాలుగు భంగిమల్లో (పోస్చర్స్)లో ఉంచినప్పుడు... వారి కడుపు, పెద్దపేగుల్లో ఏం జరుగుతుందనే విషయాన్ని తొలుత హై–రెజల్యూషన్ బాడీ స్కాన్స్ ద్వారా తెలుసుకున్నారు. తర్వాత కంప్యూటర్ అనుసంధానంతో కడుపులో... మరీ ముఖ్యంగా చిన్న పేగుల్లో ఏం జరుగుతుందో అధ్యయనం చేశారు. అప్పుడు... మామూలుగా నిటారుగా ఉన్న వారితో పోలిస్తే కుడిపక్కకు ఒరిగి పడుకున్నవారిలో టాబ్లెట్ రెట్టింపు వేగంగా కరగడం గమనించారు. అదే ఎడమ పక్కకు ఒరిగిన వారిలో టాబ్లెట్ కరగడం 5 నిమిషాలకు మించి ఆలస్యం కావడం కూడా చూశారు. "ఇది వయోవృద్ధుల్లో మరింత స్పష్టంగా కనిపించింది. దేహానికి త్వరగా, మరింత సమర్థంగా మందు అందాల్సిన ఆ వయసు వారిలో ఇలా కుడి పక్కకు ఒరగడం మరింత మంచి ప్రభావం చూపి, వారికి మేలు చేస్తుంది" అంటారు రజత్ మిట్టల్.



పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో మెద్వెదెవ్

సిన్సినాటి ఓపెన్ మాస్టర్స్ సిరీస్–1000 టెన్నిస్ టోర్నీలో ప్రపంచ నంబర్‌వన్, రష్యా స్టార్ డానిల్ మెద్వెదెవ్ సెమీఫైనల్లోకి దూసుకెళ్లాడు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్ మెద్వెదెవ్ 7–6 (7/1), 6–3తో 11వ సీడ్ టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా)పై గెలుపొందాడు. 2019లో ఈ టోర్నీ టైటిల్ సాధించిన మెద్వెదెవ్ సెమీఫైనల్లో ప్రపంచ ఏడో ర్యాంకర్ సిట్సిపాస్ (గ్రీస్)తో తలపడతాడు. మరో క్వార్టర్ ఫైనల్లో సిట్సిపాస్ 7–6 (7/5), 5–7, 6–3తో జాన్ ఇస్నెర్ (అమెరికా)పై విజయం సాధించాడు. మిగతా రెండు క్వార్టర్ ఫైనల్స్‌లో కామెరాన్ నోరీ (బ్రిటన్) 7–6 (7/4), 6–7 (4/7), 6–4తో మూడో సీడ్ అల్కారజ్ (స్పెయిన్)పై, బోర్నా చొరిచ్ (క్రొయేషియా) 6–4, 6–4తో ఫీలిక్స్ అలియాసిమ్ (కెనడా)పై నెగ్గారు.

స్పోర్ట్స్ రీల్

12 ఏళ్ల తర్వాత...



టెహ్రాన్ (ఇరాన్): ఆసియా అండర్–18 పురుషుల వాలీబాల్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు సెమీఫైనల్లోకి ప్రవేశించింది. శనివారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో భారత్ 25–19, 25–14, 25–27, 25–23తో మాజీ చాంపియన్ చైనీస్ తైపీపై నెగ్గి ఈ టోర్నీలో 12 ఏళ్ల తర్వాత మళ్లీ సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. కుష్ సింగ్ 22 పాయింట్లు సాధించి భారత్ గెలుపులో కీలకపాత్ర పోషించాడు. సెమీస్ చేరడం ద్వారా భారత్ వచ్చే ఏడాది జరిగే అండర్–19 ప్రపంచ వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించింది. నేడు జరిగే సెమీఫైనల్లో ఆతిథ్య ఇరాన్‌తో భారత్ తలపడుతుంది.

ప్రజ్ఞానంద ఓటమి



మయామి: ఎఫ్‌టీఎక్స్ క్రిప్టో కప్ అంతర్జాతీయ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో భారత యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద జైత్రయాత్రకు బ్రేక్ పడింది. ఈ టోర్నీలో వరుసగా నాలుగు విజయాలు సాధించిన 17 ఏళ్ల ప్రజ్ఞానంద ఐదో రౌండ్‌లో వియత్నాం గ్రాండ్‌మాస్టర్ క్వాంగ్ లియెమ్ లీ చేతిలో 0.5–2.5తో ఓడిపోయాడు. ప్రస్తుత ఆసియా చాంపియన్ అయిన క్వాంగ్ లియెమ్ లీ, ప్రజ్ఞానంద మధ్య తొలి గేమ్ 41 ఎత్తుల్లో 'డ్రా' అయింది. రెండో గేమ్‌లో క్వాంగ్ 50 ఎత్తుల్లో... మూడో గేమ్‌లో 43 ఎత్తుల్లో ప్రజ్ఞానందపై గెలుపొందాడు. ఫలితం తేలిపోవడంతో నాలుగో గేమ్‌ను నిర్వహించలేదు. ఎనిమిది మంది గ్రాండ్‌మాస్టర్ల మధ్య రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరుగుతున్న ఈ టోర్నీలో ఐదో రౌండ్ తర్వాత కార్ల్‌సన్ (నార్వే) 13 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో... ప్రజ్ఞానంద 12 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నారు.

అంతే అలవోకగా...



సంజూ సామ్సన్


- రెండో వన్డేలోనూ భారత్ గెలుపు
- జింబాబ్వేపై 2–0తో సిరీస్ సొంతం
- రాణించిన శార్దుల్, సామ్సన్
- రేపు చివరి వన్డే

అనూహ్యం, అసాధారణం ఏమీ లేదు... ప్రత్యర్థి నుంచి ఎలాంటి పోటీ లేకుండా భారత్ ఖాతాలో అలవోకగా మరో మ్యాచ్, మరో సిరీస్... స్టార్ ఆటగాళ్లు లేకపోయినా సమష్టితత్వంతో రాణించిన టీమిండియా మరో ద్వైపాక్షిక పోరును సొంతం చేసుకుంది. జింబాబ్వే పేలవ ప్రదర్శనతో మరోసారి తల వంచడంతో రెండో వన్డే కూడా ఏకపక్షంగా ముగిసింది. భారత జట్టుకు సాధనకంటే జింబాబ్వే ఆర్థిక పరిపుష్టి కోణంలోనే కీలకంగా కనిపించిన ఈ సిరీస్‌లో రాహుల్ బృందం క్లీన్ స్వీప్ చేయడమే ఇక మిగిలింది.

హరారే: బౌలర్ల చక్కటి ప్రదర్శన భారత్‌కు మరో విజయాన్ని అందించింది. శనివారం జరిగిన రెండో వన్డేలో భారత్ ఐదు వికెట్ల తేడాతో జింబాబ్వేను ఓడించింది. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–0తో గెలుచుకుంది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే 38.1 ఓవర్లలో 161 పరుగులకే కుప్పకూలింది. సీన్ విలియమ్స్ (42 బంతుల్లో 42; 3 ఫోర్లు, 1 సిక్స్), ర్యాన్ బర్ల్ (47 బంతుల్లో 39 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు సాధించగలిగారు. భారత బౌలర్లలో శార్దుల్ ఠాకూర్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం భారత్ 25.4 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసి విజయాన్నందుకుంది. సంజూ సామ్సన్ (39 బంతుల్లో 43 నాటౌట్; 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), శిఖర్ ధావన్ (21 బంతుల్లో 33; 4 ఫోర్లు), శుబ్‌మన్ గిల్ (34 బంతుల్లో 33; 6 ఫోర్లు) రాణించారు. బ్యాటింగ్‌లో టాప్ స్కోరర్‌గా నిలవడంతోపాటు కీపింగ్‌లో 3 క్యాచ్‌లు కూడా అందుకున్న సామ్సన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. సిరీస్‌లో చివరిదైన మూడో వన్డే రేపు ఇదే మైదానంలో జరుగుతుంది.

రాణించిన విలియమ్స్...

తొలి వన్డేలో 10.1 ఓవర్లకే తొలి 4 వికెట్లు కోల్పోయిన అనుభవంతో జింబాబ్వే ఈసారి అతి జాగ్రత్తగా ఆడటంతో ఇన్నింగ్స్ నెమ్మదిగా సాగింది. ఓపెనర్లు కైటానో (7), కైయా (16) తొలి 8 ఓవర్లలో 20 పరుగులే జోడించగలిగారు. అయితే ఈ వ్యూహం కూడా జింబాబ్వేకు పని చేయలేదు. 9వ ఓవర్లో సిరాజ్ ఓపెనింగ్ జోడీని విడదీయగా, 25 బంతుల వ్యవధిలో 11 పరుగులు మాత్రమే జోడించిన జట్టు మొదటి 4 వికెట్లు చేజార్చుకుంది. ఈ దశలో విలియమ్స్, సికందర్ రజా (16) కలిసి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. వీరిద్దరు ఐదో వికెట్‌కు 41 పరుగులు జోడించారు. రజాను కుల్దీప్ అవుట్ చేసిన తర్వాత విలియమ్స్, బర్ల్ మరికొద్దిసేపు పట్టుదల కనబర్చారు. అయితే విలియమ్స్ నిష్క్రమణతో జింబాబ్వే కనీస స్కోరు సాధించాలనే ఆశలు కూడా సన్నగిల్లాయి.



శార్దుల్

రాహుల్ విఫలం...


గత మ్యాచ్‌లో బ్యాటింగ్ అవకాశం రాకపోవడంతో ఈసారి తగినంత ప్రాక్టీస్ లభిస్తుందని ఆశించి ఓపెనర్‌గా దిగిన కెప్టెన్ రాహుల్ (1) ఆట ఐదు బంతులకే ముగిసింది. దాంతో మరోసారి ధావన్, గిల్ కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించారు. ముఖ్యంగా ధావన్ చక్కటి బౌండరీలతో ధాటిని ప్రదర్శించాడు. రెండో వికెట్‌కు 42 పరుగుల భాగస్వామ్యం తర్వాత ధావన్ ఆట ముగిసింది. ఆ తర్వాత తడబడుతూ ఆడిన ఇషాన్ కిషన్ (6)తో పాటు గిల్‌ను వరుస ఓవర్లలో అవుట్ చేసి జాంగ్వే కొంత ఆసక్తిని పెంచాడు. అయితే ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన సామ్సన్ ప్రత్యర్థికి మరో అవకాశం ఇవ్వలేదు. రజా ఓవర్లో 4, 6తో దూకుడు ప్రదర్శించిన సామ్సన్... విలియమ్స్ ఓవర్లో కూడా వరుస బంతుల్లో రెండు సిక్సర్లు బాది జట్టును విజయానికి చేరువగా తెచ్చాడు. దీపక్ హుడా (25; 3 ఫోర్లు) నుంచి అతనికి తగిన సహకారం లభించింది. వీరిద్దరు ఐదో వికెట్‌కు 56 పరుగులు జోడించారు. కైయా వేసిన బంతిని సామ్సన్ లాంగాన్ మీదుగా సిక్సర్‌గా మలచడంతో దాదాపు సగం ఓవర్లు మిగిలి ఉండగానే భారత్ లక్ష్యాన్ని అందుకుంది.

స్కోరు వివరాలు

జింబాబ్వే ఇన్నింగ్స్: కైటానో (సి) సామ్సన్ (బి) సిరాజ్ 7; కైయా (సి) సామ్సన్ (బి) శార్దుల్ 16; మదెవెరె (సి) సామ్సన్ (బి) ప్రసిధ్ 2; చకబ్వా (సి) గిల్ (బి) శార్దుల్ 2; రజా (సి) ఇషాన్ కిషన్ (బి) కుల్దీప్ 16; విలియమ్స్ (సి) ధావన్ (బి) హుడా 42; బర్ల్ (నాటౌట్) 39; జాంగ్వే (బి) శార్దుల్ 6; ఇవాన్స్ (బి) అక్షర్ 9; న్యాచి (రనౌట్) 0; చివాంగా (రనౌట్) 4; ఎక్స్‌ట్రాలు 18; **మొత్తం (38.1 ఓవర్లలో ఆలౌట్) 161. వికెట్ల పతనం:** 1–20, 2–27, 3–29, 4–31, 5–72, 6–105, 7–129, 8–149, 9–156, 10–161. **బౌలింగ్:** సిరాజ్ 8–2–16–1, ప్రసిధ్ 6.1–1–28–1, శార్దుల్ 7–0–38–3, అక్షర్ 7–1–20–1, కుల్దీప్ 8–0–49–1, దీపక్ హుడా 2–0–6–1.

భారత్ ఇన్నింగ్స్: ధావన్ (సి) కైయా (బి) చివాంగా 33; రాహుల్ (ఎల్బీ) (బి) న్యాచి 1; గిల్ (సి) ఇవాన్స్ (బి) జాంగ్వే 33; ఇషాన్ కిషన్ (బి) జాంగ్వే 6; హుడా (బి) రజా 25; సామ్సన్ (నాటౌట్) 43; అక్షర్ (నాటౌట్) 6; ఎక్స్‌ట్రాలు 20; **మొత్తం (25.4 ఓవర్లలో 5 వికెట్లకు) 167. వికెట్ల పతనం:** 1–5, 2–47, 3–83, 4–97, 5–153. **బౌలింగ్:** చివాంగా 7–0–38–1, న్యాచి 4–0–32–1, జాంగ్వే 4–0–33–2, ఇవాన్స్ 4–0–21–0, రజా 4–0–16–1, విలియమ్స్ 1–0–13–0, మదెవెరె 1–0–7–0, కైయా 0.4–0–6–0.

మెరిసిన అలెన్, సౌతీ, బౌల్ట్



అలెన్

బ్రిడ్జ్‌టౌన్: వెస్టిండీస్‌తో జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో న్యూజిలాండ్ 50 పరుగుల తేడాతో విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1–1తో సమం చేసింది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 48.2 ఓవర్లలో 212 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ ఫిన్ అలెన్ (117 బంతుల్లో 96; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) నాలుగు పరుగుల తేడాతో సెంచరీని కోల్పోయాడు. డరైల్ మిచెల్ (41; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు)తో కలిసి అలెన్ నాలుగో వికెట్‌కు 84 పరుగులు జత చేశాడు. జేసన్ హోల్డర్ (3/24), కెవిన్ సింక్లెయిర్ (4/41) కివీస్ ఇన్నింగ్స్‌ను దెబ్బ తీశారు. 213 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్‌ను ట్రెంట్ బౌల్ట్ (3/18), టిమ్ సౌతీ (4/22) బెదరగొట్టారు. విండీస్ స్కోరు 63/7 వద్ద ఉన్నపుడు వర్షం కారణంగా ఆట నిలిచిపోయింది. అనంతరం విండీస్ లక్ష్యాన్ని 41 ఓవర్లలో 212 పరుగులుగా నిర్ణయించారు. చివర్లో యానిక్ కరియా (52; 2 ఫోర్లు, 1 సిక్స్), అల్జారి జోసెఫ్ (31 బంతుల్లో 49; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) పట్టుదలతో ఆడి తొమ్మిదో వికెట్‌కు 85 పరుగులు జోడించారు. అయితే నాలుగు పరుగుల తేడాలో వీరిద్దరు అవుటవ్వడంతో విండీస్ ఇన్నింగ్స్ 161 పరుగుల వద్ద ముగిసింది. సిరీస్‌లో చివరిదైన మూడో వన్డే నేడు జరుగుతుంది.

ఆసియా కప్ టోర్నీకి షాహీన్ అఫ్రిది దూరం



కరాచీ: మోకాలి గాయంతో పాకిస్తాన్ అగ్రశ్రేణి పేస్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది ఈ నెలలో జరిగే ఆసియా కప్ టి20 టోర్నీకి... వచ్చే నెలలో స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగే ఏడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌కు దూరమయ్యాడు. మోకాలి గాయం నుంచి కోలుకోవడానికి షాహీన్‌కు కనీసం నాలుగు నుంచి ఆరు వారాల సమయం పడుతుందని... అతను అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌తో పునరాగమనం చేసే అవకాశం ఉందని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. 22 ఏళ్ల షాహీన్ పాక్ తరఫున 40 టి20 మ్యాచ్‌ల్లో 47 వికెట్లు, 32 వన్డేల్లో 62 వికెట్లు, 25 టెస్టుల్లో 99 వికెట్లు పడగొట్టాడు.



భారత ఫుట్‌బాల్ జట్టు మాజీ కెప్టెన్ సమర్ బెనర్జీ మృతి

కోల్‌కతా: అలనాటి మేటి ఫుట్‌బాలర్, 1956 మెల్‌బోర్న్ ఒలింపిక్స్ క్రీడల్లో నాలుగో స్థానంలో నిలిచిన భారత ఫుట్‌బాల్ జట్టు కెప్టెన్ సమర్ 'బద్రూ' బెనర్జీ కన్ను మూశారు. 92 ఏళ్ల సమర్ కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నారు. హైదరాబాదీ సయ్యద్ అబ్దుల్ రహీమ్ కోచ్‌గా, సమర్ బెనర్జీ కెప్టెన్‌గా మెల్‌బోర్న్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత జట్టుకు తొలి రౌండ్‌లో 'బై' లభించింది. నేరుగా క్వార్టర్ ఫైనల్ ఆడిన భారత్ 4–2తో ఆస్ట్రేలియాను ఓడించింది. సెమీస్‌లో 1–4తో యుగోస్లావియా చేతిలో ఓడిన భారత్... కాంస్య పతక మ్యాచ్‌లో 0–3తో బల్గేరియా చేతిలో ఓడిపోయింది. దేశవాళీ ఫుట్‌బాల్‌లో విఖ్యాత మోహన్ బగాన్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించిన సమర్ బెనర్జీ తన క్లబ్ జట్టుకు డ్యూరాండ్ కప్ (1953), రోవర్స్ కప్ (1955)లలో విజేతగా నిలిపారు. జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ సంతోష్ ట్రోఫీలో బెంగాల్ జట్టుకు రెండుసార్లు (1953, 1955) టైటిల్ అందించారు. అనంతరం సమర్ కోచ్‌గా మారి 1962లో బెంగాల్ జట్టు ఖాతాలో మరోసారి సంతోష్ ట్రోఫీని చేర్చారు.

సినిమా

అభిమాన హీరోలు కొత్తగా కనబడితే ఫ్యాన్స్‌కి ఓ కిక్. అయితే ప్రతి సినిమాకీ కొత్తగా కనిపించడం కుదరదు. వెరైటీ క్యారెక్టర్ చేసినప్పుడు కొత్త లుక్ ట్రై చేస్తుంటారు. సూపర్ స్టార్ ట్యాగ్ ఉన్న ఇద్దరు హీరోలు రజనీకాంత్, మహేశ్‌బాబు ఇప్పుడు కొత్త హెయిర్ స్టైల్ ట్రై చేస్తున్నారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఫిజిక్‌ని మార్చుకుంటున్నారు. ఇంకా నేచురల్ స్టార్ నానీతో పాటు మరికొందరు హీరోలు కూడా ఫిజికల్‌గా మేకోవర్ అయ్యారు. 'న్యూ లుక్కు.. వెరీ కిక్కు' అంటూ వీరు కనిపించనున్న చిత్రాల గురించి తెలుసుకుందాం.

న్యూ లుక్కు.. వెరీ కిక్కు




హకీమ్ అలీమ్, రజనీకాంత్





మహేశ్‌బాబు


రజనీకాంత్ చాలా సింపుల్.. తెల్ల జుట్టు, నెరిసిన గడ్డంతోనే కనిపిస్తారు. కానీ సినిమాల్లో నల్లటి విగ్గుతో స్టయిలిష్‌గా కనబడతారు. అయితే ఇప్పటివరకూ కనిపించినట్లుగా కాకుండా 'జైలర్' సినిమాలో కొత్త రకం హెయిర్ స్టయిల్‌తో ఆకట్టుకోనున్నారు. ముంబైకి చెందిన హెయిర్ స్టయిలిస్ట్ హకీమ్ అలీమ్ ఈ సూపర్ స్టార్‌ని కొత్త రకం హెయిర్ స్టయిల్‌లో చూపించనున్నారు. రజనీతో హకీమ్ ఓ ఫొటో దిగి, కొత్తగా చూపించనున్నట్లు సోషల్ మీడియా ద్వారా చెప్పినప్పటి నుంచి ఈ సినిమాలో తమ అభిమాన హీరో గెటప్ విడుదల కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. అయితే దానికి ఇంకా సమయం ఉంది. ఎందుకంటే ఇంకా షూటింగే ఆరంభం కాలేదు. ఈ చిత్రానికి నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహించనున్నారు. ఇక తెలుగు విషయానికొస్తే.. సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో కనిపించనున్నారు మహేశ్‌బాబు. త్రివిక్రమ్ దర్శకత్వంలో నటించనున్న సినిమాలో అక్కడక్కడా తెల్ల జుట్టుతో కొత్తగా కనిపించనున్నారు మహేశ్. రజనీకి హెయిర్ స్టయిల్ చేస్తున్న హకీమ్ అలీమ్‌నే మహేశ్‌కి ఈ హెయిర్ స్టయిల్ చేస్తున్నారు. ఆ ఫొటోను నాలుగైదు రోజుల క్రితం సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు కూడా. ఇక 'శనివారం ఉదయం ఇలా కూల్‌గా పూల్‌లో' అంటూ చొక్కా లేకుండా మహేశ్‌బాబు ఓ ఫొటో షేర్ చేశారు. కొంచెం బీస్ట్ (దృఢంగా) లుక్‌లో కనిపించారు. దాంతో త్రివిక్రమ్ సినిమాలో కొత్త హెయిర్ స్టయిల్‌లోనే కాదు.. ఫిజిక్ పరంగా కూడా కొత్తగా కనిపించనున్నారని ఊహించవచ్చు. పైగా మేకోవర్ కోసం ఫిట్‌నెస్ ట్రైనర్ లాయిడ్ స్టీవెన్స్‌ని నియమించుకున్నారు మహేశ్. ఇక 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత నెక్ట్స్ సినిమా షూటింగ్‌లోకి ఎంటరయ్యేలోపు ఫ్యామిలీతో వెకేషన్‌ని ఎంజాయ్ చేస్తూ మరోవైపు మేకోవర్ మీద కూడా దృష్టి పెట్టారట ఎన్టీఆర్. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఎన్టీఆర్ స్లిమ్ లుక్‌లో కనిపిస్తారట. దాదాపు పది కిలోలు బరువు తగ్గాలని టార్గెట్‌గా పెట్టుకున్నారని భోగట్టా. అలాగే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేయనున్న సినిమాలో ఎన్టీఆర్ డార్క్ మేకప్‌తో డిఫరెంట్‌గా కనిపించనున్నారు. మరోవైపు గోదావరి ఖనిలోని బొగ్గు గనుల నేపథ్యంలో రూపొందుతున్న 'దసరా' చిత్రం కోసం నాని పూర్తిగా మారిపోయారు. ఈ చిత్రంలో ఊర మాస్‌లో లుక్‌లో నాని కనిపిస్తారు. కొంచెం పెరిగిన జుట్టు, బరువు తగ్గిన ఫిజిక్‌తో నాని మేకోవర్ అయ్యారు. ఈ చిత్రానికి శ్రీకాంత్ ఓదెల దర్శకుడు. ఇంకోవైపు 'ఏజెంట్' కోసం అఖిల్ సిక్స్ ప్యాక్ ఫిజిక్‌కి మారిపోయారు. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. అలాగే ఈ నెల 25న విడుదల కానున్న 'లైగర్'లో బాక్సర్‌లా కనిపించడానికి విజయ్ దేవరకొండ ఫిజిక్‌ని మార్చుకున్నారు. ఇంకా పలువురు హీరోలు పాత్రకి తగ్గట్టు లావుగా లేక సన్నగా కనిపించే ప్రయత్నాల్లో ఉన్నారు. హెయిర్ స్టయిల్ పరంగానూ ప్రయోగాలు చేస్తున్నారు. ఈ కొత్త మేకోవర్ ఫ్యాన్స్‌కి కిక్కో కిక్కు.



ప్రశాంత్ నీల్ సినిమాలో...



ఎన్టీఆర్



నాని



అఖిల్



విష, ఛార్మి, విజయ్ దేవరకొండ, అనన్యా పాండే, పూరి జగన్నాథ్

మీకు గుర్తుండిపోయే సినిమా లైగర్

– విజయ్ దేవరకొండ

''నా కెరీర్‌లోనే బిగ్గెస్ట్ సినిమా 'లైగర్'. గుంటూరులోనే కాదు.. ఇండియాలో ఎక్కడికి వెళ్లినా నాపై మీరు చూపిస్తున్న ప్రేమను మరచిపోలేను'' అని హీరో విజయ్ దేవరకొండ అన్నారు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ, అనన్యా పాండే జంటగా నటించిన చిత్రం 'లైగర్'. పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్, కరణ్ జోహార్, అపూర్వ మెహతా నిర్మించిన ఈ మూవీ ఈ నెల 25నవిడుదలవుతోంది.

ఈ సందర్భంగా గుంటూరులో నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ– ''నాకు అరవై ఏళ్లు వచ్చి, సినిమాలు మానేసి ఇంట్లో కూర్చొని ఉన్నా కూడా 'లైగర్' ప్రమోషన్స్‌లో పాల్గొన్న 20రోజులు, మీ (అభిమానులు) ప్రేమని మరచిపోలేను.. ఆలోచిస్తుంటాను. అంత స్ట్రాంగ్ మెమొరీ నాకు ఇచ్చారు. అంతే మెమొరీ మీకు తిరిగి ఇవ్వడం నా బాధ్యత. మీకు గుర్తుండిపోయే సినిమా 'లైగర్'. ఈ సినిమాకి మూడేళ్లు పట్టింది. ఈ చిత్రం కుమ్మేస్తుంది. ఆగస్టు 25న గుంటూరుని మీరు (అభిమానులు) షేక్ చేయాలి'' అన్నారు.

పూరి జగన్నాథ్ మాట్లాడుతూ–''మిమ్మల్ని చూస్తుంటే 'లైగర్' ప్రీ రిలీజ్‌కి వచ్చామా? సక్సెస్ మీట్‌కి వచ్చామా? అన్నది అర్థం కావడం లేదు. మీరందరూ ఒక్కొక్క టిక్కెట్ కొంటే చాలు మా సినిమా బ్లాక్ బస్టర్. ఈ సినిమాలో విజయ్ ఇరగదీశాడు.. అనన్య చింపేసింది. రమ్యకృష్ణ ఉతికి ఆరేసింది. ఈ సినిమాలో హైలైట్ మైక్ టైసన్. ఈ సినిమా ఇంకా రిలీజ్ కాలేదు.. ఎంత వసూలు చేస్తుందో తెలియదు. ఇవన్నీ పక్కనపెట్టి ఇంతకంటే డబుల్ బడ్జెట్‌తో విజయ్‌తో 'జనగణమణ' సినిమా ఇప్పటికే ఒక షెడ్యూల్ కూడా పూర్తి చేశాం.. అది మా నమ్మకం'' అన్నారు.

నమితకు కవలలు

నటి నమిత కుటుంబంలో సంతోషం రెండింతలు అయింది. దానికి కారణం ఆమె కవల పిల్లలకు జన్మనివ్వడమే. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. 'నేను ఇద్దరు మగపిల్లలకు జన్మనిచ్చాను. నేను, పిల్లలు ఆరోగ్యంగా ఉన్నాం. శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున ఈ శుభవార్తని మీతో (అభిమానులతో) పంచుకోవడం సంతోషంగా ఉంది. ఈ సమయంలో మీ ఆశీస్సులు, ప్రేమ మాకు కావాలి. నేను గర్భవతి అయినప్పటి నుంచి నాకు వైద్యపరమైన సలహాలు, సూచనలు అందించిన డాక్టర్లకి, నేను ప్రసవించిన ఆస్పత్రి యాజమాన్యానికి స్పెషల్ థ్యాంక్స్. నా పిల్లలను ఈ ప్రపంచంలోకి తీసుకొచ్చిన మీకు (డాక్టర్లకి) ఎప్పుడూ రుణపడి ఉంటాను'' అంటూ కవల పిల్లలను ఎత్తుకొని భర్త వీరేంద్ర చౌదరితో ఉన్న వీడియోను షేర్ చేశారు నమిత. కాగా వీరేంద్ర చౌదరి–నమితల వివాహం 2017లో జరిగింది. ఈ దంపతులు తల్లితండ్రులయిన సందర్భంగా పలువురు సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.



వీరేంద్ర చౌదరి, నమిత

ఇది ప్రారంభం మాత్రమే!



సోనమ్ కపూర్, ఆనంద్

బాలీవుడ్ హీరోయిన్ సోనమ్ కపూర్ ఇంట ఆనందం వెల్లి విరిసింది. ఆమె మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ సంతోషకరమైన విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారామె. 'శనివారం ఉదయం కొడుకు పుట్టాడు.. 2022 ఆగస్టు 20న ముద్దులొలుకుతున్న బాబు మా ప్రపంచంలో అడుగుపెట్టాడు. ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన డాక్టర్లు, నర్సులు, కుటుంబ సభ్యులు, స్నేహితులకు పేరు పేరునా ధన్యవాదాలు. ఇది ప్రారంభం మాత్రమే. చిన్నారి రాకతో మా జీవితాలు మారిపోతాయనే విషయం మాకు తెలుసు' అంటూ ఆమె పోస్ట్ చేశారు. కాగా సోనమ్ కపూర్, ఆనంద్ అహూజాలు 2018 మే నెలలో పెళ్లి చేసుకున్నారు. ఈ ఏడాది మార్చిలో తాను గర్భవతి అనే విషయాన్ని వెల్లడించారు సోనమ్. ఆ తర్వాత బేబీ బంప్‌తో ఉన్న ఫొటోలను కూడా షేర్ చేసుకున్నారు. సోనమ్–అహూజా తల్లితండ్రులయిన సందర్భంగా పలువురు బాలీవుడ్ సినీ ప్రముఖులు ఈ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇప్పుడే పెళ్లి ఆలోచన లేదు

''నాకు ఇప్పుడు పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేదు'' అంటున్నారు నిత్యా మీనన్. కొన్ని రోజులుగా పెళ్లి పుకార్లతో తరచూ ఆమె వార్తల్లోకి వస్తున్నారు. అంతేకాదు.. పెళ్లి చేసుకోమని నిత్యా మీనన్‌కు హీరో దుల్కర్ సల్మాన్ సలహా ఇచ్చారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ వార్తలపై నిత్యా మీనన్ స్పందిస్తూ– ''నా కాలికి గాయం కావడంతో విశ్రాంతి తీసుకుంటున్నాను. అందుకే కొత్త కథలేవీ వినలేదు. దాంతో నేను పెళ్లి చేసుకుంటున్నానని పుకార్లు పుట్టించారు.. వాటిల్లో నిజం లేదు. అలాగే దుల్కర్ సల్మాన్, నేను మంచి ఫ్రెండ్స్. త్వరగా పెళ్లి చేసుకొని, కుటుంబంతో సంతోషంగా ఉండమని నాకు చెబుతుంటాడు. అయితే నాకు ఇప్పుడే వివాహం చేసుకోవాలనే ఆలోచన ఏ మాత్రం లేదు'' అని చెప్పుకొచ్చారు.




నిత్యా మీనన్

పెళ్ళిచూపులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధువరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రజక/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/C.Govt. గ్రూప్-I ఆఫీసర్/ACTO/80,000/-PM/ 5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195. [HA-14454]

పద్మశాలి/M.Tech/C.Govt.ఎలక్ట్రానిక్ ఇంజనీర్/ECIL/13 Lakhs.PA/5'9" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9908209244 [HA-14454]

క్రిస్టియన్ మాదిగ / B.Tech, MBA/ C. Govt. మేనేజర్/SBI/85000/-PM/ 5'10"ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 8886957298 [HA-14454]

నాయుడు/43 సం॥ Height 5'7"/MBA, బిల్డర్ కోట్ల ఆస్తి గల నాయుడు వరుడికి తగిన (CNB)వధువు కావలయును. నో బ్రోకర్స్ డైరెక్ట్ వాట్సాప్ No: Ph: 9032744799 [H-783717]

రెడ్డి/M.Com/C.Govt/.Asst.మేనేజర్/ SBI బ్యాంక్/80,000/-PM/"6"ఎత్తు/ 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-6328]

బెస్త, గంగపుత్ర/కట్నం ప్రసక్తి లేదు/ B.Tech/ C.Govt.ఇన్స్పెక్టర్/కస్టమ్స్ Dept/70,000/- PM/"6"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963410191 [HA-6328]

క్రిస్టియన్ మాదిగ/కట్నం ప్రసక్తి లేదు/ M.Tech/ C.Govt.Asst.ఎగ్జి. ఇంజనీర్/ONGC/1 Lakh PM/5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-6328]

యాదవ/B.Tech/ MBA/ C.Govt. Asst. Manager/ (SBI)/ 1 Lakh pm/ 5'9" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8008965895 [HA-6323]

మాల హిందూ/B.Tech/ C.Govt. A.E. (Railway)/ 80,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-6323]

మాల క్రిస్టియన్/M.Tech/ C.Govt. Asst. Manager/ (HPCL)/ 80,000/- pm/ 5'8" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9866034870 [HA-6323]

మాల హిందు/28/5'9"/ Govt. Job/ B.Tech/ MBA/ 18L P/A, వెల్‌సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. Ph:7702195227 [HA-6324]

II[nd] Match CNB/45/5'9"/B.Tech/ Govt. Job/ 12L P/A, (HPCL) సొంత ఇల్లు, విడో, డైవర్సీ, 1, 2 Match వధువు కావలెను. Ph:8897091964 [HA-6324]

రజక/కట్నం ప్రసక్తిలేదు/CA/ అకౌంటెంట్/ 80,000/-pm/ 5'10"/28 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-14461]

వడ్డెర/కట్నం ప్రసక్తిలేదు/B.Tech/ C.Govt. Asst. ఇంజనీర్/R&B Dept./ 90,000/-pm/ 5'10" ఎత్తు/28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7842467951, 7075953400 [HA-14461]

SC మాదిగ & మాల/B.Tech (సివిల్)/ Govt. A.E.E./ R&B/ 80,000/-pm/ 5'8" ఎత్తు / 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9515755529, 9912280929 [HA-14461]

ఆర్య వైశ్య/కుల పట్టింపు లేదు/31/ 5'6"/ MBA/75K/1.5Cr ఆస్తి గల వరునకు చదువుకున్న వధువు కావలెను. త్వరగా చేయాలను కొన్నవారు సంప్రదించండి: 8499890813 [H-783182]

విడోయర్/43/5'8"/ఫెయిర్ బిజినెస్/ నెలకు 50వేలు గల వరుడికి స్థిరపడిన వధువు కావలెను. కుల, కట్నం ప్రసక్తి లేదు. పిల్లలున్నా Ok డైరెక్ట్. Ph: 9391354049 [H-783182]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/Business/B.A/1995/5'9"/250Cr/8L/M Rental Income. * B.Tech/ MS/Gold Shop-Hyd/1991/5'10"/Rich. * Cont: K.C. Reddy- 9849321309

Reddy/ B.Tech/Job/20L/yr/1990/50Cr. * Govt. Officer/B.Tech/1993/5'8"/12L/yr. * Cont: K.C. Reddy, Mar-Bur- Hyd. Ph:9849321309/9347807015

Reddy/B.Tech/MBA/Business/Vizag/ 1992/5'9"/Very Handsome Boy/50Cr. * Cont: K.C. Reddy, Mar-Bureau- Hyd- Ph: 9347807015/9849321309

Reddy/MBA/Big Business/1994/5'9" / 400Cr/(No Dowry). * Cont : K.C. Reddy Mar- Bureau, Road No. 3, B.Hills- Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/MS/Job/Hyd/1994/ 5'8"/Father Bureaucrat/ 200Cr. * Cont: K.C. Reddy, Road No.3, B.Hills- Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/ Divorcee/ MBBS/ MD/ Own Hospital/ 1986/ 5'8"/ 50Cr. * Cont: K.C. Reddy, Mar-Bureau- Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/ Business/ B.Tech/ MBA/ Very Handsome Boy/ 1995/ 6'/ Jubli Hills - Hyd/ 100Cr. * Cont : K.C. Reddy, Hyd. Ph:9849321309

Reddy/ B.Tech/ Business/ 1992/ 5'10"/ 300Cr * Cont: K.C. Reddy, Mar-Bureau- Road No. 3, B.Hills- Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/MBBS/MD/Handsome Boy/1995/ 5'10"/300Cr/20L/M Rental Income * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Tech/ MS/ H1/ USA/ 1991/ 5'11"/ 130K/ 200Cr * Cont: K.C. Reddy, Mar-Bureau- B.Hills- Hyd. Ph:9849321309/ 9347807015

వరుడు కావలెను

Reddy/B.Tech/MS/USA/Royal Family/Most Beautiful/1996/5'8"/Rich/ Jublihills-Hyd- * Cont: K.C. Reddy, Hyd. Ph: 9849321309

Reddy/MBBS/MD/Most Beautiful/1996/ 5'5"/ 60Cr. *1997/5'3"/25Cr. *1994/5'5"/ 50Cr. * 1994/5'10"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/SWE/Hyd/Most Beautiful/ 1994/5'6"/12L/yr/10Cr. * MS/SWE/Hyd/ 1990/5'3"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ (Divorcee) MBBS/ 1993/ 5'8"/ 40Cr Needs any Well Settled * 1986/ 5'6"/ 50Cr * Cont: K.C. Reddy-Mar-Bureau- B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ MS/ INDIA/ 1994/ 5'3"/ 200Cr/ * MBA/ 1988/ 5'3"/ 200Cr * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/ 1994/ 5'6"/ 100Cr * 1995/ 5'8"/ 100Cr. * Cont: K.C. Reddy- Mar-Bureau-Road No.3, B.Hills- Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ MS/ INDIA/ 1995/ 5'7"/ 150Cr. * 1996/ 5'5"/ 120Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ MBA/ 1998/ 5'5"/ 100Cr. * 2000/ 5'5"/ 100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/ MS/ H1/ USA/ 1990/ 5'8"/ 100Cr. *1992/ 5'4"/ 40Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau- B.Hills- Hyd. Ph: 9347807015

Reddy/ B.Tech/ MS/ USA/ 1996/ 5'7"/ 50Cr. * 1993/ 5'4"/ 50Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau- B.Hills- Hyd. Ph: 9347807015

[D-408]

2వ పెళ్ళి/కుల ప్రసక్తి లేదు/50yr/M.Tech/ Govt. ఆఫీసర్/ 5 లక్షలు(PM)/ 10 కోట్ల ఆస్తి గల V.Fair వెల్ సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. (పిల్లలు ఉన్నాOK) సంప్ర: 8125176300 [H-783182]

ఫ్రీ రిజిస్ట్రేషన్/వధువు కావలెను. వయసుతో నిమిత్తం లేకుండా 1వ, 2వ, లేట్ మ్యారేజ్ బ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, పద్మశాలి, రెడ్డి, వెలమ, కాపు, గౌడ్స్, బలిజ, వైశ్యుల, ముస్లిం, క్రిస్టియన్స్, SC, ST కులాల వారు సంప్ర: 8919607701 [H-783182]

SCమాదిగ/కుల పట్టింపు లేదు/2nd (12 సం॥బాబు), 40/5'6"/B.Com/ఫైయిర్, Hyd & కడపలో హోటల్, క్యాటరింగ్ బిజినెస్, 2L PM వరునికి వధువు సంస్కారం సాంప్రదాయ బిజినెస్ సపోర్ట్ చేయు 1వ, 2వ వధువు కావలెను. డైరెక్ట్: 9618677114 [HA-14459]

ఓం గణపతియే నమః/CNB/ పెళ్ళి కాని, బ్రాహ్మణ, PG, 45K pm, 2.5 కోట్ల ఆస్తి కలిగిన వరుడికి 2వ పెళ్ళి 45 సం॥లోపు వయసున్న 5 సం॥ లోపు పిల్లలున్న వధువు కావలెను. Ph: 9381628715 [H-784065]

Reddy Groom Doctor/ 60yrs/ 5'8"/ Widower/ 20 Cr ప్రాపర్టీ గల Well Settled వరుడుకి తగిన వధువు కావలెను. Ph: 9989055536, 9908077517 [HA-14460]

పద్మశాలి/5'5" ఎత్తు/ 32 సం॥ Govt. టీచర్, సెటిల్డ్ వరుడుకి సంప్రదాయ కుటుంబం నుండి వధువు కావలెను. సంప్ర: Ph: 8019949986 [HA-14460]

డైరెక్ట్/49/5'8"/ బిజినెస్ వరుడుకి కుల, మత, వయస్సు, ఆస్తి ప్రసక్తిలేని వధువు కావలెను. Ph: 9391267287 (నో బ్రోకర్స్ ప్లీజ్). [HA-14460]

36 సం॥ల బిజినెస్ మ్యాన్‌కి సెకండ్ మ్యారేజ్, కుల ప్రసక్తిలేని వరుడుకి సెకండ్ మ్యారేజ్/ విడో, పిల్లలు ఉన్న వారు అయినా సంప్ర: No డౌరీ, వరంగల్. Ph: 9550398338. [HA-14460]

రెడ్డి, 38 సం॥లు హైట్ 5.8, డైవర్స్ P.hd సైంటిస్ట్ 90 లక్షలు జీతం, గ్రీన్ కార్డ్ హోల్డర్ అమెరికా వెల్‌సెటిల్డ్, అమ్మాయి 1వ కాని, 2వ పెళ్ళి అయి / పిల్లలు లేని, ఇండియా కాని, అమెరికా కాని వధువు కావలెను. డైరెక్ట్ వరుని USA : +1 -321 -305 -9059, Ph: 8074754666. [C-790034]

SC హిందుమాల/34/5'7"/B.Tech (Mech Eng)/ Pvt. Organisation/ 40K PM/ హైదరాబాద్‌లో నివాస ముంటున్న అందమైన ఆంధ్ర వరుడికి వధువు కావలెను. Ph: 7799103030, 7901050357 (నో బ్రోకర్స్) [HA-14439]

MALA CHRISTIAN/Govt. Central University Professor/ 40y/5'7"/Groom Seeks suitable Bride. Age 30 above or Below. Ph: 9885757388/ 9494964312 [H-766294]

★★

రెడ్డి/చౌదరి/కుల పట్టింపు లేదు/వ్యాపార ఉద్యోగం 4 కోట్ల ఆస్తి వరులకు 30 సం॥ల నుండి 50 సం॥ల వధువులు కావలెను. Ph: 6305115254, 9398590467 [HA-5042]

బ్రాహ్మణ, 31 ఇంటర్ & ITI, 5.7, పురోహితం 40000/- P.M, సొంత ఇల్లు కలిగిన వరునికి తగిన వధువు కావలెను. కట్నం ప్రసక్తిలేదు. డైరెక్ట్ 9505777154 [G-756197]

కాపు: 5'7" 52Yr. గల విడోవర్, Rs.30,000/- P.M, సంపాదన. వరునకు 40-45సం॥గల ఏబాదర బంధిలేని మంచి వధువు కావలెను. ఇల్లరికం OK సం॥ 6302012275, డైరెక్ట్, నోబ్రోకర్స్ [O-771615]

రెడ్డి/33yrs/5'.7"/MBA(Ph.D)ఉద్యోగం, 20 కోట్ల ఆస్తి, జాతీయ క్రీడాకారుడు, పేరున్న యువకునికి వధువు కావలెను. సంప్ర: 9440584400, డైరెక్ట్. [T-1140179]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, 29, 5'11", 22L P/A, 100 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, 35, 5'10", Sr Analyst, 15 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, MBA, 30, 6'1", SWE, H1, 10Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 28,5'8", 10L P/A, 75 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MS, 25, 5'2"/SWE, 120K, Rich Family, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 22, 5'4", 100Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26,5'6", 3 Crores, Fair & Slim, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27,5'5", Rich Family, USA, Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



www.avinashreddy.com
అవినాష్ రెడ్డి మ్యారేజెస్
(రెడ్డిలకు మాత్రమే)
D.V. Koti Reddy
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp. Colony) Hyderabad
98480 11818, 93933 11818

రెడ్డి BE, MS, 27,6', SWE, H1, 200K, 15Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5'8", Business, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Doctor, Residency USA, 32, 5'10", Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, 42, 5'10", USA BE, MS, Software. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 27, 5'8", Rich Family, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Law, USA, 26, 5'3", Attorney, Fair, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 25, 5'8", Doctor, 10 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, M.Tech, 34, 5' 6", Software, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 984801181

LETTER


2nd మ్యారేజ్ బ్రాహ్మణులు వయస్సు 55 సం॥లు. H-5'.5" శాఖపట్టింపులేదు. రిటైర్డ్ గవర్నమెంట్ ఎంప్లాయ్ ఏ బాధ్యతలేని వధువు కావలెను. డైరెక్ట్ : ✆ 96769 82230 [R-1144636]

విశ్వబ్రాహ్మణులు 2nd మ్యారేజ్ వయస్సు 39 సం॥లు. H-5'.8", B.Tech., హైదరాబాద్‌లో టాటాకంపెనీలో మేనేజర్ నెలకు 80 వేలు జీతం. వరుడికి వధువు కావలెను. డైరెక్ట్ - ✆ 98438 14490 [R-1144635]

బ్రాహ్మణ : వయస్సు : 35సం॥లు. రూ.30,000 PM. మిడిల్ క్లాస్ సెటిల్డ్ అబ్బాయికి మిడిల్ క్లాస్ బ్రాహ్మణ వధువు కావలెను. Ph : 94904 55763. [NA-4782]

వైశ్య 63Y,ఆరోగ్యవంతుడైనఉద్యోగవిరమణ, నెలకు లక్ష ఆదాయం గల వ్యక్తికి, ఆరోగ్యవంతురాలైన, బాధ్యతలు లేని అందమైన వధువు,విడోఅయిన సం:7989534230. [N-1202630]

వరుడు కావలెను



కాపు/కుల పట్టింపులేదు/32yrs/5'6" ఫెయిర్/ PG/ Govt. జాబ్, 65K (PM), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, సొంత ఇల్లు, బిజినెస్ & అగ్రికల్చర్ ల్యాండ్స్ కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok). సంప్ర : 8008474869 [H-784152]

క్రిస్టియన్ మాల/B.Tech/Govt.A.E/ ఇరిగేషన్ Dept/38000/-PM/5'5" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8886957298 [HA-14454]

కుమ్మరి/B.Tech/C.Govt.Asst.మేనేజర్/కెనరా బ్యాంక్/5'4"ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908209244 [HA-14454]

వడ్డెర/B.Tech/C.Govt.Jr. ఇంజనీర్/ రైల్వే/ 60,000/-PM/5'4"ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14454]

కమ్మ/Unmarried/28y/5'4"/ఇంటీరియర్ డిజైనర్, Coal, Mining బిజినెస్ కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 8125287312 [H-783717]

రెడ్డి/డైవర్సీ/28y/5'4"/రైల్వే TC కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9948468507 [H-783717]

రెడ్డి/Unmarried/30y/5'5"/అగ్రికల్చర్ B.Sc కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9849319880 [H-783717]

రజక/ఏకైక కుమార్తె/B.Tech/ C.Govt.Asst. మేనేజర్/బ్యాంక్ ఆఫ్ బరోడా/50,000/-PM/ 5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9963410191 [HA-6328]

కుమ్మరి/B.Tech/C.Govt.Asst.మేనేజర్/IDBI బ్యాంక్/40,000/-PM/5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-6328]

SC హిందు మాదిగ/B.Tech/Govt. Asst. ఎగ్జి. ఇంజనీర్/మిషన్ భగీరథ/ 50,000/- PM/5'4"/ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-6328]

యాదవ/B.Tech/ C. Govt./ Asst. Manager (Canara Bank)/ 50,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8008965895 [HA-6323]

మాల హిందూ/B.Tech/ C. Govt. Scientist (DRDO)/ 50,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [HA-6323]

మాల క్రిస్టియన్/B.Tech/ C. Govt. Asst. Engineer (R&B)/ 50,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9866034870 [HA-6323]

ముదిరాజ్/25/5'4"/B.Tech/ MBA/ SWE/ 10L P/A, వెల్‌సెటిల్డ్ in Hyd వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 7702195227 [HA-6324]

గౌడ హిందు/25/5'4"/B.Tech/ MBA/ SWE/ 12L P/A, వెల్‌సెటిల్డ్ in Hyd వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6281925716 [HA-6324]

గంగపుత్ర (బెస్త)/25/5'4"/B.Tech, IIT / 12L P/A, వెల్‌సెటిల్డ్ అమ్మాయికి తగిన వరుడు కావలెను. Ph: 6301621607 [HA-6324]

రెడ్డి/కుల, ఆస్తి పట్టింపులేదు/వ్యాపారం, ఉద్యోగం, కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. ఇల్లరికం Ok. ముఖాముఖి కల్పించబడును. Ph. W: 8897738058 [H-783296]

No Caste bar/1వ, 2వ కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం Ok. త్వరగా చూసుకునేవారి కోసం మాత్రమే. Ph. W: 7794960803 [H-783296]

రెడ్డి/విడో/51y/5'5"/VFair/ Govt. Teacher/ సొంత ఇల్లు & రెంట్స్/ 25 ఎకరాల మాగాణి, బిజినెస్ గల వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 7093717220 [H-783296]

యాదవ/51y/విడో/డిగ్రీ/సొంత బిజినెస్/ 70K pm/ పిల్లలు సెటిల్డ్/ సొంత ఇల్లు/ 5 ఎకరాల ల్యాండ్ గల వధువుకు కుల, ఆస్తి పట్టింపు లేని వరుడు కావలెను. Ph: 9030897519 [H-783296]

FC/విడో/60y/ తెల్లనిఛాయ/ ప్రభుత్వ & రిటైర్డ్/ సొంత ఇల్లు/ కొద్దిగా వ్యవసాయం గల సాంప్రదాయ ఒంటరి వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9063346856 [H-783296]

నాయుడు/58y/విడో/5'4"/యూనివర్సిటీలో జాబ్/ 60,000/- pm/ సొంత ఇల్లు/ కోచింగ్ సెంటర్/ 1L pm/ ఆస్తి, కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను. Ph: 9701258477 [H-783296]

క్రిస్టియన్ మాల/B.Tech/SWE/ 50,000/-pm/ 5'4" ఎత్తు/ 24 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 8374801504 [HA-14461]

SC మాదిగ/M.Tech, (EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/ SBI/ 75,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9666887287 [HA-14461]

యాదవ/B.Tech/ Govt. A.E/ ఇరిగేషన్ Dept./ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 7842467951, 7075953400 [HA-14461]

గౌడ్స్/51/విడో/అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్/స్వంత ఇల్లు/రెంట్స్/ఆంధ్రాలో రైస్ మిల్/పొలాలు కలిగిన నెలకు ఒక లక్ష సంపాదన కల్గిన వధువుకు కుల, ఆస్తి పట్టింపు లేని ఇల్లరికపు వరుడు కావలెను. Ph: 9885197709 [H-783182]

2వ పెళ్ళి/కుల ప్రసక్తి లేదు/35yr/M.Tech/ సెంట్రల్ Govt గెజిటెడ్ ఆఫీసర్ 3 లక్షలు (PM) పిల్లలు లేని తెల్లని అందమైన గల వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. సంప్ర: 7729937291 [H-783182]

కుల ప్రసక్తిలేదు/విడో/49y/ Govt. Job/ టూరిజం డిపార్ట్‌మెంట్/ 1 L pm/ Own House, Lands/ కోట్ల ప్రాపర్టీ గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు వరుడు కావలెను. Ph: 8688141129 [H-784065]

కమ్మ/కుల పట్టింపులేదు/30y/5'4"/ఫెయిర్/ Govt. Job/ 60 K pm/ వెల్‌సెటిల్ ఫ్యామిలీ, 3 సొంత ఇల్లులు, బిజినెస్ గల అందమైన వధువుకు వరుడు కావలెను. (ఇల్లరికం Ok). Ph: 7416260458 [H-784065]

కుల ప్రసక్తిలేదు/విడో/55y/ విజయవాడ/ Hydలో Own House (Rents), Lands/ Well Settled పిల్లలులేని ఏబాదరబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. (సపోర్ట్ ఉండును). Ph: 8519803423 [H-784065]

కుల ప్రసక్తిలేదు/లేట్ మ్యారేజ్/39y/ Govt. Job/ మున్సిపల్ కార్పొరేషన్/2L pm/ Own House / కోట్ల ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. Ph: 9618637613 [H-784065]

రాజులు/2వ పెళ్లి/29/5'5"/డిగ్రీ *31/5'4"/ M.Tech *32/5'5"/BDS *30/5'4"/డిగ్రీ అందమైన వధువులకు 1వ/2వ వరులు కావలెను. ఇందుకూరి దేవి. Ph: 9949178816 [HA-14460]

బ్రాహ్మణ/లేట్ మ్యారేజ్/38/5'4"/ డిగ్రీ/ Pvt జాబ్/ 15,000/-pm వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9030056547, 9676812525 [HA-14460]

బ్రాహ్మణ/25/5'3"/ఇంటర్ *29/5'3"/ ఇంటర్ *34/5'4"/B.Sc *38/5'3"/B.Com వధువులకు వరులు కావలెను. బిజినెస్/ పురోహితం అయినా Ok. Ph: 7893005879 [HA-14460]

మున్నూరు కాపు/B.Tech (సివిల్)/NIT/ C.Govt. IES ఆఫీసర్/50,000/-pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9912280929 [HA-14460]

క్రిస్టియన్/డైవర్సీ/కుల ప్రసక్తిలేదు/B.Tech/ Govt. Jr. Asst. (గ్రామ పంచాయతీ)/35000/- pm/ 5'2" ఎత్తు/ 35 సం॥ల పిల్లలు లేని వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8374801504 [HA-14460]

మాదిగ/B.Tech/ Govt. A.E/ ఇరిగేషన్ Dept./ 70,000/- pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9642459724 [HA-14460]

యాదవ/B.Tech (సివిల్)/ Govt. A.E.E/ (పంచాయతీ రాజ్ Dept.) / 50,000/- pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9515755529 [HA-14460]

రెడ్డి విడో/కుల, మత పట్టింపులేదు / A: 30Yrs/ H:5'.4"/బిజినెస్‌లు కల్గిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం అయిన పరవాలేదు).9848971107. [T-1629]

మాల క్రిస్టియన్ / 26y / 5.4 / M.Tech / అసిస్టెంట్ మేనేజర్ / SBI / 65000 / PM, అందమైన సంప్రదాయ వధువుకు వరుడు కావలయును. 94405 41437, 94939 02958. [L-765629]

పద్మశాలి/2nd/32/5.1"ఎత్తు/B.Tech/V. Fair / Hyd లో Bank Officer వధువుకు NRI వరుడు కావలెను. OC లేదా BC 1st లేదా 2nd వరుడు సంప్రదించవచ్చు. Direct: 9490000320 /7032885255 [C-762530]


గంగపుత్ర/Medical Doctor Reputed Family, Hyd. 26 wheatish 5'6" బాగా స్థిరపడిన Well Qualified వధువుకి తెలుగు మాట్లాడే వరుడు కావలెను. కులం పట్టింపులేదు. Ph: 9010074074 [HA-1926]

Sunni Muslim Lady Doctor US Citizen MD 36yrs old Divorced with 2 children seeking alliance with Sunni Doctor 35-42yrs old single/ Divorced USMLE Passed & living in USA are preferred. Call & W/A : 0015805834760. [HA-1538]

★★

క్రిస్టియన్, మాదిగ, PG / Govt / Ward Admine, 5' ఎత్తు/ 32 సం॥ బిలీవర్ వధువునకు గవర్నమెంట్ జాబ్ బిలీవర్ వరుడు కావలెను. డైరెక్ట్ : 92999 55620 [B-1168790]

వేదికలు



సునీతా మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్, డైవర్సీస్, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు, అన్ని కులములవారికి త్వరగా చూపబడును. Ph: 9110593035 [H-784065]

1వ/2వ/విడో/లేట్/విడోయర్/ఒంటరి/పెన్షనర్స్ స్త్రీలకు మరియు పురుషులకు కుల పట్టింపులేని అన్ని కులాల వారికి వ॥ 21-70 సం॥ పెళ్ళి సంబంధాలు త్వరగా చూడబడును. సంప్ర: Ph: 9030105098 [H-783717]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజనీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-783717]

NRI Special-USA, UK, CANADA, AUS పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles. Sampath, Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [H-783392]

ఫాస్ట్ సెటిల్‌మెంట్ అన్ని కులాల వారికి కుల పట్టింపులేని వారికి మొదటి మరియు రెండవ, 25 సం॥ నుండి 60 సం॥ వరకు సంబంధములు చూడబడును. Ph: 9391653299 [HA-6324]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [H-783392]

15 రో॥ అన్ని కులముల వారికి తగిన సంబంధాలు చూపించగల అతి పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com ✆ 98490 58673, 94418 29644, 94407 85888 W [B-930]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-577]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [H-783392]

ఫ్రీ..ఫ్రీ..ఫ్రీ... ఫ్రీ రిజిస్ట్రేషన్. కులాంతర వివాహాలకు 30-70 సం॥ల వరకు 1వ, 2వ, లేటు వివాహాలు త్వరగా సెటిల్ కావాలనే వారి కోసం, NRI, Govt. Pvt. SWE, ఇంజనీర్స్ కొరకు సంప్ర: Ph: 9247217621 [HA-14460]

నారాయణ మ్యారేజ్ బ్యూరో వడియరాజుల కు వివాహ సంబంధములు చూడబడును. మంచి సంబంధాల కొరకు సంప్ర॥ 9866110837, 9676210837 [G-578]

రెండు కుటుంబాలు కలపటం మాములు విషయం కాదు. Fees కట్టాలను కొనేవాళ్లకి మాత్రమే పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోనీ, తిరుపతి, 7093722724. [T-1470]

తెలుగు బి.సి.కులాల వారి www.bcmatrimony.com ఫ్రీగా రిజిస్ట్రేషన్ అవ్వండి. కులాల వారీగా చూసుకోవచ్చును. వాట్సాప్ : 88865 55388 [R-5143]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, వడ్డెర, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690309 [H-783269]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [H-783392]

వెడ్డింగ్ బెల్స్ మ్యారేజ్ బ్యూరో - ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులాల వారికి 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వధూవరులకు సంబంధాలు చూడబడును. Govt/ Bank/ NRI సంబంధాలు సెట్ చేయబడును. ఫోన్: 9494480709, 7396513979 [HA-783520]

Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Sampath, Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [H-783392]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt./ సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/MBBS/ PG/ NRI/ PVT/ బిజినెస్/ 1వ/2వ/లేట్ AP/TS 15 సం॥ Exp. Ph: 8712384555 [HA-27167]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ: Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [H-783392]

★★

అక్షయ మ్యారేజ్ బ్యూరో అన్ని కులముల వారికి 1వ/2వ/లేట్/విడో డైవర్సీ సంబంధము చూపబడును. స్త్రీలకు ప్రత్యేకము. Ph: 7671829124, 6301238823 [HA-5041]

కళ్యాణమస్తు రెడ్డి వివాహ వేదిక రెడ్డి కులస్థులకు సంబంధములు కుదర్చబడును ఇట్లు గుడిమెట్ల భాస్కర రెడ్డి (వాస్తు, జ్యోతిష్య నిపుణులు). Ph: 7659924888 [H-783516]

సెకండ్ మ్యారేజీలకు మాత్రమే శ్రీ బాలాజీ దుర్గ మ్యారేజ్ బ్యూరో అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 6302543297 [HA-261]

బిస్మిల్లా మ్యారేజ్‌లింక్స్, ముస్లిం, పెళ్లి సంబంధములు కుదర్చబడును. పరిచయం మా వంతు, పరిశీలన మీ వంతు సంప్ర॥ 6302677876 (W). 9701689328, 9949255023 [G-788869]

కళ్యాణ కల్పవల్లి: గుంటూరు అన్ని కులముల వారికి దేశ విదేశీ సంబంధాలకై వెంటనే సంప్రదించండి. Y.రాఘవరెడ్డి. సంప్ర: 93941 10276 [G-788859]

S.C. Mala, పెళ్ళి సంబంధాలకై సంప్రదించండి. Kurnool, Kadapa and Ananthapuram only, RR Marriage Bureau. Ph: 7382407739. [C-790035]

Mala - Madiga Christian/Hindu, IAS, IPS, Doctors (PG), Bank PO's, Railways, Govt. Employees, Software (IITs & NITs) ✆ 99497 20682. [T-1628]

FREE MATRIMONIAL HELP for Christians. We are a group of Pastors willing to help you find suitable Christian Brides and Grooms for your Sons and Daughters for FREE. We have Doctors, Engineers, Executives and others. Please send your information by What's App:8374966711 [H-784155]

సత్ఫలితాలిస్తున్న 'పాట్'

పరిశ్రమల్లో ఇంధన సామర్థ్యం, సాంకేతికత అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం



- భారీ పరిశ్రమల్లో పెర్ఫార్మ్, అచీవ్, ట్రేడ్ (పాట్) పథకం అమలు
- రాష్ట్రంలో మూడు 'పాట్' సైకిల్స్ పూర్తి
- పదేళ్లలో దాదాపు రూ.5,709 కోట్ల విలువైన 0.818 ఎంటీఓఈ ఇంధనం ఆదా
- తగ్గిన 2.464 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలు

సాక్షి, అమరావతి: భారీ పరిశ్రమల్లో ఇంధన సామర్థ్యం, సాంకేతికతను ప్రవేశపెట్టేందుకు ఉద్దేశించిన పెర్ఫార్మ్, అచీవ్, ట్రేడ్ (పాట్) పథకం సత్ఫలితాలనిస్తోంది. రాష్ట్ర ఇంధన శాఖకు చెందిన రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎం) పదేళ్లుగా రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఇంధన శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. పాట్ వల్ల రాష్ట్రంలోని 36 భారీ పరిశ్రమల్లో దాదాపు రూ.5,709 కోట్ల విలువైన బొగ్గు, చమురు, గ్యాస్, లిగ్నైట్‌తో కూడిన 0.818 మిలియన్ టన్ ఆఫ్ ఆయిల్ ఈక్వెలెంట్ (ఎంటీఓఈ) ఇంధనం ఆదా అయింది. అంతేకాదు.. 2.464 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలను కూడా తగ్గించింది.

'బీఈఈ' ప్రోత్సాహం

పరిశ్రమలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ కరెంటును సమర్థంగా వినియోగించుకోవటం ద్వారా విద్యుత్‌ను ఆదా చేయటమే కాకుండా పారిశ్రామిక ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించవచ్చు. తద్వారా ఉత్పత్తుల నాణ్యత పెరుగుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వ సంస్థ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) పాట్ పథకానికి ప్రోత్సాహం అందిస్తోంది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటీ) ఆధారిత పరికరాలను అందిస్తోంది. రాష్ట్రంలో ఏపీఎస్ఈసీఎం ద్వారా 65 ఎంఎస్ఎంఈల్లో వీటిని అమర్చింది. ఇవి విద్యుత్ వినియోగాన్ని, యంత్రాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగిన సూచనలు అందిస్తాయి. తద్వారా ఇంధన ఆదాకు దోహదపడతాయి. పాట్ పథకం లక్ష్యాలను సాధించిన పరిశ్రమలకు ఇంధన పొదుపు సర్టిఫికెట్లను కూడా బీఈఈ ఇస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇలా 4,01,496 సర్టిఫికెట్లను అందించింది. వీటిని పవర్ ఎక్స్ఛేంజీలో విక్రయించడం ద్వారా ఆ పరిశ్రమలు ఆర్థిక ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది. ఇంధన పొదుపు లక్ష్యాలను సాధించని పరిశ్రమలు ఆ సర్టిఫికెట్లను డబ్బులిచ్చి కొనుగోలు చేయాలి. అలా 2,79,667 సర్టిఫికెట్లను పలు పరిశ్రమలు కొన్నాయి.

జాతీయ, రాష్ట్ర స్థాయిలో పాట్ సైకిల్ 1, 2, 3లో ఇంధన ఆదా ఇలా ('ఎంటీఓఈ'ల్లో)

పాట్ సైకిల్	జాతీయం	రాష్ట్రం
పాట్ సైకిల్ 1	8.67	0.274
పాట్ సైకిల్ 2	68.43	0.511
పాట్ సైకిల్ 3	6.43	0.033
మొత్తం	83.53	0.818

అన్ని పరిశ్రమలు 'పాట్' పరిధిలోకి రావాలి




భారీ పరిశ్రమల్లో ప్రత్యేకంగా విద్యుత్ క్యాప్టివ్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తోంది. దీనివల్ల పరిశ్రమలు విద్యుత్‌పై చేసే వ్యయం తగ్గుతుంది. పరిశ్రమలలో ఆధునిక విధానాల్లో ఇంధనాన్ని సక్రమంగా వినియోగించే సాంకేతికతను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పాట్ పథకాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రంలో పాట్ పథకం వల్ల భారీ పరిశ్రమలలో ఇంధన సామర్థ్యం పెరిగింది. ఈ పథకం పరిధిలోకి రావాలని అన్ని పరిశ్రమలను కోరుతున్నాం.

–కె.విజయానంద్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి.

కులుమనాలిలో చిక్కుకున్న జీవీఎంసీ కార్పొరేటర్లు

- స్టడీ టూర్‌కి 74 మంది కార్పొరేటర్లు, కుటుంబ సభ్యులు
- మండీ వద్ద కొండ చరియలు విరిగిపడటంతో నిలిచిపోయిన ట్రాఫిక్
- దాదాపు 20 గంటల పాటు తిండీ నీళ్లు కరవు
- స్పందించిన ఉత్తరాఖండ్ ప్రభుత్వం, ఆర్మీ అధికారులు



చిక్కుకున్న కార్పొరేటర్లు, వారి కుటుంబ సభ్యులు

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): అధ్యయన యాత్రకు వెళ్లిన గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)కు చెందిన 74 మంది కార్పొరేటర్లు, వారి కుటుంబ సభ్యులు, సిబ్బంది శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం రాత్రి వరకు కులు మనాలిలో చిక్కుకు పోయారు. అక్కడ కురుస్తున్న భారీ వర్షాలకు కొండచరియలు విరిగి పడటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో దాదాపు 20 గంటలపాటు నీరు, ఆహారం లేక అవస్థలు పడ్డారు. ఆర్మీ అధికారులు శనివారం రాత్రి ట్రాఫిక్ క్లియర్‌చేసి వాహనాలను వదలడంతో ఊపిరిపీల్చుకున్నారు. విశాఖ నుంచి మొత్తం 141 మంది ఈ నెల 16న అధ్యయన యాత్రకి వెళ్లారు. తొలుత ఢిల్లీ, ఆ తర్వాత సిమ్లాకు వెళ్లారు. అక్కడి నుంచి కులు మనాలి వెళ్లారు. మనాలి కార్పొరేషన్ విజిట్ అనంతరం శుక్రవారం చండీగఢ్‌కు వెళ్లాల్సి ఉంది. వీరిలో ఏడుగురు విమానంలో చండీగఢ్ వెళ్లేందు కులు మనాలిలో ఉండిపోయారు. మిగతా 134 మంది 4 బస్సుల్లో రాత్రి 11 గంటలకు బయల్దేరారు. చండీఘర్‌కు 50 కిలోమీటర్ల దూరంలో మండీ వద్ద జోరుగా కురుస్తున్న వానకు కొండ చరియలు విరిగిపడ్డాయి. కొన్ని వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. కార్పొరేటర్ల బస్సులు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుపోయాయి. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల నుంచి శనివారం సాయంత్రం వరకు బస్సుల్లోనే ఉండాల్సి వచ్చింది. కనీసం తాగడానికి నీరు కూడా దొరకలేదని కొందరు కార్పొరేటర్లు చెప్పారు. శనివారం ఉదయం 11 గంటల అనంతరం ఉత్తరాఖండ్ ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టింది. ఆ రాష్ట్రం నుంచి ఆర్మీ అధికారులు వచ్చారని, కొన్ని అరటి పండ్లు, రొట్టెలు ఇవ్వడంతో కొంత ఉపశమనం కలిగిందని తెలిపారు. శనివారం రాత్రి 7 గంటల తర్వాత అధికారులు రోడ్డుపై బండ రాళ్లను, దెబ్బతిన్న వాహనాలను తొలగించారు. దీంతో కార్పొరేటర్ల బస్సులు కూడా బయల్దేరాయి.

అందరూ సురక్షితం : మేయర్

కార్పొరేటర్లంతా సురక్షితంగానే ఉన్నారని విశాఖ మేయర్ గొలగాని హరివెంకటకుమారి చెప్పారు. కార్పొరేటర్లంతా ఢిల్లీ వెళ్లి, అక్కడి నుంచి వైజాగ్ వస్తారని ఆమె తెలిపారు.

క్లుప్తంగా

సినీ కార్మికుల కోసం ఆస్పత్రి నిర్మిస్తా: చిరంజీవి



సెలబ్రిటీ క్రికెట్ లీగ్ జెర్సీ ఆవిష్కరణలో మెగాస్టార్ చిరంజీవి, తదితరులు

బంజారాహిల్స్ (హైదరాబాద్): సినీ కార్మికుల కోసం త్వరలోనే ఓ ఆస్పత్రి కట్టిస్తానని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో ఈ ఏడాది డల్లాస్‌లో నిర్వహించబోయే సెలబ్రిటీ క్రికెట్ లీగ్ మ్యాచ్ జెర్సీ, ట్రోఫీ ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ సినీరంగంలో ఓ సినిమా నిర్మించాలంటే ఎంతో మంది కార్మికులు ఎంతో కష్టపడతారని, వారి కోసం తాను తన తండ్రి కొణిదెల వెంకట్రావు పేరుతో ఆస్పత్రి నిర్మిస్తానని ప్రకటించారు. చిత్రపురి కాలనీలో ఆస్పత్రి నిర్మాణానికి ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆ ఆస్పత్రికి ఎంత ఖర్చు అయినా కూడా తన సొంత నిధులతో నిర్మిస్తానని చెప్పారు. సినీరంగంలో తమ ఎదుగుదలకు సినీ కార్మికులు రకరకాల విభాగాల్లో సహకరిస్తున్న వారికి ఈ ఆస్పత్రిని నిర్మించి ఇవ్వడం తాను కృతజ్ఞతగా భావిస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాదికల్లా ఈ ఆస్పత్రి నిర్మించి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని చిరంజీవి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ ఈ ఆస్పత్రి నిర్మాణానికి తాను ఓ మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహిస్తానని, దాని ద్వారా వచ్చిన మొత్తాన్ని ఆస్పత్రి కోసం ఇస్తానని చెప్పారు. కార్యక్రమంలో సినీనటుడు ప్రకాశ్ రాజ్, శ్రీకాంత్, తరుణ్, ప్రిన్స్, సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రోజాను కలిసిన పీవీ సింధు


మంత్రి రోజా కుటుంబ సభ్యులతో సింధు కుటుంబ సభ్యులు

నగరి: రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజాను శనివారం హైదరాబాద్ నోవాటెల్‌లో కామన్వెల్త్ బ్యాడ్మింటన్, బంగారు పతక విజేత సింధు కలిశారు. మంత్రి రోజా మాట్లాడుతూ సింధు సాధించిన బంగారు పతకంతో దేశం గర్విస్తోందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. సింధు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

'కప్పగంతు'కు ఎన్‌సీఈఆర్‌టీ పురస్కారం



విజయవాడ కల్చరల్: విజయవాడకు చెందిన సాహితీవేత్త డాక్టర్ కప్పగంతు రామకృష్ణకు ఎన్‌సీఈఆర్‌టీ (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) జాతీయ పురస్కారం లభించింది. విద్యాబోధన, పరిశోధన రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అధ్యాపకులకు 'నేషనల్ అవార్డ్ ఫర్ ఇన్నోవేటివ్ ప్రాక్టీసెస్ ఇన్ ఎడ్యుకేషన్' పేరుతో ఏటా ఎన్‌సీఈఆర్‌టీ జాతీయ పురస్కారాలు అందిస్తోంది. రామకృష్ణ 'రీ ఇన్ ఫోర్స్‌మెంట్ ఆఫ్ కాన్సెప్ట్ ఇన్ ప్రోగ్రెషన్స్ త్రూ అర్థమెటిక్ గేమ్' అంశంపై చేసిన పరిశోధనకు ఈ అవార్డు లభించింది. టీచర్ ఎడ్యుకేషన్ విభాగంలో మొత్తం ఆంధ్రప్రదేశ్ నుంచి రామకృష్ణ ఒక్కరే ఈ అవార్డుకు ఎంపికయ్యారు. స్థానిక ఎస్‌ఆర్‌ఎస్‌వీ బీఈడీ కాలేజీలో అధ్యాపకుడిగా పని చేస్తున్న రామకృష్ణ ఇగ్నో, ఎస్‌సీఈఆర్‌టీ, ఎన్‌ఐఓఎస్ తదితర సంస్థలకు పాఠ్య పుస్తకాలతో సహా మొత్తం 40 పుస్తకాలు రచించారు. కృష్ణా జిల్లా పత్రికా రంగం అనే అంశంపై ఆయన రాసిన పరిశోధన గ్రంథాన్ని బి.ఎ. జర్నలిజం విద్యార్థులకు రిఫరెన్స్ బుక్‌గా యు.జి.సి. ప్రకటించింది. వందకు పైగా పరిశోధన వ్యాసాలు రాసిన రామకృష్ణ 'మన నాయకుడు' పేరుతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సాధించిన విజయాలపై రాసిన పుస్తకాన్ని గతంలో సీఎం ఆవిష్కరించారు. ప్రభుత్వం ఆయన్ను ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమి పాలకమండలి సభ్యుడిగా నియమించింది. ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ఆయనవి అనేక సాహిత్య కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.

మధ్య తరగతికి బెదిరింపులు.. ధనవంతులకు చదివింపులు


(కంచర్ల యాదగిరిరెడ్డి)

గడిచిన ఐదు ఆర్థిక సంవత్సరాల్లో ప్రభుత్వ రంగ బ్యాంకులు మాఫీ చేసిన రుణాల మొత్తం ఎంతో తెలుసా?..

దేశంలోని సగానికిపైగా రాష్ట్రాల వార్షిక బడ్జెట్ కంటే కూడా ఎక్కువ. అక్షరాలా తొమ్మిది లక్షల తొంభై ఒక్క వేల ఆరు వందల నలభై కోట్లు..

ఇందులో ఒక్క స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన రికార్డులలో నుంచి తొలగించిన (రైటాఫ్ చేసిన) అప్పు రూ.2.04.486 లక్షల కోట్లు.

.. చిన్న వ్యాపారాలు చేస్తూ అనారోగ్యంతోనో, మరో కారణంతోనో నష్టాల బారినపడి రుణాలు చెల్లించలేకపోయిన 1.86 కోట్ల మంది తీసుకున్న రుణాల మొత్తం రూ.1.41 లక్షల కోట్లు అయితే.. రూ.100 కోట్లు, ఆపై రుణాలు తీసుకుని ఎగవేసిన 5.400 మందిలో టాప్ 810 మంది రుణాల మొత్తం ఏకంగా రూ.2.41 లక్షల కోట్లు కావడం గమనార్హం.



ఈ లెక్క ఇక్కడితో ఆగిపోలేదు. ఏటేటా పెరుగుతూనే ఉంది. ఇప్పటివరకు రూ.9.91 లక్షల కోట్లను బ్యాంకులు నిరర్థక ఆస్తుల కింద గుర్తించి రికార్డుల నుంచి తొలగించాయి. ఇలా రైటాఫ్ చేసినా కూడా ఎగవేతదారుల నుంచి రుణ వసూలు ప్రక్రియ కొనసాగుతుందని కేంద్రం ప్రకటించింది. ఇదంతా పేరుకేనని, బ్యాంకులు వారి నుంచి రుణాల వసూలుపై సీరియస్‌గా వ్యవహరించడం లేదని బ్యాంకు ఉద్యోగుల యూనియన్లు గగ్గోలు పెడుతున్నాయి. రుణాలు ఇచ్చేటప్పుడు మాత్రమే కాదు రుణమాఫీ కోసం కూడా కొందరు బ్యాంకుల ఉన్నతాధికారులు ఎగవేతదారులకు సహకరిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. మామూలు ఉద్యోగికి అన్ని అర్హతలు ఉండి వ్యక్తిగత రుణం కోసమో, గృహ రుణం కోసమో దరఖాస్తు చేస్తే.. సవాలక్ష కొర్రీలు పెడుతున్న బ్యాంకులు ఎగవేతదారులకు మాత్రం సులభంగా రుణాలు మంజూరు చేస్తున్నాయని పుణెకు చెందిన వివేక్ వేలంకర్ ఇటీవల విజిలెన్స్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. అందుకు ఆధారాలుగా వందల కొద్దీ డాక్యుమెంట్లను అందజేశారు. అయినా ప్రయోజనం లేదని, ఈ దేశంలో ధనవంతులకు ఉన్న వెసులుబాటు పేదలకు లేదని వేలంకర్ ఆవేదన వ్యక్తం చేశారు.

వందల సంఖ్యలో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు!

తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా రుణ ఎగవేతదారులు వేల సంఖ్యలో ఉండగా.. అందులో ఉద్దేశపూర్వకంగా ఎగవేతకు పాల్పడినవారు వందల మంది ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో రూ.100 కోట్లు పైబడిన బకాయిదారుల్లో ఉద్దేశపూర్వకంగా ఎగవేసినవారు 90శాతానికిపైగా ఉన్నారని రిజర్వు బ్యాంకు అధ్యయనంలో తేలింది. ఆర్టీఐ కింద పొందిన సమాచారం ప్రకారం.. 31 డిసెంబర్ 2021 నాటికి దేశవ్యాప్తంగా 2,237 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారులు ఉన్నారు. వారు రుణం ఎగవేతపై ముందే నిర్ణయించుకుని రూ.1,84,863.32 లక్షల కోట్లను బ్యాంకుల నుంచి తీసుకున్నారు. ఈ 2,278 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారుల జాబితాను రిజర్వు బ్యాంకు ఇటీవల సమాచార హక్కు చట్టం కింద విడుదల చేసింది. "ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి రుణం తీసుకుని ఎగవేయాలనుకున్న వారి పేర్లను అడిగాను. అతి కష్టం మీద ఆర్‌బీఐ ఆ జాబితా అందజేసింది. ఆ సమాచారం ప్రకారం 312 మంది పెద్ద ఉద్దేశపూర్వక ఎగవేతదారులు రూ.100 కోట్లు అంతకంటే ఎక్కువ రుణాలను ఎగ్గొట్టారు. వారందరి బకాయిలు కలిపి రూ.1.41 లక్షల కోట్లు ఉన్నాయి. ఈ ఎగవేతదారులందరిపై కేసులు నమోదు చేశామని ఆర్‌బీఐ చెప్తున్నా.. ఏ ఒక్కరి మీద కూడా కనీస చర్యలు లేవు' అని వేలంకర్ చెప్పారు. రుణ ఎగవేతదారుల వివరాల కోసం ఆయన ఏడాదిగా ఉద్యమం చేస్తున్నారు. అన్ని అధారాలు సేకరించిన తర్వాత దేశవ్యాప్తంగా 25 మంది ఉద్దేశపూర్వక ఎగవేతదారులను ఆయన గుర్తించి.. సీబీఐ, ఈడీ వంటి సంస్థలకు ఫిర్యాదు చేశారు.

"ఎగవేతదారుల ఆస్తులను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకునే బదులు.. ఎగవేతదారుల తరఫున దివాళా ప్రక్రియ ప్రారంభించడానికి బ్యాంకు ఉన్నతాధికారులే వత్తాసు పలుకుతున్నారు. ఒకసారి దివాళా ప్రక్రియ ప్రారంభమైందంటే ఎగవేతదారులకు ఎలాంటి ఢోకా ఉండదు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆరుగురు మాజీ ఎంపీలు, ఒక ప్రస్తుత ఎంపీ ఈ రకంగా బ్యాంకులను దివాళా తీయించారు" అని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు ఒకరు ఆవేదన వ్యక్తం చేశారు.

అప్పులు ఎగవేసిన కంపెనీలు

కంపెనీ	ఎగవేసిన అప్పు (రూ.కోట్లలో)
గీతాంజలి జెమ్స్ లిమిటెడ్	7,110
ఎరా ఇన్‌ఫ్రా ఇంజనీరింగ్ లిమిటెడ్	5,879
కాంకాస్ట్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్	4,107
ఆర్ఈఐ ఆగ్రో లిమిటెడ్	3,984
ఏబీజీ షిప్‌యార్డ్ లిమిటెడ్	3,708
ఫ్రాస్ట్ ఇంటర్నేషనల్ లిమిటెడ్	3,108
విన్సమ్ డైమండ్స్ అండ్ జ్యువెలర్స్	2,671
రోటోమాక్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్	2,481
కోస్టల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్	2,311
కుడోస్ కెమి లిమిటెడ్	2,082
జూమ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్	1,818
బెస్ట్ ఫుడ్స్ లిమిటెడ్	1,653
ఫరెవర్ ప్రీసియస్ జ్యువెలర్స్	1,639
డెక్కన్ క్రానికల్ హోల్డింగ్స్ లిమిటెడ్	1,594
సిద్ధివినాయక లాజిస్టిక్స్ లిమిటెడ్	1,560
ఎస్‌వీఓజీఎల్ గ్యాస్ అండ్ ఎనర్జీ లిమిటెడ్	1,486
సూర్య వినాయక ఇండస్ట్రీస్ లిమిటెడ్	1,481
గిలి ఇండియా బెస్ట్ ఫుడ్స్ లిమిటెడ్	1,447
ఈఎంసీ లిమిటెడ్	1,342
రోహిత్ ఫెర్రో లిమిటెడ్	1,333
హెచ్ టాయ్స్ అండ్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్	1,306
అమిరా ప్యూర్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్	1,293
యూనిటీ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు లిమిటెడ్	1,230
ఎస్ కుమార్స్ నేషన్ వైడ్ లిమిటెడ్	1,177
స్టెర్లింగ్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్	1,158
మొత్తం	58,958

తన కుటుంబంలో వెలుగులు నింపాలన్న ఆశ ఆయనది. బ్యాంకులో బంగారం కుదువపెట్టి తెచ్చిన అప్పుతో కిరాణా దుకాణం పెట్టాడు. మొదట్లో వ్యాపారం బాగా నడవడంతో కొంతకాలం రుణ వాయిదాలు సక్రమంగా చెల్లిస్తూ వచ్చాడు. కానీ అనారోగ్యం బారినపడి, వ్యాపారం దెబ్బతినడంతో వాయిదాలు చెల్లించలేకపోయాడు. ఈ మొత్తం చెల్లించేందుకు కొంత సమయం కావాలని బ్యాంకును కోరాడు. కానీ బ్యాంకు ఆయన విజ్ఞప్తిని పట్టించుకోలేదు. తాను కుదువపెట్టిన నగలను వేలం వేసి.. వచ్చిన సొమ్మును అసలు, వడ్డీ, అపరాధ వడ్డీ కింద జమ చేసుకుంది. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న కృష్ణా జిల్లాకు చెందిన కఠారి మోహనకృష్ణ దీన గాథ ఇది. దిగువ మధ్యతరగతికి చెందిన మోహనకృష్ణ జీవితంలో చోటు చేసుకున్న ఈ విషాదం ఐదేళ్లుగా వెంటాడుతూనే ఉంది. హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రి సమీపంలో రోజూ ఉదయం ఆరు గంటల నుంచి 10 గంటల దాకా టిఫిన్లు తయారుచేసి అమ్ముతూ.. ఆ ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.

- ఇదే జిల్లాకు చెందిన ఓ మాజీ ఎంపీ నిర్మాణ రంగ కంపెనీకి మూడు ప్రభుత్వ బ్యాంకులు రూ.650 కోట్లు రుణాలు ఇచ్చాయి. వాయిదాలు సక్రమంగా చెల్లించకపోయినా, వడ్డీ కట్టకపోయినా.. ఆయన తాకట్టు పెట్టిన ఆస్తులను వేలం వేయలేదు. పైగా వన్ టైమ్ సెటిల్‌మెంట్ కింద రూ.175 కోట్లు మాత్రమే తీసుకుని.. రూ.800 కోట్ల పైచిలుకు మొత్తాన్ని (వడ్డీ కలుపుకొని) మాఫీ చేశాయి.
- ఇదే జిల్లాకు చెందిన మరో మాజీ ఎంపీ ప్రభుత్వ రంగ బ్యాంకులకు బకాయి పడిన మొత్తం రూ.4 వేల కోట్లపై మాటే. బ్యాంకులు ఆయన కంపెనీలపై దివాళా ప్రక్రియ ప్రారంభించి.. ఎంతోకొంత రాబట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. కఠారి మోహనకృష్ణలా వీరి జీవితాల్లో ఏ మార్పూ లేదు. విలాసవంతమైన బంగ్లాల్లో ఉంటూ.. కోట్లు ఖరీదు చేసే కార్లలో తిరుగుతున్నారు.

గుంటూరు జిల్లా బ్రాడీపేటకు చెందిన నందిగం జానకీరామ్ సొంతూరులో ఆస్తులు అమ్ముకుని వ్యాపారం కోసం హైదరాబాద్ వచ్చాడు. పదేళ్లుగా కార్పెంటర్ దుకాణం నడుపుతున్న ఆయన.. వ్యాపార విస్తరణ కోసం తన ఫ్లాట్ కుదువపెట్టి బ్యాంకు నుంచి రూ.24 లక్షలు రుణంగా తీసుకున్నారు. కానీ కరోనా సమయంలో ఏడాదికిపైగా వ్యాపారం లేక ఆర్థికంగా చితికిపోయారు. రెండేళ్ల పాటు తన రుణాన్ని రీషెడ్యూల్ చేయాలని బ్యాంకును కోరాడు. కానీ బ్యాంకు ఈ విన్నపాన్ని తోసిపుచ్చి తాను నివాసం ఉంటున్న ఫ్లాట్‌ను వేలం వేసింది. వచ్చిన మొత్తంలో 69శాతం అప్పు కింద జమ చేసుకుని.. మిగతా 31 శాతాన్ని ఆయన ఖాతాలో జమ చేసింది. జానకీరామ్ ఇప్పుడు దినసరి వేతనంపై కార్పెంటర్‌గా పనిచేస్తూ రెండు గదుల ఇంట్లో అద్దెకు ఉంటున్నారు.

- అదే జిల్లాకు చెందిన ఒక మాజీ ఎంపీ తన ఇన్‌ఫ్రా కంపెనీ పేరిట బ్యాంకుల నుంచి లోన్లు తీసుకున్నారు. అందులో కేవలం ఒక్క బ్యాంకుకే రూ.869.97 కోట్లు బకాయిపడ్డారు. మిగతా బ్యాంకుల్లో అప్పు ఇంతకు రెట్టింపు ఉంటుంది. కానీ జానకీరామ్‌లా ఆ మాజీ ఎంపీకి మాత్రం పెద్ద కష్టమేమీ లేదు. ఆయన జీవితంలో వచ్చిన మార్పూ లేదు. అదే బంగ్లాలు, అవే విలాసవంతమైన కార్లు.

ఏపీ సంక్షేమ పథకాలు సూపర్

కేంద్ర సామాజిక న్యాయ శాఖ కార్యదర్శి సుబ్రహ్మణ్యం

సాక్షి, అమరావతి: ఎస్సీలఅభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బాగున్నాయని కేంద్ర సామాజిక న్యాయ శాఖ కార్యదర్శి ఆర్.సుబ్రహ్మణ్యం అన్నారు. దేశంలోనే మెరుగైన విధానాలను అమలు చేసి.. అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నారని అభినందించారు. తాడేపల్లిలోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులాలు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నాయని.. ఎడ్‌టెక్, ఐటీలో విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. వారిని క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని సూచించారు. ఎస్సీల ఆదాయాన్ని మరింతగా పెంచే పథకాలపై దృష్టి పెట్టాలని.. గ్రీన్ బేస్డ్ బిజినెస్ కార్యకలాపాలను ప్రోత్సహించాలన్నారు. ఈనెల 25న ఢిల్లీలో జరిగే సమావేశంలో ఆచరణీయ ప్రాజెక్టులపై కార్యాచరణ రూపొందించి అమల్లోకి తీసుకురానున్నట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న పథకాలు, స్కాలర్‌షిప్‌ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్సీల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న ప్రధానమంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజన పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ పథకం కింద ఇప్పటికే ఆమోదం పొందిన రూ.297 కోట్ల విలువైన ప్రాజెక్టులతో పాటు 2022–23కి సంబంధించిన మరో రూ.135 కోట్ల ప్రాజెక్టులను వచ్చే నెలలో ప్రారంభించాలని సూచించారు.

ట్రావెల్స్ కార్యాలయాల్లో సీఐడీ సోదాలు

కడప అర్బన్: దేశ రాజధాని ఢిల్లీలో పోలీసులు చేపట్టిన తనిఖీల్లో నకిలీ పాస్‌పోర్ట్ ముఠా గుట్టు రట్టయ్యింది. ఈ ఘటనలో ఐదు మంది ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అరెస్టయిన వీరి నుంచి 325 పాస్‌పోర్ట్‌లు, 175 నకిలీ వీసాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధాన నిందితుడిగా కడపకు చెందిన జేకే ట్రావెల్స్ నిర్వాహకుడు జాకీర్‌ను గుర్తించిన ఢిల్లీ పోలీసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఐడీ పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో ఏపీ సీఐడీ పోలీసుల బృందం కర్నూలు నుంచి కడపకు వచ్చి పలు ట్రావెల్స్‌పై శనివారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఆయా ట్రావెల్స్‌లో ఉన్న పలు రకాల కీలక పత్రాలు, రికార్డులను తమ వెంట తీసుకుని వెళ్లారు. కడపలో మాచుపల్లి బస్టాండ్ సమీపంలో వున్న జేకే ట్రావెల్స్, కృష్ణా సర్కిల్‌లోని ఏ టు జెడ్ ట్రావెల్స్‌లతో పాటు పలు ట్రావెల్స్‌పై దాడులను నిర్వహించారు.

'సాక్షి' ఆధ్వర్యంలో గ్రూప్స్ ఆన్‌లైన్ కోచింగ్

ఏపీపీఎస్సీ/టీఎస్‌పీఎస్సీ పరీక్షలకు వీడియో క్లాసులు, స్టడీమెటీరియల్

మరిన్ని వివరాల కోసం క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయండి

సాక్షి ఎడ్యుకేషన్: తెలుగు రాష్ట్రాల్లో గ్రూప్స్ నోటిఫికేషన్ల జాతర కొనసాగుతోంది. ఏపీపీఎస్సీ/టీఎస్‌పీఎస్సీ గ్రూప్స్ పరీక్షలకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఈ ఉద్యోగాలకు లక్షల్లో పోటీ ఉంటుంది. ఇలాంటి కీలకమైన గ్రూప్స్‌లో విజయం సాధించాలంటే.. కనీసం ఒక సంవత్సరం పాటైనా ప్రిపేర్ అయి ఉండాలి. ఈ నేపథ్యంలో సాక్షి ఎడ్యుకేషన్, డ్రీమ్స్ ఇన్‌స్టిట్యూట్ (కేజీహెచ్ అకాడమీ) ఆధ్వర్యంలో గ్రూప్స్ పరీక్షలకు ఆన్‌లైన్ కోచింగ్ ఇస్తోంది. అనుభవజ్ఞులైన ప్రముఖ సబ్జెక్ట్ నిపుణులతో ఏపీపీఎస్సీ/టీఎస్‌పీఎస్సీ గ్రూప్–1, 2, 3, 4 పరీక్షలకు అత్యంత తక్కువ ఫీజుకే కోచింగ్ ఇస్తోంది. ఇందులో ముఖ్యంగా వీడియో క్లాసులు, స్టడీమెటీరియల్, ఆన్‌లైన్ ఎగ్జామ్స్ మొదలైనవి ఉంటాయి. ఇప్పటికే తెలంగాణలో గ్రూప్–1 నోటిఫికేషన్ వచ్చిన విషయం తెలిసిందే. అలాగే త్వరలోనే తెలంగాణలో టీఎస్‌పీఎస్సీ గ్రూప్–2, 3, 4 నోటిఫికేషన్లు విడుదల చేయనున్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో కూడా త్వరలోనే ఏపీపీఎస్సీ గ్రూప్–1, 2 నోటిఫికేషన్లు విడుదల చేయనుంది. మీకు ఉన్న పరిస్థితుల కారణంగా కోచింగ్ సెంటర్‌కు వెళ్లలేని వాళ్లు, ఇంటి వద్దనే ఉంటూ మీకు వీలున్న సమయాల్లోనే ఆన్‌లైన్‌లో క్లాసులు వింటూ గ్రూప్స్ పరీక్షలకు ప్రిపేర్ కావచ్చు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా.. గ్రూప్–1కి రూ.15,930, గ్రూప్–2కి రూ.3,540, గ్రూప్–3కి రూ.2,950, గ్రూప్–4కి రూ.2,950కి ఈ కోర్సులను పొందవచ్చు. ఈ అవకాశం కేవలం ఆగస్టు 31వరకు మాత్రమే ఉంటుంది. ఆసక్తి ఉన్నవారు https://www.sakshieducation.com వెబ్‌సైట్ హోమ్‌పేజీలో APPSC/TSPSCOnline Coachingను క్లిక్ చేసి రిజిస్టర్ చేసుకోవాలి. వివరాలకు 9666697219, 9505514424, 9666013544, 9912671555 నంబర్లలో సంప్రదించాలి.

ఇక కేసీఆర్ అవినీతి పాలనకు తెర

- ఇందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సిద్ధమయ్యారు
- కేసీఆర్ కుటుంబ, నిరంకుశ పాలనకు ఇక ముగింపే
- షా సభకు భయపడే సీఎం ముందురోజే సభ నిర్వహించారు
- బీజేపీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్ ఛుగ్

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో గత ఎనిమిదేళ్లుగా ప్రజాసంక్షేమాన్ని మరిచి నిరంకుశత్వంతో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిన సీఎం కేసీఆర్ కుటుంబ పాలనకు తెరదించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సిద్ధమయ్యారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్ ఛుగ్ చెప్పారు. మునుగోడు సమర భేరిలో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు భరోసా ఇవ్వనున్నారని తెలిపారు. ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం బీజేపీలో చేరనున్న నేపథ్యంలో 'మునుగోడు సమర భేరి' బహిరంగ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు కానుందని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని తరుణ్ ఛుగ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మునుగోడు సమర భేరిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఛుగ్ ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఆ విషయంలో నైతిక విజయం సాధించాం..

అమిత్ షా మునుగోడు సభకు భయపడే సీఎం కేసీఆర్ శనివారం మునుగోడులో బహిరంగ సభ నిర్వహించారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను భయపెట్టి ఫామ్‌హౌస్ నుంచి బయటకు రప్పించగలగడం బీజేపీ నైతిక విజయమని వ్యాఖ్యానించారు. మునుగోడు ఉపఎన్నిక తెలంగాణ రాజకీయ చరిత్రలో కీలక ఘట్టానికి తెరలేపనుందన్నారు. బహిరంగ సభలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె. లక్ష్మణ్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రాజాసింగ్, రఘునందన్‌రావు సహా పార్టీ ముఖ్యనేతలు పాల్గొంటారని ఛుగ్ వివరించారు.

మీ ఆంగ్లం అద్భుతం

- బెండపూడి విద్యార్థులతో యూఎస్ కాన్సులేట్ జనరల్ మాటామంతి
- అమెరికా యాసలో అనర్గళంగా ఆంగ్లం మాట్లాడడంపై ప్రశంసలు



డోనాల్డ్ హెఫ్లిన్‌తో మాట్లాడుతున్న బెండపూడి హైస్కూల్ విద్యార్థులు

తొండంగి : కాకినాడ జిల్లా బెండపూడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఆంగ్ల భాషలో కనబరుస్తున్న ప్రతిభను గుర్తించిన అమెరికన్ కాన్సులేట్ జనరల్ డోనాల్డ్ హెఫ్లిన్ వారితో శుక్రవారం వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ ద్వారా ముచ్చటించారు. అమెరికా యాసలో విద్యార్థులు ఇంగ్లిష్ మాట్లాడడంపై ఆయన అభినందనలు తెలిపారు. బెండపూడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు అమెరికా యాసలో ఇంగ్లిష్‌ను అనర్గళంగా మాట్లాడడంతో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా విద్యార్థులను పిలిపించుకుని ముచ్చటించారు. ఇది కాస్తా జాతీయ మీడియాలో ప్రసారం కావడంతో అమెరికన్ కాన్సులేట్ అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో బెండపూడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో మాట్లాడేందుకు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయాన్ని అమెరికన్ కాన్సులేట్ అధికారులు కోరారు. ఈ మేరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో వెబ్ ఎక్స్ ద్వారా విద్యార్థులతో యూఎస్ కాన్సులేట్ జనరల్ డోనాల్డ్ హెఫ్లిన్ మాట్లాడేందుకు బెండపూడి హైస్కూల్‌లో ఏర్పాట్లు చేశారు. డోనాల్డ్ హెఫ్లిన్‌తో విద్యార్థులు మేఘన, రీష్మ, తేజస్విని, వెంకన్నబాబు మాట్లాడారు. సుమారు 20 నిమిషాలు విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆయన ముచ్చటించారు. ఎంత మందికి అమెరికాలో చదువుకోవాలని ఆసక్తి ఉందని ప్రశ్నించారు. విద్యార్థులంతా అమెరికాలో చదువుకునేందుకు ఆసక్తిగా ఉన్నామని బదులిచ్చారు. ఆంధ్రప్రదేశ్, అమెరికా సత్సంబంధాల అభివృద్ధికి ఆంగ్లభాష వారధిగా నిలుస్తుందని హెఫ్లిన్ పేర్కొన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు ప్రసాద్‌ను కూడా హెఫ్లిన్ ప్రత్యేకంగా అభినందించారు.

నక్సలైట్ల సమాచారమివ్వండి.. బహుమతులు తీసుకోండి

- మావోయిస్టుల ఫొటోలు విడుదల చేసిన పోలీసులు
- రూ.5 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు నజరానా

ఏటూరునాగారం/ఎస్ఎస్‌తాడ్వాయి: నక్సలైట్ల సమాచారం పోలీసులకు తెలపండి.. బహుమతులు తీసుకోండి అంటూ ములుగు జిల్లా పోలీసులు మావోయిస్టుల ఫొటోలను విడుదల చేశారు. ఈ మేరకు శనివారం 'నక్సలైట్ల వ్యవస్థను నిర్మూలిద్దాం, బంగారు భవితను నిర్మిద్దాం' అనే పోస్టర్‌ను ఏటూరునాగారం సీఐ కిరణ్‌కుమార్ విడుదల చేశారు. కుర్సం మాంగు అలియాస్ భద్రు, పాపన్న, కుంజా వీరయ్య అలియాస్ లచ్చన్న, లక్ష్మణ్, కోవాసి గంగ అలియాస్ మహేశ్ జనార్దన్, మడకం సన్నల్, మంగతూ, కోవాసి రాముల ఫొటోలు, వివరాలు విడుదల చేశారు. వారి గురించి పోలీసులకు సమాచారం ఇచ్చిన వారికి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు బహుమతి ఉంటుందని తెలిపారు. సమాచారం తెలిపిన వారు ఎస్పీ 7901100333, ఓఎస్డీ 94407 95202, ఏఎస్పీ ములుగు 9440795243, ఏటూరునాగారం ఏఎస్పీ 9440795206, పస్రా సీఐ 9440904622, తాడ్వాయి ఎస్సై 94407 95249 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు.

• తెలంగాణ

బీజేపీ గెలిస్తే పథకాలన్నీ బంద్ చేస్తారు: కేసీఆర్

సాక్షి ప్రతినిధి, నల్లగొండ: 'రైతు బంధు, రైతు బీమా తదితర సంక్షేమ పథకాలు అంతగా ఎందుకు ఇస్తున్నారని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రశ్నిస్తోంది. గుజరాత్‌లో రూ.600 పెన్షన్ ఇస్తుంటే.. ఇక్కడ రూ.2 వేలు ఎందుకు ఇస్తున్నారని అడుగుతోంది. ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓటు పడిందంటే సంక్షేమ పథకాలన్నీ బంద్ అవుతాయి. మోసపోతే గోస పడతాం' అని తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. ఇవి పార్టీల ఎన్నికలు కావని.. రైతులు, కార్మికుల ప్రజల బతుకుదెరువు ఎన్నికలని పేర్కొన్నారు. శనివారం మునుగోడులో టీఆర్‌ఎస్ నిర్వహించిన ప్రజాదీవెన సభలో ఆయన మాట్లాడారు. 'పెద్ద మాటలు మాట్లాడే రాజగోపాల్‌రెడ్డి, ఇక్కడి నుంచి ఉన్న కేంద్ర మంత్రి.. ఢిల్లీకి వెళ్లి కృష్ణా జలాల వాటా సంగతేమిటని అడగలేరా? అలా కాకుండా డోలు బాజా తీసుకొని అమిత్‌షాను ఇక్కడికి తీసుకు వస్తారా? కృష్ణా జలాల్లో వాటా ఎందుకు తేల్చడం లేదో, మీ చేతగానితనం ఏంటో అమిత్‌షా చెప్పాలి' అని నిలదీశారు. తాను ప్రధానమంత్రితో కొట్లాడుతున్నానని, తన బలం, ధైర్యం మీరేనని.. అలాంటి మీరు బీజేపీకి ఓటు వేసి తనను బలహీన పరచొద్దని విజ్ఞప్తి చేశారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.